III

k No. 2

11th March, 1986

Tuesday

20 Phalgun, 1907 S.E.

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates
## OFFICIAL REPORT

CONTENTS

| | PAGES |
|---|---|
| Oral Answers To Questions | 131 |
| Short Notice Questions and Answers | 169 |
| Business of The House | 178 |
| Matters Under Rule 304 | 179 |
| re : Misappropriation of Funds in Agriculture Department of Prakasam District | 179 |
| re : Demolotion of Mosque in Kushiguda of Rangareddy District | 183 |
| Calling Attention Matters | 186 |
| re : Damage to crops in villages of Krishna Lanka by Monkeys | 186 |
| re : Allagations against the Commissioner of Rajahmundry Municipality | 190 |
| Papers Laid On the Table | 201 |
| Annual Financial Statement-(Budget) For 1986-87 Demands For Grants Education. -- Voted. | 202 |
| Annual Financial Statement (Budget) For 1986-87 Demands For Grants Community Development Housing Urban Development. | 276 |

* * *

Printed by the Director of Printing, Government of A.P.
at Jyothi Printers, Kandukur-523105.

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
## PRINCIPAL OFFICERS

| | | |
|---|---|---|
| Speaker | : | Sri G. Narayana Rao |
| Deputy Speaker | : | Sri A.V. Suryanarayana Raju |
| Panel of Chairman | : | Sri H.B. Narse Gowd |
| | : | Sri C. Ananda Rao |
| | : | Smt A. Bhanumati |
| | : | Sri K. Vivekananda |
| | : | Sri Shivrao Shetkar |
| | : | Sri CH. Vittal Reddy |
| Secretary | : | Sri E. Sadasiva Raddy |
| Deputy Secretaries | : | 1. Sri A.V.G. Krishna Murthy |
| | ; | 2. Sri C. Venkatesan |
| | : | 3. Sri N. Pattabhi Ramarao |
| Assistant Secretaries | : | 1, Sri P. Satyanarayana Sastry |
| | : | 2, Sri P.V.K.L.N.V. Raghavasarma |
| | : | 3. Sri V.V. Subramanyam |
| | : | 4. Sri K.R. Gopal |
| | : | 5. Sri T. Muralidhara Rao |
| | : | 6. Sri V.V. Bhaskara Rao |
| | : | 7. Sri S. Suryanarayana Murthy |
| | : | 8. Sri B.K, Rama Rao |
| | : | 9. Smt G. Sumitra Bai |
| | : | 10. Sri A. Iswara Sastry |
| Chief Reporter | : | Smt M.V.S. Jayalakshmi |

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

Thirteenth Day of the Fourth Session of the
Andhra Pradesh Legislative Assembly

## ANDHRA PHADESH LEGISLATIVE ASSEMBLY

Tuesday The 11 th March, 1986
The House met at Half-past Eight of the clock

(MR. SPEAKER IN THE CHAIR)

## ORAL ANSWERS TO QUESTIONS.

Mr. Speaker on No. 131 (* 3252) is Postponed

### PROHIBITION ON ALIENATION OF LANDS NEAR SEA COAST

132—

* 3157-Q.—Sri M. Gopala Krishna (Kakinada) :-Will the Minister for Revenue be pleased to state :

(a) whether there is any prohibition to alienate lands with in 2 KM from sea waters : and

(b) if so, whether the Government consider to cancel all pattas issued for agriculture purpose near Kakinada and Vizag Sea Coasts ?

* An astarik before the iname ndicates conformation by the Member,

రెవిన్యూశాఖ మంత్రి (శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి) :-

(ఎ) అవునండి. మొత్తం సముద్ర తీరం పొడవునా తీరం నుండి 5 కిలోమీటర్ల దూరం లోపల వున్న అన్ని ప్రభుత్వ భూముల కేటాయింపుపై నిషేదం ఉంది.

(బి) అట్టి ప్రతిపాదన ఏది పెండింగులో లేదు.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు (అమలాపురం) :- అధ్యక్షా, ఈ అయిదు కిలో మీటర్ల దూరంలోపల పట్టాలు ఇవ్వకూడదని ఏక్రైటీరియా ప్రకారం ప్రభుత్వం నిర్ణయం తీసుకుందో గాని, దీని వలన మంచి కంటే చెడు ఎక్కువగా జరుగుతున్నది. ఒక మంచి పని కోసం భూమి ఉపయోగించుకుంటామంటే అవకాశం కలగడం లేదు. కాబట్టి ప్రభుత్వం అది రిలాక్స్ చేసి, ఒక స్పెసిఫిక్ పర్పస్ కొరకైతే యివ్వవచ్చును, లేకపోతే లేదనే విధంగా నిషేధం సడలిస్తే వుపయోగంగా వుంటుంది. తూర్పు గోదావరి జిల్లాలో కోన సీమ ప్రాంతంలో కెరటం పైన వుంది భూములలో కాజురినాతోన్స్ వెయ్యడానికి బి సి, యస్.సి పీపుల్ ప్రభుత్వాన్ని అడుగుతున్నారు. ఆ విషయమైనా కన్సిడర్ చేస్తున్నారా? చెప్పవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :- షోర్ ఏరియా డెవలప్‌మెంట్ అధారిటీ వారు యీ అయిదు కి. మీ దూరానికి సంబంధించిన భూమికి ఒక మాస్టర్, ప్లాన్ తయారు చేస్తున్నారు. అగ్రనైజేషన్, ఇండస్ట్రియలైజేషన్, టూరిజం, ఇకాలజికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వగైరా ఏర్పాట్లు అక్కడ చెయ్యాలనే వుద్దేశంతో యీ అయిదు కిలోమీటర్లలో బాన్ పెట్టడం జరిగింది. కాని, పబ్లిక్ ఇంటరెస్టు వుంటే, ప్రజలకు సంబంధించిన విషయంగా వుంటే, తప్పకుండా కేటాయించవలసిన పరిస్థితి వుంటే ప్రభుత్వం దానిని ఎగ్జంప్టు చెయ్య డానికి ప్రయత్నిస్తున్నది. ఈ ఇండివిడ్యువల్ కేసెస్‌లో అటువంటిది ఏదయిన వుంటే ప్రయత్నిస్తామని నేను మనవి జేస్తున్నాను.

శ్రీ కె. ఆదెన్న (సంతనూతలపాడు) :- సముద్రతీర ప్రాంతంలో పేద మత్స్య కారులు వుంటున్నారు. వారా భూములు దాదాపు ఇరవయ్యేళ్ళబట్టి సాగు చేసుకుంటున్నారు ఇప్పుడు వారి అవకాశాన్ని కోల్పోతేవాలా ఆందోళన చెందుతారు. ప్రభాకరరావుగారు చెప్పినట్లుగా అయిదు కి, మీ కాకపోయినా ఒకటి, రెండు కి, మీ కు దానిని తగ్గించే ఆలోచన చేస్తారా?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :- ఇప్పుడు సాగు చేసుకుంటుండే వాటికి ఎఫెక్ట్ చెయ్యాలని ఆదేశాలు యివ్వలేదు. సాగు చేసుకునే వారు చేసుకుంటూనే వున్నారు.

శ్రీ జక్కా వెంకయ్య (అల్లూరు) :- అధ్యక్షా, ఈ సముద్రతీరంలో ఉప్పు చేసే

భూములను పేద వారు సాగు చేసుకుంటున్నారు. వారిని తొలగించి, యీ మాస్టర్ ప్లాన్ క్రింద పెట్టుబడిదారులకు యిచ్చే అవకాశం వుందా?

కుటుంబానికి ఒక ఎకరం లెక్కన యిస్తే ఆ కుటుంబమంతా ఉప్పు భూములు సాగుచేసుకుని పండిచుకుని జీవించే అవకాశం వుంది. ఆ విధంగా పేదవారికి యీ ఉప్పు భూములు యిచ్చే ఉద్దేశం ప్రభుత్వం మార్చుకుందా? లేక యిచ్చే ఉద్దేశం వుందా? మంత్రిగారిని చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :- ఇప్పుడు ఎవరి ఆక్రమణలో వుందో వారి ఆక్రమణలోనే వుంటుంది. తొలగించాలనే వుద్దేశం లేదు.

శ్రీ జక్కా వెంకయ్య :- ఖాళీగా వున్న భూముల సంగతి?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :- ఖాళీగా వుండే భూములపై నిషేధం వుంది. ఇండివిడ్యువల్ కేసెస్ వుంటే, న్యాయపరమైనవి అనుకుంటే, ఎగ్జంప్ట్ చెయ్యడానికి ప్రయత్నిస్తాము.

శ్రీ ఆర్. యస్. డి. పి. అప్పలనరసింహరాజు (భీమునిపట్టణం) :- సముద్ర తీర ప్రాంతంలో మత్స్యకారులు జీవిస్తున్నారు. వారికి హౌస్ సైట్స్ యివ్వడానికి అభ్యంతరం వుందా?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి : ఇండివిడ్యువల్ కేసెస్ కన్సిడర్ చేస్తానని మనవిచేశాను.

## BUS ROUTES TO REMOTE AREAS

133—

*1934Q.—Sarvasri K. Adenna and G. Butchaiah Chowdary (Rajahmundry) :-Will the Minister for Transport, Roads and Buildings be pleased to state:

(a) wnether there is any proposal to sanction bus routes to private parties in rural remote areas : and

(b) if so, the details thereof ?

188

రవాణా, రోడ్లు, భవనాలశాఖా మంత్రి-

(శ్రీ కె. జానారెడ్డి) :- ఎ) గ్రామీణ ప్రాంతాలతో చాలా ఇంటీరియర్ ప్రాంతాలలో ఇప్పటి వరకు నేషనలైజ్ కాని బస్సు రూట్సులో, ఇప్పుడు నడుస్తున్న బస్సు రూట్సు ఎకనమిక్ కాని బస్సు రూట్సులో వాటిని ప్రైవేట్ వారికి యివ్వాలనే ఆలోచన వుంది.

బి) ఆ ప్రతిపాదన యింకా ప్రాథమిక దశలోనే వుంది.

శ్రీ కె. ఆదెన్న :- ఇప్పుడు 8 కి. మీంకు మించి ప్రైవేట్ బసెస్ తీసుకోవాలంటే ఆర్. టి. సి వారు అంగీకరించడం లేదు. తద్వారా, మారుమూల గ్రామాలలో బస్సులు ప్రైవేట్ వారు వెయ్యడానికి అవకాశం లేకుండా పోతున్నది. త్వరగా వెయ్యడానికి, దీనికి సంబంధించి మంత్రిగారు తగు చర్యలు తీసుకుంటారా?

శ్రీ ఎ. రామచంద్రరావు (పెందుర్తి) :- లాంగ్ రూట్సు - 200 కి. మీ వరకు బస్సులు తీసుకుని వేసే ప్రతిపాదన ఏదయినా వుందా? వుంటే, ఎప్పటిలోగా ఆ రూట్సు తీసుకుంటారు?

శ్రీ కె. జానారెడ్డి :- ఇప్పుడున్న రూల్సు ప్రకారం నేషనలైజ్ అయివున్న రూటుపై ఏదయినా ప్రవేటు బస్సు ఇంటీరియర్ గ్రామాలలోగాని, ఇతరచోట్ల వెడుతున్నప్పుడు నేషనలైజ్ అయివున్న దానిపై 8 కి. మీ కంటే ఎక్కువగా దాట కూడదని రూలు వుంది. అందు వలన, 8 కి. మీ లకు మించి యిప్పుడు యివ్వడానికి అవకాశం లేక పోతున్నది, అందుచేత, ఎక్కడయినా ఆర్. టి. సి పోని పరిస్థితి వుంటే అక్కడ ఎగ్జంప్షన్ యిచ్చి ప్రజాసౌకర్యం కలుగజేయడం జరుగుతుంది. గౌ. సభ్యులు అడిగిన దానికి - విశాఖపట్నం ప్రాంతంలో యింకా పూర్తిగా నేషనలైజ్ కాలేదు. లాంగ్ రూట్సు నేషనలైజ్ చేసే విషయం ప్రభుత్వ ఆలోచనలో వుంది. ఒక జిల్లా తరువాత యింకో జిల్లా చేస్తూవస్తున్నాం. ఇప్పుడు కడప అయింది, రేపు ప్రకాశం అయిపోతుంది. తరువాత, నెల్లూరు, విశాఖపట్నం తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఎం. బి. చౌహాన్ (దేవరకొండ) :- మంత్రిగారు — ఎక్కడయితే ఆర్. టి. సి బస్సులు నడుస్తున్నవో ఆ రూట్సులో ప్రైవేటు వారికి అవకాశం లేదనే అర్థం వచ్చేట్లుగా, 'నేషనల్ హైవే' అంటూ చెబుతున్నారు. మా చుండూరు నుంచి దేవరకొండకు ఆర్. టి. సి వారు పర్మిట్ కొరకు అప్లయ్ చేశారు: అలాగే, ప్రైవేటు వారు కూడా చేశారు, ఐతే, ఆర్. టి. ఒ అధికారులు లాల్యాచీ పడి ప్రైవేట్ వారికి ఆ అవకాశం యిచ్చారు. దీని వలన ఆర్. టి. సి కి నష్టం జరగడం లేదా? ప్రైవేటువారికి యివ్వడంలో అధికారులు లాలూచీతనానికి దిగజారిన విషయం మంత్రిగారికి తెలుసా? దీనిపై ఏమి ఆలోచన చేస్తున్నారు?

శ్రీ కె. జానారెడ్డి :— ఏదయినా ఒక రూటు నేషనలైజ్ అయివుంటే, స్కీము పూర్తయివుంటే అక్కడ ఆర్. టి. సి యే నడుపుతుంది. ప్రైవేటు వారికి అవకాశం వుండదు. ఎవరయినా ఇల్లీగల్‌గా త్రిప్పుతున్నారేమో గాని, పర్మిట్‌తో మాత్రం కాదు అటువంటిది ప్రభుత్వ దృష్టికి వస్తే వెంటనే చర్యలు తీసుకుంటున్నాము. ఇక, స్కీము పూర్తిగాకుండా పూర్తిగా నేషనలైజ్ కాని రూట్సులో ప్రజా సౌకర్యం దృష్టిలో వుంచుకుని ప్రైవేట్‌కారియర్స్ నడపడం జరుగుతున్నది. ఆ తరువాత, అంటే స్కీము పూర్తి అయిన తరువాత, నేషనలైజ్ చేసి, ఆ ప్రైవేటు కారియర్స్‌ను పూర్తిగా తీసివేయడం జరుగుతున్నది. ఆ విధంగా కాకపోతే వారు కోర్టుకు పోవడం జరుగుతున్నది.

గౌ. సభ్యుడు :- ఆర్. టి. సి. ధ్యేయం ప్రజలకు సేవ చేయాలనేది. తరువాత లాభాలు సంపాదించాలనేది. ఆర్థికంగా లాభదాయకంగా వున్న రూట్స్‌ను ఆర్. టి. సి. తీసుకుని లాభసాటి లేని రూట్స్‌ను ప్రైవేటు ఆపరేటర్స్‌కు ఇవ్వడం వల్ల ప్రైవేటు ఆపరేటర్స్ ముందుకు రావడం లేదు. కొన్ని రూట్స్‌కు ఆర్. టి. సి., ప్రైవేటు ఆపరేటర్స్ కూడా ముందుకు రావడం లేదు. ప్రైవేటు వారు రానప్పటికీ ఆర్. టి. సి. వారే బస్సులు నడపటానికి చర్యలు తీసుకుంటారా? అలాగే టౌను రూట్స్‌లో కూడా జరుగుతున్నది కనుక టౌను రూట్స్‌ను ఆర్. టి. సి. తీసుకునే ఆలోచన వున్నదా?

శ్రీ కె. జానారెడ్డి :— అన్ ఎకనమికల్ రూట్స్‌ను ఆర్. టి. సి. తీసుకోవడం లేదనేది వాస్తవం కాదు. అక్కడ కూడా నడపడం జరుగుతున్నది. ప్రజావసరాల కోసం ఎక్కువ రూట్స్ అడుగుతున్నా అవసరమైన చోట్ల వేయడం జరుగుతున్నది. చిన్న చిన్న రూట్స్‌ను ప్రస్తుతానికి వదిలివేయడం జరుగుతున్నది. టౌన్ సర్వీస్ ఆలోచనలో వున్నది. విశాఖపట్టణం, హైదరాబాదు, వరంగల్లులలో కోట్ల రూపాయలు నష్టం వస్తున్నది. ఏ మార్పులు చేయాలి, ఏవిధంగా నడిపించాలనే ఆలోచనలతో ప్రభుత్వం డిస్కషన్స్ చేస్తున్నది.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) :- జాతీయం చేయబడిన జిల్లాలలో ఇంటీరియల్ ప్రాంతాలలో ప్రైవేటు బస్సులతో పాటు ఆర్. టి. సి. బస్సులను కూడా నడుపుతున్నారు. రెండింటికి పర్మిట్స్ వున్నాయి. ఉభయులకు పర్మిట్స్ వుండటం వల్ల ప్రైవేటు వారికి లాభసాటిగా వుంటూ ఆర్. టి. సి. లాంఛనప్రాయంగా నడవడం జరగుతున్నది. కనుక జాతీయం చేసిన చోట్ల పూర్తిగా ఆర్. టి. సి. బస్సులనే నడిపిస్తారా?

శ్రీ కె. జానారెడ్డి :- ఆర్. టి. సి. కి పర్మిట్స్ వున్న తరువాత ప్రైవేటు వారికి ఇవ్వడం జరగలేదు. జరగదు. నేషనలైజేషన్ జరిగిన చోట్ల కొన్ని కేసులు

కోర్టులలో వుండటం ఒక కారణం. వరంగల్, ఇతర జిల్లాలలో రూట్స్ కొన్నిటికి సంబంధించి జడ్జిమెంట్ రిజర్వ్ చేయబడింది. అవన్నీ పూర్తయిన తరువాత ఆర్. టి. సి. గాని, ప్రైవేటు వారు కాని ఒకటే వుంటుంది. ఎసెంబ్లి సమావేశాలు ముగిసిన వెంటనే వాటిపై చర్య తీసుకుని డీవియేషన్ లేకుండా చేయడం జరుగుతుంది.

## SECOND WORLD TELUGU CONFERENCE

134—

*1362-K-Q. Sarvasri P. Janardhan Reddy, [Khairatabad] R. Chenga Reddy, [Nagari] Y. S. Rajasekhar Reddy, [Pulivendula] V. Rambhupal Choudary, [Kurnool] Mohd. Jari [Guntur-1] Smt. G. Kuthuhalamma, [Vepanjari] :- Will the Minister for Social Welfare and Tourism be pleased to state:

(a) whether it is a fact that the Government have appointed an Enquiry Committee to go into the allegations of the Second World Telugu Conference held in 1982:

(b) whether the Committee has completed the enquiry and submitted its report to the Government; and

(c) if so, a copy of the Report be placed on the Table of the House ?

ఆంధ్రప్రదేశ్ శాసన సభ

8వ సమావేశం 1985

సాంఘిక సంక్షేమం, పర్యటన శాఖ మంత్రి (శ్రీమతి కె. ప్రతిభా భారతి)

అ : .అవునండీ :

ఆ : అవునండీ :

ఇ: ఆ నివేదిక ప్రభుత్వ పరిశీలనలో ఉంది. దరిమిలా సభా సమక్షంలో ఉంచడం జరుగుతుంది.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :- ఎంక్వయిరీ రిపోర్టు ఎప్పుడు వచ్చింది? దానిపై ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :- ఈ నివేదిక 9-8-1982 న ప్రభుత్వానికి సబ్‌మిట్ చేయడం జరిగింది. సాధ్యమయినంత త్వరలో శాసనసభ ముందు పెడతాము.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :- ఇంత ఫరహా సభ ముందు పెట్టకపోవడానికి కారణం ఏమిటి?

శ్రీమతి కె ప్రతిభా భారతి :- ప్రత్యేక కారణాలు ఏవీ లేవు. సాధ్యమయినంత త్వరలో టేబుల్ మీద పెడతాము.

శ్రీ ఆర్. చెంగారెడ్డి :- ఈ ప్రభుత్వం అధికారం లోనికి వచ్చిన తరువాత ప్రతి దానికి తెలుగు తెలుగు అని అంటున్నది కదా. ఈ ప్రభుత్వం తెలుగు మహాసభ ఏర్పాటు చేయడానికి ఆలోచిస్తారా?

శ్రీమతి కె ప్రతిభా భారతి :- ఇంతకు ముందు జరిగిన దానికే విచారణలో వున్నాయి. ఇప్పుడు పెట్టే విషయం ఆలోచించలేదు, పరిశీలిస్తాము.

శ్రీ వి. రాంభూపాల చౌదరి :- తెలుగు మహాసభల సందర్భంగా ట్రావెల్ ఏజెన్సీకి ప్రభుత్వం 10 లక్షల రూపాయలు బకాయి వున్న మాట వాస్తవమా?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :- ఈ విషయాలన్నిటిపై కొన్ని ఆరోపణలు చేయడం జరిగింది. 15-4-1981 నుండి 19-4-1981 వరకు తెలుగు మహాసభలు జరిగాయి. అప్పుడు కొన్ని ఆరోపణలు రావడం వల్ల దిల్‌షుక్‌రామ్ కమిటీని వేయడం జరిగింది. వారు నివేదిక సమర్పించారు. అది పరిశీలనలో వుంది. పరిశీలన పూర్తి అయ్యేవరకూ వివరాలు బయట పెట్టటానికి వీలులేదు. బకాయి వుండి వుండవచ్చు పంపవలసిన వారిని పంపకుండా అవసరం లేని వారిని పంపడం, అధికారులను పంపకుండా అనధికారులను పంపడం వంటివి జరగడం వల్ల విచారణ జరపడం జరిగింది. రిపోర్టును సమగ్రముగా పరిశీలించిన తరువాత టేబుల్ మీద పెట్టడం జరుగుతుంది.

శ్రీ వి. రాంభూపాలచౌదరి :- ట్రావెలింగ్ ఏజన్సీకి బాకి వున్నప్పుడు వెంటనే రిలీఫ్ ఇవ్వడానికి వారికి ఇవ్వవలసిన ఎమౌంట్ పే చేసి ప్రభుత్వ పరువు నిలబెట్టు కుంటుందా?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :- ఎవరిని పడితే వారిని పంపి అప్పులు చేస్తే ఎట్లా తీరుస్తారు అధ్యక్షా.

శ్రీ ఎ. నరేంద్ర (హిమాయత్‌నగర్) :- గత ప్రభుత్వంలో జరిగిన పెద్ద

షంఘకోణాలలో ఇది ఒకటి. ఆ రిపోర్టును బయటపెట్టటానికి ఇంత ఆలస్యం ఎందుకు? ఈ సమావేశాలు పూర్తి అయ్యేలోపుగ అయినా టేబుల్ మీద పెడతారా?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :- తప్పకుండా బయటపెట్టాలనే ఉద్దేశ్యంతోనే వున్నాము ఈ సమావేశాలు పూర్తి అయ్యేలోపుగా టేబుల్ మీద పెట్టటానికి ప్రయత్నిస్తాము.

### TEXT BOOKS OF INTERMEDIATE HUMANITIES

135—

* 1263 - Q - Sarvasri V. Sreeramulu, (Wardhannapet) N. Indrasena Reddy, (Malakpet) and Baddam Bal Reddy (Karwan) :- Will the Minister for Education be pleased to state :

(a) whether the Government is aware of the fact that the language of Telugu Medium text books of Intermediate Humanities is of High standard and not understandable to the students as well as the Lectures :

(b) whether the Government propose to get them rewritten in ordinary spoken language : and

(c) if so, when ?

విద్యాశాఖ మంత్రి (శ్రీ జి ముద్దుకృష్ణమనాయుడు)

(ఎ) లేదండి.

(బి, సి.) ఈ ప్రశ్నలకు తావు లేదు.

యు. ఓ. నోటు వెం. 1986.

శ్రీ వి. శ్రీరాములు :- మంత్రిగారు పుస్తకాలు చూశారో లేదో తెలియదు. వానిలో ల్యాంగ్వేజ్ ఎంత కష్టంగా వుందో వారు చూసివుంటే అర్థమయ్యేది. లెక్చరర్స్‌కు కూడా చెప్పే పరిస్థితిలేదు. మంత్రిగారు ఇప్పటికైనా పరిశీలించి సరైన సమాధానం చెబుతారా ?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :- నా దగ్గర కూడా పుస్తకం వుంది. అర్థం కాకుండా ఏమీ లేదు.

శ్రీ బి. బాల్ రెడ్డి :- సులభంగా వుందని మంత్రిగారు చెబుతున్నారు. కాని విద్యార్థులు, లెక్చరర్స్ కూడా అర్థం కావడంలేదని చెబుతున్నారు కనుక ప్రభుత్వం సులభమైన భాషలో వుండటానికి ఏమి చర్యలు తీసుకుంటుంది ?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :- ఆ సబ్జెక్ట్స్ టీచ్ చేసే వారినే మూడు ప్రాంతాల నుండి ముగ్గురిని సెలక్ట్ చేసి వ్రాయించడం జరిగింది. ఇవి మొన్న మొన్ననే ప్రింట్ అయ్యాయి. యాక్ట్యువల్ గా టీచ్ చేసే వారిచేత వ్రాయించడం జరిగింది. విద్యార్థులు కూడా సిలబస్ ఎక్కువగా వుందని చెప్పారు కాని, ఆవిధమైన రిప్రజెంటేషన్ వచ్చింది కాని భాష గురించి ఎటువంటి రిప్రజెంటేషన్ లేదు.

శ్రీ ఎస్. విజయరామరాజు (నాగూరు) :- నేను కూడా ఈ పుస్తకాలు చూశాను ప్రబంధాల కంటే కఠినమైన భాష వుంది రైలుకు తెలుగు అర్థం ఏమిటో మంత్రిగారు చెబితే నేను చెప్పింది ఉపసంహరించుకుంటాను.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :- ధూమశకటం అంటారు.

శ్రీ ఎ. రామనారాయణరెడ్డి (రాపూరు) :- టెక్స్ట్ బుక్స్ కంటే గైడ్స్ ముందు వస్తున్నాయి. దానిని అరికట్టడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటున్నది ?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :- టెక్స్ట్ బుక్స్ ఇన్ టైంలోనే సప్లయి చేశాము. గైడ్స్ ప్రింట్ చేయకూడదని ఆంక్షలు లేవు. దానిని ఆపలేము.

డా. ఎమ్. వి. మైసూరారెడ్డి (కమలాపురం) :- ఈ పుస్తకాలలో రాజకీయాలు చోటు చేసుకుంటున్నాయి. పదవ తరగతి తెలుగు వాచకంలో డెల్టా సేద్యం కంటే మెట్ట సేద్యం మంచిది అని వ్రాశారు. అంటే మెట్ట ప్రాంతాలకు నీరు అవసరం లేదన్నట్లుగా వుంది కనుక దానిని ఉపసంహరిస్తారా ?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :- నీరు అవసరం లేదని ఎక్కడా చెప్పడం జరగలేదు. మెట్ట సేద్యం లాభసాటిగా వుంటుందంటే...

మిస్టర్ స్పీకర్ :- తరువాత ప్రశ్న...

ప్రశ్న 186 పోస్ట్‌పోన్ చేయబడింది.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి : ఈ ప్రశ్న ఎడ్యుకేషన్ నుండి రెవెన్యూకు రెండు మూడు రోజుల క్రిందటనే ట్రాన్స్‌ఫర్ అయింది. చాలా సమాచారం తెప్పించవలసి వుంది కనుక పోస్ట్‌పోన్‌మెంట్‌ను కోరడం జరిగింది. ఈ సమావేశం లోపుననే

దీనికి సమాధానం చెప్పడం జరుగుతుంది.

BANDIREVU PROJECT

137—

* 802-Q—Sri T. Penchalaiah (Kodur) :- Will the Minister for Major and Medium Irrigation be pleased to state :

(a) whether it is a fact that Rs. 80 lakhs have been sanctioned for Bandirevu project in Obulavaripalle mandal of Cuddapah District: and

(b) if so, the reasons for not starting the work till date?

పెద్దతరహా, మధ్యతరహా, నీటిపారుదల శాఖ మంత్రి (శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి) :

ఎ,బి) లేదండి. ఖరీఫ్ కాలంలో 1000 ఎకరాల ఆరుతడి పంటలకు, రబీ కాలంలో 600 ఎకరాల ఆరుతడి పంటలకు, పారుదల సదుపాయం కల్పించడానికి వీలుగా 1981–82లో ఒక పథకం తయారు చేశారు. దాని అంచనా వ్యయం రూ. 44.64 లక్షలు. ఆ పథకాన్ని ఇంకా మంజూరు చేయలేదు. ఆ చిన్నతరహా నీటి పారుదల పథకాన్ని త్వరలోనే అమలులోనికి వచ్చే యూరోపియన్ ఎకనమిక్ కమ్యూనిటీ సహాయం కోసం చేర్చడమయింది. మంజూరు లభించిన తర్వాత, అటవీ శాఖ ఆమోదం పొంది, దానిని చేపట్టడం జరుగుతుంది.

శ్రీ టి. పెంచలయ్య :- బండిరేవు ప్రాజెక్టు కోడూరు ప్రాంతంలో వున్నది. మా ప్రాంతంలో ఎటువంటి నీరు వనరులు లేవు. టెండర్స్ పిలిచిన తర్వాత కూడా ఫారెస్ట్ క్లియరెన్స్ రాలేదన్న కారణంచేత నిలుపుదల చేశారు. క్లియరెన్స్ ఎప్పుడు వస్తుంది ? అది రావడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి ? ఫారెస్ట్ క్లియరెన్స్ రావలసిన ప్రాజెక్టులు రాష్ట్రంలో ఎన్ని వున్నాయి ?

9-00 a.m.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :- అధ్యక్షా, ఫారెస్టు ఫోర్‌షోర్ ఏరియాలో సబ్మెర్షన్ వుండడం వల్ల, 80 ఎకరాలు, ట్యాంక్ బండ్ 5 ఎకరాలు, యిలా అన్ని ఫారెస్ట్‌లో ఫోర్షవ్‌గా వున్నవి గాబట్టి యీ పథకాన్ని ఫారెస్టు క్లియరెన్సు లేనిదే స్టార్టు చేయడానికి వీలు లేదు. కంజర్వేటరు ఆఫ్ ఫారెస్టు గవర్నమెంటు ఆఫ్ యిండియా నుండి ఫారెస్టు క్లియరెన్సు తెప్పించడానికి 1982, 83, 84, 85 లలో కూడా ఫాలో అప్ లెటర్సు వ్రాయడం జరిగింది. ఫారెస్టు క్లియరెన్సు వచ్చిన తరువాత వెంటనే యీ పథకాన్ని యూరోపియన్ ఎకానమిక్ కమ్యూనిటీ సహాయం క్రింద చేపట్టడం జరుగుతుంది.

శ్రీ టి. పెంచలయ్య :- ఈప్రాజెక్టు క్రిందపైపునదాదాపు 250ఎకరాలు ఫారెస్టు కొరకు నిర్దేశించేదానికి అక్కడ వున్న ప్రజలు గాని రెవిన్యూ బోర్డుగాని ఒప్పుకొని యివ్వ డానికి సిద్ధంగా వున్నారు. అంటే ఎంత అయితే మునిగిపోతుందో అంతకంటే రెండింతలు క్రింది పై పున యిచ్చేదానికి అవకాశం వుంది. అయినప్పుడు క్లియరెన్సు యిచ్చే దానికి ఫారెస్టు వారికి ఏమి ఆక్షేపణ వుందో మంత్రిగారు తెలియజేస్తారా ?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :- వారు చెప్పిన సూచనను పరిశీలించి, ఫారెస్టు అధికారులతో, వారితో కూర్చుని కూలంకషంగా ఆ విషయం చర్చించి ఆ విధంగా ఏర్పాటు చేస్తాము.

## INCOME FROM TEMPLES

138—

*2780-Q-Sri M. Omkar (Narasamapet):- Will the Minister for Endowments and Housing be pleased to state :

(a) the number of temples in the State that are having Rs 1, 00, 000/- or (more than one lakh) net income :

(b) whether a list of such temples with their names and gross income and net income and income from Agriculture; and from pilligrims will be placed on the Table of the House; and

c) whether such income will be invested or utilised for the developmental works?

దేవాదాయ, గృహ నిర్మాణ శాఖ మంత్రి : శ్రీ ఎన్. యతిరాజారావు :-

ఎ. మొత్తం 92 దేవాలయాలు వున్నాయి.

బి. దేవాలయం పేరు, మొత్తం ఆదాయం, నికర ఆదాయం, వ్యవసాయ భూముల నుండి లభించే ఆదాయం, యాత్రికుల నుండి లభించే ఆదాయం తెలిపే వివరాలను సభా సమక్షంలో వుంచడమయింది.

సి. మిగులు నిధులను బ్యాంకులలో పెట్టుబడి పెట్టడం జరుగుతున్నది. అంతే కాక ప్రభుత్వం సేకరించే రుణాలలో మదుపు చేయడం కూడా జరుగుతున్నది.

| Sl. No. 1 | Name of the temple 2 | Gross Income 3 | Net Income 4 | Income from Agricultural lands. 5 | Income from Piligrims 6 |
|---|---|---|---|---|---|
| 1. | Srikakulam Dist. Sri Suryanarayana Swamy Temple, Arasavalli Village. | 4,50,741-14 | 1,13,211-77 | 3,06,365-24 | 4,635-00 |
| 2. | Vizianagaram Dist, Sri Venkateswara & Kodandarama Swamy Temple, Thotapalli. | 5, 22,485-18 | 1,27,799-68 | 2,275-00 | 2,99,558-10 |
| 3. | Vizag Dist. Sri Varahalakshminarasimha swamy Temple, Simhachalam. | 80,35,745-00 | .. .... | 1,22,357-22 | 12,22,980-58 |
| 4. | Sri Jagannadha Swamy Temple, Vizag town | 1,48,500-00 | .. .... | 2,410-00 | 1,36,110-00 |
| 5. | Sri Kanakamahalakshmi Ammavari Temple, Vizag. | 8,46,500-00 | 2,16,500-00 | ........ | 6,47,200-00 |
| 6. | Sri Venkateswara swamy Temple, Fort, Visakhapatnam town. | 4,01,441-54 | 2,47,370-00 | ........ | 2,25,446-80 |

Statement

| Sl. No. 1 | Name of the temple 2 | Gross Income 3 | Net Income 4 | Income from Agricultural lands. 5 | Income from Pilgrims 6 |
|---|---|---|---|---|---|
| | East Godavari Dist. | | | | |
| 7. | Sri Veera Venkata Satyanarayana Swamy Temple, Annavaram. | 1,51,64,504-48 | 1.07,97,614-48 | 19,327-00 | 84,05,551-15 |
| 8. | Sri Bheemeswara Swamy Temple, Draksharama. | 5.33,985-92 | 3,80,393-00 | 1,93,662-31 | 94,271-45 |
| 9. | Sri Maridamma Ammavari Temple. Peddapuram. | 5,24,251-94 | 2,64,557-00 | . | 2,04,760-00 |
| 10. | Sri Veereswara swamy Temple, Muramalla | 4,15,233-26 | 2,39,982-00 | 1,61,816-30 | 44,828-20 |
| 11. | Sri Jaganmohini Kesava and Gopala Swamy temple, Ryali. | 3,93,636-00 | 2.70,255-00 | 34,952-00 | 16,341-70 |
| 12. | Sri Lakshminarasimha Swamy Temple, Antervedi. | 3,76,566-04 | 1,99 860-53 | 1 34,349-61 | 28,957-40 |
| 13. | Sri Venkateswaraswamy temple, Amalapuram, | 2,34'560-32 | 1.69'831-33 | 5,900-00 | 1.77,105-47 |

| Sl. No. 1 | Name of the temple 2 | Gross Income 3 | Net Income 4 | Income from Agricultural land 5 | Income frym Pilgrims 6 |
|---|---|---|---|---|---|
| 14. | Sri Venkateswara Swamy Temple, Vadapalli. | 1,70,477-66 | 1,48,772-68 | 4,720-00 | 28,668-00 |
| 15. | Sri Umakoppeswara Swamy Temple, Palinda. | 1,95,106-58 | 1,61,141-74 | 79,086-00 | 28,875-00 |
| 16. | Sri Kukkuteswara swamy Temple, Pithapuram. | 1,65,431-17 | 1,27,374-00 | 86,910-00 | 38.774-00 |
| 17. | Sri Venugopala swamy Temple, Angara. | 4,03.297-22 | 2,45,127-00 | 1,97,680-80 | |
| 18. | Sri Talupulamma Ammavari Temple, Lovakothur Village, | 5,74,372-36 | 3,27,952-00 | | 3,24,341-00 |
| | West Godavari Dist. | | | | |
| 19. | Sri Venkateswara Swamy Temple, Dwarakatirumala. | 81,42,060-05 | 20,01,010-08 | 93.425-10 | 33,80,595-95 |
| 20. | Sri Madanagopala swamy Temple, Ballipadu. | 4,61,102-86 | 2,42,219-58 | 1,61,841-09 | 200-00 |

Statement

| Sl. No 1 | Name of the temple 2 | Gross Income 3 | Net Income 4 | Income from Agricultural lands. 5 | Income from Pilgrims 6 |
|---|---|---|---|---|---|
| 21. | Sri Ksheeraramalingeswara swamy Temple. Palakol: | 5,37,344-81 | 2,62,882-61 | 1,07,371-80 | 54,635-90 |
| 22. | Sri Rameswara swamy Temple Achanta. | 2,96,764-34 | 1,79,763-00 | 1,22,406-25 | 10,862-92 |
| 23. | Sri Someswara & Jynardhana swamy Temple, Gunupudi. | 3,12,939-82 | 2,15,706-78 | 1,77,790-07 | 57,001-94 |
| 24. | Sri Audikesava and Embermanar Temple. Narsapuram. | 2,92,456-90 | 1,84,276-47 | 1,26,713-80 | 12,132-10 |
| 25. | Sri Kesava swamy Temple, Kothalaparru. | 1,65,991-00 | 1,19,797-63 | 67,411-00 | 239-00 |
| 26. | Sri Rameswara swamy Temple, Nattarameswaram. | 2,13,448-55 | 1,43,653-47 | 1,25,225-72 | 10,172-30 |
| 27. | Sri Venkateswara swamy Temple, Kallakuru. | 1,71,320-28 | 1,52,006-93 | 1,13,045-15 | 42,385-20 |

Krishna Dist.

| Sl. No. 1 | Name of the temple 2 | Gross Income 3 | Net Income 4 | Income from Agricultural land 5 | Income frym Pilgrims 6 |
|---|---|---|---|---|---|
| 28. | Sri Durga Malleswara swamy Temple, Vijayawada. | 52,69,941-80 | 14,82,459-62 | 1,87,765-00 | 36,02,386-00 |
| 29. | Sri Venkateswara swamy Temple, Labbipet, Vijayawada. | 3,67,920-19 | 61,619-69 | ........ | 2,55,006-00 |
| 30. | Sri Durganageswara swamy Temple, Pedakallepalli | 5.06,831-82 | 20,789-79 | 3,46,523-00 | 2,410-00 |
| 31. | Sri Venkateswara swamy Temple; Gudivada, | 4,46,520-09 | 91,670-39 | ........ | 3,80,134-00 |
| 32. | Sri Venkateswara swamy Temple, Tirumalagiri, | 3,72,693-50 | 22,306 80 | 3.716.00 | 1,94,846-00 |
| 33. | Sri Balanjaneya swamy Temple, Machavaram. Vijayawada. | 3,24,463-16 | 2,46 264-86 | ........ | 2,27,350-80 |
| 34. | Sri Venkateswara swamy Temple, Bacnupet, Machilipatnam. | 4,47,168-43 | 2,85,297.89 | 2,22,889-00 | 40,773-00 |

Statement

| Sl. No. 1 | Name of the temple 2 | Gross Income 3 | Net Income 4 | Income from Agricultural lands. 5 | Income from Pilgrims 6 |
|---|---|---|---|---|---|
| 35. | Sri Venkateswara swamy Temple, Brahmin Street, Vijayawada town. | 1,62,430-66 | 24,850-38 | 63,473-00 | 16,204-00 |
| 36. | Sri Kakuleswara swamy Temple, Srikakulam Village. | 94,194-26 | 1,144-85 | 73.993-00 | 277-00 |
| 37. | Sri Lakshmipathi swamy Temple, Pedamukthevi. | 1,27,963-48 | 12,453-27 | 1,26,980-00 | 1,750-00 |
| 38. | Sri Yogananda Lakshminarasimha swamy Temple, Vedadri. | 3,42,559-20 | 2,20,376-06 | 26,467-00 | 1,65,474-90 |
| 39. | Sri Venugopala swamy Temple, Thotlavalluru. | 2,46,726-96 | 1,08, 077-25 | 1,06,881-40 | |
| | GUNTUR DIST. | | | | |
| 40. | Sri Jagannadha swamy etc., temples' Guntur. | 6,24,935-49 | 1,04,158-18 | 20,600-00 | 3,36,300-00 |

| Sl. No. 1 | Name of the temple 2 | Gross Income 3 | Net Income 4 | Income from Agricultural lands. 5 | Income from Pilgrims 6 |
|---|---|---|---|---|---|
| 41. | Sri Bhavanarayana swamy Temple, Ponnur. | 4,71,443-53 | 90,878-05 | 4,54,697-00 | 791-00 |
| 42. | Sri Malleswara swamy Temple, Pedakakani. | 5,63,128-75 | 41,350-02 | 16,800-00 | 5,62,405-00 |
| 43. | Sri Padmavathi Sametha Venkateswara swamy Temple, Vikuntapuram, Tenali | 7,42,745-00 | 94,542-20 | 2,306-60 | 5.89,192-31 |
| 44. | Sri Lakshminarasimha swamy Temple, Mangalagiri. | 3,31,032-27 | 20,300-00 | 1.69,633-00 | 1,00,460-00 |
| 45. | Sri Sahasra Lingeswara-swamy Temple, Ponnur town. | 2,40,187-30 | 23'982-19 | 76,654-00 | 85,818-00 |
| 46. | Sri Amareswara swamy Temple, Amaravathi. | 3,42,280-10 | 1,58,199-42 | 2,10,805-00 | 84,000-00 |
| 47. | Sri Trikoteswara swamy Temple, Kotappakonda. | 2,69,970-63 | 6,255-30 | 9.218-00 | 1,81,769-00 |

Statement

| Sl. No. 1 | Name of the temple 2 | Gross Income 3 | Net Income 4 | Income from Agricultural land 5 | Income frym Pilgrims 6 |
|---|---|---|---|---|---|
| 48. | Sri Lakshminarasimha swamy Temple, R. Agraharam. Guntur. | 3,31,233-00 | 1,46,768-99 | 36,862-31 | ........ |
| | PRAKASAM DISTRICT ; | | | | |
| 49. | Sri Malyadri Lakshminarasimha swamy Temple, Malakonda. | 2,51,176-90 | 71,181-15 | 3,547-00 | 52,129-75 |
| | NELLORE DISTRICT : | | | | |
| 50. | Sri Venugopala swamy temple, Moolapet. | 1,25,096-00 | ........ | 1,85.971-00 | 3-425-00 |
| 51. | Sri Talpagiri Ranganadha swamy temple, Nellore. | 2,27,246-92 | 59,783-00 | 97,273-70 | 94,435-75 |
| 52. | Sri Mallikarjuna Kamakshitai temple, Zonnawada. | 6,26,146-76 | 1,39 905-76 | 79,985-29 | 5,36,991-20 |
| 53. | Sri Penusila Lakshminarasimha swamy temple, Penchalakona. | 5,87,400-00 | 1,98,900-00 | 2,124-40 | 4,07,174-77 |

| Sl. No. 1 | Name of the temple 2 | Gross Income 3 | Net Income 4 | Income from Agricultural land 5 | Income frym Pilgrims 6 |
|---|---|---|---|---|---|
| 54. | Sri Udayakaleswara swamy temple, Gandavaram. | 1,17,130-00 | ........ | 17,309-45 | 2,598-00 |
| 55. | Sri Kodandarama Swamy temple, Buchireddipalem. | 1,28,894-41 | 38,024-00 | 63.965,75 | ........ |
| 56. | Sri Vedagiri Lakshminarasimha swamy temple, Narasimhulukonda. | 1.46,440-00 | ........ | ........ | 1,11,289-05 |
| 57. | Sri Chengalamma Parameswari Ammavari temple,Sullurupet. | 1,35,775-46 | ........ | 273-00 | 1,04,239-85 |
| | KURNOOL DISTRICT : | | | | |
| 58. | Sri Bramaramba Mallikarjuna swamy Temple. Srisailam. | 2.61,73,157-00 | 10,09,062-00 | 23.000.00 | 14,30,000-00 |
| 59. | Sri Mahanandeswara swamy Temple, Mahanandi. | 16,83,348-19 | ........ | 2,16,238-09 | 10,22,438-51 |

| Sl. No. 1 | Name of the temple 2 | Gross Income 3 | Net Income 4 | Income from Agricultural land 5 | Income frym Pilgrims 6 |
|---|---|---|---|---|---|
| 60. | Sri Narasimha swamy Temple. Urukonda. | 3,52,877-83 | . ... | 58,755-85 | 2,94,121-98 |
| 61. | Sri Lakshminarasimha swamy Temple, Ahobilam. | 2,73,868-06 | . ..... | 55,586-06 | 2,18,280-10 |
| | ANANTHAPUR DISTRICT : | | | | |
| 62. | Sri Lakshminarasimhaswamy Temple. Kadiri. | 10,45,640-69 | 1,46,208-09 | 61,815-00 | 1,95,182-92 |
| 63. | Sri Nettikpnti Anjaneya swamy Temple, Kasapuram. | 5,41,976-98 | 1,27,801-90 | 6,740-00 | 4,75,04-16 |
| 64. | Sri Lakshminarasimha swamy Temple, Eennahobilam. | 2,41,681-63 | 31,723-82 | 1,89,295-83 | 52,386-60 |
| | CHITTOOR DISTRICT : | | | | |
| 65. | Sri Kalahastheeswara swamy Temple, Srikalahasthi. | 25,16,380-12 | 1,18,980-00 | 1,01,000-00 | 5.95,000-00 |

| Sl. No. 1 | Name of the temple 2 | Gross Income 3 | Net Income 4 | Income from Agricultural lands. 5 | Income from Pilgrims 6 |
|---|---|---|---|---|---|
| | CUDDAPAH DISTRICT : | | | | |
| 66. | Sri Agastheswara swamy Temple, Proddutur. | 3,12,106-62 | 45,932-05 | 3-895-00 | 4,171-65 |
| | KHAMMAM DISTRiCT : | | | | |
| 67. | Sri Seetharamachandra Swamy Devasthanam. Bhadrachalam. | 59,79,980-85 | 4,36,859-09 | 33,64,125-22 | 26,15,855-63 |
| 68. | Sri Balaji Venkateswara Swamy Temple, Annapureddipalli. | 3,95,489-22 | 2,232-22 | 1,90,000-00 | 2,04-000-00 |
| 69. | Sri Venkateswara swamy Temple, Jamalapuram. | 6,77,037-42 | 23,925-42 | 2,550-00 | 2,95,785-91 |
| | NALGONDA DISTRICT : | | | | |
| 70. | Sri Lakshminarasimha swamy Devasthanam, Yadagirigutta. | 85,46,886-58 | 13-12,723-70 | 17,072-80 | 80,35,093-63 |

| Sl. No. 1 | Name of the temple 2 | Gross Income 3 | Net Income 4 | Income from Agricultural land 5 | Income frym Pilgrims 6 |
|---|---|---|---|---|---|
| | WARANGAL DISTRICT : | | | | |
| 71. | Sri Mallikarjuna Swamy Temple, Komaravalli. | 6,95,339-40 | 1,80,938-18 | 88,959-70 | 6,06,379-70 |
| 72. | Sri Mallikarjuna swamy Temple, Inavolu. | 6,25,461,59 | 3,23,552-50 | 5,000-00 | 3,10,000-00 |
| 73. | Sri Veerabhadra swamy Temple, Koravi. | 3,21,505-00 | 50,394-00 | 2,000-00 | 2,50,000-00 |
| 74. | Sri Bhadrakali Temple, Warangal. | 2,88,930-63 | . | . . . | 62-084-75 |
| 75. | Sri Sammakka Saralamma Jathara, Medaram. | 10,84,488-90 | .... . | . .. | 7,50,000-00 |
| | KAREEMNAGAR DISTRICT. | | | | |
| 76. | Sri Rajarajeswara swamy Devasthanam, Vemulawada. | 81,83,608-90 | 8,16,914-40 | 1,33,151-28 | 37,14,789-78 |

| Sl. No. 1 | Name of the temple 2 | Gross Income 3 | Net Income 4 | Income from Agricultural lands. 5 | Income from Pilgrims 6 |
|---|---|---|---|---|---|
| 77. | Sri Lakshminarasimha swamy Temple, Dharamapuri. | 3,07,312-95 | 60,530-91 | ........ | 1,47,782-04 |
| 78. | Sri Anjaneya swamy Temple, Kondagattu (V) | 3,48,533-30 | 33,199-55 | 83,830-20 | 2,64,703-10 |
| | MAHABOOBNAGAR DISTRICT : | | | | |
| 79. | Sri Venkateswara swamy Temple, Palem. | 3,73,160-96 | 1,13,913-96 | 19,450-00 | 1,63,820-65 |
| 80. | Sri Lakshmi Venkateswara swamy Temple, Manyamkonda. | 4,84,355-00 | ........ | ........ | 3,77,000-00 |
| | ADILABAD DISTRICT : | | | | |
| 81. | Sri Gyanasaraswathi Ammavari Temple, Basara. | 3,79,815-30 | 78,811-30 | 4,522-00 | 3,43,878-00 |
| 82. | Sri Satyanarayana swamy Temple, Gudem. | 2,25,992-81 | ........ | 1,89,323-70 | 36,669-11 |

| Sl. No. 1 | Name of the temple 2 | Gross Income 3 | Net Income 4 | Income from Agricultural lands. 5 | Income from Pilgrims 6 |
|---|---|---|---|---|---|
| | TWIN CITIES. | | | | |
| 83. | Sri Seetharamachandra Maharaj Temple, Seetharambagh, Hyderabad. | 1,56,699-00 | 3,740-00 | 61,000-00 | |
| 84. | Sri Ganesh Temple, Secunderabed. | 5,65,590-80 | | | 4,03,714-75 |
| 85. | Sri Ujjaini Mahankali Temple, Secunderabed. | 6,02 391-64 | 1,40,603-64 | | 4,73,789-77 |
| 86 | Sri Lakshminarayana Swamy Temple, Somasundaram St., Secunderabad. | 2,78,060-88 | | | |
| 87. | Sri Jagannadha Swamy Ramgopal trust, Secundrabad. | 3,63,779-00 | 76,237-00 | ... | |
| 88. | Sri Yellamma Pochemma Temple, Balkampet, Hyderabed. | 7,06,879-09 | 2,24,567-09 | .. | |

| Sl. No. 1 | Name of the temple 2 | Gross Income 3 | Net Income 4 | Income from Agricultural land 5 | Income frym Pilgrims 6 |
|---|---|---|---|---|---|
| 89. | SriVenkateswara Swamy Temple, Chikkadapally, Hyderabed. | 10,67,796-86 | 4'39-959-20 | ...... | 7,16,175-86 |
| 90. | Sri Jain Parasanth Swethamber Mandir, Charkamao, Hydarabad. | 2.82,275-83 | 65,255-39 | 2,07,955-08 | 74,320-75 |
| | MEDAK DISTRICT : | | | | |
| 91. | Sri Lakshminarasimha swamy Temple, Nacnaram. | 6,47,303-00 | ... .... | 1,000-00 | 4 56,000-05 |
| 92. | Sri Veerabhadra swamy temple, Bonthapalli. | 3,12,226-10 | 37,339-34 | 99,437-75 | 2,12,788-35 |

Note : Where there is no net income it mst be deemed thatthey are in deficit budget and the expenditure is met from the funds leftover during last year

శ్రీ యం. ఓంకార్ :- మంత్రిగారు విశదమైనటువంటి పట్టికను సభ ముందు వుంచారు, కాని యిందులో తిరుపతి దేవస్థానము ప్రసక్తి లేదు.

శ్రీ యన్. యతిరాజారావు :- టి టి డి. కి సెపరేట్ యాక్టు వుంది. ఇవి ఎండోమెంటు కమీషనరుకు సంబంధించినంత వరకు వివరాలు.

శ్రీ యం. ఓంకార్ :- తిరుపతి దేవస్థానం పరిపాలనా రీత్యా వేరే వున్నప్పటికీ మన లెక్కల్లోకి రావాలిగదా.

శ్రీ ఎన్. యతిరాజారావు :- కావాలంటే ఆ వివరాలు తరువాత తెలుపుతాను.

శ్రీ యం. ఓంకార్ :- సంతోషం, తరువాత తెలుపమని కోరుతున్నాను. నా ప్రధానమైనటువంటి వుద్దేశం ఏమంటే, కోట్ల రూపాయలు ప్రతి సంవత్సరము మన దేవాలయాల మీద వస్తున్నది. ఇక్కడ యిచ్చిన గ్రాస్ యిన్కం నెట్ యిన్కం చూచి నట్లయితే ఒక విషయం స్పష్టంగా తెలుస్తుంది. దుబారా ఖర్చు చాలా ఎక్కువగా జరుగుతున్నది. మిస్అప్రోప్రియేషను అంతులేకుండా జరుగుతావుంది. కనుక మొదటి పాయింటు ఏమంటే, ఈ డబ్బును యిప్పుడు వినియోగపరచిన రీతిలో చేస్తే మన అభివృద్ధి కార్యక్రమాలకు సరిపోదు. అలా గాకుండా యావత్తు డబ్బును మన అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం వినియోగించడానికి ప్రభుత్వం చర్య తీసుకుంటుందా ? రెండవది పెద్ద పెద్ద దేవాలయాలలో దుర్వినియోగం గురించి అనేక కంప్లైంట్సు యిచ్చారు. వాటి అన్నింటిని విచారించి చర్య తీసుకున్నారా ? ఎన్ని కంప్లైంట్సు మీ వద్ద పెండింగులో వున్నవి ?

శ్రీ యన్. యతిరాజారావు :- ఎన్ని కంప్లైంట్సు వచ్చినవనే వివరాలు నా వద్ద లేవు. బ్యాంకులో పెట్టిన తరువాత వారు ఏదైనా డెవలప్‌మెంట్ యాక్టివిటీస్ కొరకు వినియోగిస్తూ వుండవచ్చు, లేకపోతే వారు ఏవైనా డెవలప్‌మెంటు లోన్స్ ఫ్లోట్ చేసి నప్పుడు, గవర్నమెంటు ఆఫ్ యిండియా గాని స్టేటు గవర్నమెంటు గాని యిచ్చినప్పుడు సబ్‌స్క్రైబ్ చేయడం జరుగుతుంది. వాటిల్లో కొంత ఎస్టాబ్లిష్‌మెంటు చార్జెస్ ఎక్కువ వున్న మాట వాస్తవమే. వాటిని తగ్గించడానికి యీ మధ్యన చర్య తీసుకోవడం జరిగింది ఏ పరిస్థితులలోను 25 నుండి 30 పర్సెంటుకు మించి ఎస్టాబ్లిష్‌మెంటు చార్జెస్ కాకూడదని చెప్పడం జరిగింది. వచ్చిన దానిలో కనీసం 50 పర్సెంటు పైన యాత్రికుల సౌకర్యాల మీద ఖర్చు పెట్టాలని సూచన ఇవ్వడం జరిగింది. ఈ మధ్యన ఎండోమెంటు కమీషను వారు రిపోర్టు యివ్వడం జరిగింది. దానిని పరిశీలిస్తున్నాము. తరువాత సమగ్రమైనటువంటి నివేదిక ద్వారా మీ ముందుకు వస్తానని మనవి చేస్తున్నాను.

శ్రీ యం. దామోదర్ రెడ్డి (జహీరాబాద్) :- ప్రభుత్వం యీ మధ్యన ఎక్స్ ఛీఫ్ జస్టిస్ చల్లా కొండయ్య గారిని మొత్తం తిరుపతి దేవస్థానం గురించి పరిశీలించి ఒక నివేదిక సమర్పించమని ఆజ్ఞాపించిన విషయం అందరికీ తెలుసు. వారు రిపోర్టును సబ్మిట్ చేశారా ? చేస్తే దాని కాపీని యీ సమావేశము ముగిసే లోపల సభావేదికపై పెడుతారా ?

శ్రీ యస్. యతిరాజారావు :- చల్లా కొండయ్య కమీషను తిరుపతి దేవస్థానం గురించి వేయలేదు. అంతకు ముందు దేవాలయాల భూములు ఎట్లా వినియోగించారనే దాని గురించి, దేవాలయాల ఆస్తులు గురించి దేవాలయాలలో వుండే పరిపాలన గురించి ఆ కమీషనును వేయడం జరిగింది. టి టి డి. కి సంబంధించిన విషయాలు యీ మధ్యన కొన్ని వస్తే వాటిని కూడా వారికి యివ్వడం జరిగింది. వాటిని ప్రత్యేకించి విచారించుమని చెప్పడం జరిగింది. మొత్తం మీద 7వ తేదీనాడు చల్లా కొండయ్యగారు నివేదికను అందజేయడం జరిగింది. అది ప్రభుత్వ పరిశీలనలో వుంది. పరిశీలన అయిన తరువాత సభా సమక్షములో వుంచడం జరుగుతుంది.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి (నర్సికెల్) :- మంత్రిగారు సభ ముందు పెట్టిన స్టేట్ మెంటులో సింహాచలం దేవస్థానం ఆదాయం – గ్రాస్ యిన్కం 80, 85, 745 రూపాయలు అని చెప్పారు. నెట్ యిన్కం నిల్ అన్నారు.

శ్రీ యస్. యతిరాజారావు :- ఆరు దేవస్థానాలకు సంబంధించి ఆ యిన్ఫర్మేషను మిస్ అయింది.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :- నెట్ యిన్కం స్వాహా చేయబడిందా ?

శ్రీ యస్. యతిరాజారావు :- 92 టెంపుల్స్‌లో 6 టెంపుల్స్‌కు మాత్రం ఫిగర్స్ సప్లయి చేయబడలేదు. అగ్రికల్చరల్ యిన్కం చూపించడం జరిగింది.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :- వివరాలు యివ్వలేదన్నారు వివరాలు లేకుండా ఎట్లా వచ్చిందో నాకు అర్థం కావడం లేదు. యాదగిరిగుట్ట విషయములో అదే పరిస్థితి వుంది రు. 85 లక్షల గ్రాస్ యిన్కం వుంటే నెట్, యిన్కం తక్కువగా వుంది. ఒక చోట మూడు లక్షల గ్రాస్ యిన్కంవుంటే రెండు లక్షల నెట్ యిన్కం వుంది. ఒక చోట నెట్ యిన్కం మొత్తంగానే పోయింది. ఖర్చుకు పరిమితి అనేది ఏమిలేదా ? యాత్రికుల మీద ఎంత ఖర్చు పెడుతున్నారనేది చూపించ లేదు. యాత్రికుల నుండి వచ్చిన ఆదాయం చూపించారు గ్రాస్ యిన్కంకు నెట్ యిన్కంకు యింత తేడా ఎందుకు వస్తుంది ?

శ్రీ యస్. యతిరాజారావు :- టోటల్ ఆదాయమును గ్రాస్ యిన్కం అంటారు

ఖర్చులు పోను మిగతా ఆదాయమును నెట్ యిన్కం అని చెప్పడం జరుగుతుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- రు. 5 లక్షల ఆదాయం వచ్చిన చోట రెండు లక్షల మిగిలివుంది. రు. 85 లక్షలు వచ్చిన చోట 18 లక్షలే మిగిలి వుంది. 80 లక్షలు వచ్చిన చోట డబ్బు అసలే మిగులకుండా పోయింది. కారణం ఏమిటీ అని అడుగు తున్నాను.

శ్రీ యస్. యతిరాజారావు :- ఆరు, ఏడు టెంపుల్స్‌కు మాత్రము మిస్అయి వుంది. ఆ వివరాలు సభ్యులకు అందజేస్తాను, తరువాత 92 టెంపుల్స్‌లో ఎనిమిదింటికి మాత్రము యిన్ఫర్మేషను మిస్సింగ్ వుందని మనవి చేస్తున్నాను. అయినా అగ్రికల్చరల్ యిన్కం చూపించడం జరిగింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- మిస్సింగు ఉన్నదానిని గురించి నేను అడగడం లేదు. నెట్ ఇన్‌కంకు, గ్రాస్ ఇన్‌కంకు చాలా వ్యత్యాసం ఉంది. ఎందుకు ఉంది? అన్ని దేవాలయాలకు సమానంగా కాకుండా కొన్ని దేవాలయాలకు ఎక్కువ ఖర్చు పెట్టడం సాంప్రదాయమా? అన్ని దేవాలయాలకు ఖర్చు కొంచెము ఇంచుమించుగా సమానంగా ఉండాలి. పిలిగ్రిమ్సుకు మీరు ఏర్పాటు చేసిన సౌకర్యాలకు ఎంత ఖర్చు పెట్టారు?

శ్రీ ఎ. నరేంద్ర :- మంత్రిగారు ఇచ్చిన రిపోర్టు ఒకలాగ ఉంది. సభలో మంత్రిగారు సమాధానం చెబుతున్నది మరొకటి. 5, 6 టెంపుల్సు అంటున్నారు. 16 దేవాలయాలకు సంబంధించి నెట్ ఇన్‌కం చూపించలేదు - వారు ఇచ్చిన స్టేట్‌మెంట్సు లో. నెట్ ఇన్‌కం చూపించనివి ఏవైతే ఉన్నాయో అవి డెఫిసిట్‌లో ఉన్నట్లు లెక్క. సమాచారం అందలేదు, వచ్చిన తరువాత సభముందు పెడతాను అని అంటున్నారు. సమాచారం అందలేదనేది కాదు. డెఫిసిట్‌లో ఉందని కూడా వ్రాసి ఉన్నది. సింహా చలం దేవస్థానానికి వచ్చిన గ్రాస్ ఇన్‌కం రు. 80 లక్షలు కాకుండా యాత్రికుల ద్వారా వచ్చినటువంటిది రు. 12 లక్షల వేరే వుంది. ఈ విధంగా వచ్చిన ఆదాయాన్ని ఏ ఏ కార్యక్రమాలకు వినియోగించారు. డెఫిసిట్ వచ్చిందా? లేకపోతే ఎందుకు నెట్‌ఇన్‌కం వ్రాయలేదు. ఆ డబ్బు ఏమి అయింది? వాస్తవానికి ఇంకేమైనా ఖర్చుల క్రింద అయిందా? లేకపోతే అసలు లెక్కలు లేకుండా పోయిందా?

శ్రీ ఎస్. యతిరాజారావు :- 6 కావచ్చు లేక 16 కావచ్చు. వారు చెప్పింది నేను వెరిఫై చేస్తాను. ఈ స్టేట్‌మెంటు 92 దేవాలయాలకు సంబంధించి నటువంటిది అందువల్ల పరిశీలించలేక పోవచ్చు.

శ్రీ ఎ. నరేంద్ర :- 16 దేవాలయాలకు సంబంధించి డెఫిసిట్ ఉంది. ఆ

స్టేట్‌మెంటు సభముందు పెట్టారు. మంత్రిగారు 6 దేవాలయాలకు లేదని చెప్పాను. 16 దేవాలయాలకు లేదని స్పష్టంగా వారు లిఖితపూర్వకంగా సభలో పెట్టారు. అది పరిశీలించకుండా పెట్టారా ?

మిస్టర్ స్పీకరు :- మీరు చెప్పింది మంత్రిగారు చూడాలి కదా.

శ్రీ ఎ. నరేంద్ర :- ఇది వారికి వచ్చిన సమాచారమే కదా. డెఫిసిట్ ఉందా లేకపోతే కనిపించకుండా పోయిందా ? లెక్కలు ఎందుకు ఇవ్వలేదు ? అందినవి 5, 6 టెంపుల్స్ అని మంత్రిగారికి ఇన్‌ఫర్మేషను వచ్చింది. ఇక్కడ స్టేటుమెంటులో 16 దేవాలయాలు అని ఉంది. ఎందువల్ల నెట్ ఇన్‌కం వ్రాయలేదు ?

శ్రీ ఎన్. యతిరాజారావు :- శ్రీ ఓంకార్‌గారు ఆదాయం గురించి అడగడం జరిగింది. దానిని నెట్ ఇన్‌కం కాలంలో డెఫిసిట్ అని నోటులో వ్రాయడం జరిగింది. దానిని పాయింటు అవుట్ చేయడం జరిగింది. వివరాలు తెప్పించాలని ఎందుకు చెప్పాను అంటే...

శ్రీ ఎ. నరేంద్ర :- సభలో రెండు సమాధానాలు వస్తున్నాయి. అసలు నెట్ ఇన్‌కం అనేది ఉందా లేదా ? లేదని ఎందుకు చెప్పారు? అనే వివరాలు తెప్పించి ఇవ్వడం. వచ్చే ఇన్‌కం - నెట్ ఇన్‌కం కాని పిలిగ్రిమ్సు మీద వచ్చే ఇన్‌కం కాని — ఈ రెండింటిని అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగిస్తున్నారా? దేనికి ఉపయోగిస్తున్నారు?

**Sri N. Yethirajarao :- I will furnish the information**

ఆ ఫిగర్సు మీకు ఇస్తాము అని చెబుతున్నాను కదా. 6 కాని 16 కాని — వాటికి సంబంధించిన వివరాలు ఏవైతే ఉన్నాయో — ఎక్కడైతే నెట్ ఇన్‌కం ఫర్నిష్ చేయలేక పోయామో వాటికి సంబంధించి ఇస్తాము. ఎందుకు ఇవ్వలేదో కారణాలు కూడా తెలియ జేస్తాను.

శ్రీ ఎ. నరేంద్ర :- ఈ ప్రశ్నకు పోస్టుపోన్ చేయండి,

శ్రీ ఎన్. యతిరాజారావు :- దీనిని గురించి పోస్టుపోన్ చేయవలసిన అవసరం లేదు.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :- నెట్ ఇన్‌కం ఇవ్వని దేవాలయాల సమస్య వేరు అది తరువాత ఇవ్వండి. ఉదాహరణకు — లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం, యాద గిరిగుట్ట ఉంది. రు. 85, 46, 866-58 పైసలు గ్రాస్ ఇన్‌కం ఉంది.

రు,13, 12 728-70పైసలు నెట్ ఇన్‌కం ఉంది. ఈ గ్రాస్ ఇన్‌కంకు నెట్ ఇన్‌కంకు చాలా తేడా ఉంది. వారు 25, 30 పర్సెంటు కన్నా మించకూడదని అన్నారు. కాని ఇక్కడ 80పర్సెంటు ఎస్టాబ్లిష్‌మెంటులో పోతున్నది. ఎస్టాబ్లిష్‌మెంటేనా లేకపోతే ఎస్టాబ్లిష్‌మెంటుతో బాటు దేవాలయాల పునరుద్ధరణ, యాత్రికుల సౌకర్యాల కోసం చేసే కార్యక్రమాలన్నీ కలిపి గ్రాస్ ఎక్స్‌పెండించరు తీసివేయగా మిగిలిన డబ్బు బ్యాంకులో వేసినది. అది మంత్రిగారు వివరిస్తారా?

శ్రీ ఎన్. యతిరాజారావు :- లడ్డులు అమ్ముతారు. అది గ్రాస్ఇన్‌కం క్రింద ట్రీట్ చేయడం జరుగుతుంది. దానికి అయిన ఖర్చులు అన్నీ తీసివేసిన తరువాత మిగిలింది నెట్ ఇన్‌కం. గ్రాస్ ఇన్‌కం నుంచి జీతాలు ఇవ్వడం జరుగుతుంది. అదే విధంగా వేరే సేవలకు సంబంధించిన ఖర్చు జరుగుతుంది. వీటన్నింటికి అయిన ఖర్చులు పోను మిగిలిన దానిని నెట్ ఇన్‌కం అంటారు. ఏవైతే పర్చేజెస్ ఉంటాయో అవి కూడా తీసివేసి మిగిలిన దానిని నెట్ ఇన్‌కం అంటారు.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :- గ్రాస్ ఇన్‌కం ఎక్కువ వచ్చినప్పుడు నెట్ ఇన్‌కం తక్కువ ఎట్లాగ ఉంటుంది? వృధా ఖర్చులు అవుతున్నాయేమో తిరిగి పరిశీలించండని కోరుతున్నాము. 16 దేవాలయాలకు సంబంధించిన నెట్ ఇన్‌కం ఇవ్వలేదు. దీనిలో యాత్రికులకు ఎంత ఖర్చు పెడుతున్నారో - ఆ వివరాలు కూడా ఇస్తే ప్రయోజనకరంగా ఉంటుంది. కనుక ఈ ప్రశ్నకు వాయిదా వేయండి.

శ్రీ ఎన్. యతిరాజారావు :- నాకేమీ అభ్యంతరం లేదు.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :- మంత్రిగారిని ఎక్సర్‌సైజు చేసి రమ్మని చెప్పండి.

శ్రీ ఎన్. యతిరాజారావు :- శ్రీ ఓంకార్‌గారు ఇన్‌కం గురించి అడిగారు. మిగిలిన వివరాలు కావాలని అంటే గౌరవసభ్యులు చెప్పిన అభిప్రాయాలు దృష్టిలో ఉంచుకొని పూర్తి వివరాలు ఈ సభకు అందజేస్తాను.

శ్రీ ఎమ్. బాగారెడ్డి :- గౌరవ సభ్యులు కోరిన సమాధానాలు సంతృప్తిగా రాకపోతే మీ డిస్క్రిషనుతో పోస్టుపోను చేయవచ్చు. చల్లా కొండయ్య గారు నివేదికను గవర్నమెంటుకు సమర్పించారని వారు చెప్పారు. ఈ శాసనసభ ఈ నెలాఖరు వరకు నడుస్తుంది. ఈ సమావేశాలు ముగిసేలోగా ఆ నివేదికను ఈ శాసనసభకు సమర్పిస్తారా?

శ్రీ ఎస్. యతిరాజారావు : జస్టిస్ కొండయ్యగారు ప్రభుత్వానికి ఆ నివేదికను 7వ తేదిన ప్రెజంటు చేసారు. అది దాదాపు 1200 పేజీలతో కూడిన నివేదిక. దానిని పరిశీలించ డానికి సమయం చాలా అవసరం అవుతుంది. ఈ సభా సమయంలో జరుగుతుందో లేదో చెప్పలేను కాని మొత్తం మీద సభా సమక్షంలో ఉంచిన తరువాతనే దానిపైన చర్యలు తీసు కుంటాము.

శ్రీమతి వై. సీతాదేవి (ముదినేపల్లి) : ఎక్స్‌పెండిచరు అక్కౌంటు ఇవ్వకపోతే మాకేమీ తెలియదు. డి. సి కంట్రోలులో ఉండే టెంపుల్సులో కూడా చాలా అన్యాయమైన పరిస్థితులు ఉన్నాయి. వాటి ఇన్‌ఫర్మేషను కూడా యివ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎమ్. బి. చౌహాన్ : మంత్రిగారు ఎండోమెంట్సు పరిధిలో ఉన్న 5 దేవాల యాల గురించి - వరంగల్ జిల్లాకు సంబంధించి ఇన్‌ఫర్మేషను ఇచ్చారు. రామప్ప దేవాల యం ఈ పరిధిలోకి రాదా? దాని సమాచారం ఇవ్వలేదు?

శ్రీ ఎస్. యతిరాజారావు : శ్రీ ఓంకార్‌గారు లక్ష రూపాయలకు పైన ఆదాయం ఉన్న దేవాలయాల గురించి అడిగారు. అది లక్ష రూపాయలకు పైన లేదు.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు : ప్రశ్నలోని సి భాగంలో అడిగారు. అట్టి ఆదా యాన్ని అభివృద్ధి పనుల కోసం పెట్టుబడి పెట్టడం లేక వినియోగించడం గాని జరుగు తుందా అని అడిగారు. భక్తులు ఇచ్చే ధనం కాని స్థిరాస్థి కాని దేవాలయం యొక్క ఇతర కార్యక్రమాలకు చెందుతుందనే అభిప్రాయం ఉంటుంది. ఈ డబ్బును డెవలప్‌మెంటల్ యాక్టివిటీసుకు ఖర్చు పెట్టడానికి ప్రభుత్వం ఏమైనా గైడ్‌లైన్సు ఇచ్చిందా?

శ్రీ ఎస్. యతిరాజారావు : ఏమీ గైడ్‌లైన్సు ఇవ్వలేదు. బ్యాంకులలో పెట్టిన తరు వాత బ్యాంకులవారు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి లోన్సు ఇవ్వడానికి అవకా శం ఉంటుందని చెప్పాను.

శ్రీ ఎమ్. ఓంకార్ : బ్యాంకులో పెట్టిన తరువాత మన ప్రభుత్వం బ్యాంకు నుంచి తీసుకోడానికి పూర్తి స్వేచ్ఛ ఉంది. ఆ డబ్బు తప్పకుండా తీసుకోవాలి. అభివృద్ధి కార్య క్రమాలకు ఉపయోగించాలి. ఇందులో ఇప్పుడు ఉన్న లొసుగులు తొలగించడానికి చర్య లు తీసుకుంటారా? లక్ష రూపాయలు పైన ఆదాయం ఉన్న దేవాలయాల లిస్టు కూడా ఇచ్చారు. వీటిలో దుర్వినియోగం జరుగుతున్నదని ఆరోపణలు దశాబ్దాలుగా ఉన్నాయి. పబ్లిక్ ఎకౌంట్స్ కమిటీ కూడా రికమండేషన్ ఇచ్చింది. ప్రభుత్వం కనీసం నాలుగైదు నెలలలో పెండింగులో ఉన్న కేసులు విచారించి సభ ముందు ఉంచుతారా?

శ్రీ ఎస్. యతిరాజారావు : పరిశీలిస్తాము.

శ్రీ ఏ. నరేంద్ర : పరిశీలిస్తామంటే ఎలాగండీ?

MR. SPEAKER :- This is not a point for discussion. You may ask question. Any more information you require, it will be placed on the Table of the House.

శ్రీ ఏ. నరేంద్ర : సభ ముందు ఉంచడానికి కావాలంటే టైము తీసుకుని - ఇది పోస్టుపోన్ చేయండి.

శ్రీ సి.హెచ్. విద్యాసాగర్‌రావు (మెట్‌పల్లి) : వేములవాడ దేవస్థానంలో ఉన్న ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఇక్కడ ఉన్న కుంభకోణం బ్యాంకులో డిపాజిట్ చేసి (దేవాలయం డబ్బును) కొడుకుకు ఉద్యోగం తెప్పించుకున్నాడు. ఆ విషయం విచారించుతారా?

శ్రీ ఎస్. యతిరాజారావు : ఈ విషయం గౌరవ సభ్యులు మూడు నాలుగు రోజుల క్రిందట నా దృష్టికి తెచ్చారు. శివరాత్రి ఉత్సవమువల్ల ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌తో డిస్కస్ చేయలేదు. ఆయనను పిలిచి నాకు రిపోర్టు ఇవ్వమని అనడం జరిగింది. చర్య తీసుకుంటాము.

## EVASION OF TAX BY UNION CARBIDES AT VIZAG

139—

*3202-Q.- Sarvasri M. Baga Reddy and R. Chenga Reddy:- Will the Minister for Commercial Taxes be pleased to state:

(a) whether it is a fact that the Union Carbides at Vizag has evaded considerable ammount of Sales Tax payable to the Government: and

(b) if so, the action taken against them?

[L. A. Q. Postponed from 21-2-1986 to 11-3-1986]

వాణిజ్య పన్నుల శాఖ మంత్రి (శ్రీ పి. అశోకగజపతిరాజు)

ఎ. లేదండీ.

బి. ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ ఆర్. చెంగారెడ్డి : వాయుదూత్ ప్లయిట్ కోసం ప్యూయల్ వంపడం-కమర్షియల్ టేక్స్ కట్టలేదని, ఆపివేయడం జరిగింది - వాస్తవమా?

SRI P. ASHOK GAJAPATHI RAJU :- Vayudhut Service is nothing to do with the Commercial Tax Department.

SRI R. CHANGA REDDY :- There is a link between the two. The Union Carbides has not paid commercial tax to the State Government. The Central Government is not supplying the fuel to the Vayudhut. That is the press statement.

మిస్టర్ స్పీకర్ : మనం రూమర్సు మీద ఆధారపడ కూడదు.-

Anything connected to the question, please ask: the Minister will reply.

SRI P. ASHOK GAJAPATHI RAJU :- It is not correct.

ALLOTMENT OF ENDOWMENT LANDS
FOR HOUSE - SITES

16/140—

[a] whethere is any propoal to allot endowment lands to there andless poor and weaker sections for house-sites: and

[b] if so, when it will be implenented ?

*1964—Q. Sarvasri S. Satyanarayana Rao, [Avanigadda] D. Rajasekhar, [Kankipadu] K. Venkata Rao, [Malleswaram] and Smt. P. Manemma, [Penugunda] Will the Minister for Endowments and Housing be pleased to state:

శ్రీ ఎన్ యతిరాజారావు :

ఎ. ఇండ్ల స్థలాల కోసం బలహీన వర్గాల వారికి దేవాదాయ భూములను కేటాయించవలసిందని విన్నపాలు అందినపుడు వాటిని అంగీకరించి, ధరల చెల్లింపుపై కేటాయించడానికి ఆ భూములను లభ్యంగా ఉంచడం జరిగింది. దేవాదాయ చట్టంలోని 74 విభాగం క్రింద జారీ అయిన నియమావళిలో నిర్దేశించిన కార్య విధానాన్ని సరళీకరించడానికి గాను 9-5-1984 తేదీ రెవిన్యూ శాఖ ఎం. ఎస్. నెం. 776 జి. ఓలో ఉత్తరువులను జారీ చేయడం జరిగింది. ఆ ఉత్తరువులలో బలహీన వర్గాల వారికి ఇండ్ల స్థలాల కోసం కేటాయించేందుకు దేవాదాయ భూములను సేకరించడానికి కొన్ని మార్గ దర్శక సూత్రాలను పొందుపరచడమయింది.

బి. ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ ఎన్. సత్యనారాయణరావు : అటువంటి భూమి విస్తీర్ణం ఎంత? దాని మీద వచ్చిన సొమ్ము ఎంత?

శ్రీ ఎన్. యతిరాజారావు : జి. ఓ. ఇచ్చిన తరువాత - 1984 డిసెంబరు నుంచి 1986 వరకు 1964 ఎకరాలు ఇప్పటి వరకు ఇవ్వడం జరిగింది. దాని క్రింద రెండు కోట్ల యాభయ్ లక్షల రూపాయలు రావడం జరిగింది.

శ్రీ డి. రాజశేఖర్ : బలహీన వర్గాల ప్రజలకు ఇళ్ళ స్థలాలకు అప్లయ్ చేసిన స్థలం ఎంత? దాని పైన ఎప్పుడు నిర్ణయం తీసుకుంటారు?

శ్రీ ఎన్. యతిరాజారావు : బలహీన వర్గాల వారికి అప్లయ్ చేయడం జరగదు - ఈ ప్రతిపాదనలు కలెక్టర్ నుంచి కమీషనర్‌కు వస్తాయి - కమీషనర్ నుంచి మాకు వస్తాయి - అప్పుడు ప్రభుత్వం అనుమతి ఇస్తుంది.

శ్రీ డి. రాజశేఖర్ : బలహీన వర్గాలకు చాలా రోజుల క్రిందట అప్లయ్ చేశారు- కృష్ణా జిల్లాలో ఇంత వరకు దాని మీద ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. చాలా కాలం నుంచి పెండింగులో ఉంది. ఎప్పుడు నిర్ణయం తీసుకుంటారు?

శ్రీ ఎన్. యతిరాజారావు : ప్రభుత్వం దగ్గిర ఏమి పెండింగులో లేదు. కలెక్టర్ లెవెల్‌లో ఉండవచ్చు గాని ఎండోమెంటు డిపార్టుమెంటుకు రాలేదు.

శ్రీమతి పి. మణెమ్మ : బడుగు వర్గాలే కాక అన్ని కులాలలో పేదవారు ఉన్నారు అ భూములు విక్రయించడానికి నిర్ణయం తీసుకుంటే దేవాలయాలకు ఆదాయం వస్తుంది. ఇప్పుడు రు. 300, రు. 400 శిస్తులు వస్తున్నాయి. ఈ పేద వర్గాలను ఆదుకోవలసిన అవసరం ఉంది. ఈ విషయంలో గట్టి చర్య తీసుకోవలసిన అవసరం వుంది. కౌలు దార్లు చట్టం ద్వారా అడ్డుపడుతున్నారని తెలుస్తున్నది. ఆరు కోట్ల ప్రజల్లో మూడు కోట్లు పేదవారు ఉన్నారు. వారికి భూములు ఇవ్వకపోతే బాధగా వుంటుంది. ఇది తప్పనిసరిగా పేద ప్రజానీకానికి కేటాయించి ఇళ్ళ స్థలాలు ఇస్తారా?

శ్రీ ఎన్. యతిరాజారావు : వారుచేసిన సూచన పరిశీలిస్తాము.

శ్రీ కె. వెంకటరావు : కృష్ణా జిల్లాలో చాలా కేసుల్లు పెండింగులో ఉన్నాయని రాజశేఖర్‌గారు చెప్పారు. మీ దృష్టికి రాకపోవచ్చు. జిల్లా కలెక్టరుకు అధికారాలు ఇచ్చి - అక్కడే నిర్ణయించి, ఇళ్ళ స్థలాలు పంపిణీ చేసే పద్ధతి పెడితే బాగుంటుంది.

శ్రీ ఎన్. యతిరాజారావు : అది సాధ్యంకాదు. అది ఎండోమెంట్సు భూమి కాబట్టి

కమీషనర్ రికమండేషను, డిపార్టుమెంటు రికమండేషను అవసరం.

శ్రీ బి. బాల్‌రెడ్డి : హైదరాబాదులో కొన్ని దేవాలయాల భూములు అక్రమంగా అమ్ముకొంటున్నారు. దానిని ఆపే శక్తి దేవాదాయ శాఖకు ఉంది. హరిజనులకు, గిరిజనులకు రు. 20 లకు జానసింగ్ దేవాలయం దగ్గిర ఉన్న భూమి ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. కానీ ఇప్పుడు ఇవిక్షన్ ఆర్డర్సు ఇచ్చారు. వారు భూములు కోల్పోయే పరిస్థితి ఉంది. చందాగూడ వెంకటేశ్వర దేవాలయం భూమికి పేదవారు లక్ష రూపాయలు కట్టారు కొనుక్కొడానికి - ఇంత వరకు దేవాలయం పట్టాలు ఇవ్వలేదు.

మిస్టర్ స్పీకర్ : మీరు అడిగే వివరాలు మంత్రి దగ్గిర లేవు కాబట్టి వేరే ప్రశ్న వేయండి.

శ్రీ బద్దం బాలరెడ్డి : నాల్గవది, యీ దేవాదాయ భూములను ఆక్షన్‌కు పెడతామని అంటున్నారు. దీనివల్ల ధనవంతులు కొనే పరిస్థితి ఉంది. కనుక పేదవర్గాలకు లాభం కల్గించాలంటే వారికి యిళ్లు కట్టించాలంటే వాటికి దీనిని ఆక్షన్ లేకుండా తక్కువ రేటుకు మార్కెట్టు రేటు ప్రకారం అమ్మే ప్రయత్నం చేస్తారా

10-30 a.m. శ్రీ ఎన్. యతిరాజారావు : అధ్యక్షా, వారు 4,5 ప్రశ్నలు అడిగినారు. దేనికి సమాధానం యివ్వాలో తమరు సెలవివ్వాలి.

శ్రీ బద్దం బాలరెడ్డి : అధ్యక్షా, నా ప్రశ్నలకు సమాధానం రాలేదు. చంద్రాయణగుట్టలో ఎకరం రూ. 1 లక్ష రూపాయలకు కొన్నారు. అది కొని యిప్పటికి రెండు సంవత్సరములు అయింది. వారికి పట్టాలు ఇవ్వలేదు.

శ్రీ ఎన్. యతిరాజారావు : అధ్యక్షా, వారిని ఆవివరాలను నాకు అందచేయమనండి నేను వాటిని పరిశీలించి తప్పనిసరిగా సమాధానం పంపిస్తాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి (భువనగిరి) : మన రాష్ట్రంలో యీ దేవాలయాల భూములు మొత్తం యెన్ని ఎకరములు ఉన్నాయి అందులో కొన్ని యిప్పటికే జరిగినవని చెప్పినారు. ప్రయివేటు వ్యక్తుల చేతిలో ఆక్రమంగా యెన్ని ఎకరముల భూమి ఉంది ఇంత క్రితం యీ ప్రయివేటు వ్యక్తుల చేతిలో యెన్నో ఎకరముల భూమి అక్రమంగా వున్నాయని యెన్ని ఫిర్యాదులు యిచ్చినా వాటి మీద సంవత్సరాల తరబడి చర్యలు తీసుకొనడం లేదు. నా నియోజకవర్గంలో కూడా నేను, ఆత్మకూరు గ్రామాలలో స్థానిక పెద్దలు దేవాలయ భూములుగా అమ్ముకుంటూ ఉంటే యిటువంటి వాటి మీద యెప్పుడు చర్యలు తీసుకుంటారు

శ్రీ ఎన్. యతిరాజారావు : ఆ వివరాలు వారు నాకు అందచేస్తే తప్పనిసరిగా

దరఖ్ తీసుకుంటాను.

శ్రీ ఎం. బి. చౌహాన్ : నేను మంత్రిగారికి తెలియజేసేదేమిటంటే యీ మిగులు భూమి బారి నుంచి తప్పుకోవడానికి దేవుడు పేరు మీద 10 ఎకరములకు పట్టాలు చేయించినారు. అటువంటి భూమిని మీరు తీసుకుంటారా? అది నా నియోజకవర్గం ప్రక్కనే కురుమేడులో వున్నది. అది మంత్రిగారికి తెలుసునా?

శ్రీ ఎన్. యతిరాజారావు : ఆ వివరాలు నాకు యివ్వమంనడి.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు : అధ్యక్షా, యీ దేవాలయ భూములను యిళ్ళ స్థలాలకు యిచ్చేది యేదైతే వుందో దానికి కాంపెన్‌సేషన్ సుప్రీంకోర్టు జడ్జిమెంటు ప్రకారం అయితే ఒకేసారి డబ్బు డిపాజిట్ చేయవలసిన అవసరం వుంది. ఆ విధంగా చేస్తే యీ కార్యక్రమాన్ని విస్తృతంగా చేయలేరు. ఇది ఎకౌంటు టు ఎకౌంటు ట్రాన్సాక్షన్ కాబట్టి 6 యిన్‌స్టాల్‌మెంట్స్‌లో పే చేయడానికి మా తూర్పుగోదావరి జిల్లా కలెక్టరు ప్రభుత్వానికి వ్రాయడం జరిగింది. ఈ విషయంలో మీరు నిర్ణయం తీసుకుంటారా?

శ్రీ ఎన్. యతిరాజారావు : ఇప్పటి వరకు గౌరవ సభ్యులు కుడిపూడి ప్రభాకర రావుగారి సూచన ప్రకారమే జరుగుతోంది. కొందరు చెల్లింపు పద్ధతిపైన యివ్వడం జరుగుతోంది. వారు చెప్పింది యేదైతే ఉందో యీ రీజినల్ రిపోర్టు వచ్చిన తర్వాతనే దానిని పరిశీలనకు తీసుకుంటాము.

శ్రీ ఎ. ధర్మారావు (దుగ్గిరాల) : ఈ ల్యాండ్స్‌కు యిచ్చే కాంపెన్‌సేషన్‌లో టెనెంట్స్‌కు షేర్ యిస్తున్నారా? లేకపోతే టెనెంట్స్‌ను వదిలించుకోవడానికి యీ హవుస్ సైట్స్ ఎక్వైర్ చేయడానికి దీనిని ఒక మిషగా వాడుతున్నారు. టెనెంట్స్‌కు కాంపెన్‌సేషన్‌లో వాటా యివ్వవలసిన అవసరం ఉంది. కాని అట్లా లేకుండా హవుస్ సైట్స్ ఎక్వైర్ చేసి అతనిని తొలగించడానికి వీలులేనప్పటికీ యిదొక మిషగా వాడి టెనెంట్‌ను డిప్రైవ్ చేసినారు, ఆ విధంగా టెనెంట్‌కు నష్టం లేకుండా చూస్తారా?

శ్రీ ఎన్. యతిరాజారావు : అటువంటి సందర్భాలు యింత వరకు రాలేదు. యెక్కడయితే ఫ్రీ ఆఫ్ ఆక్యుపేషన్ వుందో, యెక్కడయితే ఆల్టర్‌నేటివ్‌గా వేరే సైట్ ఎక్కడా లేదని వుందో అక్కడ మాత్రమే తీసుకొనడం జరుగుతున్నది. అటువంటి సందర్భం యింత వరకు రాలేదు. అది వచ్చినప్పుడు పరిశీలన చేస్తాము.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు : ఇటువంటి సందర్భాలు వందలు, వేలుగా వస్తున్నాయి సన్నకారు, చిన్నకారు రైతులుగా వుండి దేవాదాయ, ధర్మాదాయ భూములే తమ జీవనోపాధిగా జరుపుకుంటున్న పేదవారిని బేదఖలు చేయడానికి రెవెన్యూ బి.లో ఉన్నది వుపయోగించి ప్రభుత్వం ఎవిక్ట్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నది. ఇటీవల

హైకోర్టు స్టే యిచ్చింది. కనుక ప్రభుత్వం కౌలుదార్లకు రక్షణ కల్పించే విధానానికి, సన్నకారు, చిన్నకారు రైతులను యెట్టి పరిస్థితిలోను యిళ్ళ స్థలాల నెపం పైన బేదఖలు చేయని విధానాన్ని ప్రభుత్వం అనుసరిస్తుందా?

శ్రీ ఎన్. యతిరాజారావు : ఆ విధానానికి ప్రోత్సాహం యివ్వడం లేదు. ప్రోత్సాహం యిచ్చే సమస్యే లేదు.

శ్రీ ఎన్. వెంకటయ్య (కొడంగల్) : ఇప్పుడు హిందూ దేవాలయాల క్రింద వున్న ప్రభుత్వ భూములన్నీ హిందూ ధర్మ పరిరక్షణ కొరకు, ప్రచారం కొరకు ఆ దాతలు యిచ్చినారు. అటువంటి భూమిని అన్యాక్రాంతం చేయడానికి ప్రభుత్వానికి అధికారం ఉన్నదా? దేవాలయానికి భూమి దాతలు యే ఉద్దేశ్యంతో యిచ్చినారో ఆఉద్దేశ్యాన్ని పూర్తి చేయడానికి అవకాశం లేకుండా పోతోంది. అటువంటి భూములు ప్రభుత్వం తీసుకొనడానికి లేదని, ఆ విధంగా తీసుకొంటే దానికి యేమి ఆలోచన చేస్తున్నారు?

శ్రీ ఎన్. యతిరాజారావు : ఎక్కడయితే ట్రస్ట్ బోర్డువారు అంగీకరించి తీర్మానం చేస్తారో అవి అమ్మడానికి సిద్ధంగా ఉన్నాము. వారు అభ్యంతరం లేదని తెలిపినవే తీసుకుంటున్నాము. హౌవుస్ సైట్స్‌కు ఆల్టరినేటివ్ సైట్ లేనన్నచోటనే యిటువంటి భూములను తీసుకొనడం జరుగుతుంది.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి : పట్టణ ప్రాంతాలలో వున్న దేవాలయ స్థలాల్లో అనేక సంవత్సరాలుగా గుడిసెలు, చిన్న చిన్న పెంకుటిళ్లు వేసుకొని నివశిస్తున్నారు. వారికి రెవెన్యూ పట్టాలు యిచ్చే దానికి పరిశీలిస్తున్నారా? అదే సమయంలో కేవలం ప్రయివేటు వ్యక్తులకు గజం రూ. 30, రూ. 40 లకు యివ్వమని సిఫార్సు చేసి ఆర్డర్సు యిచ్చి, పేదవారి విషయం వచ్చేప్పటికి గజం రూ. 300 అని చెప్పడం వల్ల అనేక యిబ్బందులు యెదురవుతున్నాయని కలక్టర్లు చెబుతున్న విషయం వాస్తవమేనా? లేకపోతే స్లమ్ క్లియరెన్సు యాక్టు కిందని వీటన్నిటినీ రెవెన్యూ వారికీ యిచ్చి వాటికి పట్టా లిచ్చే యేర్పాటు చేస్తారా?

శ్రీ ఎన్. యతిరాజారావు : ఈ విషయంలో యిప్పుడు కమీషనర్ రిపోర్టు వచ్చింది వాటన్నిటినీ దృష్టిలో పెట్టుకొని పరిశీలిస్తాము. రేపు 25న ఎండోమెంట్ డిమాండ్ రాబోతోంది. ఆ సందర్భంగా పబ్లిష్ చేస్తే చేయవచ్చును. వీటన్నిటినీ దృష్టిలో పెట్టుకొని వీటన్నిటినీ విషయం తీసుకొని వీకర్ సెక్షన్స్‌కు అమ్మడం గురించి చర్య తీసుకుంటాము.

శ్రీ ఏ. నరేంద్ర : అధ్యక్షా, యీ దేవాలయ భూములను యిళ్ళ స్థలాల కోసం ఆక్షన్ వేస్తున్నారు. ఆక్షన్ వేయడం వల్ల ధనవంతులు అందరూ వచ్చి కొంటున్నారు. అయితే బలహీనవర్గాలకు, యిళ్ళు లేనివారికి యివ్వడంలో చాలా కష్టం అవుతున్నది.

అందువల్ల యీ పేదవారికి మార్కెటు రేటు క్రింద దేవాలయశాఖ యిప్పడానికి సిద్ధంయి స్తు-దాః

శ్రీ ఎన్. యతిరాజారావు : ఇది పరిశీలిస్తాము.

శ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్) : అధ్యక్షా, మనము సాధారణంగా రోజుకు, 10 ప్రశ్నలు తీసుకుంటున్నాము. ఆ తర్వాత పోస్టుపోన్డ్ క్వశ్చన్స్ ఉంటే యీ 10 క్వశ్చన్స్ కాకుండా తీసుకొనే సాంప్రదాయం మన సభలో ఉంది. ఆ విధంగా కాకుండా యీనాడు అవి 9 మాత్రమే తీసుకొనే 10వది దీనిలోనే చేర్చినారు. ఈ సమావేశంలో యెన్ని పశ్నలు ఆన్సరు కావాలో అన్ని ఆన్సర్ కాకుండా తగ్గిపోతున్నాయి.

Mr. Speaker : I will Instruct the Office.

## SHORT NOTICE QUESTIONS AND ANSWERS

### 140—A. SCARCITY OF DRINKING WATER IN KOLLAPUR TOWN.

SNQ. No. 4494-R : Sri K. Venkateswara Rao (Kollapur) ; Will the Minister for Panchayat Raj be pleaced to state :

a) Whether it has been brought to the notice of the Govern ment that the present drinking water sources in Kollapur town have dried up ;

b) Will the Government arrange for getting the drinking water through a pipe line from a distance of 8 K. Ms from the headquarters of the town as an alternative on war-footings ;

c) If not, the other alternative arrangements being made to meet the shortage of drinking water ?

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖామంత్రి (శ్రీ కె. రామచంద్రరావు) :

ఎ. కొల్లాపూరులో రక్షిత నీటి సరఫరా పథకానికి సంబంధించిన మంచి నీటి వనర్లు 5 ఉన్నాయి. అవి పూర్తిగా ఎండిపోలేదు. వాటిలో ప్రస్తుతం 2 వనర్లు పని చేస్తున్నాయి. అందువల్ల తక్కువ పరిమాణంలో నీరు సరఫరా చేస్తున్నారు.

బి. ఈ విషయం పరిశీలనలో వుంది.

సి. కొల్లాపూరు టౌనుకు 8 కిలోమీటర్ల దూరంనుండి పైపులైనుద్వారా మంచినీరు తీసుకురావడానికి ఏర్పాట్లను చేపట్టడంలో ఏదైన ఆలస్యం అయినట్లయితే, పరిస్థితిని బట్టి

టాంకర్లద్వారా నీళ్లు రవాణా చేయడం కోసం జిల్లా స్థాయిలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడం జరుగుతుంది.

శ్రీ కె. వెంకటేశ్వరరావు : అధ్యక్షా. మహబూబునగరు జిల్లాలో కొల్లాపూరు టౌనులో గత అయిదు సంవత్సరాలుగా వర్షాభావం వలన విపరీతమైన త్రాగు నీటి కొరత ఏర్పడి ప్రస్తుత పరిస్థితి నానాటికి దిగజారి చివరకు నీరు లభించక ఆ టౌనులో ఉన్నటువంటి 15,000 పాప్యులేషను వెంటనే అక్కడ నుంచి వలస పోయే ప్రమాద పరిస్థితి ఏర్పడబోతున్నది. ఈ విషయాన్ని గౌరవనీయులైన పంచాయతీ రాజ్ మినిస్టరు గారి దృష్టికి తీసుకుని రావడం జరిగింది. వారు దీని మీద తగిన శ్రద్ధ వహించి వెంటనే అధికారులకు ఆదేశాలు యివ్వడం జరిగింది. కాని ఈ రోజు పరిస్థితి ఏమిటంటే ట్రాన్సుపోర్టేషను కోసము కేటాయించిన నిధులు యింతవరకు ఖర్చు పెట్టలేదు. నీళ్ల బకెట్ ఒక రూపాయి, డ్రమ్ముకు 10 రూపాయలు చొప్పున కొనుక్కునే పరిస్థితి ఆ టౌనులో ఉంది. అక్కడున్నటువంటి బోరువెల్స్ డ్రైడ్ అయినవి. మూడు నాలుగు బోరువెల్స్‌లో మాత్రమే నీరు లభిస్తున్నది. అందులో కూడా మంచి నీరు రావడం లేదు, బ్లాక్ వాటరు వస్తున్నది. ప్రొటెక్టెడ్ వాటరు స్కీముకు సంబంధించిన సోర్సెస్ ద్వారా నాలుగు దిగుడు బావులలో నీరు డ్రై అప్ అయినది. యిదివరలో అ టౌనుకు ఒక లక్షా 20 వేల గ్యాలన్ల నీరు లభిస్తూ ఉండేది. యిప్పుడు 20 వేల గ్యాలన్ల నీరు కూడా లభ్యము కావడం లేదు. అక్కడున్నటువంటి జాయింటు కలెక్టరు ప్రత్యేక శ్రద్ధ వహించి గ్రౌండు వాటరు గురించి జియాలజిస్టును రప్పించి వారితో ఇన్‌వెస్టిగేట్ చేయించారు. వారు ఒక రిపోర్టు తయారు చేసి జాయింటు కలెక్టరుకు పంపారు. వారు గ్రౌండు వాటరు రిసోర్సెస్ ద్వారా నీరు వచ్చే అవకాశం లేదు, పర్మనెంటు రిలీఫ్ మెజర్సుగా 10 కిలోమీటర్ల దూరములో వున్నటువంటి కృష్ణానది ద్వారా నీరు వచ్చే అవకాశం ఉందని రిపోర్టులో చెప్పారు. నేను ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకుని వచ్చాను సెక్రటరి గారితో మాట్లాడినాను. ఆ టౌనుకు వెంటనే కృష్ణా నదీ జలాలను తీసుకుని వచ్చే ప్రతిపాదనలను శాంక్షను చేయడం కోసము చర్యలు ప్రభుత్వము తీసుకుంటుందా ? అక్కడ ట్రాన్సుపోర్టేషను కార్యక్రమాలు చేపట్టి 15,000 పాప్యులేషను అక్కడ నుంచి తరలిపోకుండా చూసారా ?

శ్రీ కె. రామచంద్రరావు :- గౌరవ సభ్యులు చెప్పిన మాట యదార్ధము అవి ఓల్డ్ స్కీమ్సు. రక్షిత నీటి సరఫరా పథకానికి సంబంధించిన మునిసిపల్ సనర్లు గురించి అయిదు బావులు వేయడం జరిగింది. అందులో రెండు బావులు మాత్రమే పని చేస్తున్నాయి. ప్రస్తుతం ఆ పట్టణానికి తగినంత నీరు రావడం లేదు. 25 పర్సెంటు నీరు మాత్రమే సరఫరా అవుతున్నది. అక్కడ 30 బోర్సు ఉంటే ఆరు డ్రై-అప్ అయినవి, 11 బోర్సులో బ్లాక్ వాటరు వస్తున్నది. 13 బోర్సు మాత్రమే పని చేస్తున్నవి. అక్కడ

ఆల్టర్నేటివ్ ఎరేంజ్‌మెంట్స్-టాంకర్సు ద్వారా నీరు సరఫరా చేస్తున్నారు. శాశ్వత పరిష్కారము కోసము ఎక్స్‌పర్ట్ జియాలజిస్ట్‌ను పిలిపించే సర్వే చేయించితే 8 కిలో మీటర్ల దూరములో అండర్ గ్రౌండు వాటరు సోర్సెస్ ఉన్నాయని చెప్పారు. గౌరవ సభ్యులు చేసినటువంటి సూచన కృష్ణా నదీ నుంచి జలాలను తెప్పించే విషయం మీదకూడా ఎస్టిమేట్ చేసి ఆ పథకం పరశీలనలో ఉంది. 8 కిలోమీటర్ల దూరములో నున్నటువంటి గ్రౌండ్‌వాటరు రీసోర్సెస్ గురించి 12 1/2 లక్షల రూపాయలతో ఒక ఎస్టిమేట్ ఉంది. అట్లాగనే కృష్ణా నదీ జలాలను టౌనుకు తెప్పించే విషయం మీద 25 లక్షల రూపాయలతో ఒక ఎస్టిమేట్ సిద్ధముగా ఉంది. ప్రభుత్వము ఈ రెండు ప్రతిపాదనలను పరిశీలిస్తున్నది. కృష్ణా నదీ జలాలను టౌనుకు తెప్పించే విషయం మీద గౌరవ సభ్యుల చెప్పిన సూచనలో ప్రభుత్వము ఏకీభవిస్తున్నది. ప్రభుత్వము 16వ తేదీన చీఫ్ ఇంజనీరును పంపించి ఆ విషయాలను పరిశీలించడం జరుగుతుంది. వీలైనంత త్వరలో ప్రభుత్వము ఆ ప్రతిపాదనల పరిశీలన పూర్తి చేస్తుంది.

శ్రీ కె వెంకటేశ్వరరావు :- ఇటీవలనే రాష్ట్రప్రభుత్వము అనంతపురం జిల్లాలో కళ్యాణదుర్గంలో తీవ్రమైన నీటి కొరత ఏర్పడితే ఏ ఆర్ డబ్ల్యు యస్ క్రింద ప్రభుత్వము ఎడ్వాన్సుగా నిధులు విడుదల చేసి ఆ స్కీమును తీసుకుని రావడం జరిగింది. అదే విధముగా యుద్ధ ప్రాతిపదిక మీద కళ్యాణదుర్గం మాదిరిగా కొల్లాపూరు టౌనుకు కూడా స్కీము శాంక్షను చేయడానికి ప్రభుత్వము చర్యలు తీసుకుంటుందా ?

శ్రీ కె. రామచంద్రరావు :- తప్పకుండా పరిశీలిస్తుందని మనవి చేస్తున్నాను.

శ్రీ యం. బాగారెడ్డి :-యిదివరలో తెలంగాణా రీజినల్ ఫండ్సుతో 54 మునిసిపాలిటీలకు 6 మేజరు గ్రామ పంచాయతీలకు ప్రొటెక్టెడ్ వాటరు స్కీమ్సు ఏర్పాటు చేయడం జరిగింది. అవి ఆగ్‌మెంటేషను లేకుండా 10 సంవత్సరముల క్రిందట మాదిరిగానే వున్నవి. వాటరు టేబుల్ కూడా యిటీవల వర్షాలు లేని కారణముగా తగ్గిపోతున్నది. కొల్లాపూరు టౌను వెంటనే మంచినీటి సమస్యను తీర్చాలి. దానితో పాటుగా మిగిలిన 54 స్కీమ్సు కూడా ఆగ్‌మెంటేషను కోసము నిధులు శాంక్షను చేస్తారా ?

శ్రీ కె. రామచంద్రరావు :- మునిసిపాలిటీకి సంబంధించి నాకు సంబంధించినది కాదు. వారు చెప్పిన మేజరు పంచాయతీల గురించి ఆగ్‌మెంటేషను చేయడం జరుగుతుంది.

డాక్టరు. ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి (అలంపూర్) :- కొల్లాపూరులో నీటి కొరత ఏ విధంగా వుందో మహబూబునగరు జిల్లాలో వనపర్తి టౌనుకు, అలంపురం టౌనుకు అటువంటిపరిస్థితే ఉంది. వనపర్తి టౌనులో 35 బోర్సు వేస్తే కొన్ని ఫెయిల్ అయినవి. రెండు మూడు బోర్సు కన్నా ఎక్కువ పని చేయడం లేదు. కొల్లాపూరుకు ఏ

విధంగా కృష్ణా నది నీరు తీసుకుని రావడానికి ప్రయత్నం చేస్తున్నారో అదే విధముగా వనపర్తి టౌనుకు కూడా కృష్ణా నది దగ్గరగా ఉంది కాబట్టి కృష్ణా నది నీటిని తీసుకు వచ్చే ప్రపోజలు ఉంది. అలంపురం పట్టణానికి జియాలజిస్ట్సు అండర్ గ్రౌండు వాటరు పడదని చెప్పడం జరిగింది. కాబట్టి ప్రభుత్వం వెంటనే కృష్ణానది వాటరు తీసుకుని వచ్చే కాంప్రెహెన్సివ్ స్కీమ్ను చేపడుతుందా?

శ్రీ కె. రామచంద్రరావు :- కాంప్రహెన్సివ్ స్కీమ్ను పరిశీలన చేయడం జరుగుతుంది. ప్రభుత్వపరంగా తొందరలో తీసుకోవడం జరుగుతుంది. వనపర్తి విషయములో కూడా కృష్ణానది నీరు తీసుకుని రావడం విషయం కూడా ప్రభుత్వం పరిశీలిస్తుంది.

శ్రీ సి. నర్సిరెడ్డి :- డ్రింకింగు వాటరు సమస్య అంతటా ఉంది. మహబూబునగరు జిల్లాలో అంతటా డ్రింకింగు వాటరు సమస్య ఉంది. కొల్లాపూరు టౌనులో త్రాగు నీటి సమస్య చాలా తీవ్రంగా ఉంది. దీనిని తొందరగా పూర్తి చేయాలి. ఎందుకంటే ఎండాకాలం వస్తే ఆ ప్రాంతములలో మంచినీటికి ప్రజలు కటకటలాడుతారు. ఎండా కాలం ముందుగానే ప్రభుత్వం కృష్ణా నదీ జలాలను తెచ్చే పథకాన్ని అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటుందా?

శ్రీ కె. రామచంద్రరావు :- తక్షణమే వీలైనంత తొందరగా దీనిని తీసుకోవడం జరుగుతుంది. రెండు మూడు నెలలో కృష్ణానదీ జలాలను తేవడానికి వీలు అవుతుందో లేదో అధికారులతో మాట్లాడతాను. దీనికి పర్మనెంట్ సొల్యూషను య్వివ్వడానికే ప్రయత్నాలు జరుగుతున్నవి.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :- కొల్లాపూరు పట్టణం మంచినీటి తీవ్రత ఎదుర్కొంటున్నది. దానికి వెంటనే కృష్ణా నదీజలాలను తెచ్చేందుకు ప్రయత్నం చేసి శాశ్వత పరిష్కారము చేయమంటే మంత్రిగారు పరిశీలిస్తామని చెబుతున్నారు. అట్లా కాకుండా మంత్రిగారు కొల్లాపూరు పట్టణానికి కృష్ణా నదీ జలాలు తీసుకుని వచ్చి శాశ్వత పరిష్కారము చేస్తామని నిర్ద్వంద్వముగా మంత్రిగారు చెబుతారా?

శ్రీ కె. రామచంద్రరావు :- దీనికి రెండు ఆల్టర్నేటివ్స్ ఉన్నాయి. కొల్లాపూరు పట్టణానికి 8 కిలో మీటర్ల దూరములో అండర్ గ్రౌండు వాటరు పైపు లైన్సు వేసి తీసుకుని రావడం ఒక ప్రతిపాదన. రెండవ ప్రతిపాదన 10 కిలో మీటర్ల దూరములో వున్నటువంటి కృష్ణా నది నుంచి నీరు కొల్లాపూరు పట్టణానికి తీసుకుని రావడం. మొదటి ప్రతిపాదనకు 12 1/2 లక్షల రూపాయలు, రెండవ పథకానికి 25 లక్షల రూపాయలు ఎస్టిమేట్ వేయడం జరిగింది. 16 వ తేదీన చీఫ్ ఇంజనీరును అక్కడకు పంపడం జరుగుతున్నది. నివేదిక రాగానే దీనికి పర్మనెంట్ సొల్యూషను ఇవ్వడానికి ప్రయత్నం చేస్తాను.

శ్రీ జె. చిత్తరంజన్‌దాస్ (కల్వకుర్తి) :- కొల్లాపూరు పట్టణానికి పరిశీలిస్తామని చెప్పకుండా స్పెసిఫిక్ టైములోపల ఆ పట్టణానికి కృష్ణా నదీ జలాలను తీసుకుని వస్తామనే మాట మంత్రిగారు చెబుతారా ? అట్లాగే మహబూబునగర్ జిల్లాలో వాటరు ప్రొజెక్ట్స్ స్కీములు ఇన్‌కంప్లీట్‌గా ఉన్నటువంటివి రెండు మూడు నెలల్లో పూర్తి చేస్తామని మంత్రి గారు హామీ యిస్తారా ?

మిస్టర్ స్పీకర్ :—మంత్రిగారు చాలా వివరంగా చెప్పారుకదా ?

శ్రీ కరణం రామచంద్రరావు—ఒక మహబూబ్ నగరులోనే కాదు, రాష్ట్రములో ఇన్‌కంప్లీటుగా వున్న మంచినీటి సరఫరా పథకాలను తొందరలో పూర్తి చేయాలని అందుకు సంబంధించిన అధికారులకు రివ్యూ చేయమని ఆదేశాలివ్వడం జరిగింది. వెనువెంటనే మంచినీటి సరఫరాకు సంబంధించిన సమస్యను పరిష్కారము చేయటంలో సత్వర చర్యలు తీసుకొమ్మని చెప్పడం జరిగింది. కొల్లాపూర్‌లో నీటి కొరకు యిబ్బందిపడుతున్న విషయం వాస్తవమే. కృష్ణానది నుండి నీరు యిచ్చే విషయంలో తొందరలో ఒక నిర్ణయం తీసుకొంటాము.

శ్రీ నాయని నరసింహారెడ్డి (ముషీరాబాద్) — రూరల్ ఏరియాస్‌లో వున్న వాటర్ స్కేర్‌సిటీ విషయం గురించి నేను రూలు 74 క్రింద ఒక నోటీసు యిచ్చాను. ఇంత వరకు అడ్మిట్ చేశారో లేదో తెలియదు. మా ప్రాంతము, మా ప్రాంతమని అడుగుతున్నారు. ఈ మంచినీటి సమస్య రాష్ట్రమంతటా చాలా సీరియస్ ప్రాబ్లంగా తయారైంది. ఈ రూరల్ మంచినీటి సప్లయి విషయంపై ఒకటి రెండు గంటలు చర్చించడానికి అనుమతి యివ్వాలని కోరుతున్నాను ఎందుకనగా ఇది చాలా తీవ్రరూపం దాల్చుతున్నది రూరల్ ఏరియాస్‌లో.

మిస్టర్ స్పీకర్—నేను కన్సిడర్ చేస్తాను.

## 120—B THEET OF IDOLS FROM VARIOUS TEMPLES IN THE STATE (POST-PONED FROM 7TH MARCH 1986)

**SNQ. No. 4491-Y : Sarvasri Baddam Bal Reddy. M. Venkateswara Rao (Dichpalli) and M. Kasi Reddy (Kanigiri) :.**

a) Whether it is a fact that idols in several temples in the State are being stolen :

b) whether it is a fact that during the night of 19th December, 1985 idols from Venkateswara Swamy temple in Vaikunthapuram village near Amaravathi were stolen ;

c) whether the stolen idols were recovered :

d) the steps being taken to prevent the recurrence of such thefts

శ్రీ ఎన్. యతిరాజారావు—

ఎ) ఔనండి. కొన్ని దొంగతనాలు జరిగాయి.

బి) ఔనండి.

సి) లేదు కేసును రిజిష్టరు చేశారు. కేసు విచారణ దర్యాప్తు జరుగుచున్నది.

డి) దేవాలయాలలో దొంగతనాలు జరుగకుండా నివారించడానికి సాధ్యమైనన్ని సదుపాయాలు చేపట్టాలని దేవాలయ కార్యనిర్వహణాధికారులకు సక్రమమైన ఆదేశాలు జారి చేయడం జరుగుచున్నది. పోలీసు రక్షణకు సంబంధించి వీలున్న ప్రదేశాలలో పోలీసులు రాత్రిపూట గస్తీ తిరుగుతున్నారు. దేవాలయాలలో దొంగతనాలు చేయటానికి అలవాటుపడ్డ నేరస్థులపై ప్రత్యేకమైన నిఘా వుంచడం జరుగుచున్నది. ఈ కేసు దర్యాప్తు విషయంలో సీనియర్ పోలీసు అధికారులు స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.

శ్రీ బద్దం బాల్ రెడ్డి :- మంత్రిగారు సమాధానము ఇస్తూ రాష్ట్రంలోని దేవాలయాల్లో విగ్రహాలు దొంగలించబడ్డ విషయం గురించి ఒప్పుకున్నారు. అయితే ఏ దేవాలయం గురించి అడిగామో దాని విషయం గురించి స్పష్టంగా చెప్పలేదు. పవిత్రమైన అమరావతి సమీపంలోని వైకుంఠపురం గ్రామంలోని వెంకటేశ్వరస్వామి దేవాలయంలో 19-12-1985వ కొంతమంది దొంగలు ప్రవేశించి నాలుగు విగ్రహాలను దొంగలించిన విషయం గురించి సరిగ్గా చెప్పలేదు.

శ్రీ ఎన్. యతిరాజారావు :- ఔనని నేను చెప్పాను

శ్రీ బద్దం బాల్ రెడ్డి :- నేను చెప్పేది సావధానంగా వినండి. అమరావతి సమీపంలోని వైకుంఠపురం గ్రామంలోని వెంకటేశ్వరస్వామి దేవాలయంలో దొంగలించబడ్డ నాలుగు విగ్రహాల గురించి చెప్పలేదు, దొంగతనం మాత్రం జరిగిందని అన్నారు. అక్కడ 4 విగ్రహాలు దొంగిలించిన విషయం వాస్తవమేనని అన్నారు. విగ్రహాలు ఏమయినవి తెలుపలేదు. అక్కడ దొంగలించబడ్డ విగ్రహాలు పోలీసులు స్వాధీనము చేసుకొన్నారు. దొంగలింపబడ్డ వాటి విషయం గురించి తెలియజేస్తారా ?

శ్రీ ఎన్. యతిరాజారావు :- ఈ కేసుకు సంబంధించి వివరణ ఆన్సర్‌లోనే వుంది. "ఎ" కు సమాధానం "ఔనని" అన్నాను. "బి"లో అమరావతి సమీపంలోని వైకుంఠపురం గ్రామంలో వెంకటేశ్వరస్వామి దేవాలయంలో విగ్రహాలు దొంగలించ బడి

నవా అంటే "ఔనని" అన్నాను. "సి"కి సమాధానంగా విగ్రహాలు దొరికినవా అంటే దొరకలేదని అన్నాను. "డి"కి సమాధానంగా దొంగలించబడ్డ విగ్రహాల విలువ 8,200 రూపాయలుంటుంది. ఈ కేసును ప్రత్యేకంగా క్రయిం బ్రాంచి దర్యాప్తు చేస్తున్నది. ఈ కేసును పోలీసు రిజిష్టరు చేసింది. ఈ కేసు విచారణకు సి.ఐ.డి. బ్రాంచి నియమించబడింది. దొంగలించబడ్డ విగ్రహాలు ఇక్కడ వుంచకుండా బయటి దేశాలకు ఎగుమతి చేస్తున్నారని తెలిసినందున ఈ విషయంలో ప్రత్యేకంగా దర్యాప్తు తీసుకొంటూ క్రయింబ్రాంచి వారు దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :- దేవుడినే ఎత్తుకుపోతే వారికి అవమానించినట్లే కదా ? అసలు రక్షించవలసిన వారే...

శ్రీ ఎం. ఓంకార్ (నరసంపేట్) :- ఆ దొంగలను కూడా ఆదేవుడే ఇక్కడకు పంపాడేమో ? ఇక్కడ వుండుకొన్న వారిని మేల్కొలి పేదానికి లేదా ఇక్కడవున్న వారు మేల్కొన్నారా లేదా తెలుసుకొనేదానికి,

శ్రీ ఎ. నరేంద్ర :- విగ్రహాలు దొంగలించిన విషయం వాస్తవమేనా అంటే వాస్తవమని అన్నారు. ఎన్ని దొంగతనాలు, ఏ ఏ దేవాలయాలల్లో జరిగాయి ? ఆ విగ్రహాలున్నాయా ? లేక ఇతర రాష్ట్రాలకు పంపారా ? ఆ వివరాలు టేబిల్ మీద పెడతారా ?

శ్రీ ఎస్. యతిరాజారావు :- వైకుంఠపురం గ్రామంలో వెంకటేశ్వర దేవాలయంలో దొంగిలించబడ్డ 4 కాంశ్య విగ్రహాలు దొరికినవా అంటే దొరకలేదని అన్నాను. జనవరిలో అక్కడ కొండమీద ప్రక్కగా వున్న మూలికలు......

శ్రీ బద్దం బాల్ రెడ్డి : దొంగలించిన నాలుగు విగ్రహాలలో రాజరాజేశ్వరి విగ్రహము ఒకటి వుంది. దొంగిలించబడిన విగ్రహాలు పోలీసు స్టేషన్‌లో వున్నమాటవాస్తవము. మంత్రిగారు దొరకలేదు, పోలీసులు వెదుకుతున్నారని అన్నారు. అవి దొరికినవి, ఇది వాస్తవము, అవి పోలీసు స్టేషన్‌లో వున్నాయి.

మిస్టర్ స్పీకర్ : పరిశీలనలో వుందని అన్నారు కదా. ఎండోమెంట్ డిపార్టుమెంటుకు తెలుపుతారు. అక్కడ నుంచి రిప్లయి రాగానే వివరాలు వస్తాయి.

శ్రీ ఎ. నరేంద్ర : మంత్రి గారి సమాధానములో దొరకలేదని అన్నారు. వారి శాఖకు నేను అడిగిన విషయం గురించి తెలుసా ?

శ్రీ ఎస్. యతిరాజారావు : ఆ వివరాలు వుంటే పరిశీలన చేయిస్తాను.

శ్రీ ఎ. నరేంద్ర : ఆ విగ్రహాలను తెప్పించి ఆ దేవాలయంలో ప్రతిష్టిస్తారా?

శ్రీ ఎస్. యతిరాజారావు :- తప్పకుండా వుంచే తెప్పించి ప్రతిష్టాపితం చేయిస్తాను.

శ్రీ ఎ. నరేంద్ర : ఏ ఏ దేవాలయాలలో ఏ ఏ దొంగతనాలు జరిగాయి? బాధ్యులైన వారి మీద తీసుకున్న చర్యలేమి? ఆ వివరాలు సభ ముందు పెడతారా?

శ్రీ ఎస్. యతిరాజారావు :- నా దగ్గరున్న సమాచారం ప్రకారం 1983-84లో 58 దొంగతనాలు, 1984-85లో 41 దొంగతనాలు జరిగాయి. రిపోర్టు రావడం జరిగింది. కాని వాటిని గురించి వివరాలు నా దగ్గరలేవు. ఎన్ని దొంగతనాలు జరిగాయన్న విషయం మాత్రం వుంది. వారు చెప్పినట్లుగా దేవాలయంలో దొంగిలించబడ్డ విగ్రహాలు పోలీసు స్టేషన్‌లో వుంచే పరిశీలన చేయమని ఆఫీసరును పంపుతాను. అవి దొరికినట్లయితే ఆ దేవాలయంలోనే తిరిగి ప్రతిష్టిస్తాను.

శ్రీ ఎ. నరేంద్ర :- 1984లో 58 కేసులు, 1985లో 41 కేసులు వున్నట్లు తెలిపారు. దొంగిలించబడ్డ వస్తువులు బయటి దేశాలకు పోతున్నాయి. దాని మీద ఏమి చర్య తీసుకున్నారంటే పోలీసులు దర్యాప్తు చేస్తున్నారనిఅన్నారు. అంటే దానితో మేము సంతృప్తి పడాలా? దేవాలయంలోని విగ్రహాలే దొంగిలింపబడితే ఇక మాకు రక్షణ ఎక్కడుంది? ఇది దేశ వ్యాప్తంగా జరుగుచున్నది. దీని వెనుక ఒక రాకెట్టు వున్నట్లుంది. ఈ రాకెట్టు విషయంలో మీరు ఏమిచర్య తీసుకొన్నారు?......

శ్రీ మసాల వీరన్న (ఆలూరు):- అధ్యక్షా, ఉప ప్రశ్నలు కాంగ్రెసు వారు వేస్తేనేమో అనుమతించరు. క్వశ్చన్ వేస్తే నా క్వశ్చన్ డీసలో చేశారు. XXXX ప్రెస్ వారే యిచ్చారు. ఈ విధంగా క్వశ్చన్ డిసలో చేయడం బాగులేదు. ఈ క్వశ్చన్ అడ్మిట్ చేస్తారా లేకనన్ను మాట్లాడటానికి అవకాశమిస్తారా?

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు :- దొంగతనాలు జరిగినాయని మంత్రి వర్యులు ఒప్పుకున్నారు. ఎక్కడెక్కడ జరిగాయో చెప్పలేదు. ఆ వివరాలు సభకు సమర్పిస్తారా? వాటి విలువ మంత్రిగారు చెప్పగలరా? ఇప్పటి వరకు జరిగిన దొంగతనాల విలువ చెప్పగలరా?

శ్రీ ఎస్. యతిరాజారావు :- జరిగిన మాట వాస్తవం. దాని విలువ 8110 అని చెప్పడం జరిగింది. మొత్తం నా దగ్గర వివరాలు ఉన్నాయి. మిగతా వివరాలు సభకు అందజేస్తాను. అని చెప్పాను.

---

XXXX. Expunged as ordered by the chair.

శ్రీ సి. హెచ్. వి. రామజోగయ్య (నరసపూర్) :- గౌరవ సభ్యులైనటువంటి ఈరన్నగారు రోజుకి ఒకసారి XXXX నేను ఇక్కడ మెంబరుగా ఉన్నాను. నేను ఎక్స్‌ప్లెయిన్ చేయాలి. దానికి సంబంధించిన మంత్రి కళా వెంకటరావు గారు ఉన్నారు వారు చెప్పాలి. ఇక్కడ సందర్భంలేని విషయం వచ్చింది కాబట్టి దానిని రికార్డునుంచి తొలగించాల్సిన నెసిసిటీ ఉంటుంది. సందర్భంలేకుండా ఇట్లా చెప్పడం బాగా లేదు. ఇక్కడ నేను ఎం. ఎల్. ఏని కాబట్టి నేను ఎక్స్‌ప్లెనేషన్ చెప్పుకోవాలి. అవి ఏవో వారు క్లియర్‌గా చెబితే నేను ఎక్స్‌ప్లెనేషన్ చెబుతాను.

ఇంటరప్షన్స్.

అధ్యక్షా, వారు అన్న మాటలను మీరు రికార్డునుంచి తొలగిస్తున్నారా ?

ఇంటరప్షన్స్

మిస్టర్ స్పీకర్ :- మెంబర్స్ చేసిన స్టేటు మెంట్సుకి మెంబర్స్ బాధ్యులు. మనం చర్చ తీసుకోవచ్చు.

శ్రీ వి. సి. హెచ్. రామజోగయ్య :- విగ్రహాల దొంగతనం కేసులో ఈరన్న గారు ఇది మాట్లాడారు. అది రికార్డులో ఉంచడం మంచిది కాదుకదా ?

**Mr. SPEAKER : I have not heard what he Said. Mr. Secretary please find out what exactly has gone on record. I would like to know.**

**(Pause)**

**All right. I am removing that portion. No more discussion.**

శ్రీ ఎ. నరేంద్ర :- దేశంలో విగ్రహాలు అన్నీ పోతుంటే మేము పోలీసులకు అప్పగిస్తున్నాము కేసులు అంటున్నారు. దేవాలయాలలో విగ్రహాల దొంగతనము పెద్ద రేకెట్ అనేటటువంటిది ఒకటి జరుగుతూ ఉన్నది. 1984 నవంబరు డిసెంబరు ప్రాంతములో అడే గుట్టమీద ఒక 9 మంది విద్యార్థికులు అంతా చదువుకున్నటువంటి వాళ్ళు ఆ గుట్టమీద రెడ్డిరాజులు దాచినటువంటి నిధి నిక్షేపాలు ఉన్నాయని త్రవ్వకాలు ప్రారంభిస్తే పట్టుబడ్డారు——

మిస్టర్ స్పీకర్ :- ఇపుడు అది అంతా...

---

XXXX **Expunged as order by the chair.**

శ్రీ ఎ. నరేంద్ర :- దేవాలయాలలో విగ్రహాలు దొంగతనం జరుగుతుంటే సెంటిమెంట్సుని దెబ్బతీసే విషయం జరుగుతుంటే ఆ విషయాన్ని చెబుతున్నాను. విగ్రహాల అపహరణపై మీరు నిర్దుష్టమైన చట్టాన్ని చేసి దేవాలయాలలో విగ్రహాలను కాపాడుతారా? దొంగతనాలు జరుగుతుంటాయి పోలీసులకు చెబుతూ ఉంటాము అంటారా ? ఒక నిర్దుష్టమైన చట్టాన్ని తీసుకువచ్చి దేవాదాయాల శాఖ దేవాలయాలలో విగ్రహాలను కాపాడడానికి బాధ్యత తీసుకునే విధంగా చట్టాలను ఏమైనా సవరిస్తుందా ?

శ్రీ ఎన్. యతిరాజారావు :- పోలీసు స్టేషనులు ఉండే దగ్గర ఉన్న టెంపుల్సు బాధ్యత పోలీసులకు అప్పజెబుతున్నాము. లేని చోట గార్డ్సుని ఏర్పాటు చేసి ఆ ఖర్చును దేవాలయాలే భరిస్తున్నవి. అది సరిపోవడంలేదు. సభ్యులు చెప్పే అభిప్రాయంతో నేను ఏకీభవిస్తున్నాను. ఇంకా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవలసి ఉంది. కాని ఉన్న ఆర్థిక పరిస్థితులను బట్టి అంత చర్య తీసుకోడానికి వీలు పడటంలేదు. దీనికి ఏదైనా కాంప్రహెన్సివ్ లెజిస్లేషన్ తీసుకువచ్చి చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. ఆ కాంప్రహెన్సివ్ లెజిస్లేషను మీద మాట్లాడినప్పుడు చెప్పవచ్చును. దానిపైన తప్పనిసరిగా పరిశీలన చేస్తాము.

## BUSINESS OF THE HOUSE

శ్రీ పి. రాంభూపాల్ చౌదరి : అధ్యక్షా, క్రిందటి నెల 24 వ తేదీన మునిసిపల్ ఎడ్మినిస్ట్రేషన్ మంత్రిగారి మీద నేను ఒక ప్రివిలేజ్ మోషన్ యివ్వడం జరిగింది. అక్కడ ఉన్న అధికారులను సస్పెండు చేసామని మంత్రిగారు చెప్పడం. అట్లా చేయలేదని వారికి ప్రమోషన్స్ కూడా యివ్వడం జరిగిందని, కాబట్టి మంత్రిగారు తప్పుడు సమాచారం యీ సభకు అందించారని ప్రివిలేజ్ మోషన్ యిచ్చాము. ఆ ప్రివిలేజ్ మోషన్ యిచ్చి దాదాపు 15 రోజులు అయింది. దానిమీద మంత్రిగారు సమాధానం యివ్వడంకాని, అధ్యక్షులవారు రూలింగు యివ్వడంకాని జరగలేదు.

**Mr. SPEAKER :** We are getting it examined. We have already asked to Minister to clarify. We will deal with it.

**Sri V. Ramabhupal Chowdary :** In how many days can we expect this ?

**Mr. SPEAKER :** In a couple of days.

## MATTERS UNDER RULE 304

### re: Misappropriation of funds in Agriculture Department of Prakasam District.

శ్రీ ఎస్. సాంబయ్య (చిలకలూరిపేట) : అధ్యక్షా యీ వ్యవసాయ డిపార్టుమెంటు వారు రైతులకు మేలు చేసేది పోయి వారికి అన్యాయం చేస్తున్నారు. తతిమా డిపార్టుమెంటులవారు తమ డిపార్టుమెంటులలో జరిగే కార్యక్రమాలు ప్రజలకు తెలియపరుస్తూ ప్రజలవద్దకు వెళ్ళి సేవచేయడం జరుగుతోంది. కాని యీ వ్యవసాయశాఖ అనేది ఉందో లేదో కూడా రైతులకు తెలియటంలేదు. ఆ డిపార్టుమెంటు ఆఫీసర్లు రైతులవద్దకు వెళ్ళనే వెళ్ళరు. పైరులకు పీడపడితే మందులు వేయాలని సలహాలు ఏమీ చెప్పరు. ఆ విధంగా అగ్రికల్చరల్ డిపార్టుమెంటు మన రాష్ట్రంలో చాలా ఘోరంగా పనిచేస్తున్నది. ఏదయినా రైతులకు సబ్సిడీ యివ్వవలసివచ్చినప్పుడు మాత్రము ఆఫీసర్లు బయటకు వచ్చి అందులో భాగాలు పంచుకుంటున్నారు. దానిలో భాగంగానే ప్రకాశం జిల్లాలో జరిగిన అవకతవకలు 1984-1985 సంవత్సరంలో ఖరీఫ్ రబీ సీజనులలో వేరుసెనగ విత్తనాల యొక్క 2000 మినీ కిట్స్ పంపకం జరిగింది. చీరాల, ఒంగోలు, మొదలైన ప్రాంతాలలో ఆ విధంగా మినీ కిట్స్ పంచారు. ఆ మినీ కిట్స్ 30 కె. జి. ల నుంచి 90 కె. జి. ల బరువు ఉంటాయి. కాని అవి నిజంగా రైతులకు చేరలేదనే ఆరోపణలు ఉన్నాయి. తరువాత కూడా 1985-1986 సంవత్సరంలో ఖరీఫ్, రబీ సీజన్లలో కలిపి ఖరీఫ్‌లో 25 లక్షల టన్నులు, రబీలలో 30 .లక్షల టన్నులు పంచినపుడు ప్రభుత్వమువారు రైతులకు 210 రూపాయలు సబ్సిడీగా యిచ్చారు. ఆ డబ్బుతో ఎక్కువ భాగం మిస్‌అప్రాప్రియేషన్ చేసారనే ఆరోపణ ఉంది. జొన్న, పప్పు దినుసులు కూడా కొనినపుడు టెండర్ల ద్వారా కొనకుండా టెండర్లు పిలవకుండానే 4 రూపాయలు కె. జి. ఉండే పప్పు ధాన్యము విత్తనాలు కే. జి. 6 రూపాయల చొప్పున కొన్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. అట్లాగే ఒక విత్తన ఉత్పత్తి క్షేత్రమునకు ఎలక్ట్రిసిటీ, వాటర్ మొదలైనవి సమకూర్చినట్లు చూపించి 80,000 రూపాయలు మిస్ అప్రాప్రియేషన్ జరిగినట్లు ఆరోపణ ఉంది. అట్లాగే 400 ఎకరాలు సుక్షేత్రమైన భూమిలో ఎకరాకు 20 బస్తాలు పండితే కేవలం 18 బస్తాలు మాత్రమే పండించినట్లు చూపించినట్లు ఆరోపణ ఉంది. దానికి గాను 26,000 సంఖ్యలో గోతాలు కొన్నారని వాటిని 6 రూపాయలకు కొనవలసిన గోతాములు 12 రూపాయలకు తెప్పించినట్లు కూడా ఆరోపణ ఉంది. అదే విధంగా జిప్సమ్ అంటే చవుడు భూమిని మంచి భూమిగా మార్చడానికి గాను ఎకరానికి 100 రూపాయలు మందులు వేయడానికి దానిలో 15 రూపాయలు మందులు మాత్రమే సప్లయి చేసారనే ఆరోపణ ఉంది. అందువల్ల మంత్రిగారికి నేను మనవిచేసేది ఏమిటంటే యీ అగ్రికల్చరల్ డిపార్టుమెంటు వల్ల సన్నకారు, చిన్నకారు రైతులకు మేలు ఏమీ జరగని పరిస్థితి ఉంది. రైతులకు వారు

పండించిన ధాన్యానికి మద్దతుధర కూడా యివ్వడంలేదు. ఈ విధంగా జరుగుతున్నది. ప్రకాశం జిల్లాలోనే కాకుండా చాలా చోట్ల యీ విధంగా జరుగుతున్నది. తరువాత పురుగు మందులు, మందులు అగ్రికల్చరల్ డిపార్టుమెంటువారు సప్లయిచేస్తున్నవి, ప్రయివేటు కంపెనీలవారు సప్లయి చేస్తున్నవాటిలో కల్తీ ఉన్నట్లు పోలీసు డిపార్టుమెంటువారు పట్టుకుంటేనేకాని తెలియదు. అందువల్ల అగ్రికల్చరల్ డిపార్టుమెంటు యాక్టివిటీస్‌ను దర్యాప్తు చేయడానికి గాను ఒక సంఘాన్ని యీ ప్రభుత్వం నియమించి ఆ డిపార్టుమెంటు వారిపైన తగు చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను.

వ్యవసాయ పశుసంవర్ధక శాఖామంత్రి (శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి) : అధ్యక్షా అనావృష్టికి గురి అయిన సన్నకారు, పేద రైతులకు సబ్సిడీ ప్రాతిపదికపై వ్యవసాయ అవసరాలను సరఫరా చేయడానికి గాను 1985 ఖరీఫ్ కాలంలో ప్రభుత్వం ప్రకాశంజిల్లాకు రూ. 27.10 లక్షలు కేటాయించింది. దీనిలో నుండి రూ. 21.85 లక్షల మొత్తాన్ని, ప్రకాశం జిల్లా వ్యవసాయ శాఖ జాయింటు డైరెక్టరుకు విడుదల చేశారు. అంతేకాకుండా రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా మిగిలిన రూ 5.25 లక్షల మొత్తంలో విత నాల మినీ కిట్లను సరఫరా చేశారు. జిల్లా ప్రణాళికా మండలి ఉపసంఘం ఆమోదంతో రూ. 21 85 లక్షల మొత్తాన్ని, విత్తనాల మినీకిట్లను జిల్లాలోని 17 పంచాయతీ సమితులకు కేటాయించారు

ప్రయోజనదారులకు వ్యవసాయ అవసరాలను పంపిణీ చేయడానికి వ్యవసాయ శాఖ రూపొందించిన కార్య విధానాన్ని ఖచ్చితంగా పాటిస్తున్నారు. గ్రామ విస్తరణాధికారులు సర్పంచు, గ్రామ సహాయకునితో సంప్రదించి ప్రయోజనం పొందేవారిని గుర్తిస్తారు. ప్రయోజనం పొందే వారి జాబితాను ఖరారు చేయడంలో బ్లాకు స్థాయి సమన్వయసంఘం కూడా పాల్గొంటుంది. విత్తనాల పంపిణి విషయం తీసుకుంటే వాటిని మొదటి పంపిణీ చేస్తారు. ఆమోదించే నిమిత్తం జాబితాను బ్లాకు స్థాయి సమన్వయ సంఘం సమక్షంలో ఉంచుతారు.

విత్తనాలను శాఖీయ డిపోల ద్వారా పంపిణీ చేస్తారు. కాగా ఎరువులు క్రిమిసంహారకాలను శాఖాయ డిపోల ద్వారానే కాకుండా సహకార ప్రయివేటు డీలర్ల ద్వారా కూడా సరఫరా చేస్తారు ఈ విషయంలో జిల్లా కలెక్టరు ఆమోదం కూడా తప్పని సరిగా తీసుకుంటారు. గ్రామ విస్తరణాధికారి సిఫారసు చేసిన దరఖాస్తులను వ్యవసాయ అధికారి పరిశీలించి, వాటిని పొందేందుకు ఉత్తరువులను జారీ చేస్తారు.

సన్నకారు రైతులు, పేద రైతులకు లభ్యమయ్యే ప్రయోజనాలతోపాటు వివిధ

సమితులకు చేసే నిధుల కేటాయింపు గురించి కరపత్రాలు, రేడియో ప్రసారాల ద్వారా, ఇతర ప్రచార సాధనాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయడం జరిగింది. స్థానిక శాసనసభ్యులకు, సమితి అధ్యక్షులకు, బ్లాకు అభివృద్ధి అధికార్లకు కూడా ఈ కేటాయింపుల సమాచారం గురించి తెలియ చేస్తున్నారు.

అదే మాదిరిగా, 1985-86 రబీ కాలానికి కూడా అనావృష్టికి గురైన మండలాలలో సన్నకారు రైతులు, పేద రైతులకు సబ్సిడీ ప్రాతిపదికపై వ్యవసాయ అవసరాలను సమకూర్చేందుకు ఈ జిల్లాకు రూ 32.00 లక్షలు కేటాయించారు. ఈ జిల్లాలో దాదాపు 34 మండలాలు అనావృష్టికి గురి అయ్యాయి.

ఈ రూ 32.00 లక్షల మొత్తం యావత్తూ విడుదల చేశారు. ఇందులో 1986, ఫిబ్రవరి చివరి వరకు రూ 27.71 లక్షలు ఖర్చు అయింది. అమలు కార్యక్రమం కొనసాగుతున్నది.

డీలర్లు, ఇతర సంస్థలు పెట్టుకున్న ఇన్‌వాయిస్‌లను సంబంధిత వ్యవసాయాధికార్లు ధృవీకరించడమేకాకుండా, అసిస్టెంటు డైరెక్టరు కూడా ధృవ సంతకం చేస్తారు. చెల్లింపులకై ఉత్తరువులు చేసేందుకు ఈ ఇన్‌వాయిస్‌లను జాయింటు డైరెక్టరుకు పంపడం జరుగుతుంది

ప్రకాశం జిల్లా వ్యవసాయశాఖ జాయింటు డైరెక్టరు టెస్ట్ చెక్‌గా ఆరు వేర్వేరు గ్రామాలలోని సుమారు 50 మంది ప్రయోజనదార్లను విచారించి, వారు ఆ వ్యవసాయ అవసరాలను తీసుకున్నట్లు నిర్ధారించుకున్నారు. కాబట్టి ఈ కార్యక్రమాన్ని అమలు పరచడంలో ఎటువంటి దుర్వినియోగం జరగకుండా నివారించడానికి వీలైన అన్ని జాగ్రత్త చర్యలు తీసుకున్నారని తెలుస్తున్నది.

చిన్న పావని విత్తనాభివృద్ధి క్షేత్రంలోని భవనాలను విద్యుదీకరించడం.

క్షేత్ర భవనాలను విద్యుదీకరించడానికి 1984-85 లో 30,000 రూపాయలు మంజూరు చేశారు. ఆరు నివాస గృహాలు, ఆఫీసు భవనం, ట్రాక్టరు షెడ్డు, ఒక గోదాములో ఫ్యాన్లు, బల్బులు మున్నగు వాటితో సహా మొత్తం 222 పాయింట్లు ఏర్పాటు చేసేందుకు చిన్న పావని క్షేత్రం వ్యవసాయ శాఖ అసిస్టెంటు డైరెక్టరు కొటేషన్లను పిలిచారు. కావలిలోని మెస్సర్స్ అశోక్ ఎలక్ట్రికల్ అండ్ ఫ్యాన్సీ స్టోర్సు వారు 28 వేల

7 పండల 30 రూపాయలకు ఒక కొటేషనును సమర్పించారు. అన్నిటి కంటె తక్కువగా వున్న ఈ కొటేషనను 19-8-1985 తేదీన జిల్లా కలెక్టరు ఆమోదించారు. పని చేయించి పైకం చెల్లించారు. ఒంగోలు జిల్లా పరిషత్తు చెయిర్మను స్విచ్ వేసి, ప్రారంభోత్సవం చేశాడు. విద్యుదీకరణ పనికి సంబంధించిన నిధులలో ఎట్టి దుర్వినియోగం జరుగలేదు.

అయినప్పటికీ, వ్యవసాయ శాఖ డైరెక్టరు ఈ విషయమై ఆ శాఖ సీనియర్ అధికారిచే సవివరమయిన దర్యాప్తుకు ఉత్తరువు చేశారు. దర్యాప్తు కొనసాగుతున్నది.

ఏమయినప్పటికీ సభ్యులు చెప్పిన విషయాలన్నింటిని దృష్టిలో ఉంచుకోవడం జరుగుతుంది. ముఖ్యంగా సాంబయ్యగారు చెప్పిన విషయాలు దృష్టిలో పెట్టుకొని ఆ అంశాలమీద విచారణకు ఉత్తర్వులు జారీచేయడం జరుగుతుంది. ఏమయినా అవకతవకలు ఉంటే బాధ్యులైనవారి మీద కఠినమైన చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

శ్రీ సి. హెచ్. విద్యాసాగరరావు :- ఇప్పుడు సభ్యులు చాలా విషయాల మీద అవకతవకలు జరిగినట్లు, మిస్ అప్రాప్రియేషన్ ఆఫ్ ఎమౌంట్సు కూడా జరిగినట్లు, సబ్సిడీ యివ్వడంలో మోసం జరిగినట్లు చెప్పారు కాబట్టి మంత్రిగారు వెంటనే విచారణకు ఉత్తర్వులు యివ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఆర్. రాజగోపాల్ రెడ్డి : సబ్సిడీ డబ్బు రైతులకు యివ్వలేదని, కంపెనీ వ్యవహారాలలో కూడా అవకతవకలు ఉన్నట్లు సభ్యులు చెప్పిన విధానం అనుసరించి నాకు కూడా అనుమానాలు ఉన్నాయి కాబట్టి దీనిమీద వెంటనే విచారణ చేయించడం జరుగుతుంది.

ری محمد امان اللہ خان - اسپیکر صاحب یہ خیشائی گوٹھ گاؤں کے اندر ایک مسجد قطب شاہی دور کی بنی ہوئی ایک مسجد تھی، یعنی 5 سو سال پہنچ گئی - جسکو غیر قانونی طور پر مقامی لوگ توڑ دیئے ہیں اسکے بعد وہاں نے مقامی مسلمانوں نے اسکی اطلاع وہاں کے پولیس کو دی کہ غیر سماجی عناصر نے ہماری مسجد کو توڑ دیا ہے - اس وقت پولیس والوں نے کہا کہ آپ لوگ درخواست دیں ہم ان لوگوں کے خلاف کاروائی کرینگے جن لوگوں نے مسجد کو شہید کیا ہے - اور ہمیں یہ بھی کہا کہ آپ مسجد بنا نہیں سکتے ہیں - اسی درخواست کی بنیاد پر غیر سماجی عناصر کو پولیس نے گرفتار کیا - ریونیو منسٹر کے آفیسرس نے جس مسجد کو شہید کیا گیا تھا پھر سے تعمیر کرنے کی زبانی اجازت دیئے تھے - اس مسجد کو تعمیر کرنے کیلئے مقامی لوگ بلالحاظ مذہب و ملت ہندو مسلمان سب ہی ملکر اس مسجد کو تعمیر کرنے ایک تقریب کی تھی جس میں 3 سو سے 4 سو تک لوگ اس کھانے میں شریک تھے - لیکن اسکے بعد چند سازشی ذہنیت رکھنے والے لوگ اس مسجد کو جس زمین پر واقع ہیں توڑ کر پلاٹس کرکے فروخت کرنے والے ہیں - اسی بنیاد پر مسجد کے پاس ایک نیا جھگڑا پیدا کردیا - اور ایک بہت بڑا فساد برپا کرنے کی کوشش کررہے ہیں - مقامی مسلمانوں نے پولیس سے پھر رجوع ہوئے اور کہا کہ مسجد کے پاس پولیس کا بندوبست رکھا جائیے - پولیس کا بندوبست کیا گیا - میں وہ بھی رہا ہوں - سپرنٹنڈنٹ پولیس مسٹر رتن صاحب سے ربط پیدا کیا اور کہا کہ کسی کو بھی حق نہیں پہنچتا کہ کسی مندر، مسجد یا گرجا کو نقصان پہنچائے جس سے ان لوگوں کے دلوں کو ٹھیس پہنچے - لیکن یہاں پر ہمارے دلوں کو ٹھیس پہنچ رہا ہے - وہاں کے غیر سماجی عناصر رنگاریڈی سپرنٹنڈنٹ پولیس، ریونیو آفیسرس ایگزیکٹیو آفیسرس اور منڈل آفیسرس سے ربط پیدا کرکے ان پر دباؤ ڈالے کہ اس مسجد کو شہید کردیا جائیے - لیکن اس وقت یہ آفیسرس کوئی کاروائی نہیں کی - لیکن وہاں کے غیر سماجی عناصر نے سارے شہر حیدرآباد کے مسلمانوں کو ٹھیس پہنچائے ہیں - مقامی میں نے مقامی غیر متعصب ہندو بھائیوں سے ملاقات کی تو ان لوگوں نے کہا کہ کسی بھی عبادت گاہ کو ایسا نہیں کرنا چاہئیے - مقامی غیر متعصب بھائیوں نے ہمارا ساتھ دے رہے تھے اور خود ان لوگ کھانے کھلانے میں پیش پیش تھے - لیکن سیاسی غیر سماجی عناصر نے دباؤ ڈالکر بغیر کسی علم و اطلاع کے محکمہ اس بنیاد پر مسجد کو شہید کرادیا کہ یہ غیر مجاز

ذریعہ پر منائی گئی ہے۔ مسجد کو بنانے کی اجازت نہیں دی گئی۔ 3 تاریخ کو پولیس ڈپٹی، تحصیلدار، ایگزیکیٹیو آفیسرس اور ریونیو منڈل آفیسروں کے عہدیداروں نے دن دہاڑے مسجد کو شہید کر دیا۔ اس مسجد کو بنانے کیلئے خود محلہ والوں نے جسمیں بلا لحاظ مذہب و ملت سارے لوگ 15 تا 20 ہزار روپیہ جمع کر کے پتھر اینٹ اور اسپاٹ وغیرہ لاکر بنائے تھے۔ لیکن پولیس، ریونیو ڈپارٹمنٹ کے آفیسر، اور ایگزیکیٹیو آفیسروں کی موجودگی میں سارے چیزیں غائب کردی جارہی تھیں۔ جوں ہی مجھے اسکی اطلاع ملی میں نے مقام واردات کو پہنچ کر پولیس والوں سے ربط پیدا کیا۔ تو انہوں نے کہا کہ یہ ہمارا کام نہیں ہے۔ بلکہ ہمارا کام صرف لا اینڈ آرڈر برقرار رکھنا ہے۔ ایگزیکیٹیو آفیسر پنچایت راج آفیسروں کے حکم پر مسجد کو شہید کیا گیا۔ خود میرے سامنے میٹریل اٹھا کر لے جارہے تھے خود میری آنکھوں نے دیکھا ہے۔ میں نے مقامی مسلمانوں کو تسکین اور دلاسا دیتے رہا۔ اور کہا کہ گڑبڑ کرنے کی کوئی ضرورت نہیں ہے۔ میں نے ان آفیسروں سے کہا کہ یہ سرکاری جائیداد تو نہیں ہے اور نہ ہی انکی جائیداد ہے اس مسجد کے پتھر، اینٹ اور اسپاٹ وغیرہ نہ اٹھایا جائے جب تک تصفیہ نہ ہو۔ لیکن سارے کا سارا سامان اٹھالیا گیا۔ اسکے بعد جب رنگا ریڈی کے کلکٹر جناب سدھیر صاحب سے ایک وفد کی شکل میں مقامی حالات معلوم کرنے پیش کیا اور کہا کہ مقامی حالات خراب ہورہے ہیں۔ مسلمانوں کے جذبات کو ٹھیس پہونچایا جارہا ہے۔ میں نے اس مسجد کی ایک فوٹو کاپی 15 9 2 کا ریکارڈ حوالہ کیا تو کلکٹر صاحب نے مجھ سے کہا کہ دوبارہ تعمیر کرلے سکتے ہیں۔ یہ تعمیر اجازت زبانی دی گئی ہے۔ ہم انہیں ملاق نہیں کرینگے۔ سارے شہر میں ہی نہیں بلکہ پورے ہندوستان کے اندر کتنے مساجد کتنے مندر اور کتنے گرجا گھر ہیں جو غیر مجاز طور پر بنائے گئے ہیں۔ یہ مسجد تو قطب شاہی دور کی بنی ہوئی ہے۔ رنگا ریڈی کے کلکٹر نے ہمیں کہا کہ اس تعلق سے ایک تحریری درخواست دیں تو میں پھر سے بنانے کی اجازت دینے کیلئے تیار ہوں۔ لیکن بڑا ہی افسوس کا مقام ہے کہ ہمیں کوئی جواب نہیں آیا بلکہ یہ آیا کہ ڈاکومینٹ پیش کریں۔ تمام ہمارے ہندو بھائیوں اور مسلمانوں کو معلوم ہے کہ مندر مساجد کے جو بھی ریکارڈ ہوتے ہیں وہ ہندو اوقاف اور مسلمانوں کے وقف بورڈ میں رہتے ہیں۔ مقامی چند غنڈہ غیر سماجی عناصر بیٹھ کر مسجد کا جو ریکارڈ تھا اسکو ردوبدل کردیا ہے۔ یہ بنیادی سوال ہے کہ اسکا جواب چیف منسٹر یا ریونیو منسٹر صاحب دیں۔ اس مسئلہ سے کون واقف نہیں ہے لیکن اسکا مطلب یہ ہے کہ اس مسئلہ کو ختم کردینا چاہتے ہیں۔ ریونیو منسٹر یا چیف منسٹر کو یہ معلوم ہونا چاہیئے کہ ہماری مسجد کو شہید کر دیا گیا اور آپ لوگ خاموش [illegible] تماشائی بنے بیٹھے ہیں۔

ہم لوگ خاموش نہیں رہ سکتے مقامی پولیس نے بہت اچھا کام کیا ہے۔
ان لوگوں کو گرفتار اور ریمانڈ کیا ہے جنہوں نے مسجد کو شہید کیا تھا۔
لیکن ریونیو ڈپارٹمنٹ سے شکایت ہے کہ یہ مسئلہ بڑا ہی گمبھیر بنا ہوا ہے۔
مثال کے طور پر میں کہوں تو ایک بڑا مسئلہ پیدا ہو سکتا ہے۔ شہر
حیدرآباد میں ایسے مندر ہیں جو بغیر اجازت بنائیں گئے ہیں۔ شہر حیدرآباد
کے اندر مساجد اور مندر کئی ہیں جو بغیر اجازت کے تعمیر ہوئے ہیں۔

اسپیکر : آپ نے جو مسئلہ اٹھایا ہے اس تعلق سے کہنا چاہتا ہوں کہ
یہ مسئلہ ریونیو منسٹر صاحب کا ہے ان سے کہیں۔

శ్రీ ఎన్. రామమూర్తి :- ఆ ఆరోపణ సరైంది కాదు.
అది అనడం న్యాయం కాదు. అది రికార్డులోనుంచి తీసివేయాలి.
మిస్టర్ స్పీకర్ :- అది రికార్డులోంచి తీసివేయండి.

شری اسپیکر۔ مسٹر امان اللہ خان صاحب سے منسٹر صاحب کے تعلق سے
جو ان جملوں کو نکال دیں۔
شری محمد امان اللہ خان۔ کیا یہ سوال کو آپ نے منظور کیا۔ کب پھر یہ سوال
آنے والا ہے۔
شری اسپیکر۔ میں نے اس سوال کو منظور کیا ہے دو روز کے بعد پھر یہ سوال
آئیگا۔
شری محمد امان اللہ خان۔ آپ نے انصاف کیا ہے آپ نے ہماری جذبات کو سمجھا
ہے۔

شری اسپیکر۔ دو یا تین کے اندر یہ سوال آسکتا ہے۔
شری محمد امان اللہ خان۔ اس سوال کو 304 کے تحت ہی منظور کرنا چاہئیے
شری اسپیکر۔ میں کرتا ہوں آپ مجھ پر چھوڑ دو جلد سے جلد اسی سیشن
میں لینے کی کوشش کرونگا۔

شری اے نریندر۔ جناب اسپیکر صاحب اس تعلق سے ہم نے بھی درخواست
دئیے تھے آپ نے کیا کیا۔
شری اسپیکر۔ میں دیکھ کر جانچ پڑتال کرونگا
شری اے نریندر۔ ہم لوگ بھی یہ سوال دئیے تھے جانچ ہونے کے بعد ہمیں
بھی بات کرنے کی اجازت دینا چاہئیے

## CALLING ATTENTION MATTERS
### re : Damage of Crops in villages of Krishna Lanka by monkeys

10-30 a.m. పశు సంవర్ధక శాఖ మంత్రి (ఆర్. రాజగోపాలరెడ్డి) :- అధ్యక్షా, కోతుల బెడద ప్రధానంగా ఒక సామాజిక సమస్యగా పరిణమించింది. పంటలకు నష్టం కూడా జరుగుతున్నది. కోతులవల్ల ఇండ్ల పైభాగాలు దెబ్బ తింటున్నాయి. అవి పిల్లలను, స్త్రీలను కరుస్తున్నాయి. అందువల్ల కోతుల బెడదను అరికట్టే బాధ్యత గ్రామ పంచాయతీల మీదనే ఉంది. కోతులను పట్టుకొని, మరెక్కడయినా వదలి పెట్టడానికి లేదా వాటిని పట్టుకోవడం సాధ్యం కాకపోతే కాల్చి చంపడానికి గ్రామ పంచాయతీలు ఏర్పాట్లు చేయవలసి ఉంటుంది. చెరకు, వేరుశనగ, మొక్కజొన్న, పసుపు, కూరగాయలు, అరటి, మామిడి, కొబ్బరి మున్నగు పంటలకు కోతులవల్ల విపరీతమైన నష్టం జరిగినట్లు గుంటూరు జిల్లా వ్యవసాయ శాఖ జాయింటు డైరెక్టరు తెలియజేశారు. ఈ నష్టం ఎక్కువగా తెనాలి డివిజనులో జరిగింది. తెనాలి డివిజనులోని జువ్వ, నేపాడు, తడిపలపుడి, చింతమోటు, దోమపూడిలంక, కోటిపల్లి, పెద్దవాడిపల్లి గ్రామాలలోనూ, కృష్ణా జిల్లాలోని బిసారు లంక, పెద్దలంక, పటాని లంక, పాలేరులంక, గ్రామాలలోనూ కోతుల బెడద ఉన్నట్లుకూడా ఆయన తెలియజేశారు. తెనాలి డివిజనులో సుమారు 4 లక్షల మేరకు నష్టం వాటిల్లినట్లు అంచనా.

ఈ కోతుల బెడదను జిల్లా కలెక్టరు ఆయా గ్రామ పంచాయతీలతో సంప్రదించి పరిష్కరించవలసి ఉంది. ఈ విషయంలో జిల్లా కలెక్టర్లకు అవసరమైన ఆదేశాలు ఇవ్వటం జరుగుతున్నది.

శ్రీ సి. హెచ్. విద్యాసాగరరావు : కోతుల సమస్య సామాజిక సమస్య అన్నారు. సామాజికం అంటే ఆంధ్రదేశానికి సంబంధించిందా ?

మిస్టర్ స్పీకర్ : కోతులను కొంత మంది పూజిస్తారు. డెస్ట్రాయి చేయాలంటే ఇబ్బందిగా ఉంటుంది కాబట్టి సోషల్ ప్రాబ్లమ్ అని చెప్పారు. దాంట్లో పెద్ద తప్పులేదు.

శ్రీ ఎం. ఓంకార్ : కోతులను పట్టుకుని విదేశాలకు ఎగుమతి చేస్తే ఈ ఇబ్బంది ఉండదు, అట్లా చేయడానికి అవకాశం ఇస్తారా ?

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి : అధ్యక్షా, అట్లా ఎగుమతి చేయకూడదని కొంతమంది అభ్యంతరాలు కూడా చెప్పారు.

శ్రీ వై. వెంకటరావు (లేపల్లి) : అధ్యక్షా, రైతుకు అనావృష్టి, ప్రకృతి వైప

రిహ్యాలు, చీడలు. పీడలు వల్లా నా నియోజక వర్గంలో కోతులవల్ల రైతులు విపరీతంగా నష్టపోతున్నారు. కృష్ణా నదీ తీర ప్రాంతంలో సుమారు 10 - 15 గ్రామాలున్నాయి. గ్రామాల్లో కోతులు మందలు మందలుగా వచ్చి అరటి తోటలు, పసుపుతోటలు, మిరప తోటలు, చెరకు తోటలు అన్నీ కూడా నాశనం చేసి రైతులకు పెద్ద నష్టాన్ని కలిగిస్తున్నాయి. వీటి వల్లరైతులు గత రెండు సంవత్సరాల నుంచి నష్టపోతున్నారు. రైతులు ఏమీ చేయలేని నిస్సహాయస్థితిలో ఉన్నారు. ప్రభుత్వం అయినా వాటిని ఇతర ప్రాంతాలకు తరలించే ప్రయత్నం చేస్తుందా అని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి: అధ్యక్షా, ఇప్పుడే చెప్పాను. జిల్లా కలక్టరుకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. వారు నివారణ చర్యలు తీసుకుంటారు.

శ్రీ కె. విద్యాధరరావు (చింతలపూడి) : అధ్యక్షా, గౌరవనీయ మంత్రిగారి దృష్టికి ఈ విషయం మిత్రులు, శాసనసభ్యులు నెల రోజుల క్రితమే రిప్రజెంటేషన్ చేయడం జరిగింది. మంత్రిగారు అదే విషయం చెప్పడం జరుగుతున్నది. కలెక్టరుగారికి ఆదేశాలు ఇచ్చామన్నారు. ఆదేశాలు ఇచ్చారు కాని ఎటువంటి చర్యలు ఇంతవరకు తీసుకోవడం జరగలేదు. కలెక్టర్లు చర్యలు తీసుకున్నారో లేదో మంత్రిగారు తెలియచేయాలని కోరుతున్నాను. గ్రామ ప్రాంతంలో అరటి, సపోటా తోటలు, ఇతర పంటలకు తీవ్ర నష్టం కలుగుతుంది. కలెక్టరుగారు మీరు ఇచ్చిన ఆదేశాల మేరకు ఏమి చర్యలు తీసుకున్నారో మంత్రిగారు సభకు తెలియచేయాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి : ఇంతకు ముందే మనవి చేశాను. అధ్యక్షా, సరిగ్గ సరిగ్గ నిన్న సాయంత్రం ఈ విషయం వ్యవసాయ శాఖకు వచ్చింది. అప్పుడికీ తక్షణం ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అక్కడ గ్రామ పంచాయితీలలో సంప్రదించి కలెక్టరుగారు చర్యలు తీసుకుని గ్రామాలలో పంటలకు నష్టం వాటిల్లకుండా నివారించాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

శ్రీమతి వై. సీతాదేవి. అధ్యక్షా, కోతుల సమస్య ఎగ్రికల్చరువారు మాదికాదు అంటున్నారు కృష్ణాజిల్లాలో కైకలూరుతాలూకాగాని, ముదినేపల్లి నియోజకవర్గంలోగాని, గుడివాడ తాలూకాలో గాని తోటలన్నీ విపరీతంగా నష్టానికి గురి అవుతున్నాయి. వరి ధాన్యం పంట పొట్టలో ఉన్నప్పుడుకూడా కోతులు వరిపంటను తినడం జరుగుతున్నది. విపరీతమైన నష్టానికి గురి చేస్తున్నాయి. కలక్టరుగారి దృష్టికి తీసుకెళ్ళినా ఎలాంటి ఏర్పాట్లు చేయలేదు. అటవీశాఖ వారు చేస్తారో, ఎవరు చేస్తారో గాని రైతులకు రక్షణ కల్పించబడాలి. అందుకని, వ్యవసాయశాఖవారు, అటవీశాఖ వారు ఏదైనా ఒక అగ్రిమెంటుకు వచ్చి కోతులను పట్టించి అడవులలో వదిలివేయడానికి ఆదేశాలు ఇవ్వడం జరుగుతుందా అని మీ

ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ ఎన్. రాజగోపాలరెడ్డి : ఈ విషయం నాకు నిన్ననే వచ్చింది. నిన్న దీనికి జవాబు తీసుకోవడం జరిగింది. నిన్నటి దినమే ఆదేశాలు కూడా ఇవ్వడం జరిగింది. గ్రామపంచాయితీలు ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలి. అయినా కలక్టర్లకు ఆదేశాలు ఇచ్చి, వాళ్లతో సంప్రదించి ఏ విధంగా నివారణ చర్యలు తీసుకోవాలో వారు ఆలోచించి తీసుకోవాలని చెప్పడం జరిగింది. తక్షణమే నివారణ చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది.

డా. కె వీరయ్య (వేమూరు) ; అధ్యక్షా, నా నియోజక వర్గంలో కూడా తోటలకు నష్టం జరుగుతున్నది. తోటలు నాశనం కావడమే కాదు, అక్కడ ఉన్న ప్రజలను కూడా ఇబ్బందులు కలిగిస్తున్నాయి. ప్రజలను కరవడంవల్ల కొన్ని వ్యాధులు సోకే ప్రమాదం ఉంది. అక్కడ చర్యలు ఏమీ తీసుకోవడంలేదు. పంచాయతి వారు చేస్తారు అన్నారు. పంచాయతి పరిధిలోకి ఇది రాదు. ప్రభుత్వం గాని రెవిన్యూ డిపార్టుమెంటు గాని, ఇతర శాఖల వారితో గాని చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ టి. సీతారామ్ (ఆముదాలవలస) : అధ్యక్షా, అసలు ఈ కోతులు ఏ డిపార్టుమెంటుకు సంబంధించినవో చెప్పాలి ?

మిస్టర్ స్పీకర్ : ఫారెస్టు డిపార్టుమెంటుకు సంబంధించినవి. కాదు, కాదు, ఎండోమెంటు డిపార్టుమెంటుకు సంబంధించినవి. (నవ్వులు)

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి (పులివెందల) : ఇవి తెలుగు కోతులా అండీ ?

శ్రీ కె. హనుమంతరావు (నూజివీడు) : అధ్యక్షా, కోతుల వల్ల కొన్ని ప్రాంతాలు నష్టపడ్డాయని చెప్పారు. దాంట్లో కూడా లోపభూయిష్టమైన సమాచారం ఉంది. మెరక ప్రాంతాలలో కూడా మెట్టపైర్లను చాలా ప్రధాన స్థాయిలో పాడు చేయడం కూడా జరుగుతుండటం వల్ల రైతాంగానికి ఇబ్బందులు కలుగుతున్నాయి. గతంలో ఈ విషయాన్ని జిల్లా కలక్టరుగారి దృష్టికి తీసుకెళితే, వాటిని తరలించడానికి, చంపడానికి వారు సెంటిమెంటల్‌గా ఆలోచిస్తూ, నేను వాటిజోలికి వెళ్ళను అని కూడ చెప్పుతున్నారు. గ్రామ పంచాయతీలు చర్య తీసుకోవాలనేటటువంటి మంత్రిగారు చెప్పిన సమాధానంతో నేను ఏకీభవించడంలేదు. ఎందుకల్లనంటే, ఒక గ్రామ పంచాయతి చర్య తీసుకుంటే, అవి అన్నీ కూడా మరో గ్రామ పంచాయతీ పరిధిలోకి వెళతాయి. శాశ్వతంగా పరిష్కారం చేయాలంటే వీటిని విదేశాలకు పంపించవలసిన అవసరం లేదు. కొన్ని కొన్ని ప్రాంతాలలో వీటిని పట్టుకుని అరణ్యాలలో వదలి పెట్టడం వల్ల దీనికి శాశ్వత పరిష్కారం ఏర్పడుతుందని నా

వ్యక్తిగత అభిప్రాయంగా మనవి చేస్తున్నాను. దీనికి సంబంధించిన ఎగ్రికల్చర్ డిపార్టు మెంటు గాని, రెవిన్యూ డిపార్టుమెంటుగాని ఎవరు కూడా ఎక్టివ్‌గా పనిచేయడం లేదు.

మరి వీరు కనక పనిచేయకపోతే ముందు ముందు క్రాప్స్ విషయములో రైతాంగము చాలా విపరీతమైన పరిస్థితిని ఎదుర్కోవలసిన అవసరం ఉంది. అందులో చెరకు పండించే ఆ ప్రాంతములో...

శ్రీ డి. శ్రీపాదరావు (మంథని) : దేశానికి మనము పై నుంచి క్రింద చూద్దునే మనిషి తీరుగా కనపడుతూ ఉన్నాము. మేము మొన్న నోటీసులో ఉన్నదాని గురించి మాట్లాడుతూ ఉంటే అబ్జెక్ట్ చేశారు. నోటీసులో పేర్లులేని వారు మాట్లాడుతున్నారు. అసలు కోతులది ఈ సబ్జక్టు—బస్ రూట్స్ విషయములో మేము మాట్లాడినాము. అంటే మీరు ఎలౌ చేయలేదు. Permission was not granted for most of the important subjects.

Mr. SPEAKER : I can permit upto five supplementaries and I have allowed five supplementaries. What is your objection ?

శ్రీ డి. శ్రీపాదరావు : మైక్ గుంజుకుని హడావిడిగా మాట్లాడే వారికి ప్రైమ్ ఇస్తున్నారు. కోతుల సబ్జక్టుకు ఇస్తున్నారు. మనుష్యులకు ఇచ్చేటట్లు లేరు.

మిస్టర్ స్పీకర్ : వ్యవసాయ పంటలకు నష్టం జరుగుతోందన్న దానిని అండర్ మైన్ చేస్తున్నారు.

శ్రీ డి. శ్రీపాదరావు : అండర్‌మైన్ కాదు. మేము బస్ రూట్స్ గురించి అడుగుతూ ఉంటే ఎలౌ చేయలేదు.

Mr. SPEAKER : It is my discretion. You cannot question it. Over and above that, I have given you first chance. I am not going to give you an opportunity on each and every question.

శ్రీ డి. శ్రీపాదరావు : క్లారిఫికేషన్ అడగడానికి...

Mr. SPEAKER : There are 294 Members. I must apportion the supplementaries and give them. Unless I permit you, you are not supposed to seek clarification. Otherwise, everybody, would rise and seek clarification.

ప్రెషన్ రావాలి. దేనికైనా పర్మిషన్ కావాలి.

(ఇంటరప్షన్)

శ్రీ కె. హనుమంతరావు : ఎఫెక్టివ్‌గా దీనిని టేకప్ చేయాలని సభాపూర్వకముగా మంత్రివర్యులను మనవి చేస్తున్నాను.

**re : 2. Allegations against the Commissioner of Rajahmuudry Municipality.**

మునిసిపల్ పరిపాలనా శాఖ మంత్రి (శ్రీ కె. కళావెంకటరావు) అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం తక్కువ ఖర్చుతో అమలు పరచే పారిశుద్ధ్యం పథకం క్రింద 60 లక్షల మొత్తాన్ని విడుదల చేసింది. ఆ పథకం క్రింద ప్రస్తుతం వున్న మరుగు దొడ్లను నీరు పోసి శుభ్రం చేసే మరుగు దొడ్లుగా మార్చే విషయంలో రాజమండ్రి మునిసిపలు కమీషనరు అనేక అవకతవకలకు పాల్పడ్డారని, రాజమండ్రి మునిసిపలు కౌన్సిలు చెయిర్మను 27-1-86న ఒక వినతి పత్రాన్ని సమర్పించారు. 1965, ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టంలోని నిబంధనల ప్రకారం మునిసిపలు కౌన్సిలు ఆమోదం పొందవలసి ఉన్నప్పటికి కౌన్సిలుకు తెలుపకుండానే కమీషనరే స్వయంగా ఈ విషయంలో నిర్ణయం తీసుకున్నారని కూడా ఆయన ఫిర్యాదు చేశారు

2. మునిసిపలు పరిపాలన కమీషనరు - డైరెక్టరు, ఈ విషయంలో అక్కడికక్కడే విచారణ జరిపి, నివేదిక సమర్పించడానికి గాను 2వ అప్పీలేటు కమీషనరును నియమించారు.

3. విచారణాధికారి రాజమండ్రికి వెళ్ళి 6-2-86 నుండి 8-2-86 వరకు సవివరమైన విచారణ జరిపారు. ఆయన 14-2-86న నివేదిక సమర్పించారు. ఈ క్రింది అవకతవకలు జరిగినట్లుగా విచారణాధికారి అభిప్రాయ పడ్డారు.

ఎ) మునిసిపలు కమీషనరు కౌన్సిలు మంజూరు లేకుండా మునిసిపలు స్థలాన్ని ఒక ప్రవేటు కంట్రాక్టరుకు కేటాయించారు. దానికి రుసుము కూడా వసూలు చేయడంలేదు.

బి) చెయిర్మను ఆమోదం పొందకుండా, కమీషనరు తన అధికారాలను అతిక్రమించి ఒక ప్రైవేటు కంట్రాక్టరుకు కుళాయి కనెక్షను ఇచ్చారు.

సి) ఆర్‌సిసి రింగులో తయారు చేయడం కోసం కమీషనరు ప్రైవేటు కాంట్రాక్టరుకు

200 బస్తాలు సిమెంటు ఇచ్చారు. కంట్రాక్టరు నుంచి ఆ సిమెంటును గాని, దాని ధరను గాని రాబట్ట లేదు.

డి) సిమెంటును కంపెనీ నుండి లేదా ఫ్యాక్టరీ నుండి నేరుగా తీసుకోవడానికి బదులుగా కమీషనరు ఒక డీలరు నుండి ఒక లారీ లోడు రెడీ చేసి సిమెంటును అధిక రేట్లలో తీసుకున్నారు. దానికి మునిసిపలు కౌన్సిలు ఆమోదం కూడా పొందలేదు.

ఇ) పథకంలోని షరతుల ప్రకారం కంట్రాక్టర్లే సామగ్రిని అంటే ఆర్. సి. సి. రింగులను తెచ్చుకోవాలి. అయితే, వాటిని తెచ్చుకోవడంలో కంట్రాక్టరులకు సహాయపడడానికి మునిసిపాలిటీ సాధారణ నిధుల నుండి కమీషనరు 25 వేల మొత్తాన్ని డ్రా చేశారు.

విచారణ నివేదిక ప్రభుత్వానికి 25-2-86న అందింది. రాజమండ్రి మునిసిపలు కమీషనరును బదిలీ చేసే విషయం, అయనపై తగిన క్రమ శిక్షణా చర్యను తీసుకునే విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి.

శ్రీ పడుపూడి ప్రభాకరరావు : ఈ స్కావెన్‌జింగ్ ఎలిమినేషన్ స్కీమ్ అనేది పి. సి. ఆర్ అక్టు క్రింద గవర్నమెంట్ అఫ్ ఇండియా ప్రవేశపెట్టినటువంటి స్కీమ్. అనాడు అక్కడ ఉన్నటువంటి మన స్టేట్ ఆఫీసర్ పి. ఎస్. కృష్ణన్ దీనిని ఇనీషియేట్ చేయడం జరిగింది. ఈ స్కీమ్ క్రింద రాజమండ్రి మున్సిపాలిటీకి రు. 1,60 కోట్లు మార్చి 1985లో సాంక్షన్ చేయడం జరిగితే ఫస్ట్ ఫేజ్ క్రింద ఈ మున్సిపాలిటీలో సుమారుగా 7 వేల లెట్రెన్స్ కనస్ట్రక్ట్ చేయడానికి ప్రపోజల్ అయితే రు. 60 లక్షలు ఫస్ట్ ఫేజ్‌కి సాంక్షన్ చేయడం జరిగింది. ఈ రు. 60 లక్షలలో రు. 32 లక్షలు లోన్ క్రింద ఇవ్వడం జరిగింది, రు. 28 లక్షలు గ్రాంట్-ఇన్-ఎయిడ్‌గా ఇవ్వడం జరిగింది. 29-6-1985న జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశములో ఈ కార్యక్రమం ఏ విధంగా చేపట్టాలనేది స్పెసిఫిక్ బై లాస్‌ను కౌన్సిల్ ఆమోదించడం జరిగింది. ఇప్పుడు అందులో కొంతమంది కంట్రాక్టర్స్‌ను నియమించి ఆ కంట్రాక్టర్స్ చేత ఈ కార్యక్రమం చేయించాలనేదానికి కావలసినటువంటి సిమెంట్ కాని, ఇతర మెటీరియల్స్ కాని కౌన్సిల్ వారు సప్లయి చేయాలని నిర్ణయించడం జరిగింది. ఒక్కొక్క లెట్రిన్‌కు రు. 940 కాస్ట్‌గా నిర్ణయించడం జరిగింది. మున్సిపాలిటీ వారు 1400 లెట్రెన్స్ నిర్మాణం చేయడం జరిగింది. ఇందులో 800 బాగా జరగాయి. కాని తదనంతరం జరిగిన పరిణామాల వల్ల మున్సిపల్ కమీషనర్ కౌన్సిల్ యొక్క ఆమోదం లేకుండా అంజయ్య అనే ప్రైవేటు వ్యక్తి చేత వీటికి కావలసినటువంటి సిమెంట్ రింగ్స్ పట్నాయక్ అనే మున్సిపల్ కమీషనర్ ఒక ప్రైవేటు వ్యక్తితో లాలూచీపడి సుమారుగా రెండు ఎకరాల మున్సిపల్ భూమిని

కౌన్సిల్ పర్మిషన్ లేకుండా అతనికి కౌలుకు ఇవ్వడం ఆ స్థలం గోతులు, పల్లాలు ఉంటే మున్సిపల్ ఎన్. ఎమ్. ఆర్స్‌ను అందరిని, స్టాఫ్‌ను ఉపయోగించి బాగు చేయించడమే కాకుండా మున్సిపల్ ట్యాంక్ నుంచి ఔట్ ఆఫ్ ది వే పర్మిషన్ లేకుండా వాటర్ డ్రా చేయడం జరిగింది. అక్కడ రింగ్స్ తయారు చేయడానికి మున్సిపల్ గోడౌన్‌లో 8 వేల సిమెంటు బస్తాల కపీ సిమెంటు స్టాక్ ఉండగా ఒంగోలుకు చెందిన ఒక ప్రైవేటు కంట్రాక్టరు నుంచి సిమెంట్ కొనుగోలు చేసి దానికి ఈ స్పెసిఫైడ్ ఎమౌంట్‌లో నుంచి డ్రా చేయించడమే కాకుండా ఇంకొక రు. 25 వేలు మరల డ్రా చేసి ఖర్చు పెట్టడం జరిగింది. ఇది కౌన్సిల్ దృష్టికి రాలేదు. ఈ ప్రైవేటు కంట్రాక్టరు చేసిన తూరలు అన్నీ కంపల్సరీగా అతని దగ్గరే కొనాలని ఒక నియమము పెట్టడం జరిగింది, ఈ మున్సిపల్ కమీషనర్ లాలూచీపడి చేసిన సిమెంట్ రింగ్స్ మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో పెట్టి చూస్తే అవి అన్నీ......

**Mr. SPEAKER :** Exactly, what do you want? Do you want the Commissioner to be transferred?

**SRI KUDIPUDI PRABHAKAR RAO :** There is misuse of funds.

ఇప్పుడు ఇంత భాగవతం ఉంటే మంత్రిగారు సింపుల్‌గా రాముడు కొట్టె, కట్టె, తెచ్చె అస్పష్టంగా పొడుపు మాటలలో చెప్పారు. నెల రోజుల నుంచి అక్కడ స్ట్రయికులు, హంగర్ స్ట్రయికులు జరుగుతూ అనేక మంది మున్సిపల్ కౌన్సిల్ పెద్దలు అరెస్టు కావడం జరిగింది.

ఇంత జరిగిన దానికి జాయింట్ డైరక్టర్, ఇంకో ఆఫీసరు విచారణ జరిపి వారి యొక్క నివేదికలలో పొరపాట్లు చేసాడని క్లియర్ కట్‌గా చెప్పడం జరిగిందని మంత్రిగారు ఇప్పుడు చెప్పారు. మున్సిపల్ స్థలాన్ని ప్రైవేటు కంట్రాక్టరుకు ఇచ్చారని అలాగే వాటర్ డ్రా చేయడానికి పర్మిషన్, తయారు చేసిన సబ్‌స్టాండర్డ్ సిమెంట్ రింగ్స్‌కి కౌన్సిల్ నుంచి పే చేయడం జరిగింది. వీటి విషయములో ఆఫీసర్స్ 14-2-1986న రిపోర్టు ఇచ్చినా కూడా ఇన్ని రోజులు అంటే సుమారుగా 27 రోజులు జరిగినా పరిశీలన అంటే ఇంకా ఏమి పరిశీలన చేస్తున్నారు.

అంత తప్పు చేసిన ఆఫీసర్‌ని వెంటనే బదిలీ చేసి, సరైన ఎంక్వయిరీ చేయించకుండా ఉండడానికి కారణం ఏమిటి? మంత్రిగారి మీద సదభిప్రాయమే ఉంది. డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ విరంజనరావు, సెక్రెటరీ అహమ్మద్‌గారు మంచి అధికార్లే కాని పొరపాటు ఎక్కడ అంటే లోయర్ లెవెల్‌లో అధికార్లు మంత్రిగారిని మిస్‌గైడ్

చేయించి, ఆయనతో పొరపాట్లు చేయిస్తున్నారని నా అభిప్రాయం.

మిస్టర్ స్పీకర్ : ఆ కమీషనర్‌ని ట్రాన్స్‌ఫర్ చేయాలని మీ అభిప్రాయమా?

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు : అధ్యక్షా, 27 రోజులయి రిపోర్టు వచ్చిన తరువాత కూడా కమీషనర్ తప్పు గ్లేరింగ్‌గా ఎస్టాబ్లిష్ అయినా ఎందుకు ఆపేశారు? మునిసిపల్ కౌన్సిల్ డెమాక్రటిక్ బాడీ. రెజల్యూషన్ పాస్ చేసి, కమీషనర్‌ని ఒంటి చేయాలంటే ఎందుకు చెయ్యలేదు?

శ్రీ కె. కళావెంకటరావు : అధ్యక్షా, సి. పి. ఎ. రూల్స్ ప్రకారం ఎంక్వయిరీ ఆఫీసర్‌ని వేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది. అందులో మొదటిసారిగా ప్రైమాఫేసీ రుజువుఅయ్యేటప్పటికి, ఆఫీసర్ వెళ్ళి, విచారణ చేసిన అనంతరం కలసు కూడా జరగడం జరిగింది. సభ్యులు వేసినటువంటివి, ఆయన రిప్రజంటేషన్ మళ్ళీ పరిశీలించి, మంత్రిగారికి ప్రెషర్స్ వస్తున్నాయని అన్నారు కాదని వారికి తెలుసు. ఎంత త్వరగా ఎంక్వయిరీ చేయించామో సభకు సమర్పించామో తెలుసు. 27 రోజులయి దని అన్నారు. 25-2-86న మాత్రమే రిపోర్టు వచ్చింది. దాని మీద సి. సి. ఎ. రూల్స్ ప్రకారం ఒక సమగ్రమైన ఎంక్వయిరీ చేయడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని మనవి చేస్తున్నాను.

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ప్రభుత్వం వారు బేసిక్‌గా ప్రైమాఫేసీ కేసు ఉందని ఖచ్చితంగా ఒప్పుకుంటున్నారు. ప్రభుత్వం తరఫున సెకెండ్ అప్పిలేట్ కమీషనర్, జాయింట్ కమీషనర్, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ వెళ్ళి, ఫలానా ఇర్రెగ్యులారిటీస్ జరిగాయనీ, ఇన్ని లక్షలు మిస్‌అప్రాప్రియేట్ జరిగిందని ఒప్పుకున్నారు. ప్రైమాఫేసి కేసు ఎస్టాబ్లిష్ అయిన తరువాత ఆ ఆఫీసర్‌ని అక్కడే ఉంచి, ఎంక్వయిరీ చేస్తే న్యాయం జరుగుతుందా? ఆ ఆఫీసర్‌ని సస్పెండ్ చేయించడం అనేది మొందు ఖచ్చితంగా చేయాలి. ఒకవేళ సస్పెండ్ చేయడం తెలుగు దేశం ప్రభుత్వానికి ఇష్టం లేకపోతే, తెలుగు దేశం ప్రభుత్వానికి సంబంధించిన ఆఫీసరయితే, అతని కొమ్ము కాయాలి అనుకుంటే, కనీసం ట్రాన్స్‌ఫర్ అయినా చేయాలి. అతడిని అక్కడే పుంచి ఎంక్వయిరీ చేయించడంలో ఏ మాత్రం అర్థం లేదు. ఖచ్చితంగా సస్పెండ్ చేయడమో ట్రాన్స్‌ఫర్ చేయడమో చేసి, ఎంక్వయిరీ ఖచ్చితమైన విధానంలో జరిపిస్తారా, లేదా అనేది కావాలి.

శ్రీ కె. కళావెంకటరావు : అధ్యక్షా, సభ్యులు మాట్లాడుతూ లక్షలు అన్నారు. అది కాదు. కొన్ని ఎలిగేషన్స్ ఉన్నాయి. ఇర్రెగ్యులారిటీస్ ఉన్నాయి. అందులో తెలుగుదేశం అన్నీ, కాంగ్రెస్ అనీ అంటే అది తెలియచేసేది అక్కడి ప్రజలే, ఇక్కడ

జరిగిన విషయం లారీ సిమెంటుని తెవీకి కాకుండా పత్రియివేటు వ్యక్తి వద్ద కొన్నాడు అని ఆర్. సి. సి. రింగ్స్ కంట్రాక్టర్లో లేదు, మునిసిపల్ వారు సప్లయి చేయాలి, మునిసిపల్ కౌన్సిల్ అనుమతి లేకుండా సప్లయి చేశాడు అన్నది.

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి : స్పీకర్ గారూ, ...

మిస్టర్ స్పీకర్ : మంత్రిగారిని పూర్తిగా చెప్పనివ్వండి.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావుగారు దీనికి సంబంధించిన సాక్ష్యాధారాలుగా కొన్ని ఫోటోలు, పత్రాలు అధ్యక్షుల వారికి పంపారు

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి : అధ్యక్షా, ఏ పొలిటికల్ ప్రెషర్ అని ఏందుకు అన్నానంటే చెంచుపున్నయ్య అండ్ కంపెనీ అన్నది స్థానిక శాసన సభ్యుని యొక్క ఫస్ట్ కజిన్. అవునా కాదా? స్థానిక శాసన సభ్యుని కజిన్ వద్ద అవసరం లేని మేరకు ఎక్కువ రేటు ఇచ్చి కొంటున్నాడు అంటే అక్కడ పొలిటికల్ ప్రెషర్ ఉందా లేదా? ఇటువంటి పరిస్థితిలో అక్కడ పొలిటికల్ ప్రెషర్ లేదు అంటే హాస్యాస్పదంగా ఉంది. ఇప్పటికైనా ప్రభుత్వానికి నిజాయితీ ఉంటే, నీతిగా పరిపాలన చేయడానికి ఉన్నామనుకుంటే వెంటనే ఆ అధికారిని తీసేయాలి. ఖచ్చితమైన పద్ధతులలో మంచి ఎంక్వయిరీ చేయాలి. చేస్తారా? లేదా?

శ్రీ కె. కళావెంకటరావు : అధ్యక్షా, రిపోర్టు వచ్చింది. ట్రాన్స్‌ఫర్ చేసే విషయమూ, క్రమశిక్షణా చర్యలు తీసుకునే విషయమూ రెండూ ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. తప్పకుండా తీసుకుంటామని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నారు. ఇక నీతి నిజాయితీలను గురించి గౌరవ సభ్యులు పదే పదే ప్రభుత్వానికి చెప్పవలసిన పని లేదు. ఎంత త్వరగా, ఎంత వేగంగా ఇటువంటివి వారు చేయించారని అడగుతున్నాను.

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి : స్థానిక ఎం. ఎల్. ఎ. బంధువు అవునా? కాదా?

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు ; గ్లేరింగ్‌గా ఎవిడెన్స్ ఉంటే వెంటనే ట్రాన్స్‌ఫర్ చేస్తున్నాడు కదా?

శ్రీ వి. రాంభూపాల్‌చౌదరి : అధ్యక్షా, మాకు ఆందోళన కలిగించే సమాధానం ఏమంటే "పరిశీలిస్తాము" అనడం కనీసం ఒక రెండు, మూడు రోజులలో అయినా ఏమి చర్య తీసుకోబోతున్నారో సభకు తెలియచేస్తారా? ముఖ్యంగా ఈ రాజమండ్రి మునిసిపాలిటిలో ముందు మంచి కంప్లయింట్స్ వస్తున్నాయి ప్రభుత్వ పరంగా. మొత్తం మీద ఆ మునిసిపాలిటిలో ఉన్న అన్ని విషయాల మీద సమగ్రమైన దర్యాప్తు జరపాలి. ముఖ్యంగా

కమిషనర్‌ని ప్రధానంగా తీసుకుని మీరు విచారణలు ప్రారంభించి సమగ్రమైన దర్యాప్తు జరిపిస్తారా?

శ్రీ కె. కళావెంకటరావు : అధ్యక్షా, తప్పకుండా జరిపిస్తాము.

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి : అధ్యక్షా, ట్రాన్స్‌ఫర్ కూడా చేయకపోతే, ఇంకా ఎన్ని రోజులలో ప్రయత్నం చేస్తారు?

శ్రీ పసుపూడి ప్రభాకరరావు : నిజంగా ఏ తప్పు చేయకపోతే ఎందుకు సస్పెండ్ చేస్తున్నారు? ఇది ఉద్దేశపూర్వకంగా చేసిన పని. నేను చేసిన ఆరోపణలని ఒప్పుకున్నారు కదా?

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు : అధ్యక్షా, అవినీతికి సంబంధించిన కేసులు ఇదే రకంగా ప్రారంభం అవుతాయి. వాటిని ఇలాగే కోర్టు చేస్తే, సమగ్ర విచారణ పేరుతో రక్షించటం జరుగుతుంది. ఇటువంటి విధానాలకు సంబంధించి ముఖ్యమంత్రిగారు "యముండ" అన్నారు. ప్రైమాఫేసి అయింది. వెంటనే సస్పెండ్ చేయడానికి అధికారం ఉంది. ఇంతకంటే ఎక్కువ ఏవిడెన్సు ఏమి కావాలి? పొలిటికల్ ప్రెషర్ ఉన్నా లేకున్నా, దానికి ఆస్కారం లేకుండా అంతరంగికంగానైనా, అవినీతిని, ఇర్రెగ్యులారిటీస్, ఇంప్రాప్రయిటీస్ ఎక్కడ కనిపించినా చేయి వేసి, అంతం చేసే ప్రయత్నం చేసే తప్ప ఈ రాష్ట్రంలో అవినీతి పోదు. మంత్రిగారు సమాధానంలో ఒప్పుకున్నారు ప్రైమాఫేసి ఉందని. కనుక ఖచ్చితమైన చర్య తీసుకుంటారా? నేను సస్పెండ్ చేయమని కోరుతున్నాను. రిప్లయి కావాలి.

(శ్రీ జి. బుచ్చయ్యచౌదరిగారు లేచి మాట్లాడడానికి ప్రయత్నం చేశారు)

మిస్టర్ స్పీకర్ : మంత్రిగారిని చెప్పనివ్వండి. ఇది చర్చ కాదు. స్థానిక ఎం. ఎల్. ఎ. అనలేదు. స్థానిక ఎం. ఎల్. ఎ. కి సంబంధించిన కజిన్ అవునా, కాదా అన్నారు. దానికి మంత్రిగారు చెబుతారు. మీరు చెప్పవద్దు. ఒక పద్ధతి ఉండాలి. ప్రతి దానికి మీరే ఆన్సర్ చేయడం ఏమిటి?

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి : అధ్యక్షా, స్థానిక ఎం. ఎల్. ఎ......

మిస్టర్ స్పీకర్ : నేను చెబుతున్నాను. రికార్డులో లేదు. స్థానిక ఎం.ఎల్.ఏ.కి సంబంధం ఉందని చెప్పలేదు. మంత్రిగారిని చెప్పనివ్వండి.

శ్రీ కె. కళావెంకటరావు : ఇక్కడ ఎవరికి ఎవరు సోదరులు అనేది ఇందులో

సంబంధంలేదు. గౌరవ సభ్యులు రాజేశ్వరరావుగారు చెప్పారు. దానిని ప్రభుత్వం ఏమీ లోక్సేయడం లేదు. ప్రభుత్వం ఏమీ జాగుచేయలేదు. ఎప్పుడూ కూడా ఇటువంటి వాటి మీద చర్య తీసుకుంటాము. అది గౌరవ సభ్యులకు తెలుసు. ఇద్దరిని పంపాము. మొగతాడి సి. ఇ. పబ్లిక్ హెల్త్ కి రింగ్స్ విషయంలో పరిశీలించమంటే, పరిశీలించడం జరుగుతోంది. ఈలోకా, రేపో వారి రిపోర్టు వస్తుంది సభ్యులు వెలిబుచ్చే ఆందోళన కంటే, ప్రభుత్వానికి ఎక్కువ ఆందోళన ఉంది. దీనికిగాను తక్షణ చర్యలు తీసుకోవాలి. తక్షణమే చర్యలు తీసుకుంటామని తమ ద్వారా సభ్యులకు మనవి చేస్తున్నాను.

(అపోజిషన్ సభ్యులు చాలా మంది లేచి ఈ విషయం గట్టిగా అడగసాగారు)

( ఇంటరప్షన్సు )

11-00 a.m. శ్రీ సి. హెచ్. విద్యాసాగరరావు : అధ్యక్షా, ఇది ఒక కోటి 60 లక్షల రూపాయల విలువగల కంట్రాక్టు. అది...

శ్రీ కె. కళా వెంకటరావు :- అధ్యక్షా, ఇది రింగులకు సంబంధించినది. రూ 60 లక్షల రూపాయలు ఇప్పటివరకూ రిలీజ్ చేసాము. రూ. 60 లక్షలు...

శ్రీ సి. హెచ్. విద్యాసాగరరావు : అధ్యక్షా, నేను మొత్తం చెబుతున్నాను. ఇందులో అధిక భాగం కమీషనరు చేయవచ్చు. కమీషనరు అధ్వర్యంలో రింగులతయారీ, వీటిపోయించడం ఇవన్నీ జరుగుతున్నాయి: కమీషనరు ఈ విధంగా అక్రమానికి పాల్పడిన కొన్ని అంశాలున్నాయి. ఇప్పటికయినా అతనిని సస్పెండు చేయకపోతే ప్రభుత్వం మీద నమ్మకం ఎలా ఉంటుంది ప్రజలకు ? ఇంకెవరికి రిపోర్టు ఇవ్వాలి. ఇంక వేరే ప్రభుత్వం అనేది లేదు. ప్రభుత్వం మీరే అయినప్పుడు మీరు స్పష్టంగా చెప్పండి. సస్పెండు చేయండి ఎందుకు వెనుకాడుతున్నారు? ఒకవేళ మీరు వెనుకంజవేసినట్లయితే, ఎం. ఎల్. ఏ. కానివ్వండి, వారి బంధువులు కానివ్వండి, అనవసరంగా మిమ్మలను అపాదించే అవకాశం ఉంది. కాబట్టి వెంటనే సస్పెండు చేయమని మీ ద్వారా కోరుతున్నాను.

MR. Speaker :- Anywat, he has said that immediate action should be taken.

శ్రీ ఎం. బాగా రెడ్డి : అవినీతిని నిర్మూలిస్తామనేది మాటలనుంచీ కాదు, చేతలనుంచీ కావలసిన అవసరం ఉంది. కేవలం మాటలు కాదు. ఈ కేసులో మంత్రిగారు చెప్పిన దాని ప్రకారం అవినీతి జరిగిందని చెప్పారు. చెప్పిన తరువాత యాక్షన్ తీసుకొనే దానికి ఏమి అడ్డం వచ్చింది? రెండవది. మునిసిపల్ యాక్టు రూల్స్‌లో క్లియర్‌గా,

మెజారిటీ డెసిషన్ తీసుకొన్న తరువాత, ఇక్కడ నుంచి ట్రాన్స్‌ఫర్ చేయాలంటే, దట్ ప్రొవిజన్ ఈజ్ మాన్‌డేటరీ నాట్ డైరెక్టరీ. ప్రొవిజన్ మీద కూడా గవర్నమెంటు యాక్షన్ తీసుకోకుండా హెజిటేట్ చేస్తున్నారంటే మీరు...

శ్రీ జి. బుచ్చియ్య చౌదరి : అలాంటి తీర్మానం ప్రభుత్వానికి ఇంతవరకూ అందలేదు, గౌరవసభ్యులకు తమ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. దాగారెడ్డి : లెట్ మి కంప్లీట్. మీరు ఏమిటి? వారు మాట్లాడి నప్పుడు నేను చెప్పలేను. ఇటీజ్ గవర్నమెంటు ప్రాబ్లమ్.

MR. Speaker : It is not your problem. It is Government's problem.

శ్రీ ఎం. దాగా రెడ్డి : మంత్రిగారు చెప్పిన దానిని బట్టి ఆయనను సస్పెండు చేస్తున్నామని ప్రభుత్వం నుంచి ఇమీడియట్‌గా ఇప్పుడు అనౌన్స్‌మెంటు రావాలి అని మనవి చేస్తున్నాను.

శ్రీ వడ్డిపూడి ప్రభాకరరావు : జనవరి 31న మునిసిపల్ కౌన్సిల్ రిజల్యూషన్ పాస్ చేసి వి. ట్రాన్స్‌ఫర్ చేయమని చెప్పి.

The Minister is misleading the House. The Municipal Council has passed a Resolution, on 31-1-1986. It is on record; It is in the minutes.

Sri Butchiah Chowdary : Sri, Members who are not on the list are also speaking.

Mr. Speaker : Mr. Chowdary. Look nere. You are not holding a brief for the Government.

మంత్రిగారు సమాధానం ఇచ్చేదానికి మీరు ఎట్లా ఇస్తారు? మీ గురించి ఏమీ చెప్పడం లేదు. మీ గురించి మాట్లాడడం లేదు. అడ్మినిస్ట్రేషను గురించి మాట్లాడుతున్నారు.

The Minister has to answer, not you, We have to follow rules. Only a question has to be asked.

ఇక్కడ అయిదు మెంబర్లకంటే ఎక్కువ అవకాశం ఇచ్చేది లేదు.

( ఇంటరప్షన్ )

అధ్యక్షా, ఏ అధికారి తప్పు చేసినా శిక్షించాలని మాత్రం మా ప్రయత్నం కానే కాదు. ఆరోపణలు చెప్పాము. రాజమండ్రి మునిసిపాలిటీలో...

( ఇంటరప్షన్ )

వాడు తీర్మానం చేసారా? లేదా? తరువాత నేను నేరుగా ఏవయినా లోపాలు జరిగినా అని ఇన్ని విచారణ చేయమని వారికి నోటీస్ యివ్వడం జరిగింది. ఈమొత్తం జరిగిన తతంగం అంతా విచారణ చేయమని అన్నాము. మొత్తం సమగ్ర విచారణ ఏమీ జరగలేదు. అసలు ఒక అధికారిని ప్రభుత్వం ముందు పంపిస్తే ఆ అధికారిని కాదని అక్కడి కమీషనర్‌గారు వచ్చి డి.ఎం.ఎ. గారిని అడిగిన తరువాత, టెలిగ్రామ్ ఇచ్చిన తరువాత ఆయన కోరిన మనిషినే ఎందుకు మీరు పంపించారు? ఆ విషయము ఔనా, కాదా? టెలిగ్రామ్ ఇచ్చిన తరువాత ఆర్డరు ఇచ్చారు. రెండవ అధికారిని పంపించడానికి కాల్యూలేడ్ అయిపోయి ఆ కొల్యూషన్‌లో మరొక అధికారిని పంపించిన మాట వాస్తవమా? కాదా?

శ్రీ కె. కళా వెంకటరావు :- అధ్యక్షా, ఇందులో ఈ కాంట్రాక్ట్‌తో సంబంధమున్న విషయాలలో 60 లక్షల రూపాయలను ప్రభుత్వం రిలీజ్ చేయడం జరిగింది. అందులో చాలా మంది కాంట్రాక్టర్లకు లెట్రిన్స్ కట్టడానికి కాంట్రాక్టుకు యిచ్చారు. కానీ ఆ లెట్రిన్స్‌కు వెల్స్ కోసం రింగ్స్ తయారు చేస్తారు. అది కాంట్రాక్ట్‌లో లేనందున ఆ రింగులు తయారు చేయడానికి ఇక్కడ యిచ్చిన అకౌంట్‌లో వాళ్ళు 5 వేల లెట్రిన్స్ కడుతున్నారు కాబట్టి 850 రూపాయల చొప్పున తీసుకుంటే లక్షా రూపాయలపై మిలుకు అవుతుంది. మరి ప్రవేటు వ్యక్తుల ద్వారా కౌన్సిల్‌కు అప్లయి చేయాలి. కౌన్సిలర్‌తో చెప్పకుండా ఈయన ప్రత్యేకంగా వేరే వారికి ఎవరికో యిచ్చి చేయిస్తున్నారని ఆరోపణ ఇక్కడ వచ్చింది. దానిలో ఇంత వరకు చేస్తున్నటువంటి ఆ ఆర్.సి.సి. రింగులు తయారు చేయడం అనేది సి. ఇ. పబ్లిక్ హెల్త్ వారిని ఎంక్వయిరీ చేయమని చెప్పినాము. అందువలన మూడు, నాలుగు రోజులు ఆలస్యమయింది తప్పించి మరి సభ్యులందరు కోరే విధంగా వారు ఎంక్వయిరీ చేసినారు. మునిసిపల్ కార్పొరేషన్ వారు ఒక రెజల్యూషన్ పాస్ చేసి పంపించినారని అది అయితే ఇంత వరకు కౌన్సిల్ నుంచి ఏమీ లేదు గనుక సభ్యులందరు కోరిన మీదట...

మిస్టర్ స్పీకర్ :- ఇన్‌ఫర్మేషన్ అసలు లేదా?

శ్రీ కె. కళా వెంకటరావు : నా వద్దర ప్రస్తుతానికి అయితే ఇన్‌ఫర్మేషన్ లేదు.

ఏ మరొంచి అనాలేదిది. ఆఖరి 30న తేదీన చేసినారని అంటున్నారు కాబట్టి అదిచ్చి వుంటే ఆ తరువాత నా సలహా ఇచ్చివుండాలి. నా వరకయితే ప్రస్తుతం ఇంతవరకు ఇన్‌స్పెక్షన్ చేయ. సభ్యులు రాజేశ్వరరావుగారు చెప్పినట్లు మిగతా సభ్యులు నాగారెడ్డిగారు అందరు చెప్పినట్లుగా వారు కోరేది ట్రాన్స్‌ఫర్ కాబట్టి ట్రాన్స్‌ఫర్ చేస్తూ మిగతా విచారణ దర్యాప్తు చేయిస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి : మేము ఇచ్చిన దానిలో విచారణ చేయమని చెప్పినాము.

MR. SPEAKER :- you cannot compell the Minister. If he likes he may answer.

(ఇంటరప్షన్స్)

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు : పాయింట్ ఆఫ్ ఆర్డర్ సార్. ఇక్కడకు అసెంబ్లీకి హెల్త్‌కి కమీషనర్‌ను సస్పెండ్ చేయ అనేక పని లేదా?

డాక్టర్ వై. ఎస్. రాజశేఖరరెడ్డి : స్థానిక శాసన సభ్యుని అతను బంధువా?

MR. SPEAKER : Do you want to hold an enquiry here. Let t he Minister say.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి : మేము క్లియర్‌గా ఎంక్వయిరీకి యిచ్చినప్పుడు ఎందుకు ఎంక్వయిరీ చేయలేదు? సమాధానం చెప్పమనండి. మొత్తం రోడ్లు అన్నీ ఆక్రమించి ఇండ్లు కట్టుకొని వుంటే దిక్కుదివాణం లేకపోతే వారు ఎవరికి చెప్పుకోవాలి. మరి ఎందుకు ఎంక్వయిరీ చేయలేదు? పార్షియల్ ఎంక్వయిరీ జరుగుతూ వున్నది. ట్రాన్స్‌ఫర్ ఎందుకు...

MR. SPEAKER :- You are misusing my 'indulgence' I am not allowing further supplementaries.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి : మా వుద్దేశ్యం కూడా మొత్తం జరిగిన అవకతవకల సరిచేసి కాని వేరే కాదు.

## III. PAPERS LAID ON THE TABLE OF THE HOUSE :-

MR. SPEAKER : All the Papers included in the Agenda, will be deemed to have been laid on the Table of the House :

The following papers were laid :

1. ORDERS OF THE A.P. ADMINISTRATIVE TRIBUNAL HYD.

A copy of the Notification issued in G. O. Ms. No. 121, Rev. D/ 31-1-1986 annulling the orders of the Andhra Pradesh Administrative Tribunal, as required under clause (6) of article 371 - D of the Constitution of India.

2. ANNUAL ADMINISTRATION REPORT OF A.P. STATE ROAD TRANSPORT CORPORATION FOR 1980-81.

A copy of the Annual Administration Report of the Andhra Pradesh State Road Transport Corporation for the year 1980-81 asrequired under Sub-section(3) of section 35 of the Road Transport Corporations Act, 1950.

3. ORDERS OF THE A.P. ADMINISTRATIVE TRIBUNAL HYD.

A Copy of the Notification issued in G. O. Ms. No 1162 Rev., D/14-10-1985 annulliug the orders of the Andhra Pradesh Administrative Tribunal as required under clause (6) of article 371-D of the Constitution of India.

4. ORDERS OF THE A.P. ADMINISTRATIVE TRIBUNAL HYD.

Copies of the notifications issued in G. O. Ms. No. 349, LEN & TE Department D/ 16-9-1985 and G.O.Ms. No. 416, LEN & TE Department, D/ 7-11-1985, annulling the Orders of the Andhra Pradesh Administrative Tribunal, as required under clause (6) of article 371-D of the Constitution of India.

## ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1986 - 87.

### Demands for Grants Education.

శ్రీ ఎం. ఓంకార్ : అధ్యక్షా, విద్యకు సంబంధించిన హిందీ విషయంలో చాలా ప్రస్తావనకు వచ్చిన సందర్భంగా ఒకటి చెప్పవలసిన అవసరం వుంది. ఈ రోజున మన ఈ మాతృభాష దెబ్బతిని హిందీ తిరిగి ఒక రాజ భాషగా నిర్ణయించే పరిస్థితులలో మనం మన చేతులారా నష్టం చేసుకునే దుస్థితికి దిగజారకూడదు హిందీ మాట్లాడుతున్న ప్రాంతాలలో అక్కడ యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ పరీక్షలు అన్ని సబ్జక్ట్సులో కానీ, లాంగ్వేజెస్‌లో కానీ కేవలం ఒక హిందీలోనే వ్రాయడానికి వారికి అవకాశం వున్నది. దాని ప్రకారంగా వారు తమకు వున్న మాతృభాషలో వ్రాసి తప్పనిసరిగా ఉత్తీర్ణులు అవడానికి వారికి ఎక్కువ అవకాశం వుంది. (మిస్టర్ డిప్యూటీ స్పీకర్ ఇన్ ది చైర్) దక్షిణాది రాష్ట్రాలలో · చేపట్టినప్పటికి సబ్జక్ట్సు అన్నీ ఇంగ్లీషులో వ్రాయటమున్నా భాషమాత్రం మన

మాతృభాషలో వ్రాయాలని వున్నది. అలాంటి పరిస్థితులలో మనం హిందీ ఏదో క్రింది తరగతి నుంచి పైకి పెట్టుకోవాలనే పద్ధతి పెట్టుకోవడంవల్ల అన్ని విధాల నష్టపోతాము. కాబట్టి నా ప్రతిపాదన ఏమిటంటే ఇంటర్మీడియట్ స్టేజి నుంచే హిందీని ప్రవేశపెట్టాలని నా కోరిక. అంతే కాని ఈ పద్ధతిలో వుండకూడదు. కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా విధానం గురించి వచ్చేటప్పటికి అది పూర్తిగా అభివృద్ధి నిరోధకం అయింది. కాబట్టి దానిని వ్యతిరేకించాలి. దానికి మూడు కారణాలు చెబుతున్నాను. మొదటి కారణం మన మాతృ భాషను అణచి వేసి హిందీని ఏదో ఒక రూపంలో ప్రధానమైనదిగా చేసి మన నెత్తిన రుద్దడానికి ప్రయత్నం చేస్తున్నారు. రెండవది ధనికుల పిల్లలకు మాత్రం వారి వారి మోడల్ స్కూల్స్‌లో సీటులో అవకాశం వుంటుంది. మూడవ ది. రాష్ట్రానికి విద్యారంగంలో వున్న ఈ పరిమిత అధికారాన్ని కూడ పోగొట్టి పూర్తిగా కేంద్రం స్వాధీనం చేసుకొనే దానికి దోహదపడుతుంది. అలాంటి ఈ పరిస్థితులలో నూతన విద్యా విధానాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన దానిని వ్యతిరేకించాలి. పైగా విద్య పూర్తిగా మన రాష్ట్ర అధికారంలోనే వుండాలని మన ప్రభుత్వం గట్టిగా ప్రయత్నించాలని క

( Mr. Deputy Speaker in the Chair )

అవసరం వుంటుంది. నిర్బంధ వుచిత విద్యను ఎప్పుడో 10 సంవత్సరాలలో పూర్తి చేస్తామని చెప్పారు. ఇప్పటి వరకు అది రాలేదు కనీసం మన రాష్ట్ర ప్రభుత్వం దీని గురించి తీసుకొన్న చర్యలు ఏమిటి ? కాంగ్రెసువారి ప్రభుత్వం 1982వ సంవత్సరంలో ఒక చట్టం తీసుకువచ్చింది. దానిని అమలు జరపకుండా వారు వెళ్ళిపోయారు 1983వ సంవత్సరంలో ఈ నిర్బంధ వుచిత విద్యకు సంబంధించిన రూల్స్ మాత్రం తయారు చేసారు. ఈ నాడు 1986వ సంవత్సరంలో వున్నాము. 1983వ సంవత్సరంలో తయారు చేసిన రూల్స్ ఈ రోజు వరకు అమలులోకి రాలేదు.

మన రాష్ట్రంలో నేడున్న విద్యావిధానం చాతుర్వర్ణ వ్యవస్థపై ఆధారపడి వున్నట్లుగా కనబడుతున్నది. పెద్ద ధనికులు, కోటీశ్వరులకు వుపయోగపడే విధంగా ఒకవైపు, పలీసులు, ఇతరులకు వుపయోగపడేవిధంగా మిషనరి స్కూల్సు మరొకవైపు, మధ్య తరగతి వర్గాలకు, ఆ పై వర్గాలకు ఉపయోగపడే విధంగా రెసిడెన్షియల్ స్కూల్సు వున్నాయి; యికపోతే, మిగిలినవి - పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తులు, మునిసిపాలిటీల క్రింద వున్నవి. సామాన్యుల పిల్లలుచదువు కోవడానికి పంతులుగాని, విద్యావ కాశాలుగాని సరిగా లేవు. విద్యా విధానంలో వున్న యీ పక్షపాత ధోరణిపోయి, సామాన్య ప్రజలకు కూడా సరియైన విద్య నేర్పే విధంగా ప్రభుత్వం తన పాలసీని తయారు చేసు కుని అమలుజరుపవలసివుంది.

ఇంక, ఇందులో ప్రాథమిక విద్యకు అత్యంత ప్రాముఖ్యత యిచ్చారు. అదే సందర్భంలో రాష్ట్రంలో 4,800 కు పైగా స్కూలు లేని ప్రాంతాలు వున్నాయని.

అన్నారు. మా అంచనా ప్రకారం, హామ్లెట్స్, కోయగూడాలు మొదలైనవి కలుపుకుని 15 వేల కేంద్రాలు వున్నాయి. ఈ 15 వేల సెంటర్సులో, రానున్న మూడు సంవత్స రాలలో, అన్ని పల్లెలలోనూ కనీసం సింగిల్ టీచర్ స్కూల్సు అయినా తెరిచే శ్రద్ధ తీసుకోవాలని నేను కోరుతున్నాను.

అలాగే, వయోజన విద్యకు కూడా ప్రత్యేక ప్రాముఖ్యత యిచ్చి, కనీసం మండ లానికి ఒక సింగిల్ టీచర్ స్కూలు ఏర్పాటు చేసి యీ విషయంలో కూడా ప్రత్యేకంగా చర్య తీసుకోవాలని నేను కోరుతున్నాను.

ఇంక, 1985-86 బడ్జెట్‌లో మూడు వేల కొత్తస్కూల్సు తెరుస్తున్నామన్నారు. మా వరంగల్లు జిల్లాలో 270 కేటాయించారు. మూడు రోజుల క్రిందట నా నియోజక వర్గం, నరసంపేట సమితి జనరల్‌బాడి మీటింగుతో ప్రస్తావనకు వచ్చింది. యీమధ్యనే ప్రభుత్వం వారొక జి.ఓ. ఇస్యూచేశారు, దాని ప్రకారం మీరు భర్తీ చేసుకోవడానికి వీల్లేదు. ఎబెయెన్స్‌లో పెట్టమన్నారు. ఈ జి. ఓ. ఎబెయెన్స్‌లో పెట్టమని-ఫిబ్రవరి 21న విడు దల చేశారు. అంటే, గత సంవత్సరం 85-86 ఆర్థిక సంవత్సరానికి మీరు కేటా యించిన స్కూల్సు యీరోజువరకు పెట్టలేదు. పెట్టకపోగా ఎబెయెన్స్‌లో పెట్టమన్నారు. ఇటువంటి పరిస్థితులలో యీ మూడువేల స్కూల్సు ఎప్పుడు తెరుస్తారు? మా జిల్లాలో ఒక్క స్కూలుకూడా తెరవ లేదు. ఇవన్నీ ఉత్త గారడీ లెక్కల క్రింద తయారై నాయి.

ఈ స్కూల్సును వెంటనే తెరిపించే ఏర్పాట్లు చెయ్యమని నేను కోరుతున్నాను. ఇంక, ఉపాధ్యాయులు కొరత గురించి ఆలోచిస్తే - మా అంచనా ప్రకారం యీ నాటి వరకు స్కూల్సులో 2లక్షల 75 వేల మంది వున్న టీచర్సుపోగా, యింకా 83వేలమంది ఉపాధ్యాయులు కనీసంగా అవసరమవుతారు. వారిని భర్తీ చెయ్యడానికి మీరు తీసుకున్న చర్యలేమిటో చెప్పాలి. 1-4-77 నాటికి అయిదేండ్లు నిండిన వారిని గ్రాంట్ ఇన్ఎయిడ్ క్రింద ఎడ్మిట్ చేసుకున్నాం. ఈ రోజు వారికి ఒక్కపైసా కూడా విడుదలచెయ్యలేదు. అటువంటప్పుడు ఎందుకు ఎడ్మిట్ చేసుకున్నారు? యింక యీ జి. ఓ లు యిస్యూ చెయ్యడంవలన ప్రయోజన మేమిటి? వెంటనే చెల్లింపు చెయ్యండి.

ఇంక, ప్రైవేటు స్కూల్సుతో యీ యస్. సి; యస్. టి. లకు సంబంధించి రూల్ ఆఫ్ రిజర్వేషన్ మెయిన్‌టెయిన్ చెయ్యడంలేదు. వాటికి యివ్వవలసిన రిజర్వేషన్సు యివ్వడం జరగడం లేదు. అలాగే, కనీసం మండలానికి ఒక రెసిడెన్షియల్ స్కూలు వుండాలి.

ఇకపోతే, వృత్తి విద్యలు బోధిస్తాం, అన్నారు, సంతోషం, కుల వృత్తికి సాటి లేదు గువ్వలచెన్నా - అన్నట్లు, వృత్తులు నేర్పిస్తామన్నారు. ఐతే, కేవలం కులవృత్తి_

చెప్పే పద్ధతే గాక, దానికి సంబంధించిన ఫియరీ పరిజ్ఞానం కూడా వారికి తెలియజెయ్యాలి ఇంక, విద్యలో మత ప్రాధాన్యానికి తావుండకూడదు. 'మతం మత్తు మందు' అన్నారు. అదొక నల్లమందు. ఆ రకమైన బోధన వుండకూడదు; అశాస్త్రీయమైన పాఠ్యాంశాలు వుండకూడదు.

ఇంక, చివరగా నా నియోజకవర్గం నర్సంపేట గురించి - అక్కడ ఒక పాలిటెక్నిక్ పెట్టండి. మహిళా యూనివర్సిటీ కాలేజి తెరవండి. అలాగే, గూడూరులో ఒక జూనియర్ కాలేజి, కొత్తగూడెంలో ఒక ఐ టి ఐ ఏర్పాటు చెయ్యమని నేను కోరుతున్నాను. తరువాత, యీ ట్రైబల్స్‌కు యిచ్చే ఎడ్యుకేషన్-ఐ.టి.డి.ఎ వారు చేస్తారని ఎడ్యుకేషన్ వారు, ఎడ్యుకేషన్ వారు చూస్తారని వీరు-వీరిద్దరి మధ్య పని స్తంభించకుండా చూడాలని మనవిచేస్తూ, నాకీ అవకాశం యిచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్) : అధ్యక్షా, విద్యారంగంలో ఆంధ్రప్రదేశ్ భారతదేశంలోని ఇతర రాష్ట్రాలతో పోల్చిచూస్తే, వాస్తవానికి చాలావెనుకబడివుంది. అలాగే, ఆంధ్ర ప్రదేశ్‌లో ఏ ప్రాంతాలు వెనుకబడివున్నవి చూస్తే- తెలంగాణా ప్రాంతం చాలా వెనుకబడివుంది. అందులోనూ ఆదిలాబాదు, మహబూబ్‌నగర్ జిల్లాలు మరీ వెనుకబడివున్న జిల్లాలనే విషయం అందరికీ తెలిసిన విషయమే.

గతంలోకూడా యీ విషయాలు చర్చించిన సందర్భంలో ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగింది. రాష్ట్రంలో ముఖ్యంగా విద్యారంగంలో వెనుకబడిన ప్రాంతాలను ప్రభుత్వం గుర్తించడానికి ప్రయత్నం చెయ్యాలి.. గతంలో యీ వెనుకబడిన ప్రాంతాలను, విద్యారంగంలో, గుర్తించి, ఆ ప్రాంతాలలో విద్యాభివృద్ధికి ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటామని వాగ్దానం కూడా చేయడం జరిగింది. కాని, యీ బడ్జెటును చూస్తే, ప్రభుత్వం విద్యారంగంలో వెనుకబడిన ప్రాంతాలను గుర్తించినట్లుగాని, వాటి అభివృద్ధి కొరకు ప్రత్యేకమైన చర్యలు తీసుకోవడానికి ప్రయత్నిస్తున్నట్లుగాని ఏమీ కనిపించడం లేదు. కనీసం యిప్పుడయినా ఏఏ ప్రాంతాలు విద్యా రంగంలో వెనుకబడివున్నాయి. ఆ ప్రాంతాలను విద్యా పరంగా అభివృద్ధి చెయ్యడానికి ఏమి ప్రయత్నాలు చెయ్యబోతున్నారో మంత్రిగారు తమ సమాధానంలో స్పష్టంగా చెప్పాలసిందిగా నేను కోరుతున్నాను.

తమరు అయిదు నిమిషాల టైముమాత్రమే నాకుయిచ్చారు కాబట్టి యీ రాష్ట్రంలో మనం ఏ విధంగా విద్యలో వెనుకబడి వున్నామనేది చర్చించకుండా నేను కొన్ని సూచనలు మాత్రం యీ సందర్భంలో చెయ్యదలచు కున్నాను

మన రాష్ట్రంలో స్కూల్‌లెస్ విలేజస్ నాలుగు వేలకు పైగా వున్నట్లు ప్రభుత్వము

వారే చెప్తారు. ఈ నాలుగు వేల విలేజెస్‌లో ఎప్పటికి పాఠశాలలు స్థాపించి. అక్కడవుండే బీద విద్యార్థులకు విద్య అభ్యసించే అవకాశం కల్పిస్తారు ? ఈ సంవత్సరమా, వచ్చే సంవత్సరమా, లేక నాలుగు సంవత్సరాల తర్వాతా ? ఎప్పటికి యీ పథకం పూర్తి చేసి యీ గ్రామాలన్నింటిలో స్కూల్సు తెరుస్తారు? ఈ విషయం ఖచ్చితంగా తమ సమాధానంలో మంత్రిగారు చెబుతారని నేను ఆశిస్తున్నాను.

ఇంక, గ్రామ స్థాయిలో వుండే యీ ప్రాథమిక పాఠశాలలు. ప్రాథమిక విద్య గురించి ప్రభుత్వం ఎక్కువ ప్రాముఖ్యత యివ్వకుండా, పట్టణాలలోను, లేక ఆల్‌రెడీ మొదటి నుండి విద్యాభివృద్ధి చెందిన ప్రాంతాలలో యింకా ఎక్కువ కాలేజీలు స్థాపించి, అక్కడనే కాన్‌సెన్‌ట్రేట్ చేసి, ఆ ప్రాంతాన్నే విద్యారంగంలో అభివృద్ధిచేస్తున్నారు తప్ప గ్రామసీమలలో, ఎక్కడయితే బీద వారికి విద్య అభ్యసించే అవకాశాలులేవో అక్కడ మాత్రం ఏమీ అవకాశాలు కల్పించడం లేదు. విద్య అభ్యసించే అవకాశంలేని గ్రామ సీమలలో యీ అవకాశం బీద వారికి కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వంపై వున్నదనే విషయం గమనించాలని నేను తమద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను.

ఇప్పుడు పంచాయతీ రాజ్ ఆధీనంలో వున్న ప్రాథమిక పాఠశాలలు సక్రమంగా పని చెయ్యడం లేదు. అలాగే సింగిల్ టీచర్ స్కూల్సు 50 పర్సెంట్ కూడ పని చెయ్యడం లేదని మనవిచేస్తున్నాను.

ఉపాధ్యాయులు గ్రామాలలో ఉండడం లేదు. పిల్లలకు చదువు చెప్పడం లేదు ప్రాథమిక స్థాయిలో ఈ పరిస్థితి వుంటే గ్రామీణ ప్రాంతాలలోని పిల్లలు విద్యనభ్యసించే అవకాశం ఎట్లా కలుగుతుంది ? రోజురోజుకు క్షీణింప చేస్తున్నామనేది గమనించాలి. జిల్లా స్థాయిలో అధికారులు చాల తక్కువగా ఉన్నారు గ్రామ స్థాయిలో ఉపాధ్యాయులు ఎంతవరకు పని చేస్తున్నారనే సూపర్‌విజన్ చేయడానికి సిబ్బంది నియామకం జరగాలి. అసలు పాఠశాలలను నడుపుతున్నారా లేదా అనేదానిని ప్రభుత్వం గ్రహించకపోతే ప్రయోజనం వుండదు. గ్రామసీమలు విద్యా రంగములో చాల వెనుకబడి వున్నవి. శ్రద్ధ తీసుకొనడం లేదు. ఎన్నో పాఠశాలలకు భవనాలు లేవు. చెట్ల క్రింద కూర్చొని చదువుకొంటున్నారు వర్షాలు వస్తే శలవు. ఎండకాస్తే శలవు. భవనాల నిర్మాణానికి గ్రామసీమలకు ప్రాముఖ్యత యివ్వాలి. పట్టణ ప్రాంతాలలో అద్దె భవనా లయినా దొరుకుతాయి. వాటిల్లో అయినా స్కూల్సు గాని కాలేజీలు గాని పెట్టి నడిపించుకోవచ్చు. గ్రామ స్థాయిలో భవనాల నిర్మాణానికి ప్రభుత్వం ఎక్కువ శ్రద్ధ వహించవలసిన అవసరం వుంది. అధ్యక్షులవారు 5 నిమిషాలలో ముగించాలంటున్నారు. ఎన్నో విషయాలున్నాయి భారతదేశాన్ని పాలించిన పార్టీ అయిన మాకు విషయాలు చెప్పడానికి అవకాశం యివ్వకపోతే ఎట్లా ?

جناب محمد امین اللہ خان۔ جناب ڈپٹی اسپیکر صاحب آج ہندوستان کو آزاد
ہوئے 38 سال کا عرصہ ہوا ہے۔ ہندوستان کو تعلیمی معیار کے نقطہ لحاظ
سے دیکھیں تو ہمیں ایسا محسوس ہوتا ہے جیسے جو بھی حکمراں پارٹی
رہی وہ صرف اپنے مفاد کی طرف سوچتی رہی۔ لیکن ہندوستان کی تعلیمی
حالت کو ٹھیک نہیں کیا۔ گذشتہ 30 سال سے آندھراپردیش میں کانگریس
برسرِاقتدار تھی لیکن تعلیمی میدان کے اندر کوئی ٹھوس تجاویز نہیں رہی۔
یہی وجہ ہے آج تعلیم کا معیار گرا ہے اور سیاسی عدم استحکام بھی ایک
وجہ ہے۔ سیاسی پارٹیوں کو تعلیمی میدان سے دور رکھنا چاہئے۔ آج ایسا محسوس
ہوتا ہے کہ تعلیم کو سیاسی اغراض کیلئے استعمال کیا جارہا ہے۔ آج تلگودیشم
حکومت نے بھی تعلیم کو ملحوظ نہیں رکھا۔ تعلیم کا بجٹ جو پیش کیا گیا
اس کا غور کر دیکھیں تو معلوم ہوتا ہے کہ بجٹ کو بھی عریاں ہوگیا ہے۔
آندھراپردیش میں خصوصاً دارالحکومت حیدرآباد یعنی آندھراپردیش کا صدر
مقام ہے یہاں پر بڑے بڑے آفیسر رہتے ہیں۔ سکریٹریز، جائینٹ ڈائرکٹر وغیرہ
جیسے بڑے اعلیٰ عہدیدار یہیں رہتے ہیں لیکن یہاں کے پبلک اسکول کے حالات
دیکھیں تو معلوم ہوتا کہ اسکولوں کے اندر کتنی بدتر حالت ہوگئی ہے۔
شہر حیدرآباد کے مدارس کو دیکھیں کیا حال ہوگیا ہے۔ میں نے ایجوکیشن
منسٹر صاحب کو ایک لیٹر لکھا تھا کہ اسکول کیلئے بلڈنگ نہیں ہے جتنے بھی
اسکول ہیں کرایہ کی بلڈنگ میں چل رہے ہیں۔ وہ بھی شفٹ سسٹم پر پانچ،
چار پانچ اسکول ایک ہی بلڈنگ میں چل رہے ہیں وہاں پر بچوں کو بیٹھنے
کیلئے فرنیچر، ٹیبل، کرسیاں وغیرہ کوئی چیز نہیں ہیں۔ خود میرے حلقہ
مدرائی ٹلہ کے اندر ملیکہ مارکس میں ایک اسکول ہے وہاں پر فرنیچر ہے نا کوئی
ٹیچر کیلئے کرسیاں۔ میں نے اس طرف کئی مرتبہ توجہ دلایا ہوں لیکن کوئی
کارروائی نہیں کی گئی۔ عیدی بازار کے اندر ایک پرائمری اسکول بھی کرائیہ
کی بلڈنگ میں وہاں پر بھی کوئی فرنیچر نہیں ہے۔ جہاں پر تلگو میڈیم اور
اردو میڈیم کی کلاس کلاس چلتے ہیں بچوں کو جھاڑ کے نیچے بٹھایا جارہا ہے۔
دوسری طرف دیکھیں تو معلوم ہوگا کہ آج تلگودیشم کی حکومت ہے۔ سوال یہ ہے
کہ تلگو، تلگو کہتے کہتے ہر چیز تلگو میں کرنا چاہتے ہیں -- ٹھیک ہے ہمیں
کوئی اعتراض نہیں ہے تلگو کو فروغ دیجئے تلگو زبان کو آگے بڑھائیے ہمیں کوئی

اعتراض نہیں ہے ۔ سابق حیدرآباد کی تاریخ آپ کے سامنے رکھے تو معلوم ہوگا کہ کتنے بڑے بڑے آفیسرس چیف سکریٹریز ، سکریٹریز وغیرہ عثمانیہ یونیورسٹی سے فارغ التحصیل ہوکر نکلے ہیں ۔ انکا میڈیم اردو ہی تھا ۔ جب تلگو یونیورسٹی کا بل اس ایوان میں پیش کیا گیا تھا میں نے اس وقت چیف منسٹر صاحب سے یہی مطالبہ کیا تھا کہ جب تلگو یونیورسٹی بنائی جارہی ہے تو عثمانیہ یونیورسٹی کو سابق موقف دیکر اردو میڈیم بنادینا چاہئے ۔ اردو سے سراسر ناانصافی ہورہی ہے ۔ ایک جی او نمبر 74 کی اجرائی عمل میں آئی تھی لیکن اس پر کوئی عمل نہیں ہورہا ہے ۔ صرف اردو کے تنفر سے بے بلائیاں کی جاتی ہے ۔ ایسا معلوم ہوتا ہے کہ آپ اردو کو ختم کردینا چاہتے ہیں اسکو دفن کرنے کی کوشش کی جارہی ہے ۔ شہر حیدرآباد کے اندر صرف چند اردو میڈیم اسکول ہیں اور ان اسکولوں کا معیار انتہائی گرا ہوا ہے ۔ ان اسکولوں میں عملہ نہیں ہے ۔ ٹیچرز نہیں ہیں ایک ہی ٹیچر ریاضی ، سائنس اور عربی پڑھاتا ہے سارے اسکول کو ایک ہی ٹیچر سنبھالتا ہے ۔ ان اسکولوں میں اسٹاف بھی نہیں ہوتا ہے ۔ آپ بڑے بڑے آفیسرس کی جائیدادوں کو بڑھاتے ہیں لیکن آپ ان اسکولوں میں ٹیچروں کا تقرر نہیں کررہے ہیں ۔ سب سے پہلے پرائمری اسکولوں کے ٹیچرز کو بھرتی کرنا چاہئے ۔ آپ نے اسٹیٹمنٹ کے اندر کوئی واضح تیقن نہیں دیا ۔ بجٹ کے اندر پلان اور نان پلان ٹریننگ کیلئے 4 کروڑ روپیہ ہیں ۔ میں نے آپ کے سامنے یہ تجویز رکھا تھا کہ جس طریقہ سے پولیس ڈپارٹمنٹ میں پولیس ہاؤزنگ کارپوریشن ہے اسی طریقہ سے ایجوکیشن ہاؤزنگ کارپوریشن بھی ہونا چاہئے ۔ بتائیے کتنے اسکولس ہیں جو کرایہ کے بلڈنگ میں چل رہے ہیں ایجوکیشن ڈپارٹمنٹ جب مکانداروں کو کرایہ برابر نہ دینے کی صورت میں مکاندار اسکول کی بلڈنگ جو خراب ہوجاتی ہے اسکو بنانے کیلئے آمادہ نہیں ہوتے ہیں ۔ حیدرآباد کے اندر مسٹر این نرسمہا ریڈی صاحب کے حلقہ کے اندر ایک گورنمنٹ ہائی اسکول ہے جس میں تلگو میڈیم اور اردو میڈیم اسکول چل رہے ہیں اسکا پورا چھت گر گیا ہے یہ ایک کرایہ کی بلڈنگ ہے ایجوکیشن سکریٹری کو چاہئے کہ اس اسکول کا معائنہ کریں ۔ لیکن ایسا محسوس ہوتا ہے کہ گورنمنٹ تعلیم کی طرف کوئی توجہ نہیں دے رہی ہے بلکہ تلگو تلگو کہتے کہتے تلگو کا جنازہ ہی نکالنا چاہتی ہے ۔ میرا مطالبہ ہے

اردو میڈیم سے ٹیچر ٹریننگ حاصل کرنے والوں کے کوٹہ میں اس کم کردیا ہے۔ اردو ٹیچر کے تعلق سے میں کہنا چاہتا ہوں کہ جتنے بھی اردو میڈیم کی جائیدادیں ہیں آپ ان جائیدادوں پر اردو ٹیچروں کا تقرر نہیں کرتے ہیں۔ تقریباً آندھراپردیش میں .. سو سے زیادہ جائیدادیں خالی پڑی ہوئی ہیں۔ اردو کو دفن کیا جارہا ہے جیسے ہم برداشت نہیں کرینگے۔ موجودہ گورنمنٹ کو چاہئیے کہ اردو کے ساتھ انصاف کیا جائے۔ شہر حیدرآباد کے اندر خانگی اسکول دیکھیں تو معلوم ہوگا کہ بہت بڑھ گئے ہیں۔ آندھراپردیش میں ڈگری کالجس اور جونیر کالجس کا اضافہ ہورہا ہے اسمیں زیادہ تر ہمارے چیف منسٹر صاحب کے حلقہ میں ڈگری اور جونیر کالجس بنائے جارہے ہیں اور اسی طریقہ سے شہر حیدرآباد جو آندھراپردیش کا دارالخلافہ ہے دیکھیے تو معلوم ہوگا کہ یہاں پر کتنے ڈگری کالجس ہیں پرانے شہر کے اندر ایک بھی ڈگری کالج نہیں ہے۔ البتہ خانگی اسکولس اتنے زیادہ ہوگئے ہیں یہ لوگ عوام سے من مانی فیس وصول کررہے ہیں۔ غریب عوام اپنے لڑکوں کو نہیں پڑھا رہی ہے۔ ان لوگوں پر نگرانی نہ ہونے کی وجہہ سے رشوت کا بازار گرم ہے میں آپ سے کہونگا کہ تعلیم کو تعصب کی نظر سے نہ دیکھیں جب آپ تعصب کی نظر سے صرف تلگو میں تعلیم دینا چاہتے ہیں تو اس سے صاف اندازہ ہوتا ہے کہ آپ اردو سے دشمنی رکھتے ہیں میں کہنا چاہتا ہوں کہ بلا لحاظ مذہب و ملت سب ہی لوگ اردو میں بات کرتے ہیں اردو ایک اثاثہ ہے اردو اپنی ہندوستان کے اندر ایک تاریخ رکھتی ہے ہندوستانی زبان اردو ہے میں چاہونگا کہ جب تلگو یونیورسٹی بنائی گئی تو عثمانیہ یونیورسٹی کو اردو میڈیم کے طور پر بنایا جائے اور اردو کے ساتھ انصاف کیا جائے۔ شہر حیدرآباد میں بلخصوص پرانے شہر کے اندر ڈیگری کالج اور جونیر کالج قائم کریں

اسپیکر صاحب آپ کا بہت بہت شکریہ آپ نے مجھے بات کرنے کا موقع دیا۔

శ్రీ డి. శ్రీపాదరావు : అధ్యక్షా, విద్యా మంత్రిగారు విద్యా పద్దును రంగులతో పుస్తకాన్ని అచ్చు వేయించారు. అమలు విషయంలోనే ప్రొద్దున చర్చ చేశాము. తీసుకొన్న నిర్ణయాలు బాగా జరగాలనే దానిపైన కొంత మనవి చేస్తాను. 226 అప్పర్ ప్రైమరీస్కూల్స్‌ని హైస్కూల్స్‌గా అప్‌గ్రేడ్ చేశామనిచెప్పారు. వీటినిరూరల్ ఏరియాలలో పెట్టామని అన్నారు. రూరల్ ఏరియాలలో పెట్టినా వెనుక బడినఏరియాలలో చేయలేదు. మంథని మహదేవపూర్ ప్రాంతములో 3 హైస్కూల్స్ తప్ప ఎక్కడా అప్‌గ్రేడ్ చేయడం జరగలేదు. కాబట్టి మా ప్రాంతములో కూడా హైస్కూల్స్ పెట్టడానికి ప్రాముఖ్యత యివ్వాలని మనవి చేస్తున్నాను. వెనుకబడిన ఏరియాల విషయం ఆలోచన చేయాలి. సెకండరీ స్కూల్స్ కోసం బ్రహ్మాండమైన బిల్డింగులు కట్టాము అన్నారు స్కూల్ బిల్డింగ్స్ తప్ప టీచర్స్ లేరు. టీచర్స్ పోస్టులు ఖాళీగా వున్నాయి. గ్రామీణ ప్రాంతాలలో పని చేయకుండా పట్టణ ప్రాంతాలకు వచ్చేయడం వల్ల గ్రామీణ ప్రాంతాలలో పోస్టులు ఖాళీగానే వుండి పోతున్నాయి. గ్రామీణ ప్రాంతాలలో పని చేయనివారికి నియామకాలు కన్సిడర్ చేయము అంటే బాగుంటుంది. డిగ్రీ కాలేజీలు. ఎక్కడో తప్పు జరిగిందని డిగ్రీ కళాశాలల్లో సెంటర్స్ కాన్సిల్ చేస్తున్నారు తప్పు చేసిన వారిపైన చర్య తీసుకోకపోతే ప్రగతిని సాధించలేము. మంథని డిగ్రి కాలేజీలో ఎగ్జామినేషన్ సెంటర్ లేకుండా చేశారు. ఎవరో ఒక విద్యార్థి లెక్చరర్ పట్ల దుర్భాషలాడారని సెంటర్‌ని కాన్సిల్ చేశారు. దానివల్ల ఆడపిల్లలు పెద్దపల్లి వెళ్ళవలసి వస్తోంది. ఎస్. ఎస్. సి. పరీక్షల సెంటరు కూడ పోలీసు స్టేషను దగ్గర వున్నప్పటికి లేకుండా చేసి పిల్లలను యిబ్బంది పెడుతున్నారు. ఎన్నో స్కూలు బిల్డింగ్స్ కట్టామని చెప్పుకుంటూ కేంద్రం యిచ్చే ఎన్ ఆర్ ఇ పి ఫండ్స్‌తో కట్టారు. స్కూల్స్ పి టి ఐ ల నియామకం జరగలేదు ఆటకు మెటీరియల్ లేదు. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో అసలే లేవు. జూనియర్ కాలేజీలకు నియామకాలు జరిగాయి. ఎంప్లాయిమెంటు ఏక్స్‌ఛేంజినుంచి పిలువలేదు. ఫలానా ప్రిన్సిపాల్ రు. 15 వేలు తీసుకొని అప్పాయింట్ చేశారని పేపర్సులో వచ్చింది. దానిమీద ఏమి చర్య తీసుకొన్నారు? మరిపల్లి జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ మీద చర్య తీసుకోవాలి. పెద్దపల్లి కళాశాలకు 4 లక్షల 50 వేలు డొనేషన్ కట్టి సుమారు 8 నెలలైనది. ఇప్పటికి పెర్మిషన్ లేదు. హంగర్ స్ట్రయిక్ జరుగుతోంది. దీనిగురించి గవర్నమెంటు పట్టించుకొనలేదు. ప్రజలకు మేలు చేస్తున్నామంటున్నారు. సాధించిన ప్రగతి కొద్ది అయినా ప్రజలకు పనికి వచ్చేలా ఉండాలి. టెక్నికల్ ఎడ్యుకేషన్ విషయంలో ప్రాంతీయ తత్వాన్ని చూపిస్తున్నారా అనిపిస్తోంది. తెలంగాణా ప్రాంతాన్ని కొద్దిగా ఓవర్‌లుక్ చేసినట్లు వుంది. ప్రాంతీయ ధోరణులు రాకుండా చూడాలి. కరీంనగర్ జిల్లా మంథని మహదేవపురంలో ఎక్కువ జనాభా వుంది. అక్కడ పొలిటెక్నిక్ కావాలి. కనీసం ఐ టి ఐ అయినా పెట్టాలి. నక్సలైట్ ఏరియాగా పెరుగుతోంది.

ఏ మతంపై అయినటువంటిది. ఆఖరి 30న తేదీన చేసినారని అంటున్నారు కాబట్టి అదివస్తు వుందే ఆ లోపున నా వరకు వచ్చివుండాలి. నా వరకయితే ప్రస్తుతం ఇంతవరకు ఇన్‌ఫర్మేషన్ లేదు. సభ్యులు రాజేశ్వరరావుగారు చెప్పినట్లు మీరా సభ్యులు నాగార్జునగారు అందరు చెప్పినట్లుగా వారు కోరేది ట్రాన్స్‌ఫర్ కాబట్టి ట్రాన్స్‌ఫర్ చేస్తూ మిగతా విచారణలను దర్యాప్తు చేయిస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి : మేము ఇచ్చిన దానితో విచారణ చేయమని చెప్పినాము.

MR. SPEAKER :- you cannot compell the Minister. If he likes he may answer.

(ఇంటరప్షన్)

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు : పాయింట్ ఆఫ్ ఆర్డర్ సార్. ఇప్పుడు ఆ సీటికి హెల్పుకిన కమీషనర్‌ను సస్పెండ్ చేయవలసిన పని లేదా?

డాక్టర్ వై. ఎస్. రాజశేఖరరెడ్డి : స్థానిక శాసన సభ్యునికి అతను బంధువా?

MR. SPEAKER : 'Do you want to hold an enquiry here. Let t heMinister say.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి : మేము క్లియర్‌గా ఎంక్వయిరీకి యిచ్చినప్పుడు ఎందుకు ఎంక్వయిరీ చేయలేదు? సమాధానం చెప్పమనండి. మొత్తం రోడ్లు అన్నీ ఆక్రమించి ఇండ్లు కట్టుకుని వుంటే దిక్కు-దివాణం లేకపోతే వారు ఎవరికి చెప్పుకోవాలి. దీని ఎందుకు ఎంక్వయిరీ చేయలేదు? పార్షియల్ ఎంక్వయిరీ జరుగుతూ వున్నది. ట్రాన్స్‌ఫర్ ఎందుకు...

MR. SPEAKER :- You are misusing my 'indulgence' I am not allowing further supplementaries.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి : మా వుద్దేశ్యంలో మొత్తం జరిగిన అవకతవకల గురించి కాని వేరు కాదు.

## III. PAPERS LAID ON THE TABLE OF THE HOUSE :-

MR. SPEAKER : All the Papers included in the Agenda, will be deemed to have been laid on the Table of the House :

The following papers were laid :

1. ORDERS OF THE A P. ADMINISTRATIVE TRIBUNAL HYD.

A copy of the Notification issued in G. O. Ms. No. 121, Rev. D/ 31-1-1986 annulling the orders of the Andhra Pradesh Administrative Tribunal, as required under clause (6) of article 371 - D of the Constitution of India.

2. ANNUAL ADMINISTRATION REPORT OF A.P. STATE ROAD TRANSPORT CORPORATION FOR 1980-81.

A copy of the Annual Administration Report of the Andhra Pradesh State Road Transport Corporation for the year 1980-81 asrequired under Sub-section(3) of section 35 of the Road Transport Corporations Act, 1950.

3. ORDERS OF THE A.P. ADMINISTRATIVE TRIBUNAL HYD.

A Copy of the Notification issued in G. O. Ms. No 1162 Rev., D/14-10-1985 annulliug the orders of the Andhra Pradesh Administrative Tribunal as required under clause (6) of article 371-D of the Constitution of India.

4. ORDERS OF THE A.P. ADMINISTRATIVE TRIBUNAL HYD.

Copies of the notifications issued in G. O. Ms. No. 349, LEN & TE Department D/ 16-9-1985 and G.O.Ms. No. 416, LEN & TE Department, D/ 7-11-1985, annulling the Orders of the Andhra Pradesh Administrative Tribunal, as required under clause (6) of article 371-D of the Constitution of India.

## ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1986 - 87.

### Demands for Grants Education.

శ్రీ ఎం. ఓంకార్ : అధ్యక్షా, విద్యకు సంబంధించిన హిందీ విషయంలో చాలా ప్రస్తావనకు వచ్చిన సందర్భంగా ఒకటి చెప్పవలసిన అవసరం వుంది. ఈ రోజున మన ఈ మాతృభాష దెబ్బతిని హిందీ తిరిగి ఒక రాజ భాషగా నిర్ణయించే పరిస్థితులలో మనం మన చేతులారా నష్టం చేసుకునే దుస్థితికి దిగజారకూడదు. హిందీ మాట్లాడుతున్న ప్రాంతాలలో అక్కడ యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన పరీక్షలు అన్ని సబ్‌జక్ట్సులో కానీ, లాంగ్వేజెస్‌లో కానీ కేవలం ఒక హిందీలోనే వ్రాయడానికి వారికి అవకాశం వున్నది. దాని ప్రకారంగా వారు తమకు వున్న మాతృభాషలో వ్రాసి తప్పనిసరిగా వుత్తీర్ణులు అవడానికి వారికి ఎక్కువ అవకాశం వుంది. (మిస్టర్ డిప్యూటి స్పీకర్ ఇన్ దిఛైర్) దక్షిణాది రాష్ట్రాలలో వచ్చేసరికి సబ్జక్ట్స్ అన్నీ ఇంగ్లీషులో వ్రాయటమున్నా భాషమాత్రం మన

మాతృభాషలో వ్రాయవలసి వుస్తున్నది. అలాంటి పరిస్థితులలో మనం హిందీని ఏదో క్రింది తరగతి నుంచి పైకి పెట్టుకోవాలనే పద్ధతి పెట్టుకోకుండే అన్ని విధాల నష్టపోతాము. కాబట్టి నా ప్రతిపాదన ఏమిటంటే ఇంటర్మీడియట్ స్టేజి నుంచి హిందీని ప్రవేశపెట్టాలని నా కోరిక. అంతే కాని ఈ మధ్యలో వుండకూడదు. కేంద్ర ప్రభుత్వం కొత్త విద్యా విధానం పేరుతో వచ్చేటప్పటికి అది పూర్తిగా అభివృద్ధి నిరోధకం అయింది. కాబట్టి దానిని వ్యతిరేకించాలి. దానికి మూడు కారణాలు చెబుతున్నాను. మొదటి కారణం మన మాతృ భాషను అణచి వేసి హిందీని ఏదో ఒక రూపంలో ప్రధానమైనదిగా చేసి మన నెత్తిన రుద్దడానికి ప్రయత్నం చేస్తున్నారు. రెండవది ధనికుల పిల్లలకు మాత్రం వారి వారి మోడల్ స్కూల్స్‌లో సీటలో ఆధారం వుంటుంది. మూడవది. రాష్ట్రానికి విద్యమీద వున్న ఈ పరిమిత అధికారాన్ని కూడ పోగొట్టి పూర్తిగా కేంద్రీకరణం చేసుకొనే దానికి దోహదం చేస్తుంది అలాంటి ఈ పరిస్థితులలో నూతన విద్యా విధానాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన దానిని వ్యతిరేకించాలి. పైగా విద్య పూర్తిగా మన రాష్ట్ర అధికారంలోనే వుండాలని మన ప్రభుత్వం గట్టిగా ప్రయత్నించాల్సిన

( Mr. Deputy Speaker in the Chair )

అవసరం వుంది. నిర్బంధ ఉచిత విద్యను ఎప్పుడో 10 సంవత్సరాలలో పూర్తి చేస్తామని చెప్పారు. ఇప్పటి వరకు అది రాలేదు. ఏమైనా మన రాష్ట్ర ప్రభుత్వం దీని గురించి తీసుకొన్న చర్యలు ఏమిటి? కాంగ్రెసువారి ప్రభుత్వం 1982వ సంవత్సరంలో ఒక చట్టం తీసుకు వచ్చింది. దానిని అమలు జరపకుండా వారు వెళ్ళిపోయారు. 1983వ సంవత్సరంలో ఈ నిర్బంధ ఉచిత విద్యను సంబంధించిన రూల్స్ మాత్రం తయారు చేసారు. ఈ నాటి 1986వ సంవత్సరంలో వున్నాము. 1983వ సంవత్సరంలో తయారు చేసిన రూల్స్ ఈ రోజు వరకు అమలులోకి రాలేదు.

మన రాష్ట్రంలో నేడున్న విద్యావిధానం చాతుర్వర్ణ వ్యవస్థపై ఆధారపడి వున్నట్లుగా కనబడుతున్నది. పెద్ద ధనికులు, కోటీశ్వరులకు వుపయోగపడే విధంగా ఒకవైపు, కలీసులు, ఇతరులకు వుపయోగపడేవిధంగా మిషనరి స్కూల్సు మరొకవైపు, మధ్య తరగతి వర్గాలకు, ఆ పై వర్గాలకు ఉపయోగపడే విధంగా రెసిడెన్షియల్ స్కూల్సు వున్నాయి; యింకపోతే, మిగిలినవి - పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తులు, మునిసిపాలిటీల క్రింద వున్నవి. సామాన్యుల పిల్లలుచదువు కోవడానికి పంతుళ్ళుగాని, విద్యావకాశాలుగాని సరిగా లేవు. విద్యా విధానంలో వున్న యీ పక్షపాత ధోరణిపోయి, సామాన్య ప్రజలకు కూడా సరియైన విద్య నేర్పే విధంగా ప్రభుత్వం తన పాలసీని తయారు చేసుకుని అమలుజరపవలసివుంది.

ఇంక, ఇందులో ప్రాథమిక విద్యకు అత్యంత ప్రాముఖ్యత యిచ్చారు. అదే సందర్భంలో రాష్ట్రంలో 4,800 కు పైగా స్కూలు లేని ప్రాంతాలు వున్నాయని

అన్నారు. మా అంచనా ప్రకారం, హామ్లెట్స్, కోయగూడాలు మొదలైనవి కలుపుకుని 15 వేల కేంద్రాలు వున్నాయి. ఈ 15 వేల సెంటర్సులో, రానున్న మూడు సంవత్సరాలలో, అన్ని పల్లెలలోనూ కనీసం సింగిల్ టీచర్ స్కూల్సు అయినా తెరిచే శ్రద్ధ తీసుకోవాలని నేను కోరుతున్నాను.

అలాగే, వయోజన విద్యను కూడా ప్రత్యేక ప్రాముఖ్యత యిచ్చి, కనీసం మండలానికి ఒక సింగిల్ టీచర్ స్కూలు ఏర్పాటు చేసి యీ విషయంలో కూడా ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవాలని నేను కోరుతున్నాను.

ఇంక, 1985-86 బడ్జెట్‌లో మూడు వేల కొత్తస్కూల్సు తెస్తున్నామన్నారు. మా వరంగల్లు జిల్లాలో 270 కేటాయించారు. మూడు రోజుల క్రిందట నా నియోజక వర్గం, నరసంపేట సమితి జనరల్‌బాడి మీటింగుతో ప్రస్తావనకు వచ్చింది. యీమధ్యనే ప్రభుత్వం వారొక జి.ఓ. ఇష్యూచేశారు, దాని ప్రకారం మీరు భర్తీ చేసుకోవడానికి వీల్లేదు. ఎబెయెన్స్‌లో పెట్టమన్నారు. ఈ జి. ఓ. ఎబెయెన్స్‌లో పెట్టమని-ఫిబ్రవరి 21న విడుదల చేశారు. అంటే, గత సంవత్సరం 85-86 ఆర్థిక సంవత్సరానికి మీరు కేటాయించిన స్కూల్సు యీరోజువరకు పెట్ట లేదు. పెట్టకపోగా ఎబెయెన్స్‌లో పెట్టమన్నారు. ఇటువంటి పరిస్థితులలో యీ మూడువేల స్కూల్సు ఎప్పుడు తెస్తారు? మా జిల్లాలో ఒక్క స్కూలుకూడా తెరవ లేదు. ఇవన్నీ ఉత్త గారడీ లెక్కల క్రింద తయారైనాయి.

ఈ స్కూల్సును వెంటనే తెరిపించే ఏర్పాట్లు చెయ్యమని నేను కోరుతున్నాను. ఇంక, ఉపాధ్యాయులు కొరత గురించి ఆలోచిస్తే - మా అంచనా ప్రకారం యీ నాటి వరకు స్కూల్సులో 2లక్షల 75 వేల మంది వున్న టీచర్సుపోగా, యింకా 88వేలమంది ఉపాధ్యాయులు కనీసంగా అవసరమవుతారు. వారిని భర్తీ చెయ్యడానికి మీరు తీసుకున్న చర్యలేమిటో చెప్పాలి. 1-4-77 నాటికి అయిదేండ్లు నిండిన వారిని గ్రాంట్ ఇన్‌ఎయిడ్ క్రింద ఎడ్మిట్ చేసుకున్నాం. ఈ రోజు వారికి ఒక్కపైసా కూడా విడుదలచెయ్యలేదు. అటువంటప్పుడు ఎందుకు ఎడ్మిట్ చేసుకున్నారు? యింక యీ జి. ఓ లు యిష్యూ చెయ్యడంవలన ప్రయోజన మేమిటి? వెంటనే చెల్లింపు చెయ్యండి.

ఇంక, ప్రైవేటు స్కూల్సుతో యీ యస్. సి; యస్. టి. లకు సంబంధించి రూల్ ఆఫ్ రిజర్వేషన్ మెయిన్‌టెయిన్ చెయ్యడంలేదు. వారికి యివ్వవలసిన రిజర్వేషన్సు యివ్వడం జరగడం లేదు. అలాగే, కనీసం మండలానికి ఒక రెసిడెన్షియల్ స్కూలు వుండాలి.

ఇకపోతే, వృత్తి విద్యలు బోధిస్తాం, అన్నారు, సంతోషం, కుల వృత్తికి సాటి లేదు గువ్వలచెన్నా - అన్నట్లు, వృత్తులు నేర్పిస్తామన్నారు. ఐతే, కేవలం కులవృత్తి

చెప్పే పద్ధతే గాక, దానికి సంబంధించిన థియరీ పరిజ్ఞానం కూడా వారికి తెలియచెప్పాలి. ఇంక, విద్యలో మత ప్రాధాన్యానికి తావుండకూడదు. 'మతం మత్తు మందు' అన్నారు. అదొక నల్లమందు. ఆ పరమైన బోధన వుండకూడదు; అశాస్త్రీయమైన పాఠ్యాంశాలు వుండకూడదు.

ఇంక, చివరిగా నా నియోజకవర్గం నర్సంపేట గురించి - అక్కడ ఒక పాలిటెక్నిక్ పెట్టండి. మహిళా జూనియర్ కాలేజి తెరవండి. అలాగే, గూడూరులో ఒక జూనియర్ కాలేజి, కొత్తగూడెంలో ఒక ఐ టి ఐ ఏర్పాటు చెయ్యమని నేను కోరుతున్నాను. తరువాత, యీ ప్రైమరీస్కు యిచ్చే ఎడ్యుకేషన్-ఐ.టి.డి.ఎ వారు చేస్తారని ఎడ్యుకేషన్ వారు, ఎడ్యుకేషన్ వారు చూస్తారని వీరు-వీరిద్దరి మధ్య పని ఆగిపోకుండా చూడాలని మనవిచేస్తూ, నాకీ అవకాశం యిచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

శ్రీ పి. నర్సిరెడ్డి (మక్తల్): అధ్యక్షా, విద్యారంగంలో ఆంధ్రప్రదేశ్ భారతదేశంలోని ఇతర రాష్ట్రాలతో పోల్చిచూస్తే, వాస్తవానికి చాలావెనుకబడివుంది. అలాగే, ఆంధ్రప్రదేశ్‌లో ఏ ప్రాంతాలు వెనుకబడివున్నది చూస్తే- తెలంగాణా ప్రాంతం చాలా వెనుకబడివుంది. అందులోనూ ఆదిలాబాదు, మహబూబ్‌నగర్ జిల్లాలు మరీ వెనుకబడివున్న జిల్లాలనే విషయం అందరికీ తెలిసిన విషయమే.

గతంలోకూడా యీ విషయాలు చర్చించిన సందర్భంలో ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగింది. రాష్ట్రంలో ముఖ్యంగా విద్యారంగంలో వెనుకబడిన ప్రాంతాలను ప్రభుత్వం గుర్తించడానికి ప్రయత్నం చెయ్యాలి.. గతంలో యీ వెనుకబడిన ప్రాంతాలను, విద్యారంగంలో, గుర్తించి, ఆ ప్రాంతాలలో విద్యాభివృద్ధికి ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటామని వాగ్దానం కూడా చేయడం జరిగింది. కాని, యీ బడ్జెటును చూస్తే, ప్రభుత్వం విద్యారంగంలో వెనుకబడిన ప్రాంతాలను గుర్తించినట్లుగానీ, వాటి అభివృద్ధి కొరకు ప్రత్యేకమైన చర్యలు తీసుకోవడానికి ప్రయత్నిస్తున్నట్లుగాని ఏమీ కనిపించడం లేదు. కనీసం యిప్పుడయినా ఏఏ ప్రాంతాలు విద్యారంగంలో వెనుకబడివున్నాయి. ఆ ప్రాంతాలను విద్యా పరంగా అభివృద్ధి చెయ్యడానికి ఏమి ప్రయత్నాలు చెయ్యబోతున్నారో మంత్రిగారు తమ సమాధానంలో స్పష్టంగా చెప్పవలసిందిగా నేను కోరుతున్నాను.

తమరు అయిదు నిమిషాల టైముమాత్రమే నాకుయిచ్చారు కాబట్టి యీ రాష్ట్రంలో మనం ఏ విధంగా విద్యలో వెనుకబడి వున్నామనేది చర్చించకుండా నేను కొన్ని సూచనలు మాత్రం యీ సందర్భంలో చెయ్యదలచు కున్నాను

మన రాష్ట్రంలో స్కూల్‌లెస్ విలేజస్ నాలుగు వేలకు పైగా వున్నట్లు ప్రభుత్వమే

వారేషప్పారు. ఈ నాలుగు వేల విలేజెస్‌లో ఎప్పటికి పాఠశాలలు స్థాపించి, అక్కడవుండే బీద విద్యార్థులకు విద్య అభ్యసించే అవకాశం కల్పిస్తారు ? ఈ సంవత్సరమా, వచ్చే సంవత్సరమా, లేక నాలుగు సంవత్సరాల తర్వాతా ? ఎప్పటికి యీ పథకం పూర్తి చేసి యీ గ్రామాలన్నిటిలో స్కూల్సు తెరుస్తారు? ఈ విషయం ఖచ్చితంగా తమ సమాధానంలో మంత్రిగారు చెబుతారని నేను ఆశిస్తున్నాను.

ఇం గ్రామ స్థాయిలో వుండే యీ ప్రాథమిక పాఠశాలలు. ప్రాథమిక విద్య గురించి ప్రభుత్వం ఎక్కువ ప్రాముఖ్యత యివ్వకుండా, పట్టణాలలోను, లేక ఆల్‌రెడి మొదటి నుండి విద్యాభివృద్ధి చెందిన ప్రాంతాలలో యింకా ఎక్కువ కాలేజీలు స్థాపించి, అక్కడనే కాన్‌సెన్‌ట్రేట్ చేసి, ఆ ప్రాంతాన్నే విద్యారంగంలో అభివృద్ధిచేస్తున్నారు తప్ప గ్రామసీమలలో, ఎక్కడయితే బీద వారికి విద్య అభ్యసించే అవకాశాలులేవో అక్కడ మాత్రం ఏమీ అవకాశాలు కల్పించడం లేదు. విద్య అభ్యసించే అవకాశంలేని గ్రామ సీమలలో యీ అవకాశం బీద వారికి కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వంపై వున్నదనే విషయం గమనించాలని నేను తమద్వారా ప్రభుత్వానికి మనవిజేస్తున్నాను.

ఇప్పుడు పంచాయతీ రాజ్ ఆధీనంలో వున్న ప్రాథమిక పాఠశాలలు సక్రమంగా పని చెయ్యడం లేదు. అలాగే సింగిల్ టీచర్ స్కూల్సు 50 పర్సెంట్ వరకు పని చెయ్యడం లేదని మనవిజేస్తున్నాను.

ఉపాధ్యాయులు గ్రామాలలో ఉండడం లేదు. పిల్లలకు చదువు చెప్పడం లేదు ప్రాథమిక స్థాయిలో ఈ పరిస్థితి వుంటే గ్రామీణ ప్రాంతాలలోని పిల్లలు విద్యనభ్యసించే అవకాశం ఎట్లా కలుగుతుంది ? రోజురోజుకు క్షీణింప చేస్తున్నామనేది గమనించాలి. జిల్లా స్థాయిలో అధికారులు చాల తక్కువగా ఉన్నారు గ్రామ స్థాయిలో ఉపాధ్యాయులు ఎంతవరకు పని చేస్తున్నారనే సూపర్‌విజన్ చేయడానికి సిబ్బంది నియామకం జరగాలి. అసలు పాఠశాలలను నడుపుతున్నారా లేదా అనేదానిని ప్రభుత్వం గ్రహించకపోతే ప్రయోజనం వుండదు. గ్రామసీమలు విద్యా రంగములో చాల వెనుకబడి వుంది. శ్రద్ధ తీసుకొనడం లేదు. ఎన్నో పాఠశాలలకు భవనాలు లేవు. చెట్ల క్రింద కూర్చొని చదువుకొంటున్నారు వర్షాలు వస్తే కలవు. ఎండకాస్తే కలవు. భవనాల నిర్మాణానికి గ్రామసీమలకు ప్రాముఖ్యత యివ్వాలి. పట్టణ ప్రాంతాలలో అద్దె భవనాలయినా దొరుకుతాయి. వాటిల్లో ఆయినా స్కూల్సు గాని కాలేజీలు గాని పెట్టి నడిపించుకోవచ్చు. గ్రామ స్థాయిలో భవనాల నిర్మాణానికి ప్రభుత్వం ఎక్కువ శ్రద్ధ వహించవలసిన అవసరం వుంది. అధ్యక్షులవారు 5 నిమిషాలలో ముగించాలంటున్నారు. ఎన్నో విషయాలున్నాయి భారతదేశాన్ని పాలించిన పార్టీ అయిన మాకు విషయాలు చెప్పడానికి అవకాశం యివ్వకపోతే ఎట్లా ?

جناب محمد امین اللہ خان :۔ جناب ڈپٹی اسپیکر صاحب آج ہندوستان کو آزاد ہوئے ۳۸ سال کا عرصہ ہوا ہے ۔ ہندوستان کو تعلیمی معیار کے مقصد لحاظ سے دیکھیں تو ہمیں ایسا محسوس ہوتا ہے جیسے جو بھی حکمراں پارٹی رہی وہ صرف اپنے مفاد کی طرف سوچتی رہی ۔ لیکن ہندوستان کی تعلیمی حالت کو بہتر نہیں کیا ۔ گذشتہ ۳۸ سال سے آندھراپردیش میں کانگریس برسراقتدار تھی لیکن تعلیمی میدان کے اندر کوئی ٹھوس تجاویز نہیں رہی ۔ یہی وجہ ہے کہ تعلیم کا نقصان ہے اور سیاسی عدم استحکام بھی ایک وجہ ہے ۔ بنیادی پالیسی تو تعلیمی ہی ہونا چاہئیے ۔ آج ایسا محسوس ہوتا ہے کہ تعلیم کو سیاسی اغراض کیلئے استعمال کیا جارہا ہے ۔ آج تلگودیشم حکومت نے بھی تعلیم کو ملحوظ نہیں رکھا ۔ تعلیم کا بجٹ جو پیش کیا گیا اس کا فگر کو دیکھیں تو معلوم ہوتا ہے کہ بجٹ تو بہت عریاں ہوگیا ہے ۔ آندھراپردیش میں علاقہ بالخصوص شہر حیدرآباد یعنی آندھراپردیش کا علاقہ دارالخلافہ ہے یہاں پر بڑے بڑے آفیسرس، بڑے بڑے سکریٹریز، جائینٹ ڈائرکٹرز وغیرہ جیسے بھی اعلیٰ عہدیدار ہیں ۔ رہتے ہیں ۔ لیکن اسکول کے حالات دیکھیں تو معلوم ہوتا کہ انگریزوں کے دور سے بھی بدتر حالت ہوگئی ہے ۔ شہر حیدرآباد کے مدارس کو دیکھیں کیا حال ہوگیا ہے ۔ میں نے ایجوکیشن منسٹر صاحب کو ایک لیٹر لکھا تھا کہ اسکول کیلئے بلڈنگ نہیں ہے جتنے بھی اسکول ہیں کرایہ کی بلڈنگ میں چل رہے ہیں ۔ وہ بھی شفٹ سسٹم میں پانچ ، چھ پانچ اسکول ایک ہی بلڈنگ میں چل رہے ہیں وہاں پر بچوں کو بیٹھنے کیلئے فرنیچر، ٹیبل، کرسیاں وغیرہ کوئی چیز نہیں ہیں ۔ خود میرے حلقہ مدراس کلب کے اندر ملیکہ پارکس میں ایک اسکول ہے وہاں پر فرنیچر ہے نا کوئی ٹیچر کیلئے کرسیاں ۔ میں نے اس طرف کئی مرتبہ توجہ دلایا ہوں لیکن کوئی کارروائی نہیں کی گئی ۔ عیدی بازار کے اندر ایک پرائمری اسکول ہے کرایہ کی بلڈنگ میں وہاں پر بھی کوئی فرنیچر نہیں ہے ۔ جہاں پر تلگو میڈیم اور اردو میڈیم کی کلاس چلنے میں بچوں کو جھاڑ کے نیچے بٹھایا جارہا ہے ۔ دوسری طرف دیکھیں تو معلوم ہوگا کہ آج تلگودیشم کی حکومت ہے ۔ سوال یہ ہے کہ تلگو، تلگو کہتے کہتے ہر چیز تلگو میں کرنا چاہتے ہیں ۔ ٹھیک ہے ہمیں کوئی اعتراض نہیں ہے تلگو کو فروغ دیجئے تلگو زبان کو آگے بڑھائیے ہمیں کوئی

اعتراض نہیں ہے - سابق حیدرآباد کی تاریخ آپ کے سامنے رکھیے تو معلوم ہوگا کہ کتنے بڑے بڑے آفیسرس چیف سکریٹریز - سکریٹریز وغیرہ عثمانیہ یونیورسٹی سے فارغ التحصیل ہوکر نکلے ہیں - انکا میڈیم آردو ہی تھا - جب تلگو یونیورسٹی کا بل اس ایوان میں پیش کیا گیا تھا میں نے اس وقت چیف منسٹر صاحب سے یہی مطالبہ کیا تھا کہ جب تلگو یونیورسٹی بنائی جارہی ہے تو عثمانیہ یونیورسٹی کو سابق موقف دیکر اردو میڈیم بنادینا چاہئیے - اردو سے سراسر ناانصافی ہورہی ہے - ایک جی او نمبر 74 کی اجرائی عمل میں آئی تھی کہ لیکن اس پر کوئی عمل نہیں ہورہا ہے - صرف اردو کے تئیں سے بے بلائیاں کی جاتی ہے - ایسا معلوم ہوتا ہے کہ آپ اردو کو ختم کردینا چاہتے ہیں اس کو دفن کرنے کی کوشش کی جارہی ہے - شہر حیدرآباد کے اندر صرف چند اردو میڈیم اسکول ہیں اور ان اسکولوں کا معیار انتہائی گرا ہوا ہے - ان اسکولوں میں عملہ نہیں ہے - ٹیچر نہیں ہیں ایک ہی ٹیچر ریاضی، سائنس اور عربی وغیرہ پڑھاتا ہے سارے اسکول کو ایک ہی ٹیچر سنبھالتا ہے - ان اسکول میں اسٹاف بھی نہیں ہوتا ہے - آپ بڑے بڑے آفیسرس کی جائیدادوں کو بڑھاتے ہیں لیکن آپ نے ان اسکولوں میں ٹیچروں کا تقرر نہیں کررہے ہیں - سب سے پہلے پرائمری اسکولوں کے ٹیچرز کو بھرتی کرنا چاہئیے - آپ ڈیمانڈ کے اندر کوئی واضح تیقن نہیں دیا - بجٹ کے اندر پلان اور نان پلان ٹریننگ کیلئے 4 کروڑ روپیہ ہیں - میں نے آپ کے سامنے یہ تجویز رکھا تھا کہ جس طریقہ سے پولیس ڈپارٹمنٹ میں پولیس ہاؤزنگ کارپوریشن ہے اسی طریقہ سے ایجوکیشن ہاؤزنگ کارپوریشن بھی ہونا چاہئیے - بتائیے کتنے اسکولس ہیں جو کرایہ کے بلڈنگ میں چل رہے ہیں ایجوکیشن ڈپارٹمنٹ جب مکانداروں کو کرایہ برابر نہ دینے کی صورت میں مکاندار اسکول کی بلڈنگ جو خراب ہوجاتی ہے اس کو بنانے کیلئے آمدا نہیں ہوتے ہیں - شہر حیدرآباد کے اندر مسٹر این نرسمہا ریڈی صاحب کے حلقہ کے اندر ایک گورنمنٹ ہائی اسکول ہے جس میں تلگو میڈیم اور اردو میڈیم اسکول چل رہے ہیں اسکا پورا چھت گر گیا ہے یہ ایک کرایہ کی بلڈنگ ہے ایجوکیشن سکریٹری کو چاہئیے کہ اس اسکول کا معائنہ کریں - لیکن ایسا محسوس ہوتا ہے کہ گورنمنٹ تعلیم کی طرف کوئی توجہ نہیں دے رہی ہے بلکہ تلگو، تلگو کہتے تلگو کا بول بالا کرنا چاہتی ہے - میرا مطالبہ ہے

اردو میڈیم سے ٹیچر ٹریننگ حاصل کرنے والوں کے کوٹے میں اس کم کردیا ہے۔ اردو ٹیچر کے تعلق سے میں کہنا چاہتا ہوں کہ جتنے بھی اردو ٹیچر کی جائیدادیں ہیں آپ ان جائیدادوں پر اردو ٹیچروں کا تقرر نہیں کررہے ہیں۔ تقریباً آندھراپردیش میں ... سو سے زیادہ جائدادیں خالی پڑی ہوئی ہیں۔ اردو کو دن بدن ختم کیا جارہا ہے جیسے ہم برداشت نہیں کرینگے۔ موجودہ گورنمنٹ کو چاہئے کہ اردو کے ساتھ انصاف کیا جائے۔ شہر حیدرآباد کے اندر خانگی اسکول دیکھیں تو معلوم ہوگا کہ بہت بڑھ گئے ہیں۔ آندھراپردیش میں ڈگری کالجس اور جونیر کالجس کا اضافہ ہورہا ہے اسمیں زیادہ تر ہمارے چیف منسٹر صاحب کے حلقہ میں ڈگری اور جونیر کالجس بنائے جارہے ہیں اور اسی طریقہ سے شہر حیدرآباد جو آندھراپردیش کا دارالخلافہ ہے دیکھئے تو معلوم ہوگا کہ یہاں پر کتنے ڈگری کالجس ہیں پرانے شہر کے اندر ایک بھی ڈگری کالج نہیں ہے۔ البتہ خانگی اسکولس اتنے زیادہ ہوگئے ہیں یہ لوگ عوام سے من مانی فیس وصول کررہے ہیں۔ غریب عوام اپنے لڑکوں کو نہیں پڑھا رہی ہے۔ ان لوگوں پر نگرانی نہ ہونے کی وجہہ سے رشوت کا بازار گرم ہے میں آپ سے کہونگا کہ تعلیم کو تعصب کی نظر سے نہ دیکھیں جب آپ تعصب کی نظر سے صرف تلگو میں تعلیم دینا چاہتے ہیں تو اس سے صاف اندازہ ہوتا ہے کہ آپ اردو سے دشمنی رکھتے ہیں میں کہنا چاہتا ہوں کہ بلا لحاظ مذہب و ملت سب ہی لوگ اردو میں بات کرتے ہیں اردو ایک اثاثہ ہے اردو اپنی ہندوستان کے اندر ایک تاریخ رکھتی ہے ہندوستانی زبان اردو ہے میں چاہونگا کہ جب تلگو یونیورسٹی بنائی گئی تو عثمانیہ یونیورسٹی کو اردو میڈیم کے طور پر بنایا جائے اور اردو کے ساتھ انصاف کیا جائے۔ شہر حیدرآباد میں بالخصوص پرانے شہر کے اندر ڈیگری کالج اور جونیر کالج قائم کریں

اسپیکر صاحب آپ کا بہت بہت شکریہ آپ نے مجھے بات کرنے کا موقع دیا۔

శ్రీ డి. శ్రీపాదరావు : అధ్యక్షా, విద్యా మంత్రిగారు విద్యా పద్దును రంగులతో పుస్తకాన్ని అచ్చు వేయించారు. అసలు విషయంలోనే ప్రొద్దున చర్చ చేశాము. తీసుకొన్న నిర్ణయాలు బాగా జరగాలనే దానిపైన కొంత మనవి చేస్తాను. 226 అప్పర్ ప్రైమరీస్కూల్స్‌ని హైస్కూల్స్‌గా అప్‌గ్రేడ్‌చేశామనిచెప్పారు. వీటినిరూరల్‌ఏరియాలలో పెట్టామని అన్నారు. రూరల్ ఏరియాలలోపెట్టినా వెనుక బడినఏరియాలలో చేయలేదు. మంథెని మహాదేవపూర్ ప్రాంతములో 8 హైస్కూల్స్ తప్ప ఎక్కడా అప్‌గ్రేడ్ చేయడం జరగలేదు. కాబట్టి మా ప్రాంతములో కూడా హైస్కూల్స్ పెట్టడానికి ప్రాముఖ్యత యివ్వాలని మనవి చేస్తున్నాను. వెనుకబడిన ఏరియాల విషయం ఆలోచన చేయాలి. సెకండరీ స్కూల్స్ కోసం బ్రహ్మాండమైన బిల్డింగులు కట్టాము అన్నారు స్కూల్ బిల్డింగ్స్ తప్ప టీచర్స్ లేరు. టీచర్స్ పోస్టులు ఖాళీగా వున్నాయి. గ్రామీణ ప్రాంతాలలో పని చేయకుండా పట్టణ ప్రాంతాలకు వచ్చేయడం వల్ల గ్రామీణ ప్రాంతాలలో పోస్టులు ఖాళీగానే వుండి పోతున్నాయి. గ్రామీణ ప్రాంతాలలో పని చేయనివారికి నియామకాలు కన్సిడర్ చేయము అంటే బాగుంటుంది. డిగ్రీ కాలేజీలు. ఎక్కడో తప్పు జరిగిందని డిగ్రీ కళాశాలల్లో సెంటర్స్ కాన్సిల్ చేస్తున్నారు. తప్పు చేసిన వారిపైన చర్య తీసుకోకపోతే ప్రగతిని సాధించలేము. మంథెని డిగ్రీ కాలేజీలో ఎగ్జామినేషన్ సెంటర్ లేకుండా చేశారు. ఎవరో ఒక విద్యార్థి లెక్చరర్ పట్ల దుర్భాషలాడారని సెంటర్‌ని కాన్సిల్ చేశారు. దానివల్ల ఆడపిల్లలు పెద్దపల్లి వెళ్ళవలసి వస్తోంది. ఎస్. ఎస్. సి. పరీక్షల సెంటరు కూడ పోలీసు స్టేషను దగ్గర వున్నప్పటికి లేకుండా చేసి పిల్లలను యిబ్బంది పెడుతున్నారు. ఎన్నో స్కూలు బిల్డింగ్స్ కట్టామని చెప్పుకుంటూ కేంద్రం యిచ్చే ఎన్ ఆర్ ఇ పి ఫండ్స్‌తో కట్టారు. స్కూల్స్ పి టి ఐ ల నియామకం జరగలేదు ఆటకు మెటీరియల్ లేదు. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో అసలే లేవు. జూనియర్ కాలేజీలకు నియామకాలు జరిగాయి. ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజినుంచి పిలువలేదు. ఫలానా ప్రిన్సిపాల్ రు. 15 వేలు తీసుకొని అప్పాయింట్ చేశారని పేపర్సులో వచ్చింది. దానిమీద ఏమి చర్య తీసుకొన్నారు? మరిపల్లి జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ మీద చర్య తీసుకోవాలి. పెద్దపల్లి కళాశాలకు 4 లక్షల 50 వేలు డొనేషన్ కట్టి సుమారు 8 నెలలైనది. ఇప్పటికి పెర్మిషన్ లేదు. హంగర్ స్ట్రయిక్ జరుగుతోంది. దీనిగురించి గవర్నమెంటు పట్టించుకొనలేదు. ప్రజలకు మేలు చేస్తున్నామంటున్నారు. సాధించిన ప్రగతి కొద్ది అయినా ప్రజలకు పనికి వచ్చేలా ఉండాలి. టెక్నికల్ ఎడ్యుకేషన్ విషయంలో ప్రాంతీయ తత్వాన్ని చూపిస్తున్నారా అన్పిస్తోంది. తెలంగాణా ప్రాంతాన్ని కొద్దిగా ఓవర్‌లుక్ చేసినట్లు వుంది. ప్రాంతీయ ధోరణులు రాకుండా చూడాలి. కరీంనగర్ జిల్లా మంథెని మహాదేవపురంలో ఎక్కువ జనాభా వుంది. అక్కడ పొలిటెక్నిక్ కావాలి. కనీసం ఐ టి ఐ అయినా పెట్టాలి. నక్సలైట్ ఏరియాగా పెరుగుతోంది.

వృత్తి విద్యకు ప్రాధాన్యమిస్తూ చర్యలు తీసుకోవాలి. ఈ సంవత్సరాలలో ఇది కొనసాగింపు చేస్తున్నా ఫలితం కన్పించటంలేదు. పాలిటెక్నిక్‌గాని, ఐ టి ఐ గాని వృత్తివిద్యకు ప్రయత్నం చేయకపోతే ఇబ్బంది అవుతుంది.

Regarding non-formal and adult education, it is implemented in the State since 1978. I do not find anything new that they have done except expanding the schemes taken up by the previous Government.

ఎన్నో చోట్ల విపరీతమైన కరప్షన్ జరిగింది. చర్య తీసుకోవటంలేదు. హుసేనాఫ్ అనే ఆయన ప్రాజెక్టు ఆఫీసరుగా విశాఖపట్నంలో వుండి సస్పెండ్ చేయకుండా వుండే కరప్షన్ పెరుగుతుంది కాని తగ్గదు. గట్టి చర్య తీసుకోకపోతే బాగా ఉండదు. డెప్యూటీ డైరెక్టరు, అడల్ట్ ఎడ్యుకేషన్ కారు లోను తీసుకొని కారు కొనకుండానే కారుకు ఇన్స్యూర్ చేశారు. ఇవి పేపర్లలో వచ్చినా చర్య తీసుకోలేదు.

It is due to lack of committed workers particularly in your Department.

చర్య తీసుకోకపోతే ప్రగతి వుండదు. అవి చేశాము, ఇవి చేశామని, పుస్తకాలలో వ్రాయటం తప్ప చర్య తీసుకోవటం ఏమీ జరగదు. అని అనుకోవటం జరుగుతుంది. పాత ప్రభుత్వాలు చేసినదాన్ని గురించి అనడం కాకుండా విద్యా విధానాన్ని బాగు చేయ డానికి ప్రయత్నం చేసే ప్రజా సేవ చేసిన వారవుతారు లేకపోతే ప్రజలు ఎప్పుడైనా తిరస్కరిస్తారు.

శ్రీ పి. రామభూపాల్ చౌదరి : అధ్యక్షా, ఒక క్లారిఫికేషను. మధ్యాహ్న భోజనమునకు బదులు గుడ్డలు యిస్తున్నారు. అయిదు, ఆరు తరగతులు చదివే పిల్లలకు ఒకే సైజు గుడ్డలు యిస్తున్నారు. వారు ఆరు, ఏడు సంవత్సరాల వయస్సులో వుంటారు. ఈ సైజు సరిపోదు. ఇవి బలహీనవర్గాలవారి పిల్లలకు యిస్తున్నారు. అంటే యీ కొలతలు పెట్టి బలహీనవర్గాలవారు బలహీనంగా వుండాలని భావిస్తున్నారా, యీ సైజు గుడ్డలు వారికి ఎట్లా సరిపోతాయి?

(INTERRUPTIONS)

I am not particular about the colour. I am talking about the size. I request the Education Minister to go into it and take action. In the entire Kurnool district uniforms of same size were supplied.

(పుస్తకము అధ్యక్షుల వారికి అందజేసిరి?)

శ్రీ నాయని నర్సింహారెడ్డి : అపచ్చ కలర్ గుడ్డలు యిచ్చారు, అవి పార్టీ ఫండు నుంచి యిచ్చారా?

శ్రీ అజ్మీరా గోవింద నాయక్ (ఖానాపూర్) : అధ్యక్షా, విద్య చాలా ముఖ్యమైనది. ప్రజలకు విజ్ఞానం కలిగించేది విద్య. అందుకని సరైన విద్యా విధానం ఏర్పాటు చేయడం చాలా అవసరం. కొత్త విద్యా విధానము రూపొందించడానికి ఒక వుద్యోగస్తులే సరిపోరు. మేధావులను, విద్యావంతులను, ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను పిల్లలను అందరిని కూర్చొబెట్టి వారి సలహాలు తీసుకొని ఒక కొత్త విద్యా విధానాన్ని చేపడితే బాగుంటుందని మంత్రిగారికి మనవి చేస్తున్నాను. పోతే ప్రాథమిక విద్య చాలా ముఖ్యమైనది. సమాజములో ఒక వ్యక్తి చక్కగా రూపొందించ బడాలంటే, మంచి ప్రవర్తన కలవాడై వుండాలంటే, నైపుణ్యం కలిగి వుండాలంటే, పై చదువులు చదవాలంటే, మంచి వుద్యోగము సంపాదించుకోవాలంటే ఆతనికి సరైన ప్రాథమిక విద్య అవసరం. అందుకని ప్రాథమిక విద్యకు ఎక్కువ ప్రాధాన్యత యివ్వాలని నావుద్దేశము. మంత్రి గారు ప్రవేశపెట్టిన డిమాండులో ఎన్నో విషయాలు చెప్పారు. ఎన్నో స్కీమ్స్ గురించి కాలేజీల గురించి చెప్పారు, ఎంతో కష్టపడి దానిని తయారు చేశారు. కాని లాభం ఏమిటి? ప్రాథమిక విద్య లేనపుడు యీ వందల స్కీమ్సు ఎందుకు ? రెండవ తరగతి, మూడవ తరగతి చదువుకునే పిల్లలకు అ,ఆ లు నేర్చుకోడానికి పల్లబల్లలు లేవు. స్కూల్ బిల్డింగ్సు లేవు, మా ఆదిలాబాదు జిల్లాలో 75 పర్సెంటు స్కూల్స్‌లో ఉపాధ్యాయులు లేరు. స్కూల్ బిల్డింగ్సు లేనపుడు, కనీసం ఉపాధ్యాయులు లేనపుడు యీ స్కీమ్సు ఎందుకు? కోట్ల రూపాయలు వృధా చేయడం తప్ప - అందుకని ప్రాథమిక విద్యకు ప్రాధాన్యత కల్పించాలని కోరుతున్నాను. ప్రాథమిక విద్య చాలా నిర్లక్ష్యం చేయబడుతున్నది. దానికి కారణం ఒకటే, మీరు కాలేజీలకు ప్రిఫరెన్సు యిస్తున్నారు. ప్రస్తుతము మనం నేర్పే విద్య విద్యార్థుల ప్రతిభను పెంచడానికి వారి విలువను పెంచడానికి తోడ్పడడంలేదు. విద్య నేర్పే ఉపాధ్యాయులకు కూడ యీ విద్యపైన నమ్మకం లేకుండాపోయింది. స్వాతంత్ర్యం వచ్చినరోజు వున్న విద్య రానివారికంటే యీ రోజు విద్య రానివారు ఎక్కువ వున్నారు. చాలాకాలం నుండి ఎంతో గౌరవం పొందిన ఉపాధ్యాయ వృత్తికి, ఉపాధ్యాయులకు యీనాడు గౌరవం లేకుండాపోయింది. దానికి కారణం ప్రభుత్వం ఉపాధ్యాయులకు సరైన సౌకర్యాలు కల్పించకపోవడమేనని చెబుతున్నాను. చాలా కాలేజీలను టేకోవరు చేసుకుంటామని, మూడు నాలుగు సంవత్సరాలుగా స్పెషల్ ఆఫీసర్సును నియమించి నడుపుతున్నారు. టేకోవరు చేసుకొని కారణంగా ప్రభుత్వం ద్వారా రావలసిన ఫండ్సు విద్యార్థులకు చెందడం లేదు. మేనేజ్‌మెంట్సు, విద్యార్థులు చాలా కష్టాలకు గురి అవుతు

న్నారు. వెంటనే అన్ని కాలేజీలను ప్రభుత్వం టేకోవరు చేసుకోవాలని మనవి చేస్తున్నాను. ఎస్. సి, ఎస్. టి. లకు చాలా సౌకర్యాలు కల్పించబడ్డాయని చెప్పడం జరుగుతుంది. కాని లాభం ఏమిటి? పది మంది అప్లికేషన్సు పెట్టుకుంటే ఇద్దరికి సీట్లు దొరకటం లేదు. అందువల్ల ఎస్. సి., ఎస్. టి., బి. సి లకు చెందిన విద్యార్థులు అప్లికేషన్సు పెట్టుకున్న వెంటనే వారందరికి అడ్మిషన్సు ఇవ్వాలి. ప్రతి జిల్లాలో ఎస్. టి లకు కాలేజీ రెసిడెన్షియల్ కాలేజీని తెరవాలని కోరుతున్నాను. సింగిల్ టీచర్సు వున్న చోట డబుల్ టీచర్సును, త్రిబుల్ టీచర్సును చేస్తామని మంత్రిగారు చెప్పారు. కాని అది జరగ లేదు. ఇందుగురు టీచర్లు అవసరమున్న చోట ఒకే టీచరు అన్ని క్లాసులను చెబుతున్నారు. ఈ విషయాలన్నింటిని గమనించి మంత్రిగారు తగు చర్య తీసుకోవాలని కోరుతూ నాకు అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

MARJORIE MRS. M. GODFREY (Nominated) : Mr. Deputy Speaker, Sir, I just wanted to say a few things. Education is the spine of the nation and an educated nation will always progress. I feel that the subjuct of Education is not thoroughly discussed in the Assembly. Not even five hours are devoted to this subject. It needs more time for discussion. But, I don't want to speak on that point. I only wanted to speak about the conditions of Government schools.

12-00noon

I have always been saying that the Government buildings are no place for our children to be housed in Most of the building are dilapidated. There are no basic amenities like toilets, drinking water, etc. Even the roofs are almost collapsing. There are no regular playgrounds. There is no spxace for the children to sit in. I would like to give an example here of the high school next to my house. Childern are cramped in. They cannot even write. They are all sitting on the floor. They cannot even write. How do you think that they would study. when their minds are not at ease? They are not sitting with peace.

Now I come to the teachers and their responsibilities. We are getting trained teachers. Government is paying huge sum to them. Are these teachers in the Government schools responsible? I feel that they are most irresponsible. They do not bother what the children are doing. Children are sitting at the back and playing. None of the teachers take any interest. A few more comitted inspectors should go round the schools and see that the childern get education which they deserve. Why is it that so many people are coming to the private schools? We have long

queues at private schools waiting for admission and we cannot admit them.

We have lower KG schools having 140 to 160 seats, whereas people for application for 2000 seats. I know of certain Principals who are refusing to give the applications but they are begging for the applications. I am sorry to say that thay are going to such schools because of the poor standards in the Government schools. But a little more care and a little more super vision is needed.

There is no discipline in the Government schools. Boys do as they like. There is no discipline at all. I would like to request the Education Minister to see that some discipline is also imposed.

Education should be an all-round subject not only learning fo, A B, C. But they should teach them the mannersims, how to talk, how to behave in public and also how to act when they go out because these children when they come out of the schools will be of more use to the society. I have talked to the ver well educated people. They do not know mannerism; they do not know how to reply and they do not have any other knowledge of mannerism with the society, with the people. They should be taught, so that boys and girls can do something to the society.

I would lastly request that Hindi should be started from Class VI because Hindi being the National Language-- I do agree that Telugu should start from early stages because ours is a Telugu State. Andhra Pradesh-but Hindi should also be given a place because our boys and girals will be put into these water-tight compartments. If our boys are to go to Delhi or Bombay and work, they cannot mix freely, they will not be able to converse and not able to do business.

I would only request the Minister to give few more Inspectors and I think, a little training is needed for the Inspectors as to how they should go about and inspect the schools. With this, I thank you very much.

శ్రీ ఆర్ చెంగారెడ్డి (నగరి) :- అధ్యక్షా, విద్యాశాఖా మంత్రిగారు ప్రవేశ పెట్టిన ఈ విద్యాపద్దు ముద్దుగా, మిధ్యగా ఉంది. అంతే శూన్యంగా ఉంది, దీనిలో ఖర్చ

పని లేదు, కాని ఆవేశం జాస్తి. పరీక్షలు పెట్టిన వారికి ప్రశ్నపత్రాలు ఇష్టంగా ఉన్నట్టు వారు ఇచ్చిన డిమాండు సద్దుబాటు-ఇది తప్పుగా ఉంది కాబట్టి కేసముంటా ఇష్టంగా ఉన్నట్టుగా ఉంది. అసలు ఈ ప్రభుత్వానికి బడ్జెట్ పైగానీ, ప్రజాస్వామ్యం పైగానీ, న్యాయస్థానాం పైగాని పూర్తిగా నమ్మకం పోయింది. ఉదాహరణకు విశ్వ విద్యాలయాలలో ప్రజాస్వామ్యం అన్నది హరించి పోయింది. ఏ ప్రజాస్వామ్యం పేరలో వారు పుట్టుకొచ్చారో ఆ ప్రజాస్వామ్యం విశ్వ విద్యాలయాలలో పూర్తిగా హరించి పోయింది. దానిని వెన్నుపోటు పొడిచారు. ఇక న్యాయస్థానాలు మీద చేసిన పొరపాట్లను ఎత్తిచూపితే న్యాయస్థానాల పట్లకూడా వీరికి నమ్మకం పోయి నట్టుగా కనబడుతోంది. ఎక్కడ చూసినా బదిలీలు తప్ప వేరే పని లేనట్టుంది. బదిలీల విషయంలో సెక్రెటరీ స్థాయినుంచి ఎలిమెంటరీ స్కూలు స్థాయిదాకా దిగజారినట్టు కనిపిస్తోంది. సెక్రెటేరియట్ ఎంతమంది సెక్రెటరీలను ట్రాన్స్‌ఫర్ చేశారో, స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టరేట్‌లోగానీ, హయ్యర్ ఎడ్యుకేషన్ డైరెక్టరేట్‌లోగానీ ఎందరు డైరెక్టర్లను ట్రాన్స్‌ఫర్ చేశారో ఒక్కసారి గుర్తుకు తెచ్చుకోండి. ఈ విధంగా చేయడంవల్ల విద్యా స్థాయి ఏ విధంగా దిగజారిపోతుందో మీకు తెలుసు. ఇక అడ్మినిస్ట్రేషన్ గురించి చెప్పవలసిన అవసరమేలేదు. విద్యా వ్యవస్థకు ప్రాథమిక విద్య పునాదివంటిది. దీనిని అలక్ష్యంచేసినా, నిర్లక్ష్యం చేసినా దేశ పునాదులనే దెబ్బతీసే ప్రమాదం ఉందని మీ అందరికీ తెలుసు. మన రాజ్యాంగ నిర్మాతలు కూడా ప్రాథమిక విద్య ఆవశ్యకతనూ, ప్రాముఖ్యతను గురించి 45వ ఆర్టికల్‌లో బాగా తెలియజేశారు. దానిగురించి కొంత చెప్పదలచుకొన్నాను. **In the Directive Principles of the State Policy of the Constitution it is stated that the State shall endeavour to provide for free and compulsory education for all children until they complete the age of 14 years: the State shall promote with special care the educational and economic in terests of the weaker sections of the people and in particular, of the Scheduled Castes and Scheduled Tribes and shall protect them from social injustice and all forms of exploitation.**

పేదరికాన్ని నిర్మూలించడానికి ఈ ప్రభుత్వం కంకణం కట్టుకొందని నినాదాలు చేస్తారు. కేంద్ర ప్రభుత్వంపై నిందలు వేస్తారు. నిందలు వేయడం, నినాదాలు చేయడం, మేము ఏదో సాధించామని చెప్పుకోవడం తప్ప సాధించింది శూన్యం అని మనవిచేస్తున్నాను. అట్లాగే ప్రాథమిక విద్య గురించి చెపుతూ 1971వ సంవత్సరంతో 6 సంవత్సరాలనుంచి 11 సంవత్సరాల వయస్సుగల విద్యార్థుల సంఖ్య 11 కోట్ల 70 లక్షలు ఉంటే 2, 000 సంవత్సరం నాటికి ఈ సంఖ్య 20 కోట్లకు చేరుకుంటుంది. అందువల్ల ప్రాథమిక పాఠశాలల గురించి శ్రద్ధ తీసుకోకపోతే ఇక పిల్లల భవిష్యత్తు ఏమవుతుందని అడుగు

రున్నారు. ఇక నిరక్షరాస్యత పెరగడానికి కారణాలు ఎన్నో ఉన్నాయి. ఉదాహా పేద ప్రజలు అందులో ఒకటని అందరికీ తెలిసిందే. కాని రాజ్యాంగ చట్టం ధ్యేయాన్ని నిర్వహించడంలోకూడా మన ప్రభుత్వం వైఫల్యం చెందింది. ఇక ప్రాథమిక స్థాయి విద్యా విషయంలో లోపభూయిష్టమైన కార్యక్రమాలను చేపట్టినందువల్ల విద్యా విషయంలో విపరీతంగా వైఫల్యం చెందడం జరిగిందని మనవిచేస్తున్నాను. పిల్లలకు చదువుకొనే అవకాశం కల్పించినప్పటికీ మధ్యలోనే చదువులకు స్వస్తి చెప్పడం జరుగుతోంది. క్రమక్రమంగా నిరక్షరాస్యత పెరగడానికి ఇదికూడా ఒక కారణమని మనవిచేస్తున్నాను. మొత్తం మీద ప్రాథమిక విద్యను నిర్లక్ష్యం చేయడం జరుగుతోంది: దీనికి

**wide disparities in educational opportunities available to various sections-of people**

మన ప్లానింగ్‌లో ఎకనామిక్ జస్టిస్ పొందాం కాని సోషల్ జస్టిస్‌ను పొందలేని పరిస్థితిలో ఉన్నాం. కేంద్ర ప్రభుత్వం నూతనవిద్యా విధానాన్ని ప్రవేశపెట్టిన విషయం మీకుతెలుసు. విద్యా విధానంలో కొన్ని నూతనమైన మార్పులుతేవాలని మానవ వనరుల శాఖను రూపకల్పన చేసింది. దీనిలో ప్రాథమిక విద్యను నిర్బంధం చేయాలనేది మొదటిది, ఇక రెండవది ఉద్యోగాలకు, డిగ్రీలకు లింక్ లేకుండా యువకుల స్వయం ఉపాధి కల్పించుకొని, ఉత్పత్తి శక్తి, సామర్థ్యాన్ని పెంపుదల చేయాలనే కొత్త ప్రాతిపదికను కూడా వారు ప్రవేశ పెడుతున్నారన్నది మీకు తెలుసు. ఈ కొత్త విద్యా విధానంలో టెలివిజన్ కూడా ప్రవేశ పెడుతున్నారని తెలుస్తున్నది. దేశం మొత్తంమీద రాజీవ్ గాంధీ ప్రధాన మంత్రి అయిన తరువాత కొన్ని నిర్మాణాత్మకమైన, విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఆ స్పిరిట్ ఈరాష్ట్రప్రభుత్వం తెలుసుకోడానికి ప్రయత్నం చేయాలి అని మనవి చేస్తున్నాను. నాన్-ఫార్మల్ విద్య ప్రవేశపెట్టిసుమారు అయిదారు సంవత్సరాలు అయింది. దానికి కేంద్ర ప్రభుత్వం 50శాతం రాష్ట్రప్రభుత్వం 50శాతం ఇస్తుంది. దీనిని రాష్ట్రప్రభుత్వం ఎంతవరకు సఫలీకృతం చేశారని అడుగుతున్నాను. వారుఇచ్చిన గ్రాంట్లుఎంతవరకువినియోగించుకున్నారని అడుగుతున్నాను. కేంద్ర ప్రభుత్వం 250 కోట్ల రూపాయలు, రాష్ట్రప్రభుత్వం 190 కోట్లరూపాయలు పెట్టింది. ఇలా ఖర్చు పెట్టలేకపోతే వచ్చేసారి గ్రాంటు ఎలా వస్తుంది అని అడుగుతున్నాను. ఫార్మల్ ఎడ్యుకేషన్ విషయంలో స్కూల్స్ పెట్టి - రు. 398 జీతంతో ఉపాధ్యాయ పోస్టులు క్రియేట్ చేశారు. రు 398 జీతం పెట్టడం చాలా అన్యాయం. వారి ఆర్థిక పరిస్థితి అంత తక్కువ జీతంతో ఎలా ఉంటుందో గమనించాలి. వారిలో కొందరు బి. ఇడి., చేసినవారు, సెకండరీ గ్రేడ్ ట్రయినింగ్ చేసినవారు ఉన్నారు వీరందరినీ ఎకామిడేట్ చేయాలంటే ఎంత డబ్బు కావాలనేది తెలపాలి. సెకండరి ఎడ్యుకేషన్ చాలా అధ్వా

ష్టంగా ఉంది. చాలా ఉన్నత పాఠశాలలు స్థాపించారు-ఓవర్ నైట్ హైస్కూల్ అప్‌గ్రేడ్ గాని చేయడం ప్రారంభిస్తున్నారు. నా నియోజక వర్గంలో కె. ఎమ్. పురంలో అప్పర్ ప్రయిమరీ స్కూలు ఉండే హైస్కూలు చేశారు. ప్రక్కనే ఒక మైలు దూరంలో ఉన్న అప్పర్ ప్రయిమరీ స్కూలును దాటించా-పాఠశాల భవనం కూడా లేకుండా ఉన్న దానిని హైస్కూలు ఎందుకు చేశారు అని అడుగుతున్నాను. విద్యా మంత్రికి ఏమి ఇచ్చారో తెలియడంలేదు. దీనికి సమాధానం చెప్పాలి. ఇంతవరకు వాటికి పోస్టులుకూడా చేయడంలేదు. మీరు ప్రభుత్వంలోకి వచ్చినప్పటి నుంచి చాలా పాఠశాలలు ఓపెన్ చేశారు. వాటిని గ్రాంట్ ఇన్ ఎయిడ్‌కు ఎందుకు ఎడ్మిట్ చేయడం లేదు? మూడుకోట్ల 50 లక్షల రూపాయలు మంజూరు చేశారు - జి. ఓ. కూడా ఇచ్చారు - దానిని ఎందుకు అమలు చేయడంలేదు చెప్పాలి. గ్రాంట్ ఇన్ ఎయిడ్ క్రింద ఎందుకు ఎడ్మిట్ చేసుకో లేదు చెప్పాలి. జిల్లా పరిషత్తు స్కూల్సు 160 ప్రయివేటు స్కూల్సు 70 ఎలిమెంటరీ స్కూల్సు 83-మొత్తం 313 స్కూల్సు రాష్ట్రంలో ఉన్నాయి. వాటిని అన్నింటిని తీసుకోవలసిన అవసరం ఉంది. స్కూలు భవనాల నిర్మాణం విషయంలో బ్రిటిష్ ఎయిడ్ కూడా ఇచ్చారు. 4005 స్కూల్సుకు కాంగ్రెసు ప్రభుత్వ హయాములో పునాదులు వేయడం జరిగింది. మీ ప్రభుత్వం వచ్చాక ఈ బ్రిటిష్ సహాయంతో 1990 స్కూలు భవనాలు నిర్మాణం చేయాలని అనుకొన్నారు. 20 కోట్ల రూపాయలు ఖర్చవుతుందని చెప్పారు 20 భవనాలు మొదలు పెట్టారు-ఇప్పటికి 8 భవనాలు పూర్తయ్యాయి. ఫారిన్ ఎయిడ్ వచ్చిన దానిని కూడా ఉపయోగించుకోలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉంది. నిజంగా ఇది ఎంతో శోచనీయంగా ఉంది. వృత్తి విద్యా విధానాన్ని గతంలో కాంగ్రెసు ప్రభుత్వం ఉన్నప్పుడే ప్రారంభించడం జరిగింది. కాని అది ఇంటర్మీడియట్‌లో అప్పుడు ప్రారంభించారు ఈ ప్రభుత్వం వచ్చాక హైస్కూల్సులో కూడా కొన్నిచోట్ల ప్రవేశపెట్టడం జరిగింది.

**Vocational Education covers only the recognised section-organised sector and miserably negects the unorganised sector which abserbs 96% of the work force.**

కాబట్టి ఇది కూడా దృష్టిలో ఉంచుకోవాలని మనవిచేస్తున్నాను. దీని మీద ఎందరో సిఫార్సు చేశారు. కొఠారి కమీషన్‌వారు కూడా చెప్పారు—

**School is the preparatory stage for higher education. School is not preparatory for occupation. School education should be potential only to orient the students for higher education and not for diversification**

అన్నారు. ఈ విధంగా కొఠారి కమీషన్ సిఫార్సులు ఉంటే మీరు ప్రయోగా

త్వరంగా చేస్తారని ఆశిస్తున్నాను. ప్లానింగ్ కమీషన్‌వారు సెకండరీ ఎడ్యుకేషన్ మీద ఇలా చెప్పారు.

**Vocationalisation and higher secondary educaton is a national imperative for an effective supply of manpower to keep pace with the planned development**

ఈ విధంగా పెద్దవారు, విద్యావేత్తలు మంచి సలహాలు ఇచ్చినప్పుడు ప్రభుత్వం ఆవిధంగా చర్యలు తీసుకోకుండా — విద్యా మంత్రి ఏవో నేను లెక్చరర్‌గా పని చేశాను. విద్య అంతా నాచేతిలో ఉంది. మిగతావారు ఏమీ తెలియనివారు, నేను ఒక నూతన ఉత్తేజాన్ని కలిగిస్తున్నాను అంటున్నారు. కానీ అది ఏమీ లేదు. చిరంజీవి సుఖీభవ పథకానికి అప్పుడే తిలోదకాలు ఇవ్వడం జరిగింది. ఈ విధంగా కొత్త పేర్లు పెట్టి ఈ రాష్ట్రాన్ని మోసం చేయాలని చూస్తున్నట్లు కనిపిస్తున్నది. ఇది రాష్ట్రానికి ఉపయోగపడేదా అని ఆలోచించి చేయడం లేదని మనవి చేస్తున్నాను. ఉపాధ్యాయ శిక్షణా సంస్థల విషయంలో మొన్ననే కోర్టునుంచి జడ్జిమెంట్లు వచ్చాయి. ఇదివరకటి ఉత్తర్వులు రద్దు చేసి దాని మీద స్ట్రిక్చర్స్ పాస్ చేయడం కూడా జరిగింది. ఎన్ని జరిగినా—మాగురించి కామ-ఏ కర్ణాటక ప్రభుత్వ గురించో, తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం గురించో చెపుతున్నారని భావించి ఊరకుంటే అది ఎంతో సిగ్గు అయిన విషయమని మనవిచేస్తున్నాను. ప్రభుత్వం పరీక్షల నిర్వహణ చూస్తే ఎంతో అయోమయంగా ఉంది. ఇంటర్‌మీడియట్ ఇంగ్లీషు గ్రూప్-2లో మార్చి 1985లో కొన్ని పరీక్షా పత్రాలు లేవని పరీక్షలు వాయిదా వేయడం జరిగింది.

కాని దీనికి కారణాలు యెన్నో చెప్పారు. ఎందుచేతనంటే ముద్రించిన దాని కన్నా తక్కువగా ఉంది కాబట్టి దానివల్ల వాయిదా వేసినామని తప్పించుకున్నారు. అదే విధంగా ఎస్. ఎస్. సి. ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలు నిర్ణీత టైములో ప్రకటించలేదు. ఆంధ్రా యూనివర్శిటీలో నిర్వహించిన యీ మెట్రిక్ పరీక్ష ప్రశ్నా పత్రాలు యెందుకో తమిళనాడులో వెలువడినాయి. ఎందుచేతనంటే విద్యాశాఖా మంత్రిగారు అప్పుడప్పుడు చిత్తూరు నుంచి మద్రాసుకు వెళ్ళి, మద్రాసు నుంచి మరల హైదరాబాదుకు చేరుకుంటారు. అందువల్ల ఆ ప్రశ్నా పత్రాలు వెలువడినాయి యేమో తెలియదు. కాని యింతకుముందు ఆంధ్రా యూనివర్శిటీ కమీషన్ మెట్రిక్ పరీక్ష పత్రాలు అక్కడనే ట్యుటోరియల్స్ కాలేజీలో వెలువడిన విషయం అందరికీ తెలిసిన విషయమే. ఇప్పుడు ఎస్. ఎస్. సి.లో మాత్రం యే విధంగా జరుగుతున్నదో తెలుసు. ఈ ఎస్ ఎస్. సి. పరీక్షల ఫలితాలు పబ్లిష్ చేసినప్పుడు వారికి ఒకరినొకరికి పొంతన లేకుండా అక్కడ సిబ్బంది లేదని, లేకపోతే వేరే సూపరవిజన్ పోస్టులేదని మొన్నవారు పరీక్షా ఫలితాలు సెక్రటరీకి పంపిం

చడం జరిగింది. రిజల్ట్స్ పత్రికలకు పంపకముందే వీరే స్టేటుపేపర్ నుండి ఒక డిపార్టుమెంటు ద్వారా యీ ఫలితాలు ప్రకటించడం జరిగింది. ఈ విధంగా అవకతవకలు యెన్నో జరుగుతున్నాయి. ఇక స్త్రీలకు ఉద్యోగాలు యిస్తామని విద్యాశాఖా మంత్రిగారు అప్పుడప్పుడు చెప్పడం జరిగింది. 1985-1986లో 2,000 పోస్టులలో స్త్రీలకు ఉద్యోగాలు కావాలు యిస్తామని చెప్పారు. అవి యీ ప్రభుత్వం హయాంలో యివ్వడం కాదని వారికీ కూడా తెలుసు. అవి యివ్వలేని పరిస్థితిలో కూడా 750 పోస్టులు శాంక్షన్ చేసినామన్నారు. అది కూడా తెలియచేయాలి. ఇక వయోజన విద్య ఉందంటే అది చాలా అమోఘయంగా ఉంది. దీనికి యెన్నో స్కీమ్స్ శాంక్షన్‌చేసినారు. మొత్తం మీద యీ అక్షరాస్యత యెంతవరకు యింప్రూవ్ చేసినారో వారు ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఈ ఎడల్ట్ ఎడ్యుకేషన్‌లో కాని యీ ఫార్మల్ ఎడ్యుకేషన్‌లో కాని ఎన్‌రోల్‌మెంట్ బోగస్ ఫిగర్స్ యిచ్చి ఆ స్కీము సక్రమంగా జరపకుండా కేంద్రం నుంచి వస్తున్న గ్రాంట్స్ యేదో విధంగా ఉపయోగించాలనే దురుద్దేశ్యంతో యీ వయోజనవిద్య యీ ఫార్మల్ విద్య జరిపిస్తున్నారు. ఇక్కడ అసిస్టెంట్ డైరెక్టర్ నర్సింహంగారు అని ఒకరు ఉన్నారు. వారు చేసే కుంభకోణం అందరూ పత్రికలలో చూసి ఉంటారు. వారిని రివర్ట్ చేసినామని అన్నారు. వారిమీద యే చర్య తీసుకున్నారో తెలియజేయాలి. ఇక విశ్వవిద్యాలయానికి సంబంధించి, యీ విశ్వవిద్యాలయాల్లో ప్రజాస్వామ్యం హరించుకొని పోయిన తర్వాత, మన విద్యాశాఖామంత్రి ముద్దు కృష్ణమనాయుడుగారి ఆధ్వర్యం క్రింద యెందుచేత అది వారి జిల్లాకు సంబంధించింది కాబట్టి యీ వెంకటేశ్వరా యూనివర్శిటీలో, లేకపోతే తెలుగుదేశంపార్టీ నాయకులు యింకొకరు వీరి పేరు చెప్పుతం మంచిది కాదు. వారందరూ ఆ విశ్వవిద్యాలయాన్ని పూర్తిగా సమాధిచేయాలనే ఉద్దేశ్యంతో వారు కంకణం కట్టుకొని అక్కడ ప్రజాస్వామ్యానికి యే మాత్రం అవకాశం లేకుండా చేసి యెవరయితే వారిమాట వింటారో వారిని తీసుకోవాలనే ఉద్దేశ్యంతో యీ ఎకడమిక్‌కు సంబంధించిన వారిని అక్కడ సిండికేట్‌లో, సెనేట్‌లో కూడా నామినేట్ చెయడం జరిగింది. డి. ఎస్. నారాయణగారు వైస్ ఛాన్స్‌లర్‌గా ఉండాలనే వారిని వేసినారు. వారి మీద యెన్నో కేసులు పెండింగులో ఉన్నాయి. వారు టెలిఫోన్ బిల్స్ ఎరియర్స్ కట్టలేని పరిస్థితిలో యీ రాష్ట్ర ప్రభుత్వాన్ని మోసం చేసినారు. అదేవిధంగా హబీబ్ గారు తిరుపతి నుంచి హైదరాబాదుకు వచ్చి తిరిగి తిరుపతికిపోయి డబుల్ టి.ఏ. క్లెయిమ్ చేసిన మహానుభావులు అయన కూడా ఒక సిండికేటు మెంబరు. అదేవిధంగా సుబ్బారెడ్డి గారు నెల్లూరుకి సంబంధించిన వారు. వీరికి చెవిలేదు, కళ్ళులేవు, కాళ్ళులేవు. వారే విధంగా విద్యార్థులకు యూనివర్శిటీలో చదువు చెబుతారో అర్థం కావడం లేదు. కనుక మంచి విద్యావేత్తలను వేయండి. మాకు అభ్యంతరం లేదు. వారు యే కులానికిచెందిన వారైనా చదువుతున్న వారినే వేయండి. వెంకటేశ్వరా యూనివర్శిటీ గురించి మీకిందరికి

తెలుసు. ఈ యూనివర్సిటీ అతి స్వల్పకాలంలోనే మంచి అభివృద్ధిలోకి వచ్చింది. గోవిందరాజులు నాయుడుగారు మేము చదువు కొనేప్పుడు అక్కడ వైస్ ఛాన్సలర్‌గా ఉండి ఆ యూనివర్సిటీని యెంతో అభివృద్ధి చేసినారు. వారి తర్వాత వచ్చిన వారు చాలామంది దీనిని అభివృద్ధి చేసినారు కాని దురదృష్టవశాత్తు యిప్పుడు వచ్చిన మహాను భావుడు ముద్దు కృష్ణమనాయుడు గారు కాని యీ ప్రభుత్వం కాని యీ యూనివర్సిటీలన్నీ మంచికలిపి ప్రజాస్వామ్యాన్ని గొడ్డలిపెట్టుతో ఒకసారి హరింప చేసినారు కాబట్టి యీ విధంగా ప్రజాస్వామ్యం లేకుండా చేస్తే యీ దేశం యేవిధంగా అభివృద్ధిలోకి వస్తున్నదో ఆలోచించాలి. ఇక ఎ. పి. టెక్స్టు బుక్స్ విషయం చెప్పాలి. వీటి విషయంలో చాలా అవినీతి, అక్రమాలు ఉన్నాయి. ఎందుచేత నంటే కొన్ని కోట్లరూపాయలు ఖర్చుపెట్టి జర్మనీ నుంచి మెషీన్స్ 1981లో తీసుకొని వస్తే వాటిని ప్రక్కకు పెట్టి ప్రయివేటువారికి యీ టెక్స్టు బుక్స్ ప్రింటింగ్‌కు యిచ్చినారంటే దీని అంతరార్థం యేమిటో వారు చెప్పాలి. దీనికి ఒక కమిటీని యేర్పాటు చేసినారు. ఇవి యెవరికి యిస్తున్నారో తెలియదు. ఈ టెక్స్టు బుక్స్, యీ నోటు బుక్స్ సకాలంలో అందడంలేదు. మీరు పత్రికలలో చూసే ఉంటారు. నవంబరు, డిశంబరు నెలల్లో పరీక్షలు జరుగుతూఉంటే అప్పుడు యీ టెక్స్టు బుక్స్ అందుతాయి. అట్లా కాకుండా అవి యే జూన్‌లోనో అందేటట్లు చూడాలి. ఇక అధికారాల దుర్వినియోగం గురించి చెప్పవలసి ఉంది. ఇక్కడ హైదరాబాదులో యీ మంత్రిగారి దగ్గర నుంచి కొన్ని బదిలీల ఆర్డర్లు పోతాయి.

**Office Letter No. 5600/85, dated 31-7-1985 as per phone message received from the P. S. to Minister for Education .**

జిల్లాపరిషత్తుకు పోయింది. ఇటువంటివి ఒకటి కాదు. ఎన్నో పోయినాయి. మీరు ఒక కమీషన్‌ను యేర్పాటు చేయండి. లేకపోతే విద్యారంగంలో జిల్లాకు సంబంధించి యీ పత్రికలతో కాని మరెక్కడయినా కాని యీ విధంగా ప్రభుత్వం యిటువంటి వాటిలో జోక్యం చేసుకుంటున్నది. చాలా చదువు చెప్పేవారిని యీవిధంగా ట్రాన్స్‌ఫర్ చేయటం జరుగుతోంది. మరియు విద్యారంగంలో అన్‌నెససరీ యింటర్‌ఫీరెన్స్ జరుగుతోంది. పంచాయతీరాజ్ యిన్‌స్టిట్యూషన్స్‌లో విద్యాశాఖా మంత్రిగారి జోక్యం ఉంది. పంచాయితీ సమితులలో సమితి అధ్యక్షులకు బదిలీ అధికారాలిచ్చారు. సమితి అధ్యక్షులు బదిలీ చేసినారు. దాని మీద కలెక్టరుకు ఆ బదిలీ సక్రమంగా లేదని రిపోర్టు యిచ్చినారు. ఆర్. డి. ఓ. ఎంక్వైర్ చేసిన తర్వాత ఆ ట్రాన్స్‌ఫర్స్ బాగాలేవని బి. డి. ఓ. ను కూడా ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది. ఈవిధంగా ట్రాన్స్‌ఫర్స్ విషయంలో చిన్నవాటి నుంచి పెద్ద వాటి వరకు ప్రభుత్వం జోక్యం చేసుకుంటూ ఉంటే యీ విద్యావ్యాప్తి యేవిధంగా జరుగుతుందో ఆలోచించాలి. ఆంధ్ర ప్రభలో అక్కడ వచ్చిన లక్ష అక్రమాలు, పయో

...క విద్యలో అవినీతి, అసమర్థత అని వచ్చింది. వీటి గురించి ఒక కమీషన్‌ను ఏర్పాటు చేసి తగిన న్యాయం చేకూర్చాలి. రెండవది ఏమిటంటే "ఇన్ఫ్లుయన్స మంత్రిగారితో బయట వ్యాపారం వుంది" అని దీనిమీద నేను ప్రశ్న కూడా యివ్వడం జరిగింది. ఇది ప్రతి విద్యాలయంలో, ప్రతి ఉన్నత పాఠశాలలో, విద్యాశాఖా మంత్రిగారు స్లిప్ ఇస్తే అక్కడ ఉద్యోగాలు యివ్వడం జరుగుతోంది. నేను యిప్పుడు రెండవటర్మ్ చేస్తున్నా, యింతకుముందు సమితి అధ్యక్షునిగా కూడా పని చేసినాను. కాని యిటువంటి స్లిప్పులు యిచ్చే మంత్రిని నేనెక్కడా చూడలేదు. వారిని ప్రత్యేకంగా ఒక స్పెక్టేటర్ ఆఫ్ తెలుగుదేశం పార్టీ అని పెడితే బాగుంటుంది. ఎందుచేతనంటే రాష్ట్రానికి సంబంధించిన అతను యీ విధంగా దిగజారిపోయి స్లిప్‌లతో ఉద్యోగం యిప్పించడం అంటే - ఉదాహరణకు - చెబుతాను పడమాలపేటలో ఆ విధంగా జరిగింది. పుత్తూరు కాలేజీలో ఆ విధంగా జరిగింది. ఈ విధంగా ప్రభుత్వాన్ని జేబు సంస్థలుగా ఉపయోగించుకుంటున్నారంటే సిగ్గుపడవలసి ఉంది. ఇంకా యిట్లా యెన్నో ఉన్నాయి. ఈ మిడ్ డే మీల్స్ గురించి చెప్పాలంటే యీ ఆడిటర్ జనరల్‌గారు 1988లో యిచ్చిన రెవెన్యూ ఎకౌంట్స్‌లో, యీ మిడ్ డే మీల్స్ మన రాష్ట్రంలో యే విధంగా వైఫల్యం చెందినదో వారికి కూడా తెలుసు. యింకా మంచి మార్గాన్ని నడిపిస్తే బాగుంటుంది. ఆదేవిధంగా త్రిభాషా సూత్రం అన్నారు. తెలుగు, ఇంగ్లీషు, హిందీ అని మీకు తెలుసు. ఈ హిందీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఆశ్చర్యకరమైన ఉత్తర్వులు కూడా జారీచేసింది.

ఆరవ క్లాసు నుంచి చెబుతున్నటువంటి హిందీని 8వ క్లాసు నుంచి ప్రవేశ పెట్టారు. మొత్తం దేశములో నేషనల్ లాంగ్వేజ్ అయినటువంటి హిందీని ఈ విధంగా కించపరచడం మంచిది కాదు. రాష్ట్ర ప్రజలందరూ హిందీ కావాలని కోరుతున్నారు. తమిళనాడులో హిందీ వద్దని ఉద్యమం ప్రజలు లేవదీశారు. కాని ఇక్కడ హిందీని వద్దని ప్రజలు అనలేదు. ఆరవ క్లాసు నుంచి చదువుతున్న హిందీని తీసివేసి 8వ క్లాసునుంచి ప్రవేశపెట్టడం అనేది ప్రజాస్వామ్యమవుతుందా? మరల తిరిగి ఆరవ తరగతినుంచే హిందీని ప్రవేశ పెట్టాలని కోరుతున్నాను. చిత్తూరు జిల్లాలో మా నియోజకవర్గంలో తమిళ మైనారిటీలు ఉన్నారు. అక్కడ వారు తమిళంలో చెప్పవలసి ఉంటే తెలుగులో ఉన్నటువంటి టెక్స్టు బుక్సు నుంచి తమిళంలో ట్రాన్స్‌లేట్ చేసుకొని హైస్కూలునుంచి కాలేజీవరకు ఈవిధంగా ఉపాధ్యాయులు పాఠాలు చెప్పే దుస్థితి ఏర్పడింది. అట్లా కాకుండా తమిళంలో టెక్స్టు బుక్సు ప్రింటు చేయాలని కోరుతున్నాను. నాకు ఈ అవకాశం యిచ్చినందులకు అధ్యక్షుల వారికి ధన్యవాదాలర్పిస్తూ శలవు తీసుకుంటున్నాను.

**శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :-** అధ్యక్షా, ఈ విద్యా [illegible] 12 మంది గౌరవ సభ్యులు మాట్లాడారు. తెలుగు దేశం ప్రభుత్వం వచ్చిన తరువాత,

గుర్తు గురించి ఏమి చేస్తున్నది అనేది మీ అందరికీ తెలుసు. రాష్ట్రంలో 4,488 ఎలిమెంటరీ స్కూల్సు లేని హేమ్లెట్స్ ఉన్నాయి. దాదాపు యిప్పటివరకు 3670 స్కూల్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో యస్ సీస్ గురించి 857 పాఠశాలలు, యస్ టీస్ గురించి 913 పాఠశాలలు ఏర్పాటు చేయడం జరిగింది. మిగిలిన 768 పాఠశాలలు జూనులో ఏర్పాటు చేస్తాము. శ్రీ ఓంకార్‌గారు వరంగల్‌లో స్టార్టు చేస్తున్నారా అని అడిగారు. వరంగల్లులో స్టార్టు చేయుమని ఇమిడియేట్‌గా ఇన్‌స్ట్రక్షన్సు యిచ్చాము. కొన్ని నవంబరులో స్టార్టు చేశారు కొన్ని స్కూలు డిశంబరులో స్టార్టు చేశారు. ఏవైతే శాంక్షను చేయబడ్డాయో అవి అన్నీ కూడా శాంక్షను చేయబడుతున్నాయని గౌరవ సభ్యులకు తెలియపరుస్తున్నాను వీటి మీద బేన్ 10 రోజుల క్రిందట లిఫ్ట్ చేయడం జరిగింది అదే విధంగా రాష్ట్రములో 45,372 ఎలిమెంటరీ స్కూల్సు ఉన్నాయి. రాష్ట్రంలో 16,000 మందిని స్పెషల్ టీచర్సుగా నియమించడం జరిగింది. 1985-86 సంవత్సరములో 6360 టీచర్సును నియమిస్తున్నాము. అప్పర్ ప్రయిమరీ స్కూల్సు 5500 ఉన్నాయి. తెలుగు దేశం ప్రభుత్వము వచ్చిన తరువాత 750 అప్పర్ ప్రయిమరీ స్కూల్సు ప్రారంభించాము. హైస్కూల్సు 4,919 ఉంటే తెలుగుదేశం ప్రభుత్వం వచ్చినతరువాత 600 హైస్కూల్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఎలిమెంటరీ స్కూల్సులో 98,300 మంది టీచర్సు ఉంటే 16,688 మంది టీచర్సును నియమించడం జరిగింది. అప్పర్ ప్రయిమరీ స్కూల్సులో 41,199 మందిటీచర్సుఉంటే 4,549 మందిటీచర్సును ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత నియమించడం జరిగింది. హైస్కూల్సులో 68,616 మంది టీచర్సు ఉంటే 2,389 మంది టీచర్సును ఈ ప్రభుత్వము వచ్చిన తరువాత నియమించడం జరిగింది. స్కూలు బిల్డింగ్సు విషయంలో చూసినట్లయితే మేము అధికారానికి రాక పూర్వము 17,908 బిల్డింగ్సు ఉంటే 41,000 బిల్డింగ్సు వరకు ఈనాడు ఉన్నాయి. 18,000 బిల్డింగ్సు కన్‌స్ట్రక్షను చేయడం జరిగింది. యింకా సుమారు 30, 38 వేల వరకు బిల్డింగ్సు 10 వేలరూపాయలతో ఒక్కొక్క దానికి నిర్మాణఖర్చుతో ప్రతి ఊరిలో ఎలిమెంటరీ స్కూలు 7వ ప్రణాళికాంతమునకు పూర్తి చేయాలని ప్రభుత్వ సంకల్పము. యు. కె. ప్రభుత్వము 20 కోట్ల రూపాయలు యివ్వలేదు. ఒక కోటి యాభై లక్షల రూపాయలు యిచ్చారు. 1986-87 సంవత్సరానికి ఈ ప్రాజెక్టు పూర్తి చేయటానికి 60 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. వారు యిచ్చిన ఫండ్సు వదులుకునే ప్రసక్తి లేదు. తప్పకుండా వాటిని వినియోగించుకుంటాము. ఆర్ యల్ యి పి, యూనివర్సిలైజేషన్ ఆఫ్ ఎడ్యుకేషను, యఫ్ ఆర్ ఇ పి స్కీమ్సు క్రింద 18,000 స్కూలు బిల్డింగ్సు తీసుకున్నాము. కేంద్ర ప్రభుత్వము ఏదైతే క్రొత్త విద్యా విధానము తీసుకుని అమలు చేయాలని అనుకుంటున్నదో ఈ రాష్ట్ర ప్రభుత్వము అదే యిదివరకు మంచి అమలు చేస్తున్నదని అదే రిఫ్లెక్ట్ అవుతున్నదని గౌరవ సభ్యులకు

మారి చేస్తున్నాము. ఒక స్టెప్ ముందుకు పోయామని మనవి చేస్తున్నాము. దృశ్య శ్రవణ విధానాల ద్వారా బోధన ప్రారంభించాలని ఈ ప్రభుత్వ లక్ష్యము, ధ్యేయం. ముఖ్యమంత్రి శ్రీ యన్. టి. రామారావు గారు దీని మీద ప్రత్యేక శ్రద్ధ వహించారు. రాష్ట్రములో సింగిల్ టీచర్సు స్కూల్సు ఉన్నాయి. దృశ్య శ్రవణ విధానాల ద్వారా వీరికి విద్యను బాగా అభ్యసింప చేయవచ్చును. టి. వి. వీడియోల ద్వారా ఈ విద్యను బాగా పసి పిల్లల మనస్సుకు హత్తుకునేలా బోధించవచ్చును. గ్రామాలలో వీటిని చూపించే దానికి వీలుఅవుతుంది. పసి పిల్లలకు పులులు, సింహాలు, ఏనుగులు, సముద్రం యిటు వంటివి మొత్తం వీటి ద్వారా చూపించడానికి వీలుఉంటుంది. వారికి గ్రేస్పింగ్ కెపాసిటీ పెరగడానికి దీని ద్వారా వీలు అవుతుంది. ఈ విధంగా వారికి గ్రేస్పింగ్ కెపాసిటీ, వారికి బాగా విద్యా వ్యాప్తి జరగడానికి వీలుగా శ్రీ బాపు గారితోను, వెంకటరమణ గారి తోను పిక్చర్సు తీస్తున్నారు. ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి వరకు విద్యా బోధన చేయాలని, 1000 ప్రాథమిక పాఠశాలలందు దృశ్య శ్రవణ విధానాల ద్వారా బోధన ప్రారంభించాలని ఇందుకు 8 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. 6000 అప్పర్ ప్రయిమర్ స్కూల్సులో దీనిని ప్రవేశపెట్టాలని ప్రభుత్వం లక్ష్యము. ఎడల్ట్ ఎడ్యుకేషన్ నాన్ ఫార్మల్ ఎడ్యుకేషన్‌లకు, మల్టిపర్పస్‌గా వాడుకోవచ్చు. ఇది హర్షించదగిన విషయం కేంద్రప్రభుత్వ విద్యాశాఖామాత్యులు దీనిని మెచ్చుకున్నారు. అన్ని రాష్ట్రాలవారు ముందుకు వస్తే బాగుంటుందని వారు అన్నారు. వృత్తి విద్యను హైస్కూలు స్థాయిలో ప్రవేశ పెట్టిన ఘనత ఈ రాష్ట్ర ప్రభుత్వానికి దక్కింది. దీనిని మొదట 1984-85 సంవత్సరములో 7 జిల్లాలలో 105 ఉన్నత పాఠశాలలలో ప్రవేశ పెట్టారు. 1985-86 సంవత్సరములో 16 జిల్లాలలో 240 ఉన్నత పాఠశాలలలో దీనిని విస్తరింప చేయడం జరిగింది. మొదట ఒక కోటి రూపాయలతో ప్రారంభించి యిప్పటివరకు నాలుగు కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. ఈ సంవత్సరము జిల్లాకు అయిదు పాఠశాలల చొప్పున 115 పాఠశాలలలో ప్రవేశ పెట్టాలని ఆ విధముగా మొత్తం గతంలో 345 పాఠశాలలు ఈ సంవత్సరము 115 పాఠశాలలలో ఈ వృత్తి విద్యను ప్రవేశ పెట్టడముతో మొత్తం 460 స్కూల్సులో వృత్తి విద్యా కోర్సును ప్రవేశ పెట్టాలని ప్రభుత్వము భావిస్తున్నది.

మొన్న ప్రెస్‌వారు - విలేఖరులకు - చెబితే, విద్యార్థులు కూడా ఎంతో బ్రహ్మాండంగా మెచ్చుకున్నారు. ఇది ఎంతో వుపయోగకరంగా వుంటుందని అన్నారు. వృత్తి విద్య యొక్క ప్రధాన లక్ష్యము జాబ్ యివ్వాలని ప్రధాన ఉద్దేశము మాత్రం కాదు. వృత్తి విద్యాకోర్సును 11 సబ్జక్టు లేనని ఏమీ నిర్ధారణ ఏమీ లేదు. భుభ్యులు ఏవయినా సలహాలిస్తే మేము తప్పకుండా స్వీకరిస్తాము. డెయిరితో గాని, పౌల్ట్రీ గాని, సెరీ

వల్చురు గాని, హార్టికల్చరు గాని, రేడియో, టి. వి. మెకానిజం గాని, మెడికల్ కేర్ గాని యిటువంటి వాటిలో 8-9-10 క్లాసులలో ట్రెయినింగు అయిన తరువాత 10వ క్లాసు పాసయినా కాకపోయినా, బ్యాంకును ఎప్రోచ్ అయితే, 20 వేల రూపాయల లోను, ఇస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వము 5 వేల రూపాయలు సబ్సిడి ఇస్తున్నది. దీనిలో కుట్టు మిషన్స్ గాని, మెడికల్ షాపు గాని, పౌల్ట్రీ గాని, మరేదయినా ట్రెయినింగ్ అయిన వృత్తిని పెట్టుకొని నెలకు వెయ్యి రూపాయలు సంపాదించుకునే ఆత్మ శక్తిని, ఆత్మ ధైర్యాన్ని మనము కల్పిస్తున్నాము. ఇది ప్రత్యేకంగా కొంత మంది సెక్షన్ పీపుల్‌కు మాత్రమే సంబంధించింది కాదు. పిల్లలను ఏ స్కూలులో ప్రవేశపెట్టుతున్నామో ఆ క్లాసులో వున్న పిల్లలు కంపల్‌సరిగా వృత్తి విద్యలో చేరమని చెబుతున్నాము. ఇది ఎక్స్ట్రా సబ్జెక్టుగా పెట్టాము. 8వ క్లాసులో కొంతమంది, 9వ క్లాసులో కొంతమంది, 10వ క్లాసులో కొంతమంది వున్నారు. వారికి టెక్స్ట్ బుక్స్ ప్రింట్ చేశాము. 9 సబ్జెక్టులు టెక్స్ట్ బుక్స్ ప్రిపేర్ అయినాయి. ఎక్విప్‌మెంట్ సప్లయి చేస్తున్నాము. ఇది కొంత ఖర్చుతో కూడుకొన్న పని కాబట్టి ఒకేసారి 6వేల హైస్కూళ్ళలో ప్రవేశపెట్టడం కష్టమవు తుంది. కాబట్టి క్రమేణ అంచెలవారిగా అన్ని హైస్కూళ్ళలో ప్రవేశపెట్టాలని ఈ ప్రభు త్వము యొక్క లక్ష్యము, ధ్యేయము. ఎస్. ఎస్. సి. గాని ఇంటర్మీడియట్ గాని పాస యిన తరువాత, బి. ఏ., బి. ఎస్. సి. పాసయిన తరువాత క్లార్కు లేదా కండక్టరు లేదా అటెండరు ఉద్యోగము వస్తే హాయిగా బ్రతుకుతున్నారు. కాని ఇంకా ఎంతో మంది నిరు ద్యోగులుగా వున్నారు. ఆటువంటి వారి విషయంలో వృత్తి విద్యను ప్రవేశపెడితే ఉద్యో గం కోసము పోవలసిన అవసరం లేదు. వారే రాష్ట్రాభ్యుదయానికి దేశాభ్యుదయానికి సహకరించడానికి వీలుపడేవిధంగా వృత్తి విద్యా కోర్సును ప్రవేశ పెడుతున్నాము. మొ న్ననే విద్యా శాఖా మంత్రుల సమావేశంలో ఇది మంచి స్కీమని అన్నారు. కొందరు మంత్రులు వ్యతిరేకించారు. ఎందుకంటే విద్యార్థులను చిన్నతనం నుండే వారి మనస్సును డైవర్ట్ చేస్తున్నాము వృత్తిపై అని అన్నారు. హయ్యర్ ఎడ్యుకేషన్‌లో డాక్టరు కావాల న్నా, ఇంజనీరు కావాలన్నా ఆ అవకాశము కల్పించకుండా పోతున్నారని అన్నారు. జన రల్ ఎడ్యుకేషన్ అంటే సోషల్, సైన్స్, ఇంగ్లీషు, తెలుగు అన్ని చెబుతాము. ఇది అద నంగా పెట్టామని ఎక్స్‌ప్లెయిన్ చేయగా విద్యామంత్రులందరూ యునానిమస్‌గా ఒప్పుకు న్నారు. విద్యా మంత్రుల సమావేశంలో సెకండరి స్థాయిలోనే వృత్తి విద్యను ప్రవేశ పెట్టాలని వారు నిర్ణయించడం జరిగింది. కొంత మంది సభ్యులు 'తెలుగు చిరంజీవి సుశి క్షిత పథకము' అని, ఇది అంతా ఏమీ లేదు, బోగస్ అని అన్నారు.

ప్రతి డాక్టరు స్కూలుకు వెళ్ళి రెండు పర్యాయాలు విద్యార్థిని చెకప్ చేయాలని పెట్టాము. దానికి కార్డు సిస్టం పెట్టాము. ఈ కార్డు ఆ విద్యార్థి స్కూలులో వున్నంత

కాలం వుంటుంది. ఒకటవ తరగతి నుండి మొదలవుతుంది. మొదట నుండి జబ్బులు ండేది ఐడెంటిఫయి చేసి అందులో వ్రాయడం జరుగుతుంది. జబ్బులుంటే మందులు ఇచ్చి ంది అందులో వ్రాస్తారు. అదొక మెడికల్ రికార్డుగా వుంటుంది. మంచి స్కీము తప్పకుండా సఫలమవుతుంది. యునెస్కో వారు కూడా అభివృద్ధి చెందే దేశాలలో ఇటువంటి స్కీము ఎక్కడా లేదని సంతోషపడ్డారు. ఎన్. టి. రామారావు గారు ప్రవేశపెట్టినందుకు అభినందిస్తున్నామని, ఇటువంటిది ఈ రాష్ట్రములో తప్ప ఏ దేశములో కూడా లేదని మెచ్చుకుంటూ యు. ఎన్. ఒ. మనకు ఒక ప్రశంసా పత్రాన్ని కూడా యిచ్చారు.

( Mr. Deputy Speaker in the Chair )

ఆదే విధంగా తెలుగు విజ్ఞాన పారితోషకం పథకము ప్రవేశపెట్టాము. ఇంతవరకు వెనుకబడిన వర్గాలకు ఎస్. సి. ఎస్. టి. బి. సి. లకు చాలా వరకు స్కాలర్‌షిప్పులు యిచ్చాము. మెరిట్ విద్యార్థులకు అటువంటి స్కాలర్‌షిప్పులు వుండేవి కావు. జిల్లాలో మెరిట్‌లో వచ్చిన 7వ తరగతి విద్యార్థులకు 150 మందికి 500 రు. ల ప్రకారం ఉపకార వేతనం ఇస్తున్నాము. కులంతో ఆదాయంతో సంబంధం లేదు. ఫస్టు మార్కులు వచ్చినవారికి ఈ పారితోషికం ఇస్తున్నాము. ఎస్. సి; ఎస్. టి; బి. సి లు కూడా ఇందుకు అర్హులే. వారికి మామూలుగా రిజర్వేషన్ ప్రకారం వచ్చే స్కాలర్‌షిప్స్‌కు కూడా అర్హత వుంది. ఎస్. ఎస్. సి. లో అత్యధిక మార్కులు తెచ్చుకొన్న వారికి జిల్లాకు 100 మంది ప్రకారం ఒక్కొక్కరికి రు. 750 ల చొప్పున ఇస్తున్నాము. ఇంటర్మీడియట్‌లో ఫస్టు మార్కులు వచ్చిన వారికి వెయ్యి రూపాయల చొప్పున జిల్లా మీద 50 మందికి అలాగే, బి. ఏ; బి. ఎస్. సి; బి. కాం; ఫస్టు మార్కులు వచ్చినవారికి ఇంజనీరింగు, ఎం. బి. బి. ఎస్. అయితే సంవత్సరానికి వెయ్యి రూపాయలు ఇస్తున్నాము. ఈ స్కీము ఇంప్లిమెంట్ అయింది. ఇది పూర్తి ఆయ్యేసరికి 30 వేల మందికి మెరిట్ స్కాలర్‌షిప్పులు యివ్వడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. ఈ విధంగా మెరిట్ క్రింద ఏరాష్ట్రంలో కూడా యివ్వలేదని మనవి చేస్తున్నాను. ఇప్పటికి దాదాపు ఇంకా 886 మండల కేంద్రాలలో హైస్కూళ్ళు కూడా లేవు. ప్రతి మండలి కేంద్రములో హైస్కూలు పెట్టాలని ప్రభుత్వ ఉద్దేశము. కాబట్టి వచ్చే సంవత్సరం 20 మండల హెడ్‌క్వార్టర్సులో ప్రభుత్వమే హైస్కూళ్ళను స్థాపించబోతున్నది. ప్రభుత్వం 886 మండల హెడ్‌క్వార్టర్సులో హైస్కూళ్ళను ప్రారంభిస్తుంది.

క్రొత్తగా ఏర్పడిన సెక్షన్స్‌కు గాని, పోస్టులకు గాని గ్రాంటు ఇన్ ఎయిడ్ గాని, జిల్లా పరిషత్తు, మునిసిపల్ హైస్కూళ్ళకు తరువాత ప్రయివేటు స్కూళ్ళలో గాని గ్రాంట్ ఇన్ ఎయిడ్ సదుపాయం కల్పించాము. 1-9-1985 నాటికి 5 సంవత్సరాలు

పూర్తి చేసారో వాళ్ళందరికి గ్రాంట్ ఇన్ ఎయిడ్ ప్రభుత్వము ప్రకటించడం జరిగింది. ఆవస్థీ మొదట చెకప్ చేయాలి. వారు అడిగినంత యివ్వాలంటే వీలు కాదు కాబట్టి, దానికి డిపార్టుమెంటువారు అక్కడవున్న స్కూలు సక్రమంగా నిర్వహించబడుతున్నదా, ఎంతమంది విద్యార్థులు వున్నారు అని చెకప్ చేసిన తరువాతనే వారికి గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఇస్తాము. 1-9-85 నుండి వారికి శాలరీస్ ప్రభుత్వమే భరిస్తుంది. అనుమానం ఏమీలేదు. ఆడిటింగ్ స్టాఫు తక్కువగా వుంది కనుక, ఎక్కువ కాలేజీలు తీసుకొన్నారు కాబట్టి అన్నింటిని ఒకేసారి చేయాలంటే వీలుండదు కాబట్టి యిబ్బంది కలుగుతుంది. ఎవరికి కూడా గ్రాంట్ ఇన్ ఎయిడ్ యివ్వకపోవడం అనేది ఏమీలేదు. దాదాపు అడిష నల్ సెక్షన్స్‌కు రూ. 2,2 కోట్లు, హైస్కూళ్ళకు చేర్చినందున 28 కోట్లు ఎక్కువ భారం పడుతున్నది. మొత్తం మీద సంవత్సరానికి రూ. 80 కోట్లు దీని క్రింద ఖర్చు పెడుతున్నది.

హిందీ పాలసీ అన్నారు. ఇంతకు ముందు ప్రశ్నకు సమాధానం చెబుతూ, కొటారి కమీషన్, ఈశ్వరీభాయి పటేల్ కమీషన్ వారు చేసిన సిఫారసుల ప్రకారం మూడు స్టేజీలు అంటే ఎలిమెంటరీ, అప్పర్ ప్రయిమరీ, సెకండరీ ఈమూడు స్టేజీలలో మూడు బాషలు పెట్టాలని వారు రెకమెండు చేశారు. కాబట్టి మన మాతృ బాష తెలుగు కాబట్టి ఫస్టు క్లాసు నుండి 10వ క్లాసు వరకు తెలుగు పెట్టడం జరుగుతుంది. నెక్స్టు వాడుకలో వున్న బాష 6వ క్లాసు నుండి 10వ తరగతి వరకు ఇంగ్లీషు ప్రవేశపెట్టడం జరుగుతుంది. 8వ క్లాసు నుండి 10వ క్లాసువరకు మూడు సంవత్సరాలు హిందీ ప్రవేశ పెట్టాలని ఒక నిర్ణయం జరిగిందని అన్నాను. ఈ యొక్క జి. ఓ 78 లోనే ఇష్యూచేయడం జరిగింది. కాంగ్రేసు ప్రభుత్వమే ఇష్యూ చేసింది గాని అమలు చేయలేదు. అపుడే ప్రభుత్వానికి ఆలోచన వచ్చింది. ఇపుడు కొత్తగా వచ్చిన ఆలోచన కాదు. ఎవరయితే ఈ జి. ఓ వల్ల ఎఫెక్ట్ అవుతారో వారిని ఉద్యోగం నుండి తీయరు. వారికి ఇతరత్రా ట్రెయినింగ్ ఇచ్చి, సెకండరి టీచరుగానో బి. ఇడి. టీచరుగానో నియమించడం జరుగుతుందని వారికి హామీ ఇస్తున్నాను. హిందీని 8వ క్లాసు నుండి పెట్టినందున ఏ హిందీ పండితుణ్ణి కుడా ఉద్యోగమునుండి తీయడం జరగదని సభకు హామీఇస్తున్నాను.

భారత దేశములో మొట్టమొదటిసారిగా ఈ రెశిడెన్షియల్ స్కూళ్ళను ఏర్పాటు చేశాము. 1972లోనే ఏర్పాటు చేశారు. అపుడు మూడే స్కూళ్ళువుండేవి. ఒకటి నాడికొండ, రెండవది సర్వేల్లి, మూడవది కొడిగనహిళ్ళిలో వుండేవి. ఇపుడు ఈ ప్రభుత్వము అధికారం లోకి వచ్చిన తరువాత 111 రెశిడెన్షియల్ స్కూళ్ళను ఏర్పాటు చేశాము. ఓంకారు గారు చెబుతూ డబ్బున్న వాళ్ళకే ఈ స్కూళ్ళున్నాయని అన్నారు. అదికాదు ఇవి పేదవాళ్ళకు మాత్రమే ఏర్పాటు చేసిన స్కూళ్లు. 46 శాతం షెడ్యూ.కు. లకు

15 శాతం ఎస్. టి. లకు 2 శాతం హాండికేప్డ్ పేటర్, మరుగు ప్రాంతాలలో వున్నవారికి, ఓగిలినదానిలో ఆరు వేలకు లోపల ఆదాయం వున్న వారి పిల్లలకు అక్కడ సమితులలో అధిక మార్కులు వచ్చిన వారికి సీటు ఇవ్వడం జరుగుతుంది.

మొన్న ఢిల్లీలో విద్యా మంత్రుల సమావేశంలో త్రిపుర, వెస్టుబెంగాల్ మంత్రులు, వ్యతిరేకించారు. ఈ స్కూళ్ళ ధనికుల పిల్లలకే లాభము కలిగిస్తాయని వాళ్ళే వ్యక్తి విద్య నేర్పుతుంటారని వాళ్ల ఎపోజ్ చేశారు. నేను అపుడు ఎక్స్‌ప్లెయిన్ చేశాను. ఈ స్కూళ్ళను ధనికులకూ మాత్రం కాదు, పూరెస్ట్ ఆఫ్ ది పూర్‌కు మాత్రమే మేము ఏర్పాటు చేశాము. ఆరు వేలకు ఆదాయం లోపలవున్న వారు మాత్రమే పెట్టుకోవచ్చు, ఎస్. సి; ఎస్. టి. బి. సి. లకు రిజర్వేషన్ పెట్టామని అప్పుడు వారు హర్షించారు. తరువాత ఒప్పుకున్నారు కూడా.

మా ముసాయిదా చేసిన తరువాతనే వారు ఒప్పుకున్నారు. లేకపోతే వారు ప్రింటుగా మా యొక్క డిసెంటు వ్రాసుకోండి అని చెప్పారు. మేమంతా ఎక్స్‌ప్లెయిను చేసిన తరువాతనే ఆ తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడిందని కూడా ఈ సభకు తమ ద్వారా తెలియజేస్తున్నాను. మన రెసిడెన్షియల్ స్కూల్సు బ్రహ్మాండంగా పని చేస్తున్నాయి. ఒక రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజి ఉంది. 3 రెసిడెన్షియల్ జూనియర్ కాలేజస్ ఉన్నాయి. దాదాపు 67 రెసిడెన్షియల్ స్కూల్సు కూడా ఏర్పాటు చేశాము. ఎస్.టి లకు అంటే సోషల్ వెల్ఫేరు డిపార్టుమెంటు వారు ఒక 48 చేశారు. నేషనల్ ఎడ్యుకేషన్ పోలసీలో కూడా ఈ రోజు ఈ విధంగా మొత్తంగా రెసిడెన్షియల్ మోడల్ స్కూల్సు పెడతాము అంటున్నారు. కాని ఇక్కడ ఒకటే మేము అబ్జక్షు చేశాము. రెసిడెన్షియల్‌ల మోడల్ స్కూల్సులో హిందీని మీడియం ఆఫ్ ఇన్‌స్ట్రక్షనుగా పెడతాము అంటే అబ్జక్టు చేశాము. దానికి మేము వ్యతిరేకించాము. అది వాస్తవం. రీజినల్ లాంగ్వేజి పెట్టాలి లేదంటే మేము హిందీని ఈ విధంగా రుద్దుతాము అంటే మాత్రం మేము ఒప్పుకోము అని ఖండితంగా చెప్పడం జరిగింది. అందుకు వారు కూడా మేము పరిశీలిస్తాము అని చెప్పారు. హామీ ఇచ్చారు. కాబట్టి వాళ్ళ ఏదో మేము బాక్‌డోర్ మెథడ్సుతో హిందీ రుద్దుతాము అంటే మాత్రం ఈ ప్రభుత్వం మాత్రం ఊరుకోదు అని చెప్పి కూడా తెలియజేస్తున్నాను. ఇంకొకటి అడిగాము. రెసిడెన్షియల్ స్కూల్సు పెడితే మేము హర్షిస్తాము. మేము ఆల్‌రెడీ 110 పెట్టాము. జిల్లాకి 5 ఉన్నాయి. మీరు మాకు డబ్బు ఇవ్వండి, దానినే మేము స్ట్రెంగ్తెన్ చేస్తాము అని చెప్పాము. లేదంటే మీరు పెడతాము.. అంటే లాండు ప్రొవైడు చేస్తాము, బిల్డింగు ప్రొవైడు చేస్తాము మీరు పెట్టండి. హిందీ సెకండు లాంగ్వేజిగా పెట్టండి మేము వద్దనడం లేదు కాని మీడియమ్ ఆఫ్ ఇన్‌స్ట్రక్షన్‌గా తెలుగు పెట్టాలని చెప్పాము. హిందీని దాదాపు నాన్ హిందీ స్పీకింగు

మినిష్టర్సు అంతా కూడా ఎక్స్పోజు చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను. అదే విధంగా మధ్యాహ్న భోజన పథకము సరిగా అమలు జరగలేదు అని నేను ఇంతకుముందే చెప్పాను. అందుకే దానిని రద్దు చేయడం జరిగిందని చెబుతున్నాను. దానికి బదులు, రాంభూపాల్ చౌదరి గారు చెప్పారు. 5, 6 క్లాసులని, అది కాదు ఫస్టు అండ్ సెకండు క్లాసుకి, అది ఏదో కర్నూలులో జరిగిందని చెప్పారు. అది తప్పయితే ఎంక్వైర్ చేయిస్తాము. ఫస్టు క్లాసుకి సెకండు క్లాసుకి దుస్తులు దానిలో ఒకటి రెండు సైజులు ఇస్తున్నాము. ఫ్రీ బుక్సు కూడా ఇవ్వడం జరుగుతోంది. సోషల్ వెల్ఫేరు డిపార్టుమెంటు ఇస్తూ ఉంది. ఇబ్బంది ఏమీ లేదు. మొన్న మేమే కలెక్టర్సుకి ఇచ్చేశాము, సోషల్ వెల్ఫేరు డిపార్టుమెంటు ఏవిధంగా చేశారో ఇకముందు కూడా అదే విధంగా చేయమని కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చాము. కలెక్టర్సే ఇందులో బాధ్యత తీసుకున్నారు. కాబట్టి అక్కడ సరిగా జరగ లేదు అని అనుకుంటే మేము అది అంతా కూడా సెంట్రలైజు చేసి టెక్స్టుబుక్సు డెవలప్ మెంటు కార్పొరేషనుకు అప్పజెబితే బాగుంటుందేమోనని ప్రభుత్వం యోచన చేస్తున్నది. ఇక మిడ్ డే మీల్సుకి వస్తే కేర్ యొక్క స్కీము ఒకటి ఉంది. ఎక్కడైతే ఎడ్యుకేషన్‌లో వెనకబడిన జిల్లాలు ఉన్నాయో ఆ జిల్లాలలో మిడ్ డే మీల్స్ స్కీము కేర్ చేసే సహాయంతో మనం అమలు చేస్తున్నాము. విశాఖపట్టణం 89 వేల మందికి, మహబూబ్ నగర్‌లో 79 వేల మందికి, నిజామాబాద్‌లో 51 వేల మందికి కరీం ననగర్‌లో 85 వేల మందికి అదిలాబాద్‌లో 66 వేల మందికి మిడ్ డే మీల్ స్కీము కేర్ ద్వారా అమలు చేస్తున్నాము. కంటింజెన్సీ ఖర్చులు మనం పెట్టుకుంటున్నాము, దీని కోసం 79 లక్షలు మనం కేటాయించాము. వారేమో ఫుడ్‌కి అయ్యేది ఇస్తున్నారు. మిగిలిన ఖర్చు అంతా మనమే పెట్టుకోవాలి. దీనికి రూ. 99 లక్షలు కేటాయించడం జరిగింది. బుక్సు సప్లయికి వస్తే బుక్సు సప్లయి కొరకు దాదాపు మనం లాస్టియర్ సరి అయిన టైములోనే టెక్స్టుబుక్సు సప్లయి చేయడం జరిగింది. నోట్ బుక్సుకి వస్తే నోటు బుక్సు మాత్రం చాలినన్ని ఇవ్వలేక పోయినాము. ఎందుకంటే మనకు సెంట్రల్ గవర్నమెంటు వారు పేపరు కోటా చాల తక్కువ ఇస్తున్నారు. మనం 25 వేల మెట్రిక్ టన్నులు అడిగితే దాదాపు 9 వేల మెట్రిక్ టన్నులు ఇచ్చారు. కాబట్టి అది సరిపోవడంలేదు. అందువల్ల నోట్ బుక్స్ విషయంలో అయితే చాలినన్ని నోట్ బుక్సు ఇవ్వలేక పోయినాము.

టెక్స్టు బుక్స్ మాత్రము చాలినన్ని ఇన్ టైములో ఈ ప్రభుత్వం అందచేసిందని తెలియజేస్తున్నాను. టీచర్సుకి రీఓరియంటేషన్ కోర్సులు పెడుతూ ఉన్నాము. టీచర్సు ఎతావమీ నెక్స్టు ఇయర్ నుంచి పెట్టాలని అనుకుంటున్నాము. అది చాలా ముఖ్యము రు 618 కోట్లు మనం ఖర్చు పెడుతున్నాము. అది అంతా కూడా విద్య కోసం ఖర్చు పెడుతున్నాము కాబట్టి టీచర్సుని రీఓరియంటు చేయవలసిన అవసరం ఉంది కాబట్టి దానికి

రు 1, 2 కోట్లు ఖర్చు అయినా కూడా పెద్ద యిబ్బంది ఏమీ లేదు. ఎడ్మినిస్ట్రేటివ్ ఎకాడమీ మాదిరి టీచర్సు ఎకాడమీ అని పెట్టి టీచర్సుకి ట్రెయినింగు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. అదే విధంగా స్టేటు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ టెక్నాలజీ. దీనికి కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తున్నారు. మనం స్టూడియో కూడా నిర్మాణం చేయడం జరిగింది. వారు చెప్పతుండగానే మనమే నిర్మాణం చేశాము. వారు ఎక్విప్‌మెంటు ఇస్తున్నారు. ఎంప్లాయిమెంటు కూడా మనం ఇవ్వడం జరిగింది. ఇంటర్ మీడియట్ వాళ్ళకు క్లాసెస్ 1 టు 10 వాళ్ళకు వాళ్ళు ఫిక్స్ చేస్తున్నారు. మనం ఇంటర్‌మీడియట్ రిజల్ట్సు ఇన్ టైమ్‌లో పబ్లిష్ చేశాము. దానివల్ల బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో 250 సీట్లు ఉంటే 150 సీట్లు మన వాళ్ళకే రావడం జరిగింది. గత పది ఏళ్ళ నుంచి ఎప్పుడూ లేని విధంగా మనం రిజల్ట్సు ఇన్ టైమ్ పబ్లిష్ చేశాము. ప్రక్క రాష్ట్రాలు అయిన తమిళనాడు గాని కర్నాటక గాని మహారాష్ట్ర గాని అక్కడకు వెళ్ళి మన విద్యార్థులు మెడికల్ కాలేజెస్ లోను ఇంజనీరింగు కాలేజెస్ లోను అట్లాగే కేపిటేషన్ ఫీజు ఉండే కాలేజీలలో తక్కువ డబ్బుకి సీట్లు ఎక్కువ మంది సంపాదించుకునే అవకాశం కూడా కలిగి ది. వచ్చే సంవత్సరం ప్రతి మండలంలో ఒక ఓపెన్ ఎడ్మిషన్ జూనియర్ కాలేజి పెట్టాలని ప్రభుత్వ లక్ష్యము, ధ్యేయము. ఇప్పటికి 526 మండల హెడ్ క్వార్టర్సులో జూనియర్ కాలేజీలు లేవు. కాబట్టి అటువంటి వాటన్నిటిలో ప్రతి సంవత్సరం క్రమేణా మండల హెడ్ క్వార్టర్సులో ఓపెన్ ఎడ్మిషన్ జూనియర్ కాలేజీలు పెట్టాలని ప్రభుత్వం నిర్ణయి చి ది. ప్రతి మూడు మండలాలకు ఒక ఓపెన్ ఎడ్మిషన్ డిగ్రీ కాలేజి పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పుడు 96 ప్రాంతాలలో తక్కువగా ఉన్నాయి కాబట్టి డిగ్రీ కాలేజీలు పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. కొన్ని జిల్లా కేంద్రాలలో పి. జి. సెంటర్సుని ఏర్పాటు చేయాలని కూడా నిర్ణయం జరిగింది. అదిలాబాద్, నల్గొండ, మహబూబ్‌నగర్, మెదక్, ప్రకాశం, విజయనగరం జిల్లాలలో పి. జి. సెంటర్సు లేవు. కాబట్టి ఏ డిస్ట్రిక్టులో అయితే పి. జి. సెంటర్సు లేవో ఆ డిస్ట్రిక్టులో పి. జి. సెంటర్సు ఓపెన్ చేయాలని ప్రభుత్వం నిశ్చయించింది. ప్రతి జిల్లాకి కనీసం ఒక పి. జి. సెంటరు ఉండాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది కాబట్టి వీటిని కూడా ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని మనవి చేస్తున్నాను. టీచర్సు లెక్చరర్సు అప్పాయింటుమెంట్సుకి వస్తే యింతకు ముందు ప్రభుత్వ కాలేజీలలో డబ్బులు తీసుకుని ఇస్తున్నారని చెప్పారు గౌరవనీయసభ్యులు. దానిని అరికట్టడానికి కాలేజి సర్వీస్ కమీషన్ ఏర్పాటు చేశాము. అది కోర్టుకి పోయింది. స్టే వచ్చింది. స్టే వేకేట్ కూడా చేయడం జరిగింది. ఇంతకు ముందు ప్రకటించిన దాంట్లో రామకృష్ణయ్యగారు కాలేజి పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కి నియమించబడ్డారు. - కాబట్టి ఇప్పుడు క్రొత్త వారిని పి. రామచంద్రన్‌ని చైర్మన్‌గా నియమించడం జరిగి ది. ఆదినారాయణగారు మెంబరు సరోజినీ దశరథరాం గారు ఒక మెంబరు. 'కాలేజి

టీవర్క్ ఏర్పాట్లు దీని ద్వారా జరుగుతాయని తెలియజేస్తున్నాను. యూనివర్సిటీలకు మేచింగ్ గ్రాంట్లు మేము ఇస్తున్నాము. యు, జి. సి. వారు ఇచ్చిన దానికి మేము మేచింగు గ్రాంట్లు ఇవ్వాలి రాష్ట్ర ఇస్తున్నాము. కమిషనరేట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఒక దానిని పెట్టాలని కూడా దానికి ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను. ఉస్మానియా యూనివర్సిటీ వి. సి గారు, ఆంధ్ర యూనివర్సిటీ వి. సి. గారు కృష్ణదేవరాయ యూనివర్సిటీ వి. సి. గారు, జె. ఎన్. టి. యు. సి. వి. సి గారు వీరందరితో కమిటీని వేయడం జరిగింది. తరువాత కంప్యూటర్ కోర్సులోను ఎలక్ట్రానిక్స్ కోర్సులలోను ఇప్పుడు ఫాస్టు డెవలప్‌మెంటు ఉంది కాబట్టి వీటిని కూడా డిగ్రీ కాలేజీలలో పోస్టు గ్రాడ్యుయేషన్ కాలేజీలలోను యూనివర్సిటీలలోను పెడితే ప్రొఫెసర్సు కావాలి కాబట్టి దీనికి రెండు కోట్లు కేటాయించడం జరిగింది. ఎందుకంటే ఇప్పుడు ఎక్కువగా మన సొసైటీ అంతా కూడా కంప్యూటర్సు మీద ఎలక్ట్రానిక్సు మీద ఆధారపడి ఉంది కాబట్టి మన విద్యార్థులు దీనిలో వెనుకబడకూడదు కాబట్టి అటువంటి కంప్యూటర్సుని ఎలక్ట్రానిక్సుని ఆపరేట్ చేసే దానికి కూడా వ్యక్తులు కావాలి కాబట్టి ఈ కంప్యూటర్ కోర్సుకి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని మన ముఖ్యమంత్రి ఎన్. టి. రామారావు గారు యొక్క అభిప్రాయము కాబట్టి దీని కోసం ఒక కమిటీని కూడా ఏర్పాటు చేశాము. ఎక్కడ ఏ స్థాయిలో ప్రవేశ పెట్టాలి అని కమిటీ చూస్తుంది. వేణుగోపాలరెడ్డిగారి అధ్యక్షతన కమిటీ వేసినాము ఆ కమిటీ తొందరలోనే రిపోర్టు ఇస్తుంది. కాబట్టి ఆ కోర్సులను కూడా కాలేజీలలో పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది తెలుగు యూనివర్సిటీ కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఎందుకంటే మన తెలుగుభాషని తెలుగు సంస్కృతిని భాషింపచేయడానికి తెలుగు యూనివర్సిటీ ఏర్పాటు చేయబడింది. లాస్టియర్ రు. 4 కోట్లు ఇవ్వడం జరిగింది. ఈ ఏడు మూడు కోట్లు ఇవ్వడం జరిగింది. కేంద్రం హైదరాబాదులో ఉన్న కూడా శ్రీశైలములో ఒక బ్రాంచి ఆంధ్ర ఏరియాలో రాజమండ్రిలో ఒక బ్రాంచి ఈక్వల్ స్టేటస్‌తో బ్రాంచిలు ఏర్పాటు చేయడం జరిగింది. పద్మావతి మహిళా యూనివర్సిటీ, ఓపెన్ యూనివర్సిటీ, తెలుగు యూనివర్సిటీ ఈ మూడింటికి గా యు. జి. సి. రికగ్నిషన్ ఇవ్వలేదు. ఇందులో ఓపెన్ యూనివర్సిటీని రికగ్నైజు చేశామని మొన్ననే కేంద్ర మంత్రి ప్రకటన చేశారు. చాలా సంతోషం. మిగతా రెండు యూనివర్సిటీలకు కూడా యు. జి. సి. వారు తొందరలోనే రికగ్నిషన్ ఇస్తారని నేను ఆశిస్తున్నాను. వాళ్లు చెప్పిన పద్ధతి అంతా కూడా మనం పాటించడం జరిగింది. ఏవో చిన్న చిన్న క్లారిఫికేషన్సు కావాలి అని అన్నారు. ఆ క్లారిఫికేషన్సుని తప్పకుండా ఈ ప్రభుత్వం పంపిస్తుంది. నేను మొన్న హ్యూమన్ రిసోర్సెస్ డెవలప్‌మెంటు మంత్రిగారు నరసింహారావుగారిని కలిసినప్పుడు వారు తప్పక చేస్తామని చెప్పారు. వారు తప్పక హెల్పు చేస్తారని నేను ఆశిస్తున్నాను. తరువాత ఏక నామినల్లిపూర్ పెర్ప్రక్సు స్కాలర్‌షిప్ కోసం లాస్టియర్ రు. 150 లక్షలు ఇస్తే, ఈ ఏడు

రు. 200 లక్షలు ఇవ్వడం జరిగింది. రు. 50 లక్షలు పెంచడం జరిగిందని ఇంకా ఎక్కువ మందికి ఇవ్వాలనే ఉద్దేశంతో అని మనవి చేస్తున్నాను.

తరువాత ఓపెన్ యూనివర్శిటీ అనేది ఆంధ్ర రాష్ట్రంలో మొట్టమొదటిగా 1-00 p.m. ఏర్పాటు చేసుకున్నాము. మన యూనివర్శిటీని చూసి సెంట్రల్ గవర్నమెంటువారు, యితర రాష్ట్రాలవారు కూడా యీ ఓపెన్ యూనివర్శిటీలను పెట్టారు. కాబట్టి ఓపెన్ యూనివర్శిటీ మొట్టమొదటిగా ఏర్పాటు చేస్తామనే ఘనత మన రాష్ట్రానికి దక్కింది. ఎవరు అయితే రెగ్యులర్‌గా కళాశాలంకు పాఠశాలలకువెళ్ళి చదువుకోలేరో అటువంటి విద్యార్థులు, విద్యార్థినులకొరకు యీఓపెన్ యూనివర్శిటీ ఏర్పాటుచేయబడింది. ఇక అడల్ట్ ఎడ్యుకేషన్ విషయంలో యిప్పుడు మనరాష్ట్రంలో 41పాఠశాలలు పనిచేస్తున్నాయి. దాదాపు 15 లక్షల మంది ప్రయోజనులు ఉంటే చాలావరకూ అందులో ప్రయోజక విద్య నేర్పడం జరుగుతోంది. ఈ ప్రయోజక విద్య నేర్పడం విషయంలో చాలామంది సభ్యులు, విమర్శ చేశారు. నేను డిప్యూటీ డైరెక్టరు, ప్రాజెక్టు ఆఫీసరు వీరిని పిలిపించి నా అసంతృప్తి వ్యక్తపరచడం జరిగింది. ఈ ప్రయోజక విద్యకు సంబంధించిన ఆఫీసర్లు యీ విధంగా నిర్లక్ష్య భావంతో ఉండకూడదని మందలించడం జరిగింది. సక్రమంగా పనిచేయవలసిందిగా వారిని కోరడం జరిగింది. వారికి వార్నింగు కూడా యివ్వడం జరిగింది. ఈ అడల్ట్ ఎడ్యుకేషన్ స్కీమును రీమోడరనైజేషన్ చేయాలని అనుకుంటున్నాను. ఇందులో పొరపాటు జరుగుతున్నమాట నిజమైనపుడు ఆ పొరపాటును ఒప్పుకోవడంలో తప్పులేదు. నాకు కూడా యీ విషయంలో చాలా అనుమానాలు ఉన్నాయి. మొన్న జరిగిన మీటింగులో ఆఫీసర్లను పిలిపించి మీరు యీ విధంగా నిర్లక్ష్య భావంతో ఉంటే లాభంలేదు సరిగా పనిచేయవలసిందిగా మందలించడం జరిగింది. మా ఆఫీసర్లు ఎవరు అయితే కరప్షన్ చేస్తున్నారో వారిమీద నిర్దాక్షిణ్యంగా వ్యవహరించడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. ఈ ప్రభుత్వం ఎవరినీ రక్షించేది లేదు. ఎవరు అయితే కరప్షన్ చేస్తున్నారో వారిని పంపించివేయడం జరుగుతుంది. తరువాత యీ అడల్ట్ ఎడ్యుకేషన్ ప్రాజెక్టులు ఎక్కువగా వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి పెట్టాలని కొందరు సభ్యులు సూచించారు. ఆవిధంగా చేయాలనేదే ప్రభుత్వ ఉద్దేశ్యం. నాన్‌ఫార్మల్ ఎడ్యుకేషన్ క్రింద 17 వేల పైన స్కూల్సు ఉన్నాయి. వచ్చే సంవత్సరంలో 1440 నాన్ ప్లాన్ క్రింద పెట్టాలని ఆలోచన ఉంది. ఇక బి.ఇడి., టి.టి.ఐ. ఎడ్మిషన్స్‌లో చాలా అవకతవకలు జరుగుతున్నాయని ఎడ్మిషన్స్ కొరకు డబ్బు తీసుకుంటున్నారని సభ్యులు విమర్శించడం జరిగింది. అందుకొరకే యీ సంవత్సరం కామన్ ఎంట్రెన్స్ పరీక్షలు పెట్టి యిటువంటి వాటికి అవకాశం లేకుండా చేయడం జరిగింది. ఎవరైతే మెరిట్‌లో వస్తారో వారికి మాత్రమే సీట్లు యివ్వడం జరుగుతోంది. తరువాత జనరల్ డిస్కషన్‌తో సభ్యులు మాట్లాడిన విషయాలు తీసుకుంటే యీ మంత్రిత్వ శాఖక్రింద 618 కోట్ల రూపాయలు

పెద్ద బిల్డింగు ఉంది. ఇందులో ఆర్కియాలజికల్, డిపార్టుమెంటులవంటివి ఉన్నాయి. ఒక్కొక్క డిపార్టుమెంటుకు ప్లాన్ క్రింద 10 లక్షల రూపాయలు, బాల్ భవన్‌కు 5 లక్షల రూపాయలు, ఓరియంటల్ లైబ్రరీ నిర్వహణకు 2 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. ఇందులో కొత్త స్కీములు కూడా టేకప్‌చేయడం జరుగుతోంది. వాటికి బిల్డింగ్సు కట్టుకోవడానికి పర్మిషన్ కావాలంటే యివ్వడం జరిగింది. ఆర్కియాలజీ డిపార్టుమెంటువారికి ఆ విధంగా పెర్మనెంటు భవనాలకు పర్మిషన్ యివ్వడం జరిగింది. డాక్టర్ రవీంద్రరెడ్డిగారు మాట్లాడుతూ తెలంగాణా ఏరియాస్‌ను చదువు విషయంలో నెగ్లెక్ట్ చేయడం జరుగుతోందన్నారు. అటువంటిది ఏమీ లేదని యీ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అన్ని ప్రాంతాలను సమానంగా చూడడం జరుగుతోందని మనవిచేస్తున్నాను. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 136 కాలేజీలలో ఆంధ్రా రీజియన్‌కు 60, రాయలసీమకు 23, తెలంగాణాకు 54 కాలేజీలు పెట్టడం జరిగింది. కాబట్టి తెలంగాణాకు ఎటువంటి అన్యాయం జరగలేదని మనవిచేస్తున్నాను.

ఇక స్కూల్సు ఏర్పాటు విషయంలో కూడా సర్కార్స్‌కు 861 రాయలసీమకు 729 తెలంగాణాకు 1140 ఉన్నాయి కాబట్టి యిందులో వెనుకబడిన ప్రాంతాలను అశ్రద్ధ చేసినది లేదని మనవిచేస్తున్నాను. అదే విధంగా వచ్చే సంవత్సరంలో 763 పాఠశాలలు పెడితే సర్కార్స్ జిల్లాలలో 19, రాయలసీమలో 258 తెలంగాణాలో 310 స్కూల్సు పెడతాము. అదే విధంగా టీచర్సు నియామకం విషయంలో సర్కార్స్‌లో 1179 మంది అయితే రాయలసీమలో 636 మంది, తెలంగాణాలో 1,130 మందిని నియమించడం జరిగింది. స్పెషల్ టీచర్సు విషయంలో కూడా సర్కార్స్‌లో 4,858 మంది అయితే, రాయలసీమలో 3794 మంది, తెలంగాణాలో 4579 మంది యీ విధంగా మొత్తం 13, 380 మంది స్పెషల్ టీచర్సును నియమించడం జరిగింది. అదే విధంగా స్పెషల్ లాంగ్వేజ్ పండిట్స్ రాయలసీమలో 397, సర్కార్స్‌లో 288, తెలంగాణాలో 830 మొత్తం 2,150 మందిని నియమించడం జరిగింది. కాబట్టి యీ నియామకాలలో ప్రాంతీయ విభేదాలు ఏమీ చూపలేదని మనవిచేస్తున్నాను. విద్యాభివృద్ధి విషయంలో ఏ ప్రాంతం వెనుకబడి ఉందో ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం జరుగుతోంది. ఇప్పుడు దురదృష్టవశాత్తు టీచర్సు అంతాకూడా స్ట్రయిక్‌లో ఉన్నారు. ఈ విషయంలో నేను చెప్పేది ఏమిటంటే గత సంవత్సరం మార్చిలో స్ట్రయిక్ నోటీసు యిచ్చినపుడు ఒక ఎగ్రిమెంటు చేసుకోవడం జరిగింది. అవన్నీకూడా అమలు చేస్తున్నాము. వాటికి సంబంధించిన జీ. ఓ లు అన్నీకూడా యిష్యూ చేసాము. కావాలంటే వాటిని సభముందు పెడతాము. ఇక టీచర్సు జీతాల విషయంలో కూడా మనము భారతదేశంలో ఏ రాష్ట్రమువారు యిస్తున్నటువంటి జీతాలకంటే తక్కువ ఏమీ యివ్వడంలేదు. ఈ ఉపాధ్యాయుల జీతాలకు సంబంధించిన యితర సమస్యలను ఎప్పటికపుడు యీ ప్రభుత్వం పరి

ప్రచారము చేస్తూనే ఉన్నది. నేను 10 ఏళ్ళుగా ఈ ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నవాడిని. ఒక ఉపాధ్యాయుని విద్యామంత్రిగా వేసిన ఘనత మన ముఖ్యమంత్రి రామారావుగారికే దక్కింది.

(ఇంటరప్షన్స్)

శాలరీస్ విషయానికి వస్తే కాలేజీ లెక్చరర్సుకు హైదరాబాద్‌లో అయితే స్టార్టింగ స్కేలులో రు, 1969 లు వస్తుంది. అదే రూరల్ ఏరియాలో అయితే రు. 1909లు మద్రాసులో అయితే రు. 1667 లు. బెంగుళూరులో అయితే రు. 1670లు, త్రివేండ్రంలో అయితే రు. 1660 లు వస్తుంది. మాగ్జిమం చూస్తే కాలేజీ లెక్చరర్స్‌కు హైదరాబాదులో రు. 3, 409 లు, మద్రాసులో అయితే రు. 3401 లు, బెంగుళూరులో అయితే రు. 3078 లు, త్రివేండ్రంలో అయితే రు. 2, 780 లు వస్తుంది. టీచర్ల విషయానికి వస్తే - ఎస్.జి.బి.టి టీచర్సుకు హైదరాబాదులో అయితే రు. 1079 లు, మిగిలిన ప్రాంతాలలో రు. 967 లు, బెంగుళూరులో అయితే రు. 920 లు, మద్రాసులో అయితే రు. 732 లు వస్తున్నది. బి.ఇ డి అసిస్టెంట్సుకు మన రాష్ట్రంలో - హైదరాబాద్‌లో అయితే రు. 1309 లు, మిగిలిన ప్రాంతాలలో రు. 1122 లు, మద్రాసులో రు. 904 లు, కర్నాటకలో రు. 938 లు, వస్తుంది. హెడ్‌మాష్టర్సుకు హైదరాబాద్‌లో అయితే రు. 1824 లు, మిగిలిన ప్రాంతాలలో రు. 1618లు, మద్రాసులో రు. 1845లు, కర్నాటకలో రు. 1362 లు, వస్తున్నది. కనుక ఇక్కడ జీతాల విషయం చూస్తే ఎస్.జి.బి.టి టీచర్సుకు కాని బిఇడి అకు కాని, హెడ్‌మాష్టర్సుకు కాని గ్రీవెన్సెస్ ఉండవలసిన అవసరం లేదు మిగిలిన రాష్ట్రాలకన్నా మన రాష్ట్రంలోని లెక్చరర్స్‌కు కాని, టీచర్సుకు కాని ఎక్కువ జీతాలు వస్తున్నాయి. కనుక వారు ఇక్కడ ఇబ్బంది పడవలసిన అవసరం లేదు. 19వ తేదీ నుంచి ఎగ్జామినేషన్స్ జరుగుతున్నాయి కనుక వారు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకోవాలి. వారు డ్యూటీలో చేరి ఎగ్జామినేషన్సును సక్రమంగా నిర్వహించడానికి ప్రభుత్వానికి తోడ్పడాలని, ప్రభుత్వంతో సహకరించాలని కోరుతున్నాను.

శ్రీ రవీంద్రనాథ్ రెడ్డిగారు ఒక విషయం చెప్పారు. విద్యాశాఖ మంత్రికి రాత్రి కలలోకి వస్తే అది పాలసీ అవుతుందని చెప్పారు. అటువంటిది ఏమీ లేదు. మనం అమలు చేసిన పాలసీలను ఈనాడు కేంద్ర ప్రభుత్వంవారు కూడా రూపొందించుకొంటున్నారు. మనం వృత్తి విద్యా కోర్సులు ప్రవేశ పెట్టాము. ఈనాడు కేంద్ర ప్రభుత్వం వారు వృత్తి విద్యా కోర్సులు ప్రవేశ పెడతామని అంటున్నారు. మనం సెకండరీ స్థాయిలో కూడా రెసిడెన్షియల్ స్కూల్సు ప్రవేశ పెట్టాము. మన రాష్ట్రంలో 118 రెసిడెన్షియల్ స్కూల్సు పెట్టాము. మనం ఓపెన్ యూనివర్శిటీ ప్రవేశ పెట్టాము

విద్యకు 1952–83లో రు. 314 కోట్లు కేటాయిస్తే ఈనాడు రు. 618 కోట్లకు పెంచబడింది ఈ ప్రభుత్వానికి విద్యమీద, విద్యాశాఖమీద, విద్యార్థులమీద, ఉపాధ్యాయులమీద ఎంత శ్రద్ధ ఉందో దీనినిబట్టి మీరు తెలుసుకోవచ్చు. రు. 314 కోట్లనుంచి రు. 618 కోట్లకు పెంచబడింది అంటే ఖచ్చితంగా ఇంప్రూవ్ అయిందని ఈ ఫిగర్సునుబట్టి తెలుసుకోవచ్చును. ఈ ప్రభుత్వం ఉపాధ్యాయుల కోసం, విద్యార్థుల కోసం ఎంతో శ్రమిస్తున్నదని మనవి చేస్తున్నాను. స్పెషల్ టీచర్సు విషయం కూడా మనవిచేస్తాను. ఆరోజున స్పెషల్ టీచర్సును అప్పాయింటు చేసుకున్నప్పుడు రు. 398 లు ఇస్తామని చెప్పడం జరిగింది, మొదట వారికి సమ్మర్ శాలరీ లేదు, లీవు లేదు. ఇప్పుడు సమ్మర్‌లో కూడా జీతాలు ఇస్తున్నాము. లీవు శాంక్షను చేయడం జరిగింది. పర్మనెంటు వెకెన్సీస్ వస్తే ఈ స్పెషల్ టీచర్సు ఆటోమాటిక్‌గా రిక్రూట్ కావాలని చెప్పాము. ఇక ముందు పర్మనెంటు వెకెన్సీస్ వస్తే డైరెక్టుగా రిక్రూట్ చేయకూడదు. ఈ స్పెషల్ టీచర్సు ఎవరైతే పని చేస్తున్నారో వారిని రిక్రూట్ చేసుకోవాలని అన్నాము. దాదాపు 3 వేల మంది రిక్రూట్ అయినారు. మిగిలిన 4 వేల మంది రిక్రూట్ అవుతారు. ఇప్పుడు పర్మనెంటు పోస్టులు వచ్చాయి కనుక వారు కూడా పర్మనెంటు పోస్టులలో రిక్రూట్ అవుతారు. బి.ఇడి. కాలేజీల గురించి చెప్పారు. బి.ఇడి. కాలేజీలలో కామన్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషను పెట్టాము. అందులో సెలక్టు అయినవారిని అడ్మిట్ చేసుకొంటున్నాము. తెలంగాణా ప్రాంతానికి ఎటువంటి అన్యాయం చేయడం లేదు. మహబూబ్ నగర్, ఆదిలాబాద్ జిల్లాలకు స్పెషల్‌గా కేటాయింపులు ఇచ్చామని మనవిచేస్తున్నాము. శ్రీ వీరయ్య చౌదరిగారు రిఫారమ్సు గురించి చెప్పారు. అన్ని ప్రభుత్వం ప్రవేశ పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నది. నిర్బంధ విద్య చేయాలని శ్రీ ఎర్రంనాయుడుగారు చెప్పారు. ఆ ఉద్దేశంతోనే ఎక్కడైతే ఎలిమెంటరీ స్కూల్సు లేవో అక్కడ పెడుతున్నాము. కేంద్ర ప్రభుత్వం వారు సెవెంతు ప్లాను ఎండింగుకు పెట్టమని అన్నారు. 4483 స్కూల్సు సెవెంతుప్లాన్ ఎండింగుకు పెట్టమని అంటే సెవెంతు ప్లాను సెకండు ఇయర్‌కే సంపూర్తి చేస్తున్నాము. ఈ పసిబిడ్డలు 2, 3 కిలో మీటర్లు పోయి చదువుకోవాలి అంటే వీలుపడదు కనుక గ్రామీణ ప్రాంతాలలో ఆ పాఠశాలలు ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. కనుక ఈ ఎలిమెంటరీ స్కూల్సు సెవెంతు ప్లానులో రెండు సంవత్సరాలలో 4,483 స్కూల్సు ఏర్పాటు చేసుకోవడం జరిగింది. శ్రీ చిత్తరంజన్‌గారు మాట్లాడుతూ లాస్టు ఇయర్‌కు ఈ సంవత్సరానికి తేడా ఏమీ లేదని అన్నారు. విద్యా విధానం ఒక్క రోజులో మార్చాలి అంటే వీలుపడేది కాదు. ఇది క్రమేణా మార్చాలి ప్రతి సంవత్సరం మార్పులు, చేర్పులు చేయాలంటే వీలుపడదు. ఒకేషనల్ కోర్సులు పెట్టాము, దానిని కంటిన్యూ చేస్తాము, రెసిడెన్షియల్ స్కూల్సు పెట్టాము, వాటిని కంటిన్యూ చేస్తున్నాము. ప్రతి సంవత్సరం కొత్త కొత్త విధానాలు చేయాలంటే వీలు పడదు. ఈ సంవత్సరం కొత్తగా

ఆడియో విజువల్ టెక్నిక్సుద్వారా విద్య నేర్పాలనే స్కీము ప్రవేశ పెట్టాము. సైన్సు అండ్ గేమ్సుకు 50 లక్షలు కేటాయించాము. కంప్యూటర్ సైన్సు, ఎలక్ట్రానిక్సు డెవలప్ చేయాలని ఈ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ రకపు ప్రాంతాలలో ఫీజులు కూడా రద్దు చేసాము. డాక్టరు ఐ. ఎస్. రాజుగారు నాన్ డిగ్రీ కి డీలింకు చేయాలి అన్నారు. అది కేంద్ర విద్యా విధానంలో ఉంది. వారు ఏమి చేస్తారో చూసిన తరువాత అప్పుడు నిర్ణయం తీసుకొనడం జరుగుతుంది. మనం నేషనల్ సిస్టములో ఉంటాము కనుక అప్పుడు దానిమీద నిర్ణయం తీసుకొనడం జరుగుతుంది. కొత్త పేరు డిగ్రీ కాలేజీ గురించి చెప్పారు అది తప్పకుండా పరిశీలిస్తాను. విద్యా విధానంలో కొత్తకొత్త మార్పులు, చేస్తున్నారని శ్రీ పౌహాస్‌గారు అన్నారు కొత్తకొత్త మార్పులు చేస్తూ ఉంటే మీరు బాధపడవలసిన అవసరం లేదు. మనం విద్యకోసం ఎన్నో కొత్త స్కీములు పెట్టాము మనం ప్రవేశ పెట్టినవాటిని కేంద్రంవారు అనుసరించేవిధంగా విద్యావిధానం రూపొందిస్తుకొంటున్నారు. అటువంటప్పుడు దానిని గురించి మీరు బాధ పడవలసిన అవసరంలేదు. షిఫ్ట్ సిస్టం ఉండదని అన్నారు. ఒక హైస్కూలు పెట్టాలి అంటే 5 ఎకరాల స్థలం, 36 వేల రూపాయల డబ్బు, 10 రూములు కట్టించాలి. అదేవిధంగా అప్పర్ ప్రయిమరీ స్కూలు పెట్టాలంటే 3 ఎకరాల స్థలం, కొంత డబ్బు కట్టాలి. ఎలిమెంటరీ స్కూలు పెట్టాలని అంటే ఒక ఎకరం స్థలం, బిల్డింగు కట్టించాలి. జూనియర్ కాలేజి అయితే 10 ఎకరాల స్థలం, రు. 5 లక్షల 30 వేలు డబ్బు, 8 వేల చదరపు అడుగుల బిల్డింగ్సు కట్టించాలి. డిగ్రీ కాలేజి అయితే 15 ఎకరాల స్థలం, 8 వేల చదరపు అడుగుల బిల్డింగ్సు, 4 లక్షల 75వేల రూపాయల కార్పస్ ఫండు కట్టాలి. పబ్లిక్ అంతా ముందుకురారు కనుక, అక్కడ అవసరం ఉంది కనుక ప్రభుత్వం ఈకాలేజీలను, హైస్కూల్సును స్థాపిస్తున్నది. ఎలిమెంటరీస్కూలులోనే హైస్కూలుఉంది హైస్కూలులోనే జూనియర్‌కాలేజిఉంది. జూనియర్‌కాలేజిలోనేడిగ్రీకాలేజీఉంది. ఫోర్ఇన్‌వన్‌నడుస్తున్నవి. ఎక్విప్‌మెంటుకు కానిబిల్డింగ్సుకు కానిఅక్కడున్నటువంటిప్రజలుముందుకురావాలి. ప్రజలు ఆబిల్డింగ్సుకన్‌స్ట్రక్షనుకు సహకరించాలి. అదే విధంగా ఆ ఎక్విప్‌మెంటుకు సహకరించాలి. అంతే గాని ఒకేసారి ప్రభుత్వం చేయాలంటే వీలుపడదు. మనకు 52 వేల ఎలిమెంటరీ స్కూల్సుఉన్నాయి 5, 6 వేల అప్పర్ ప్రయిమరీ స్కూల్సు ఉన్నాయి. దాదాపు 5 వేల హైస్కూల్సు ఉన్నాయి. 635 జూనియర్ కాలేజీలు ఉన్నాయి. 354 డిగ్రీ కాలేజీలు ఉన్నాయి. వీటన్నింటికి బిల్డింగ్సు కట్టించాలంటే, వీటన్నింటికి ఎక్విప్‌మెంటు ఇవ్వాలంటే దాదాపు 2 వేల కోట్ల రూపాయలు పైన కావాలి. ఒకేసారి ప్రభుత్వం అవి పెట్టాలి అంటే వీలు పడదు. కనుక క్రమేణా మనం దీనిని డెవలప్ చేసుకోవాలి. సంఘసేవా సంస్థలు కాని స్థానిక శాసన సభ్యులు కాని శ్రద్ధ తీసుకోవాలి. హైస్కూలు బిల్డింగ్సుకు కాని కాలేజి బిల్డింగ్సుకు కాని స్థానిక శాసన సభ్యులందరూ డొనేషన్సు వసూలుచేసి వాటి కన

ప్రోత్సాహం చేయడానికి లోకల్ బాడీ విద్యాశాఖకు సహకరించాలని కోరుతున్నాను.

అధ్యక్షా, ఆదిలాబాద్ జిల్లా నుంచి శ్రీమతి సీతారామమ్మ గారు కూడా చెప్పారు. గ్రేస్ మార్క్సు గురించి కొంత మంది చెప్పారు. విద్యా మంత్రి గారికి గ్రేస్‌మార్క్సు, ముఖ్య మంత్రి గారికి గ్రేస్ మార్క్సు, ఎడ్యుకేషన్ సెక్రటరీగారికి గ్రేస్ మార్క్సు అనిఅన్నారు ఇప్పుడు ఎవరికి గ్రేస్ మార్క్సు లేవు. లాస్టు ఇయర్ రద్దు చేశాము. గ్రేస్‌మార్క్సు ఇవ్వబడవని తెలియ చేస్తున్నాను. ఎవరికిఅంటే వారికి గ్రేస్‌మార్క్సు ఇవ్వడానికి వీలు పడదు. ఆ విషయంలో బోర్డు డిసైడ్ చేస్తుంది. విద్యా మంత్రి గాని ఎడ్యుకేషన్ సెక్రటరీగాని లేక ముఖ్య మంత్రిగాని ఒకరు చేసే పనికాదు. గ్రేసు మార్క్సు అనేది మంచి విధానం కాదు. లాస్టు ఇయర్‌తో దీన్ని అంతం చేశాము. దీన్ని అడగడం మంచిది.కాదని కూడా నేను భావిస్తున్నాను. అదే విధంగా టీచర్లు తక్కువగా ఉన్నారని చెప్పారు. అది నేను తప్పకుండా పరిశీలిస్తాను. హిందీ ప్రాబ్లమ్ గురించి ఓంకార్‌గారు చెప్పారు. దాని గురించి ఇంతకు ముందు ఎక్స్‌ప్లైన్ చేయడం జరిగింది. నూతన విద్యా విధానంలో మాతృభాష వెనుకబడి పోతున్నది. హిందీని బలవంతంగా రుద్దడం దీనికి మాత్రం మేము ఒప్పుకోమని మీ ద్వారా సభ్యులకు తెలియచేస్తున్నాను. మోడల్ స్కూల్సు వెనుకబడ్డాయనడం కూడా సరిఅయింది కాదు.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి :— అధ్యక్షా, హిందీ గురించి ఏదో ఒప్పుకోము అన్నారు...

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :— హిందీ ప్రాబ్లమ్ గురించి చెప్పాను. మోడల్ స్కూల్సులో హిందీని మీడియం ఆఫ్ ఇన్‌స్ట్రక్షన్‌గా పెడతామని, బ్యాక్ డోర్ నుంచి హిందీని రుద్దుతున్నారని శ్రీ ఓంకార్‌గారు చెప్పితే హిందీని మీడియం ఆఫ్ ఇన్‌స్ట్రక్షన్‌గా పెట్టడం లేదని, దానికి ప్రభుత్వం ఒప్పుకోదని తెలియచేశాను. దానిని సెకండ్ లాంగ్వేజీగా పెట్టుకోమని చెప్పడం జరిగింది. మీడియమ్ ఆఫ్ ఇన్‌స్ట్రక్షన్‌కు సంబంధించి గ్రూప్ సబ్జెక్ట్సుకు రీజనల్ లాంగ్వేజిలో వుండాలని తెలియచేస్తున్నాను. ఈ విషయం విద్యాశాఖ మంత్రుల సమావేశంలో క్లియర్‌గా వ్యక్తం చేయడం జరిగింది. రెసిడెన్షియల్ స్కూల్సు మరియుమోడల్‌స్కూల్స్‌కేవలంధనికులపిల్లలకుమాత్రమేఅన్నారు. అటువంటిది ఏమీలేదు. మనందరికిఇష్టమున్నంతసీట్లు పెట్టుకోవచ్చు. రిజర్వేషన్ పెట్టుకోవచ్చు అటువంటిదానికి ఆస్కారం లేదు. మనం విద్యపై రు. 618 కోట్లు ఖర్చుపెడితే, కేంద్ర ప్రభుత్వం రు 350 కోట్లు మాత్రమే ఖర్చుపెడుతున్నది. దీన్ని బట్టి మీరు విద్యాశాఖ మీద కేంద్ర ప్రభుత్వానికి ఎంత శ్రద్ధ వుందో గ్రహించవచ్చు. విద్య కంకరెంటు లిస్టులో ఉంది. అటు కేంద్ర ప్రభుత్వానికి, ఇటు రాష్ట్ర ప్రభుత్వానికి 14 సంవత్సరాల వయస్సు వరకు కంపల్‌సరిగా విద్య నేర్పవలసిన బాధ్యత రెండు ప్రభుత్వాల మీద ఉంది. కేంద్రప్రభు-

త్వం వారు కొంత బడ్జెట్ కేటాయింపులు పెంచవలసి వుంటుంది. ఇంతకుముందు కేంద్రం 1.8 శాతం వుంచే ఈ యేడు బడ్జెట్‌లో 1.4 శాతానికి తగ్గిపోయింది. కాబట్టి కేంద్ర ప్రభుత్వం విద్యపై బడ్జెట్‌ను పెంచి రాష్ట్ర ప్రభుత్వాలను ఆదుకోవాలి. మేము జీతాలు గీతాలు ఇస్తుంటే, కేంద్ర ప్రభుత్వం కనీసం బిల్డింగ్స్ ప్రోగ్రామ్స్, ఇక్విప్‌మెంట్ ప్రోగ్రామ్ అయినా చేపట్టాలి. లేనిచో విద్యా విధానం సరిగా జరగదని మనవి తెలియ చేస్తున్నాను.

(ఇంటరప్షన్)

సింగిల్ టీచర్స్ గురించి చెప్పారు. 11 వేల సింగిల్ టీచర్స్ పోస్టులు ఉన్నాయి దాదాపు 16 వేల మందిని సింగిల్ టీచర్స్‌గా నియమించాము. వారిని డబుల్ టీచర్స్‌గా కన్వర్ట్ చేయడం జరిగింది. అట్లాగే, ఆడియో విజువల్ సిస్టంలో కొంత మందిని నియమించడం కూడా జరిగిందని తెలియచేస్తున్నానన్నాను. శ్రీ నర్సిరెడ్డి గారు తెలంగాణాను చిన్నచూపు చూస్తున్నారు. తెలంగాణాను చిన్నచూపు చూడడంలేదని తెలియ చేస్తున్నాను. మిడ్‌డే మీల్స్‌ను కూడా అన్ని జిల్లాలలో ప్రవేశ పెట్టాము. తెలంగాణాలో స్కూల్సు ఎక్కువ స్థాపించడం జరిగింది. కాలేజీలను కూడా ఇవ్వడం జరిగిందని తెలియ చేస్తున్నాను. అక్కడ కార్పస్ ఫండు లేక దానే ఇవ్వడం జరిగిందని చెప్తున్నాను. శ్రీ అమానుల్లాఖాన్ గారు ఉర్దూ మీడియం గురించిచెప్పారు. ఉర్దూ మీడియం కోసం 9 జూనియర్ కాలేజీలను పెట్టడం జరిగింది. ఓల్డు సిటీలోని హుసేనిఆలంలో ఒక డిగ్రీ కాలేజీ పెట్టడం జరిగింది. అడల్టు ఎడ్యుకేషన్ సెంటర్స్‌లో, నాన్ ఫార్మల్ ఎడ్యుకేషన్ సెంటర్స్‌లో కూడా ఉర్దూకు కూడా ప్రాముఖ్యతను ఇస్తున్నాము. 10వ తరగతి వరకు మనం సౌత్ ఇండియాలో మొట్ట మొదటిసారిగా ఉర్దూలో టెక్స్టు బుక్స్ ప్రింట్ చేశాము. ఇంటర్‌మీడియేట్‌కు సంబంధించి రెండుపుస్తకాలు తయారుఅయ్యాయి. మిగతావి తయారిలో ఉన్నాయి. రిమోట్ ప్లేసెస్‌లో టీచర్స్ పోవడం లేదని శ్రీ పాదరావుగారు చెప్పారు. ఆదిలాబాదు కరీంనగర్ జిల్లాలలో కొన్ని ప్రాంతాలలో టీచర్స్ పోవడం లేదన్న విషయం వాస్తవం. పోస్టు చేసినా కూడా పోవడంలేదు. టీచర్స్ సర్వీసులో కొన్ని సంవత్సరాలు అయినా అటువంటి జిల్లాలలో పని చేయాలనే నిబంధనలు పెట్టడం జరిగింది. ఆ జిల్లాలలో పోస్టు చేసినా కూడా రెండు, మూడు నెలల వరకు కూడా పోవడంలేదు. అది వాస్తవమని తెలియ చేస్తున్నాను. ఆ ఇబ్బందిని నివారించ డానికి ప్రయత్నం చేస్తున్నాము. గోవిందనాయక్‌గారు, శ్రీమతి గాడ్రేగారు కూడా కొన్ని సలహాలు ఇచ్చారు. వారి సలహాలను కూడా తప్పకుండా స్వీకరించడం జరుగు తుంది. చెన్నారెడ్డిగారు చిత్తూరు రాజకీయాల గురించి చెప్పారుకాని జిల్లా, రాష్ట్ర, దేశ రాజకీయాల గురించి చెప్పలేదు. ఇంకా ఆయన చెప్పింది దాన్లో, ఏమీ ఆలోచన లేదు

కాని ఆవేశం వుంది అన్నారు. ఆలోచన, ఆవేశం లేకుంటే, మేము ప్రవేశపెట్టిన వృత్తి విద్యా కోర్సులు, రెసిడెన్షియల్ స్కూల్సు కేంద్ర ప్రభుత్వం కూడా ప్రవేశపెట్టిన దాన్ని బట్టి మీరు అర్థం చేసుకోవచ్చు. ఆలోచన ఉంది కాబట్టి ఇక్కడ మేము ఆలోచించి, ఏమి చేయాలో, దేనికి ప్రాధాన్యం ఇవ్వాలో దానికి ఇస్తున్నాము. విద్యా విషయంలో అనాలోచితంగా నిర్ణయాలు చేయడంలేదు. తింకింగ్ చేసి, క్షుణ్ణంగా పరిశీలించిన తరువాత చేస్తున్నాము కాని అస్పష్టంగా నిర్ణయాలు చేయడంలేదు. నూతన విద్యావిధానానికి సంబంధించి సెమీనార్లు కండక్టు చేశాము. మేధావుల, సీనియర్స్ యొక్క అభిప్రాయాలు తీసుకోవడం జరిగింది. అన్ని పార్టీల సభ్యులు హాజరుకావడానికి అహ్వానాలు కూడా పంపడం జరిగింది. స్టేట్ లెవెల్‌లో, డిస్ట్రిక్టులెవెల్‌లో కూడా కాన్ఫరెన్సులు జరిపించాము. విద్యకు సంబంధించిన ఇటువంటి కాన్ఫరెన్సులు మన రాష్ట్రంలోనే ఎక్కువగా జరిగాయని నేను గర్వంగా చెప్పదలచాను. ఏవో టీచర్స్ ఎపాయింటుమెంట్సు గురించి కొందరు సభ్యులు చెప్పడం జరిగింది. లోకల్ సమస్యలు ఇక్కడ చెప్పవలసిన అవసరంలేదు. వాటిని తప్పకుండా ఆలోచిస్తాము. అడల్టు ఎడ్యుకేషన్, నాన్ ఫార్మల్ ఎడ్యుకేషన్ గురించిచెప్పారు. దాన్ని గురించి చట్ట చేయవలసిన అవసరం ఉంది దాన్నిబాగు చేయడానికిటౌన్ స్థాయిలో పూర్తి విశ్వాసుమీరేపాటుపడతానని, చర్యలుతీసుకుంటామనికూడా సభ్యులకుతెలియ చేస్తున్నాను. ఇంటర్మీడియేట్ ప్రవేశపెట్టడంజరిగింది. మేముకాదు. హైస్కూలు స్థాయిలోమాత్రం ఈ ప్రభుత్వం ప్రవేశ పెట్టిందనితెలియచేస్తున్నాను టిటిఐలు ఎక్కడపడితేఅక్కడపెరిగాయి. 7 కాలేజీలు వచ్చాయి. వాటిని రద్దుచేయడం జరిగింది. వాటికి సంబంధించి కోర్టులో కేసులు ఉన్నాయి. కాబట్టి వాటిని గురించి నేను ప్రత్యేకంగా చెప్పవసరంలేదు. వీటిని స్ట్రీమ్‌లైన్ చేయాలని అనుకుంటున్నాము. బిఇడి కాలేజీలో ఇబ్బందులు ఉన్నాయి కాని టిటిఐ లో పూర్తి శిక్షణను ఇస్తున్నారు. వాటిని ఏవిధంగా నిర్వహించాలో ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని కూడా నేను తెలియ చేస్తున్నాను. పరీక్షల గురించి చెప్పారు. పరీక్షలు లాస్టు ఇయర్ బ్రహ్మాండంగా జరిగాయి. అందరు కూడా మెచ్చుకున్నారు. పరీక్షలు సకాలంలో జరిపించడం, సకాలంలో రిజల్ట్సు ప్రచురించడం వల్ల ప్రజలు లాభపడ్డారు. ప్రజలు సంతోషపడ్డారు. నిజాన్ని నిజంగా ఒప్పుకోండి. వాటితో అవకతవకలు జరిగాయని చెంగారెడ్డిగారు చెప్పారు. కాని అటువంటిది ఏమి జరుగలేదని తెలియ చేస్తున్నాను. టెక్స్టు బుక్స్ విషయంలో అవినీతి జరిగిందన్నారు అటువంటివి మా దృష్టికి తెస్తే తప్పకుండా చర్య తీసుకుంటాము. టెక్స్టు బుక్స్ సక్రమంగా డిస్ట్రిబ్యూట్ చేయడం జరుగుతుందని కూడా తెలియ చేస్తున్నాను. మిడ్‌డే మీల్స్ సరిగా జరగలేదని ఒప్పుకోవడం జరిగింది. దానికి బదులుగా ఫ్రీ బుక్స్ ఫ్రీ డ్రెస్సులు కూడా ఇవ్వడం జరిగింది. త్రిభాషా సూత్రాన్ని గురించి చెప్పారు. దీన్ని 1978లో ప్రవేశ పెట్టడం జరిగింది. కాంగ్రెసు ప్రభుత్వం ఉండగానే జీవో ఇస్యూ చేశారు. కాని అవి ఇప్పుడు

వెలుగులోకి రాలేదు. కొఠారి కమీషన్, పటేల్ కమీషన్ హిందీని, త్రిభాషా సూత్రాన్ని విద్యార్థులను దృష్టిలో పెట్టుకుని వారి మీద భారం మోపకూడదని సూచించారు. విద్యార్థి ఎక్కువ లాంగ్వేజిలతో చదివితే అతని టైమ్ వృథా అవుతుందనే ఉద్దేశ్యముతో, విద్యార్థుల యొక్క సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని హిందీని 8వ తరగతి నుంచి ప్రవేశ పెట్టడం జరిగింది. కాని, దీనివల్ల ఉపాధ్యాయుల ఉద్యోగాలు పోవడంకూడా తెలియ చేస్తున్నాను. చాలా మంది సభ్యులు ఫర్నిచరు లేదని, బిల్డింగులులేని కట్ మోషన్స్ ఇవ్వడం జరిగింది దాదాపు 30 నుంచి 40 వరకు కట్ మోషన్స్ ఇచ్చారు. ఫర్నిచరు, బిల్డింగ్సు విషయంలో దయచేసి సభ్యులు ప్రభుత్వంతో సహకరించాలని కోరుతున్నాను. కన్‌స్ట్రక్షన్ ఆఫ్ బిల్డింగ్సు విషయంలో గాని ఫర్నిచరు, ఇక్విప్‌మెంటు విషయంలో గాని లోకల్‌గా వుండే సభ్యులు ఎగ్జామిన్ చేయాలని, సహాయపడాలని కోరుతున్నాను. అప్పుడే, పేదని చేయడానికి వీలుంటుంది. కట్ మోషన్స్ విత్‌డ్రా చేసుకుని సభ్యులంతా ఏకగ్రీవంగా డిమాండును ఆమోదిస్తారని ఆశిస్తూ, ఈ అవకాశాన్ని ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియ చేసునాను.

సాంకేతిక విద్యాశాఖమంత్రి (శ్రీ సి. హెచ్. అయ్యన్నపాత్రుడు) : అధ్యక్షా, 1-30 p.m.
సాంకేతిక విద్య కోసం 1986-87 వ సంవత్సరములో ప్లాన్, నాన్‌ప్లాన్ కలిసి రు. 27. 28 కోట్లు కేటాయించడం జరిగింది. ఇప్పటివరకు మన రాష్ట్రములో గవర్నమెంటు పాలిటెక్నిక్స్ ఫర్ బాయిస్ 26, ఫర్ గరల్స్ 9 మోడల్ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్స్ 3, అదర్ ఇనిస్టిట్యూషన్ 8, ప్రైవేట్ పాలిటెక్నిక్స్ ఫర్ బాయిస్ 15, ఫర్ గరల్స్ 3 మొత్తం 64 పాలిటెక్నిక్ కాలేజీలు ఉన్నాయి. వీటిద్వారా 8,766 మంది మన రాష్ట్రములో చదువుకొనే అవకాశం కలుగుతోంది. ఇకపోతే ప్రభుత్వ ఇంజనీరింగు కళాశాలు 11, ప్రైవేటు ఇంజనీరింగు కళాశాలలు 17 మొత్తం 28 ఉన్నాయి. వీటి ద్వారా 4,745 మందికి ఇంజనీరింగు చదువుకొనే అవకాశం మన రాష్ట్రములో కలుగుతూ ఉంది. మన ప్రభుత్వం తాలూకు ఆశయం ప్రకారం ప్రతి జిల్లా హెడ్‌క్వార్టర్స్‌లోను బాయిస్‌కు ఒక పాలిటెక్నిక్ కాలేజి, ప్రతి రెండు జిల్లాలకు ఒక గరల్స్ పాలిటెక్నిక్ కాలేజీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ విషయం సభ్యులందరికి తెలుసు. దీనిప్రకారంగా పశ్చిమ గోదావరి జిల్లాలో తప్ప అన్ని జిల్లాలలో పాలిటెక్నిక్ కాలేజీలను ఏర్పాటు చేయడం జరిగింది. అదేమాదిరిగా ఇప్పటికి 9 జిల్లాలలో మహిళా పాలిటెక్నిక్ కాలేజీలు ఏర్పాటు చేయడం జరిగింది. తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలకు కలిపి కాకినాడలో కాలేజీ ఉంది. గుంటూరు, కృష్ణా జిల్లాలకు కలిపి గుంటూరులో ఉంది. నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు కలిపి నెల్లూరు లోను, విశాఖపట్నం ప్రత్యేకంగా ఇండస్ట్రియల్ బెల్ట్ కాబట్టి విశాఖపట్నంలో గరల్స్ పాలిటెక్నిక్ ఏర్పాటు చేయడం జరిగింది. అనంతపురం, చిత్తూరు జిల్లాలకు కలిపి అనంతపురంలోను,

కర్నూలు, కడప జిల్లాలను కలిపి కడపలోను, వరంగల్, ఖమ్మం జిల్లాలకు కలిపి వరంగల్లులోను, నిజామాబాదు, ఆదిలాబాదు జిల్లాలకు కలిపి నిజామాబాదులోను ఏర్పాటు చేయడం జరిగింది. ఇకపోతే మిగిలిన 4 కాలేజీలు ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలకు కలిపి శ్రీకాకుళంలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది. కరీంనగర్, హైదరాబాదు జిల్లాలకు కలిపి కరీంనగర్ లోను గరల్స్ పాలిటెక్నిక్ కాలేజీలు ఏర్పాటు చేయాలని చెప్పి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది. అలాగే నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాలకు కలిపి సూర్యాపేటలో మహిళా పాలిటెక్నిక్ కాలేజీని ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది. రంగారెడ్డి మెదక్ జిల్లాలకు కలిపి మెదక్‌లో మహిళా పాలిటెక్నిక్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది. 1986-87 వ సంవత్సరములో మెదక్‌లో మహిళా పాలిటెక్నిక్ ఏర్పాటు చేయడం జరుగుతుందని సభ్యులకు మనవి చేస్తున్నాను. అలాగే 1985-86 లో మరి కావలసినటువంటి అనేక కోర్సులను కాలేజీలలో ప్రవేశపెట్టడం జరిగింది. హైదరాబాదు పాతబస్తీలో ఆ ప్రాంత విద్యార్థుల కోసం ప్రత్యేకంగా కులీ కుతుబ్‌షా గవర్నమెంటు పాలిటెక్నిక్ ఏర్పాటు చేసిన విషయం మీకందరకూ తెలుసు. ఇకపోతే 20 సంవత్సరాలుగా ఉన్న డిప్లమా హోల్డర్స్‌కు మాత్రము పార్ట్‌టైమ్ ఇంజనీరింగు డిగ్రీ సంపాదించుకొనే అవకాశం ఉంది. కాని డిప్లమో పొందిన విద్యార్థులకు పార్ట్‌టైమ్ డిగ్రీ అవకాశం కల్పించే విధముగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ కోర్సులను గుర్తించి అనుభవం లేకుండా ఇంజనీరింగు డిగ్రీ సంపాదించుకోడానికి ప్రప్రథమంగా మన రాష్ట్రిముతో అవకాశం కల్పించబడింది. ఈ సంవత్సరం యూనివర్సిటీ ఇంజనీరింగు కళాశాలల్లో 440 మందికి 4 సంవత్సరాల పార్ట్‌టైమ్ కోర్సు ద్వారా ప్రైవేటు ఇంజనీరింగు కళాశాలల్లో 3 సంవత్సరాల పార్ట్‌టైమ్ కోర్సును 480 మంది విద్యార్థులు ఇంజనీరింగు, డిగ్రీ పొందే అవకాశం ప్రభుత్వం కల్పించడం జరిగింది. అలాగే అవసరమైన చోట్ల అక్కడ ఉన్నటువంటి ఇండస్ట్రీస్‌ను దృష్టిలో పెట్టుకొని ఎలక్ట్రానిక్ కోర్సులు, ఇతర కోర్సులు పాలిటెక్నిక్స్‌లో ఏర్పాటు చేయడం జరిగింది. 1986-87వ సంవత్సరములో కొత్త స్కీములను చేపట్టాలని చెప్పి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది. భద్రాచలం, శ్రీశైలములలో గిరిజనులకు ప్రత్యేకంగా రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ కాలేజీలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది. అలాగే రాజమండ్రి, మదనపల్లెలలో ఎస్.సీల కోసం రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ కాలేజీలు ఏర్పాటు చేయాలని చెప్పి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది. మరి మెదక్ జిల్లాలో ఎర్పాటు చేసే విషయం ఇంతకుముందే చెప్పాను. గూడూరులో స్టేట్ వైడ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సిరమిక్ టెక్నాలజీ ఏర్పాటు చేయాలని చెప్పి ప్రభుత్వపరంగా నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇవే కాకుండా గుంటూరు, నెల్లూరు పాలిటెక్నిక్స్‌లోను,

కడప గవర్నమెంటు ఉమెన్ పాలిటెక్నిక్ కాలేజీలో ఎలక్ట్రానిక్స్, సివిల్ ఇంజనీరింగ్ కోర్సులు ప్రవేశ పెట్టాలని ప్రభుత్వ పరంగా నిర్ణయం తీసుకోవడం జరిగింది. నరసీపట్నం పాలిటెక్నిక్ కాలేజీలో మైనింగ్ ఇంజనీరింగ్ కోర్సు ప్రవేశపెట్టడానికి ప్రభుత్వ పరంగా నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ సంవత్సరము నూతనముగా ఏర్పాటు చేసే ప్రభుత్వ ఇనిస్టిట్యూట్స్ ద్వారా అదనముగా 1,190 మంది విద్యార్థులు ఈ పాలిటెక్నిక్ కాలేజీలలో చదువుకొనే అవకాశం కల్పించడం జరిగిందని చెప్పి తమ ద్వారా మనవి చేస్తున్నాను.

గ్రంథాలయాల కోసం ప్లాన్‌లో రు. 20 లక్షలు కేటాయించడం జరిగింది. నాన్ ప్లాన్‌లో రు. 3.50 కోట్లు ఏర్పాటు చేయడం జరిగింది. ఇప్పుడు మనకు ఉన్న 1104 మండలాలలో ఇప్పటికి 470 మండల హెడ్‌క్వార్టర్స్‌లో బ్రాంచ్ లైబ్రరీలు ఉన్నాయి. మిగిలిన 634 మండల హెడ్‌క్వార్టర్స్‌లో బ్రాంచి లైబ్రరీలు ఏర్పాటు చేయవలసి ఉన్నది. ఈ సంవత్సరం 69 మండలాలలో బ్రాంచి లైబ్రరీలను జిల్లా గ్రంథాలయ సంస్థ, నగర గ్రంథాలయ సంస్థల ద్వారా ఏర్పాటు చేయడానికి ప్రభుత్వపరంగా ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. మిగిలిన 565 మండలాలలో వచ్చే ఉగాది నాటికి బ్రాంచి లైబ్రరీలు ఓపెన్ చేయాలని చెప్పి ప్రభుత్వం ఆలోచిస్తున్నది. ప్రభుత్వం త్వరలోనే ఒక నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తమ ద్వారా సభ్యులకు మనవి చేస్తున్నాను. 1986–87 వ సంవత్సరములో రీజనల్ లైబ్రరీలను పటిష్ట పరచాలని ప్రభుత్వపరంగా నిర్ణయం తీసుకోవడం జరిగింది. మొట్టమొదటిసారిగా భారతదేశములోని మన రాష్ట్రములోనే సర్వీసులో ఉన్న వారికి శిక్షణ ఇవ్వడం కోసం లైబ్రరీ సిలబస్ తయారు చేయడం, పుస్తకాలను అచ్చువేయించడం. వర్గీకరణ చేయడం కోసం ప్రత్యేకంగా రాష్ట్ర గ్రంథాలయ పరిశోధనా సంస్థను మన రాష్ట్రములో ఏర్పాటు చేయాలని చెప్పి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది.

యువజన శాఖ ద్వారా ఎన్నో కార్యక్రమాలు చేసుకుంటూ వస్తున్నాము. క్రొత్తగా ప్రవేశపెట్టిన యువశక్తి ద్వారా యువజనుల అశం మేరకు వారికి శిక్షణ ఇవ్వాలనే ఉద్దేశముతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. దీనివల్ల యువజనులు తమకు జీవనోపాధిని కల్పించుకోగలరని ప్రభుత్వ ఆలోచనగా దీనిని చేయడం జరిగింది.

క్రీడారంగం గురించి సభ్యులందరకు తెలుసు. ఈ క్రీడా రంగము విషయములో ప్రభుత్వ పాలసీ ప్రకారం ప్రతి జిల్లా హెడ్‌క్వార్టర్స్‌లోను ఒక ఓపెన్ స్టేడియం, ఒక ఇన్‌డోర్ స్టేడియం, ఒక స్విమ్మింగ్ పూల్ నిర్మించాలన్న నిర్ణయం మీ అందరికీ తెలిసినదే. దీని ప్రకారంగా ప్రతి జిల్లా హెడ్‌క్వార్టర్స్‌లోను ఓపెన్ స్టేడియమ్ సాంక్షన్

చేయడం జరిగింది. మిగిలి ఉన్నటువంటి వాటిని పూర్తి చేయడానికి ప్రభుత్వపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతోందని ఈ సందర్భముగా మనవి చేస్తున్నాను. అలాగే, రాష్ట్రములో శిక్షణా శిబిరాలను నిర్వహించడం, బాలల క్రీడోత్సవాలు, గ్రామీణ క్రీడలు, స్త్రీలకు క్రీడలు నిర్వహించడం జరుగుతోంది. 1986-87లో నిర్మాణములో ఉన్నటువంటి స్టేడియమ్‌లను త్వరితగతిన పూర్తి చేయడము ఎస్.ఐ.ఎస్. హాస్టల్‌ను హైదరాబాదులో 50 శాతం కేంద్ర ప్రభుత్వ సహాయముతో ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగింది. దీనికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. లాల్‌బహదూర్ స్టేడియమ్‌లో సింథెటిక్ ట్రాక్స్, ఫ్లడ్ లైట్స్ ఏర్పాటు చేయాలని చెప్పి ప్రభుత్వ పరంగా నిర్ణయించడం జరిగింది. వీటికి అన్నిటికి రు. 320 లక్షలు ఖర్చవుతుంది, దీనికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున రు. 160 లక్షలు, కేంద్ర ప్రభుత్వం రు. 160 లక్షలు ఇవ్వడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. దీనికి కేంద్ర ప్రభుత్వం అనుమతి లభించింది. త్వరలో ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తమ ద్వారా సభ్యులకు మనవి చేస్తున్నాను. ఇక పోతే గౌరవసభ్యులు కొంతమంది కొన్ని సూచనలు ఇవ్వడం జరిగింది.

వెంకటేశ్వరరావు గారు మాట్లాడుతూ గిరిజన ప్రాంతాలలో రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటు గురించి చెప్పారు పాడేరులో 1983లో ఎస్.టి. లకి రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు చేశాము. 1985లో తెలంగాణా, రాయలసీమలోని గిరిజన ప్రాంతాలయిన భద్రాచలం, శ్రీశైలంలో ఏర్పాటు చేయడం కోసం నిర్ణయం అయింది. అవి 1986 నుంచీ ప్రారంభించడానికి అన్నీ ఏర్పాట్లు జరిగాయని మనవి చేస్తున్నాను. తెలంగాణా ఏరియాలో సరైన స్థలం నిర్ణయించి, పై సంవత్సరంలో ప్రారంభించడానికి ఆలోచన చేయడం జరుగుతుంది. రెసిడెన్షియల్ స్కూల్సులో విద్యార్థులను తీసుకుందికి, రాష్ట్రపతి ఉత్తరువుననుసరించి రాష్ట్ర స్థాయిలో అడ్మిషన్స్ జరుగుతాయి కనుక, ఏ ప్రాంతాలకూ అన్యాయం జరగదు, చిత్తరంజన్ గారు మాట్లాడుతూ పార్ట్‌టైం కోర్సులు యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో మూడు సంవత్సరాలలో పూర్తికావలసిన కొన్నిటి గురించి అడిగారు. ప్రయివేటు ఇంజనీరింగు కళాశాలలో డిప్లమాలు చేసిన వారికి, యూనివర్సిటీ ఇంజనీరింగు కళాశాలల్లో పార్ట్‌టైం డిగ్రీ కోర్సులు చేసిన వారికి మూడు సంవత్సరాల డిగ్రీ కోర్సును ప్రవేశపెట్టడం జరుగుతుంది. కాలేజీలలో చదువుకొనడానికి వీలు లేని వారికి కరస్పాండెన్స్ కోర్సు జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్శిటీ వారు నిర్వహిస్తున్నారు.

భవనాల విషయం సభ్యులు చెప్పారు. 1984-85 లో ఈ శాశ్వత భవనాల నిర్మాణానికి రు. 80 లక్షలు, 1985-86 లో రు. 81 లక్షలు, 1986-87 లో రు, 90 లక్షలు కేటాయించారు. ప్రయివేటు కాలేజీలని గవర్నమెంటు స్వాధీనం చేసుకోవాల

న్నారు. కానీ అది వెంటనే సాధ్యం కాదు. నిధుల కొరత ఉంది. దానిని దృష్టిలో పెట్టుకుని ఈ కార్యక్రమం చేయవలసిన అవసరం ఉంది. ప్రయివేటు కాలేజీలను అప్‌గ్రేడ్ చేయడానికి గ్రాంట్-ఇన్-ఎయిడ్‌కి గాను కోటేశ్వరరావు కమిటీ రికమండేషన్స్ ప్రకారం 13 ప్రయివేటు కాలేజీలను తీసుకొని ఒక్కొక్కదానికి రు.2 1/2 లక్షల చొప్పున మొత్తం రు. 32 1/2 లక్షలు ఇవ్వడం జరిగింది. సభ్యులు కొందరు ఈ పద్దుపై కట్ మోషన్స్ ఇచ్చారు. వారంతా కూడా వాటిని విత్‌డ్రా చేసుకోవాలని, పద్దును ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. బాగారెడ్డి : అధ్యక్షా, గౌరవ విద్యాశాఖ మంత్రిగారు చాలా రోజులు ఉపాధ్యాయులుగా పనిచేశారు. కనుక చాలా మంచి హోంవర్క్ చేసి వచ్చారు. కాని ఆ హోంవర్క్‌కి రావే మార్కులు వేసుకునే ప్రయత్నం చేశారు. రెండు క్లారిఫికేషన్స్ తమ ద్వారా కోరుతున్నాను. రాష్ట్రంలో గల హిస్టారికల్ కారణాల వలనో లేదా ఆర్థిక కారణాల వలనో ప్రతి జిల్లా, జిల్లాకి తేడా లిటరసీ పర్సెంటేజిలో ఉంది. డిగ్రీ కాలేజీలు ప్రారంభించేందుకు ఇన్ని లక్షలని, గర్ల్స్ కాలేజీలకి ఇంతని-ఈవిధంగా ప్రతి కాలేజీకి కొంత మొత్తం కలెక్ట్ చేస్తున్నారు. ఈ నార్మ్స్‌ని ఆర్థికంగా వెనుకబడిన జిల్లాలకు కన్సెషన్ ఇవ్వడం జరిగింది. ఆ ప్రాంతాల్లో ఎక్కువగా చదువు చెప్పుకునే అవకాశం కల్పించాలి. ఇన్ని లక్షలు భరించడం వారికి కష్టం. ఇవ్వక పోతే విద్య నేర్చుకునే అవకాశం ఉండదు. ఆ పద్ధతిని వదలాలి. లిటరసీ పర్సెంటేజీ తక్కువగా ఉన్న ప్రాంతాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. మూడు మండలాలకు డిగ్రీ కాలేజీ వస్తుందన్నారు. తాలూకాకే దిక్కు లేదు. వస్తే సంతోషమే. హాస్పిటల్స్ ఇనాగ్యురేషన్ లాగే 'నామ్‌కే వాస్తే' గా ఉండకూడదు. ఎక్కడైతే లిటరసీ పర్సెంటేజీ తక్కువగా ఉంటుందో అక్కడ ప్రాధాన్యం ఇవ్వాలి. ఆర్థికంగా వెనుకబడిన ప్రాంతాలలో డిగ్రీ కాలేజి, గర్ల్స్ కాలేజీ, జూనియర్ కలేజిలకు ప్రిఫరెన్స్ ఇచ్చే పాలసీని అమలుచేస్తారా? గతంలో చేశారు. హిందీ విషయంలో కాంగ్రెస్ వారు జి. వో. తెచ్చారన్నారు. కాంగ్రెసు వారిని జి. వో. తెచ్చినా అమలు చేయలేరు. ఎవరు చేయగలిగేది కాదు. రాబోయే యువతరానికి నష్టం చేసిన వారం అవుతాము. హిందీ రాష్ట్ర భాష కనుక ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి. మంచి భవిష్యత్తు ఉన్న యువతరానికి నష్టం కలుగకుండా చూడాలని మనవి చేస్తున్నాను. మంత్రిగారు వారి కేసు మాత్రమే ప్లీడ్ చేసుకున్నారు. డిగ్రీ కాలేజీ లెక్చరర్లు వచ్చినపుడు. పరిష్కారం కోసం మేము చూస్తున్నాము. మీతో వారు ఎన్ని సార్లు మాట్లాడారు? ఏమి పరిష్కారం చేశారు? ఈ విషయాలు ఇక్కడ కూర్చున్న వారికి తెలిపి, లక్షలాది విద్యార్థుల భవిష్యత్తుతో సంబంధం ఉంది కనుక వారి భవిష్యత్తు చెడిపోకుండా పరిష్కరించాలి. అడ్వకేటుగా కేసు ప్లీడ్ చేసుకుంటే సరిపోదు.

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు : అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులు చెప్పారు. బి. సి. ఏరియాలకు కాలేజీలు ఇవ్వాలన్నారు. డెఫినిట్‌గా ఇస్తున్నాము. కార్పస్

ఫండ్ లేనందు వల్లనే. అది చేయడానికే కాలేజీలు ఏర్పాటు చేస్తున్నాము. హైస్కూల్స్ ఏర్పాటులో కానీ, ఎలిమెంటరి స్కూల్స్ ఏర్పాటులో కానీ, సెకండరీ స్కూల్స్ ఏర్పాటులో కానీ, వెనుకబడిన ప్రాంతాలకు ప్రిఫరెన్స్ ఇవ్వడానికి ప్రయత్నం జరుగుతుంది. చాలామంది హిందీ మాత్రమే నేషనల్ లాంగ్వేజ్ అన్నారు. హిందీయే కాదు. రాజ్యాంగంలో ఉదహరించబడిన భాషలన్నీ నేషనల్ లాంగ్వేజీలే. తెలుగు కూడా అంతే. హిందీని త్రోసివేయడం కాదు. 8వ తరగతి నుండి 10వ తరగతి వరకు పెట్టదలచుకున్నాము. కొఠారి కమీషన్ మొదలైనవి రెకమండ్ చేశారు. ప్రయిమరీ స్టేజీలో తెలుగు, అప్పర్ ప్రయిమరీ స్టేజీలో తెలుగు, ఇంగ్లీషు, సెకండరీ స్టేజీలో తెలుగు, ఇంగ్లీషు, హిందీ, మూడు భాషలుగా, సైంటిఫిక్ పద్ధతిగా చేస్తాము అనే ఉద్దేశమే కానీ హిందీ మీద దురభిప్రాయం కాదు.

ఇంక పరీక్షల విషయంలో సంప్రదింపులు చేయడం జరిగింది. పిలవకుండా ఉండడం జరగలేదు. ఒకటి రెండు తేదీలలో పిలిచాము. 5వ తేదీన రమ్మని కోరాము. ఒక యూనియన్ వచ్చింది. ఒకటి రాలేదని వెళ్ళిపోయారు. కాలేజీ లెక్చరర్లతో కూడా సంప్రదింపులు చేశాము. ఇందులో ప్రభుత్వానికేమీ పట్టింపులేదు. విద్యార్థుల భవిష్యత్తుని దృష్టిలో పెట్టుకుని, వారు డ్యూటీలో చేరేట్లుగా, పరీక్షలు జరగడానికి గాను అంతా సహకరించాలని కోరుతున్నాను.

శ్రీమతి వి. సరోజ (టెక్కలి) : అధ్యక్షా, మన బడ్జెటులో ఎక్కువ భాగాన్ని విద్యకి కేటాయించడం సంతోషం. సభ్యులు చాలా మంది మాట్లాడడానికి ఉత్సాహం చూపుతున్నారు. సమయం చాలా తక్కువ ఇచ్చారు. అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. మొదటిగా వెనుకబడిన జిల్లాలలో, ప్రాంతాలలో కాలేజీల స్థాపన జరగాలని సభ్యులు ప్రతిపాదించారు. దానిని తప్పకుండా చేస్తున్నందుకు మంత్రిగారిని అభినందిస్తున్నాను. మా శ్రీకాకుళం వెనుకబడిన జిల్లా. ఉండిలో ఒక కాలేజీ కావాలని నేను ఎప్పటినుంచో అడుగుతున్నాను. మంత్రి గారు ఈ ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. తరువాత రాష్ట్రం మొత్తంమీద విద్యార్థులకు ఒకే రకమైన దుస్తులు ఉండాలని కోరుతున్నాను. వివిధ రకాలైనవిగా ఉండకూడదు. స్టాండర్డ్ పెంచి, చక్కని దుస్తులు ఇవ్వాలని కోరుతున్నాను. మహిళా కళాశాల ఒకటి శ్రీకాకుళంలో ఉంది. మరొకటి కావాలి. టెక్కలిలో డిగ్రీ కాలేజీ క్రొత్త భవనంలోకి వెడుతుంది కనుక అక్కడ మహిళా కాలేజీనో, పాలిటెక్నిక్ కాలేజీనో పెట్టాలి. ఉండిలో హైస్కూలు గవర్నమెంట్ స్థలంలో ఉంది. అక్కడ కాలేజీ పెట్టాలి. బి. సి. హాస్టలు ఒకటి కావాలి, తరువాత శ్రీకాకుళంలో నృత్య, సంగీత పాఠశాలలేదు. మిగతాచోట్ల ఉంది. మాకు లేదు. అది కూడా ఇవ్వాలి. విద్యార్థులు ఈ నృత్య, సంగీత విషయాలలో

ప్రాధాన్యం ఇస్తున్నారు. బహుమతులు తీసుకున్నారు. కనుక ఈ విషయంలో చర్య తీసుకోవాలి.

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు : గౌరవ సభ్యులు చెప్పేటవి పరిశీలించడం జరుగుతుంది.

శ్రీ ఎం. బి. చౌహాన్ : అధ్యక్షా, విద్యాసంస్థలను అప్‌గ్రేడ్ చేయడానికి గౌరవ సభ్యులను దయాదాక్షిణ్యాలన్న వారినుండి డొనేషన్ వసూలు చేసి చేసుకోమన్నారు. డేటా ఇచ్చారు. ప్రయివేటు స్కూల్సుకి ఇంతని, అప్పర్ ప్రయిమరీ, ప్రయిమరీ, హై స్కూల్సుకు ఇంత కట్టాలని అన్నారు. నేను గతంలో సూచించాను. ఇప్పుడు తిరిగి చెబుతున్నాను. శాశ్వతంగా కరువు ప్రాంతాలైన ముఖ్యంగా మా దేవరకొండ, ఇంకా ఇతర తెలంగాణాలోని అనేక ప్రాంతాలకు, గిరిజన ప్రాంతాలకి ప్రభుత్వం పెడుతున్న ఈ నిబంధనలు అంటే స్థలం కేటాయించడం. ధనం వ్యయం మొదలైనవి వారికి కష్టం కనుక కనీసం ప్రయిమరీ, అప్పర్ ప్రయిమరీ స్థాయి విద్య నేర్చుకోవాలంటే అర్హత లేకుండా పోతుంది కనుక ఈ రెండు ప్రాంతాలకు మినహాయింపు ఇవ్వాలని కోరుతున్నాను.

షిఫ్ట్ సిస్టం గురించి. ఈ షిఫ్ట్ సిస్టం ఒక్క చోటే జరుగుతోంది అని కాదు, రాష్ట్రంలో అనేక చోట్ల జరుగుతోంది. దీనికి గల కారణం భవనములు లేకపోవడం, అని నేను అంటే మీరు షిఫ్ట్ సిస్టం రద్దుగురించి అంటున్నారు. విద్యామంత్రిగారు మాట్లాడుతూ చౌహాన్‌గారు మాట్లాడుతూ బాధ పడ్డారని అంటున్నారు నన్ను ఇక్కడ ఓదార్చడానికి మంత్రిగారు ఆ విధంగా అంటున్నారు. కాని, నేను బాధ పడ్డది జనాభా పెరుగుదలకు, నిరక్షరాస్యత పెరుగుదలకు అనుగుణంగా బడ్జెటు కేటాయించడం జరగలేదని. బడ్జెటు నుంచి 10 శాతం కేటాయింపు జరగాలని నేను కోరుతున్నాను.

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు : అధ్యక్షా, కాలేజీ విషయంలో కార్పస్ ఫండ్ లేకుండా ఇస్తున్నాము స్కూల్స్ విషయం ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోలేదు. హైస్కూల్స్ తక్కువ ఎమౌంటు కాబట్టి కట్టాలనే నిబంధన ఉంది. ఎలిమెంటరీ స్కూల్స్ విషయంలో డబ్బు కట్టవలసిన అవసరం లేదు. స్థలం, బిల్డింగు చూపిస్తే సరిపోతుంది. అప్పర్ ప్రైమరీ స్కూల్స్ కూడా అంతే. హైస్కూల్స్‌కు మాత్రం ఎయిడ్ కట్టాలని ఉంది. కాలేజస్ విషయంలో అభ్యంతరం ఏమీ లేదు. షిఫ్ట్ సిస్టం అన్ని కళాశాలలలోనూ, స్కూల్సులోనూ ఉంది. ఆయా ప్రాంతాలలో స్థలం చూపించి, అక్కడ పబ్లిక్ కంట్రిబ్యూషన్ తీసుకుని కనీసం, మేము కార్పస్ ఫండ్ లేకుండా కాలేజి ఇస్తున్నప్పుడు. అంత మాత్రం రెస్పాన్సిబిలిటీ ఫీల్ అయ్యి లోకల్ పీపుల్ సహకరించకపోతే ఏ ప్రభుత్వం ఏమీ చేయలేదు.

శ్రీ పి. వెంకటపతి (సత్తుపల్లి) : టీచింగ్ స్టాఫ్‌ది తప్పయినా ఒప్పయినా ఒక్కసారిగా వీధిలోకి దింపివేయడం అనేది ఈ ప్రభుత్వానికి అంత మంచి పద్ధతి కాదు. దానిని సర్దుబాటు చేయడానికి అవకాశాలు ఇంకా ఉన్నాయి. అటువంటి అవకాశాలు మళ్ళీ పరిశీలించమని, ప్రెస్టేజి సమస్యగా తీసుకోవద్దని ఉన్న అవకాశాల్లో ప్రయత్నించమని కోరుతున్నాను. ఒక ప్రైవేటు కాలేజి ప్రిన్సిపాలు చాలా కాలంగా స్థానిక కక్షల వల్ల అమరావతి కాలేజీలో ఇతను నిర్దాక్షిణ్యంగా తొలగించబడి 6, 7 సంవత్సరములుగా భోజనానికి లేకుండా ఇబ్బంది పడుతూ, చివరికి ట్యూషన్స్ పెట్టుకుని బ్రతకవలసిన అవసరం ఈ రాజకీయాలు కల్పించాయి. అది విద్యాశాఖకు మంచిది కాదు. ఆ కాలేజి మేనేజిమెంటు ఒప్పుకోకపోయినా, వేరొకచోట ఇతనికి ఉద్యోగ అవకాశం కల్పిస్తే మంచిది. అలా ఇచ్చిన ఉదాహరణలు ఉన్నాయి. ఇవ్వవచ్చు. వారికి ఏదో విధమైన భృతి చూపించవలసిన అవసరం ఉంది. కాలేజీ మేనేజ్‌మెంటుది తప్పు కనుక వేరొక కాలేజీలో చేర్పించే ప్రయత్నం చేస్తారా?

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు : ఆ ప్రిన్సిపాలు కేసు ప్రభుత్వ దృష్టికి వచ్చింది. ఇంకా ఏమీ నిర్ణయాలు జరగలేదు. తప్పకుండా తీసుకుంటాము.

శ్రీ పి వెంకటపతి : చాలా సంవత్సరాలు పట్టింది. ఇప్పటికయినా జాప్యం చేయకుండా చేయండి.

(no reply)

SRI BASHEERUDDIN BABU KHAN (Bodhan) : The results of Urdu Medium Schools have been very poor, and the standards are falling down year after year. The main reason for this is that there are no quallfied Urdu hands te teach the respective subjects through Urdu Medium In Middle and High Schools.

Will the Minister See to it that the teachers are selected subject wise and medium-wise, and all the vacancies of Urdu teachers are filled up soon?

SRI G. MUDDU KRISHNMA NAIDU : Definitely Sir, The appointments will be medium wise and subject wise.

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు (డిచ్‌పల్లి) : విద్యా ప్రమాణాలు పెరగడానికి డొనేషన్ పద్ధతి తిరిగి ప్రవేశ పెడతారా? పెట్టవలసిన అవసరం ఉంది.

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు : ఈ విషయం మొన్ననే చెప్పడం జరిగింది.

అందరితో సంప్రదించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ పి. నర్సిరెడ్డి : ఇప్పుడు మంత్రిగారు సమాధానం చెబుతూ ఆంధ్రా ప్రాంతాలకు టీచర్సును కానీ, బిల్డింగ్సుని ఇచ్చాము అన్నారు. కానీ కృష్ణా జిల్లాలో అక్షరాస్యుల సంఖ్య 82.4 శాతం, గుంటూరు జిల్లాలో 72.2 శాతం, గోదావరి జిల్లాలో 76.2 శాతం ఈ విధంగా 70, 60, 80 శాతం ఉంటే రాయలసీమలో కూడా అనంతపూర్ 58 శాతం కర్నూలు 56 శాతం, చిత్తూరు 46 శాతం ఉంటే తెలంగాణాలో, వరంగల్లులో 23 శాతం నిజామాబాదు 21 శాతం, మహబూబ్ నగర్ 19 శాతం, ఆదిలాబాదు 15 శాతం ఈవిధంగా పర్సెంటేజ్ ఉంది. వీటన్నిటినీ సమానంగా పెంచి 50 శాతం దాకా రావాలంటే ఎన్నాళ్లు రావాలి? ఇది దృష్టిలో ఉంచుకొని ఏ ప్రాంతానికి ఎక్కువ కేటాయింపులు అవసరమో దానిని ప్రభుత్వం దృష్టిలో ఉంచుకొని కేటాయింపులు చేయాలని కోరుతున్నాను. ఇక ముందు ఈ విషయం అమలు చేస్తారా? రెండవ విషయం : బి.ఇ., ఎగ్జామినేషన్స్ ఎంట్రెన్స్ ఎస్.సి. వారు వ్రాసినప్పుడు వారికి మినిమమ్ క్వాలిఫైడ్ మార్క్సురాలేదని సీట్లు ఖాళీగా పెట్టడం జరిగింది. ఆ విషయంలో నిన్న హైకోర్టు తీర్పు ఇచ్చింది. ఇది కాన్స్టిట్యూషనల్ అబ్లిగేషన్ రిజర్వేషను కాబట్టి వారు ఇంటర్మీడియేట్ పాస్ అయితేనే సీటు పొందడానికి అర్హులు కాబట్టి ఆ బ్యాక్‌లాగ్‌ని ఫిల్ చేస్తారా? హైకోర్టు తీర్పుని పురస్కరించుకుని చేయండి, మూడవ విషయం : యూనివర్సలైజేషన్ స్కీమ్ క్రింద చాలా బడి భవనములు నిర్మించడానికి పెద్ద మొత్తాలు ఈ ప్రభుత్వానికి అందాయి. అందులో తెలంగాణా ప్రాంతానికి చాలా తక్కువ. కొన్ని చోట్ల 70, 60 శాతం స్కూలు బిల్డింగులకు ఇస్తే, తెలంగాణాలో, 10. 8, 9 శాతం ఇచ్చిన సమాచారం అందింది. ఒకవేళ ఈ విషయం నిజమయితే దానిని సరిచేస్తారా?

శ్రీ బి. ముద్దు కృష్ణమనాయుడు : బ్యాక్‌వర్డ్ ఏరియాలకు మేము ప్రాధాన్యంఇస్తున్నాము. యూనివర్సల్ ఎడ్యుకేషన్ అనేటటువంటిది ఏమీ లేదు. బిల్డింగ్సు అవి కూడా సమానంగానే పెంచుతున్నాయి. మిగతా సబ్జక్టు ఇంజనీరింగుకు సంబంధించి టెక్నికల్ ఎడ్యుకేషన్ మినిష్టరుగారు చెప్పాలి.

శ్రీ సి.హెచ్. అయ్యన్నపాత్రుడు : అధ్యక్షా, గత సంవత్సరం ఇంజనీరింగు కాలేజీ సీట్ల విషయంలో అందరికీ ఎంట్రెన్సులో మినిమమ్ మార్కులు రావాలని పెట్టడం జరిగింది. అందుచేత రాజ్యాంగం ప్రకారం గొడవ కాబట్టి మేము అంగీకరించడము జరగలేదు. అప్పటి బ్యాక్‌లాగ్స్ అంటె - అన్నీ కూడా ఓ సీజ్ కు కన్వర్ట్ చేయడం జరిగింది. వారు కోర్టుకు వెళ్ళిన దానివల్ల హైకోర్టు జడ్జిమెంటు ఇవ్వడం జరిగింది. కోర్టు ఆదేశం ప్రకారం చేయడం జరుగుతుంది. ఓ సీజ్‌కు ఇచ్చినందువల్ల సీట్లు బ్యాక్‌లాగ్

చేయడానికి ఆ కార్యం చేసి. త్వరిత ఆదేశ పరిష్కారం చేస్తాము.

శ్రీ కె. బాపిరాజు (కైకలూరు) : అధ్యక్షా, రు. 618 కోట్లు ఇస్తే సంతోషమే కానీ నా ఉద్దేశం, ఈ విద్య ఇంకా ఎక్కువగా రావడం మంచిదే కాని, డిసిప్లిన్ లేని విద్య, చదివిన చదువుకు తగిన ఎంప్లాయిమెంట్ లేని విద్య, ఈ రాష్ట్రాన్ని పెద్ద ఎత్తున ప్రమాద స్థితిలో పెడుతుందేమోనని ఆందోళనగా ఉంది. What are the efforts he has made for ushering in better dis-cipline in the educational Institutions. ఇది చాలా భయంకరమయిన విషయం. ఊహించ వీలు కానిది. తరువాత ఏవిధంగా మారుతుందో? దీనికోసం డిసిప్లిన్ కోసం మీరు తీసుకునే చర్యలు ఏమిటి? వివరిస్తారా? కొల్లేరు కోట విషయం తెచ్చారు. కొల్లేటి ప్రాంతం రెసిడెన్షియల్ స్కూల్సుకు మంచి వాతావరణం అని మీరు అంగీకరించినందుకు చాలా సంతోషం. బాడ్ లక్ ఏమిటంటే నూటికి నూరు మంది ఎగ్జామినేషన్‌కు వెళ్ళినవారు ఫెయిల్ అయ్యారు. అందుకు కారణం అక్కడ వచ్చే దోమ కాటుకు టీచర్లు ఉండలేక ఆ రకమైన పరిస్థితి వచ్చింది. అక్కడ ఉన్న ఎస్.సి లను, బి.సి. లను పోలరైజ్ చేయడం ధర్మం కాదు ఎంప్లాయిమెంటు లేకుండా విద్య ఇస్తే ఏమిలాభం. ప్రత్యేక విద్య ఇచ్చి, ఎంప్లాయిమెంటు కలుగ జేస్తే వారి పిల్లలను వారు కాపాడుకొనేందుకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తారా?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు : దోమల నివారణకు బాపిరాజుగారు చెప్పినట్లు ఆయనే మందు కొనియిస్తే బాగుంటుంది. ఇంక డిసిప్లిన్ విషయానికి వస్తే తప్పకుండా చర్యలు తీసుకోవలసివుంది. ఇది తప్పకుండా ప్రభుత్వం పరిశీలిస్తుంది.

శ్రీ నరిసిరెడ్డి : అధ్యక్షా, ఇప్పుడు మన రాష్ట్రంలో ఈ క్రీడా రంగంలో ఔట్ స్టాండింగ్ స్పోర్ట్స్‌మెన్‌లు ఎంత మంది వున్నారు? ఇతర రాష్ట్రాలలో ఈ స్పోర్ట్స్‌మెన్‌లను గుర్తించినట్లు మన రాష్ట్రంలో కూడా వీరిని గురించి ఏమి గుర్తించదలచుకున్నాము? ఔట్ స్టాండింగ్ స్పోర్ట్స్‌మెన్‌లకు ఖచ్చితమైన ఉద్యోగాల హామి అనేది కాని, రెమ్యూనరేషన్ కాని ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తూవుందా? రెండవది, ఇప్పుడు కేంద్రం స్పోర్ట్స్ కోసం కేటాయించిన బడ్జెట్‌కు సమానంగా మన రాష్ట్రంలో కూడా స్పోర్ట్స్‌మెన్‌లకు ఇంపార్టెన్స్ ఇచ్చి కేంద్ర బడ్జెట్‌తో సమానముగా మన బడ్జెట్లో కూడా కేటాయించే ఆలోచన వుందా? స్పోర్ట్స్ కోటాలో వున్న రిజర్వేషన్స్ ఎంత ఇస్తున్నారు? దానిని కాలేజీ సీట్లలోనే కాకుండా వుద్యోగాలలో కూడా ఎంత ఇస్తున్నారు? దానిని పెంచే ఆలోచన ఏమయినా ఈ ప్రభుత్వానికి వుందా?

శ్రీ సి.హెచ్. అయ్యన్నపాత్రుడు : మన రాష్ట్రంలోవున్న క్రీడలను గుర్తించడం

జరుగుతుంది. వారికి ఇతర రాష్ట్రాలలో సమానంగా ఇవ్వలేకపోయాము. జిల్లా స్థాయిలో వారికి ప్రభుత్వం ఇచ్చే బెనిఫిట్స్ ఇవ్వడం జరుగుతుంది. రెండవది సీట్ల విషయంలో ప్రభుత్వానికి 5 సెంతం రిజర్వేషను వుంది. ఇకపోతే రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మన బడ్జెట్‌లో స్పోర్ట్స్ కోసం 1 కోటి 5 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు అడిగినప్పుడు మనకు ఇచ్చే 50 శాతము వారు ఇవ్వడానికి చర్యలు తీసుకోవడము జరిగింది. 160 లక్షల రూపాయలు కేంద్ర ప్రభుత్వము ద్వారా మాత్రమే రావడము జరుగుతుందని మనవి చేస్తున్నాను

శ్రీ జి. సీతారాం (ఆముదాలవలస): బెస్ట్ స్టాండింగ్ స్పోర్ట్స్‌మెన్‌లు మన రాష్ట్రంలో ఈ క్రీడారంగములో ఎంత మంది వున్నారు? వారి పేర్లు వుంటే తెలియ జేస్తారా?

శ్రీ సి. హెచ్. అయ్యన్న పాత్రుడు :- ఏ రాంక్స్ ముందే తెలియ జేసాను.

డా. ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి (ఆలంపూర్): ఈ ఆంధ్ర, తెలంగాణా రీజులో వుందని చెప్పడం జరిగింది కాని మంత్రిగారు దానికి ఒప్పుకోవడం లేదు. అయితే గత సంవత్సరం ఆలంపూర్‌లో ఒక జూనియర్ కాలేజీ ఓపెన్ చేయాలని అదేవిధంగా మహబూబ్‌నగర్ జిల్లాలో బాలికలకు ఒక పాలిటెక్నిక్ కాలేజీ ఓపెన్ చేయాలని కోరడం జరిగింది ఏదయితే అవసరాన్నిబట్టి లేకుంటే జనాభా ప్రాతిపదిక మీదనో కాలేజీ ఓపెన్ చేయవలసిన అవసరం వుంది. కర్నూలులో గిరిజనుల కొరకు పాలిటెక్నిక్ ఓపెన్ చేయడం జరిగింది అదే విధంగా వరంగల్ జిల్లాలో 2 లక్షల 90 వేల మంది గిరిజనులున్నారు. అక్కడ కూడా ఒక పాలిటెక్నిక్ కాలేజీ ఓపెన్ చేయవలసిన అవసరమున్నది. ఒక డిమాండు మీద కాకుండా. పాపులేషన్ బేసిస్ మీద కాకుండా కర్నూలులో ఈ కాలేజీ ఓపెన్ చేయడం జరిగింది. నేను ఒక సజెషన్ ఇచ్చాను. కేంద్ర ప్రభుత్వం ఏవిధంగా ఫైనాన్సు కమీషను ఏర్పాటు చేసిందో అదే విధంగా స్టేట్ ఫైనాన్సు కమిషన్‌ను ఏర్పాటుచేసి వారు సూచించిన దాని మీద ఈ ఫండ్స్ అలాట్ చేయడంలో కాని, లేకుంటే వారు సూచించిన ఇన్‌స్టిట్యూట్స్ ఓపెన్ చేయడంలో కాని ఆ విధంగా ఏదయినా ఫైనాన్స్ కమీషన్‌ను ఏర్పాటు చేసే విధానం ప్రభుత్వం దగ్గర వుందా? ఇక రెండవది మధ్యాహ్న భోజన పథకం ఒకటి ఏర్పాటు చేశారు. అది పూర్తిగా అవశేషాలు మాత్రం ఇప్పుడు మిగిలి పోయాయి కాని వంట వారి జీతాలు మొదలగునవి ఇంకా ఇంతవరకు ఇవ్వడం జరగ లేదు. వారందరు డిమాండు చేస్తున్నారు. కమిటీల ముందు పెడుతున్నారు. వారికి పేమెంట్ చేసే అవకాశాలు ఏమయినా ప్రభుత్వం కలుగజేస్తుందా? కరువు ప్రాంతాలలో

ఫీజు మాఫీ అవుతాయి. కాని ఆ డబ్బు యూనివర్శిటీలకు కాని, విద్యాలయాలకు కాని పిల్లలకు కాని వాపసు చేయడంలేదు. అది వాపసు చేసే ఏర్పాటు ప్రభుత్వం చేయాలి. ఈ ఎడ్యుకేషన్ క్వాలిఫికేషన్‌ను మరల ప్రభుత్వం ఒకసారి రీకన్సిడర్ చేస్తే మంచిది, 5వ తరగతి, 6వ తరగతి నుంచి హిందీని ఇంట్రడ్యూస్ చేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీ సి హెచ్. అయ్యన్నపాత్రుడు : ఈ మధ్యాహ్న భోజన పథకం విషయంలో ఏదైనా బకాయిలో వుంటే తప్పకుండా వారికి చెల్లించే ఏర్పాటు చేయిస్తాము అలంపూర్......

శ్రీ ఎస్. రాఘవరెడ్డి : ఎప్పటిలోగా చెల్లించే ఏర్పాటు చేస్తారు?

శ్రీ సి. హెచ్. అయ్యన్నపాత్రుడు : స్పెసిఫిక్‌గా ఎక్కడి నుంచి ఎంత రావలయునో అది వారు తెలియజేస్తే మేము తప్పకుండా...

(ఇంటరప్షన్)

డాక్టర్ వై. ఎస్. రాజశేఖర రెడ్డి : ఇంతవరకు ఏమీ తెలియలేదా? అతను అడిగింది చాలా పర్టిక్యులర్ పాయింట్. మంత్రిగారు కనీసం 3 నెలలకో, 2 నెలలకో ఇంతకు లోపల ఖచ్చితంగా ఏర్పాటు చేస్తామని చెప్పాలి?

శ్రీ సి. హెచ్. అయ్యన్నపాత్రుడు : మొత్తం కలెక్టరు దగ్గర నుంచి పర్టిక్యులర్స్ తెప్పించుకొని ఏమయినా బకాయిలు వుంటే తప్పకుండా చెల్లిస్తామని తెలియజేస్తున్నాను ధర్నాలు చేస్తున్నారు. నోటీసులు ఇస్తున్నారు ఇవన్నీ ఏదో విధంగా వెంబడే తప్పకుండా ఒక టైమ్ లోపల చెల్లించే ఏర్పాటుచేసి ఆ విధంగా కలెక్టర్‌కు ఆదేశాలు ఇస్తాము.

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి : నేను సమితి అధ్యక్షునిగా వున్నప్పుడు...

(ఇంటరప్షన్)

శ్రీ సి. హెచ్. అయ్యన్నపాత్రుడు : అలంపూర్‌లో డిగ్రీ కాలేజీ అని చెబుతున్నారు. ఇప్పుడు జూన్, జూలై నెలలలో డిగ్రీ కాలేజీ గురించి ఆలోచించి తప్పకుండా దానిని కూడా పరిశీలిస్తాము.

మిస్టర్ స్పీకర్ : ఫైనాన్స్ కమీషన్ గురించి...

శ్రీ సి. హెచ్. అయ్యన్నపాత్రుడు : స్టేట్ ఫైనాన్సు కమీషన్ అనే ఆలోచన

[illegible]కి ప్రభుత్వానికి ఏమీ లేదు. యు.జి.సి. మోడల్‌లో పెట్టి [illegible] ప్రకారం [illegible] చెబుతున్నారు. అలాంటి ఉద్దేశ్యం కూడా లేదు. [illegible] పరిశీలిస్తాము. ఇక హిందీ గురించి [illegible] చెప్పారు. వారు చెప్పింది పరిశీలిస్తాము.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి : సర్వీస్ మోడల్‌లో [illegible] కాలేజీలకు [illegible] గ్రాంట్లు వున్నాయి. అడ్మిషన్సు ఇచ్చేటప్పుడు ప్రభుత్వం ఇచ్చిన [illegible] కాలేజీలు [illegible]గా వున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? [illegible]ది, నెమ్మదిగా వారు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇంప్లిమెంట్ చేసుకోలేరు కాని మీరు చెప్పింది ఒకసారి ఇవ్వడం కష్టం గనుక దానిని సరళంగా చూసి ఇప్పుడు వచ్చిన గ్రాంటును అన్ని కాలేజీలలో ఇవ్వడానికి ప్రయత్నం చేస్తారా? అదే విధంగా ఆ కాలేజీలో సీట్ల విషయం గురించి డొనేషన్‌లు తీసుకొంటున్న విషయం మంత్రిగారి దృష్టికి వచ్చిందా? మెరిట్ పద్ధతిలో సీట్లు కేటాయింపు చేయడానికి ప్రయత్నం చేస్తారా? నోటు పుస్తకాల విషయంలో ప్రభుత్వం చిన్న పరిశ్రమల నుంచి పేపరు తీసుకొని గోడౌన్‌కు తరలించడం, అక్కడ నుంచి టెక్స్ట్ బుక్స్ ప్రెస్ నుంచి రావడం, మరొక చోట నుంచి రావడం ట్రాన్స్‌పోర్టేషన్ చేయడం వలన ఖర్చు అధికం అవుతుంది. ఈ చిన్న పరిశ్రమలకు ప్రభుత్వ పరంగా అక్కడ బుక్స్ తయారు చేసి డిస్ట్రిబ్యూట్ చేయడానికి ప్రయత్నం చేస్తారా? క్రీడా రంగానికి కేటాయింపు అతి చిన్న రాష్ట్రాల కంటే తక్కువగా వున్న విషయం మంత్రి గారు దృష్టిలో వుంచుకొని తరువాత అయినా సరే దీనికి ఎలకేషన్ ప్రయత్నం చేస్తారా?

శ్రీ సి. హెచ్. అయ్యన్నపాత్రుడు : అధ్యక్షా, ఇక్కడ కాలేజీ గ్రాంటు అనే దానికి కొన్ని నిబంధనలు, బిల్డింగులు, ఫర్నిచర్స్ ఇవన్నీ గుర్తించి ఇవ్వడం జరుగుతుంది. లా కాలేజీ విషయానికి వస్తే వచ్చే సంవత్సరానికి లా కాలేజీకి కూడా కామన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ పెట్టుకున్నాము. ఈ అవకతవకలు వున్నాయని ఒక్కొక్క సీటుకు డబ్బులు తీసుకుంటున్నారని రిపోర్టులు వస్తున్నాయి. వచ్చే సంవత్సరం నుంచి ఈ కామన్ ఎంట్రన్సు టెస్ట్ కూడా పెట్టడం జరుగుతుంది. నోటు పుస్తకాల విషయానికి వస్తే ఇక్కడ మనం ఎస్. టి. సి. వాళ్ళు నోటు పుస్తకాలు తయారు చేస్తున్నారు, కేంద్ర ప్రభుత్వం వారు పేపరు అలాట్ చేస్తే ఆ ఎస్.టి.సి. వాళ్ళు నోటు పుస్తకాలు తయారు చేసి డిస్ట్రిబ్యూట్ చేస్తున్నారు. కాబట్టి ఇక్కడ అక్కడ యిబ్బందులంటే కూడా అది ఆచరణ యోగ్యం కాదని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. నరేంద్ర : ఆన్ ఎ పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్, సర్; మీరు మాకు

అవకాశం యివ్వాలి. మీరు ఎక్కువగా ట్రెజరీ బెంచెస్ వారికే యిస్తున్నారు....

మిస్టర్ స్పీకర్ : ట్రెజరీ బెంచెస్ వారికే కాదు, ఇటుపైపు వారికి కూడా అవకాశం యిస్తున్నాను.

శ్రీ ఎ. నరేంద్ర : గంటసేపటి నుంచి నేను ప్రయత్నిస్తున్నాను, మీరు ట్రెజరీ బెంచెస్ వారికే యిస్తున్నారు..

మిస్టర్ స్పీకర్ : మీరు వెయిట్ చెయ్యాలి, మీ ఛాన్సు వచ్చినప్పుడు మాట్లాడాలి మీరు కూర్చోండి...

శ్రీ ఎ. నరేంద్ర :- మీరీ విధంగా పిల్లలకు చెప్పినట్లు చెప్పడం బాగుండ లేదు.

మిస్టర్ స్పీకర్ : మీ ప్రాబ్లెం నాకు అర్థమైంది. మీకు కూడా అవకాశం అవకాశం వస్తుంది.

శ్రీ ఎం. కాశిరెడ్డి : అధ్యక్షా, ఉపాధ్యాయుల బదిలీ, వారిపై పెత్తనం స్థానిక సంస్థలకు - సమితులకు, జిల్లా పరిషత్తులకు వుండడం వలన అక్కడ పరిస్థితులు సరిగా లేవు. అదీగాక, గ్రామీణ ప్రాంతాలలో 80 పర్సెంటు పాఠశాలలు తెరవడంలేదు. అందువలన, గ్రామీణ ప్రాంతాలలో విద్యా విధానం చాలా వెనుకబడి వుంది. అక్కడ చదువుచెప్పే ఉపాధ్యాయులు లేరు. కాబట్టి, జిల్లా ఎడ్యుకేషనల్ బోర్డ్సు ఏర్పాటుచేసి, వాటి ద్వారా గ్రామీణ ప్రాంతాలలో విద్యా విధానం సక్రమంగా జరిగేట్లుగా చేస్తారా అని నేను మంత్రిగారిని అడుగుతున్నాను. ఎందుకంటే కేవలం స్కూలుకు వెళ్ళి, రెగ్యులర్‌గా వెళ్ళి, తన డ్యూటీని తాను సక్రమంగా నిర్వహించే ఉపాధ్యాయులను హింసిస్తూ హరాస్ చేస్తున్నారు. సమితి ప్రెసిడెంట్లకు, జిల్లా పరిషత్తు చైర్మెన్లకు అడుగులకు మడుగులొత్తే వారుపని చెయ్యకపోయినా, వారు శాలరీస్ తీసుకుంటున్నారు. గ్రామీణ ప్రాంతాలలో విద్యా విధానం నాశనమై పోయింది. ఈ విషయమై మంత్రి గారు చర్య తీసుకుంటారా?

శ్రీ బి. ముద్దు కృష్ణమనాయుడు : జిల్లా ఎడ్యుకేషనల్ బోర్డ్సు ఏర్పాటు చెయ్యడానికి ప్రభుత్వానికి అభ్యంతరం లేదు. దానికి సంబంధించి ఒక నిర్ణయం మొన్ననే తీసుకోవడం జరిగింది. సమితులు, పరిషత్తులు టీచర్సు ట్రాన్స్‌ఫర్సు చేస్తున్నాయన్నారు. రేపు రాబోయే పంచాయితీ మండలాలలో యిది ప్రభుత్వమే తీసుకోవాలా, లేక స్థానిక

సంస్థలకే యివ్వాలా? ఎక్కడ పెట్టాలో విషయం యింకా ప్రభుత్వ పరిశీలనలో వుంది.

శ్రీ ఎ. ధర్మారావు : అధ్యక్షా, 1985-86 సంవత్సరానికి సంబంధించి, ఎయిడెడ్ స్కూల్సు విషయంలో ఎడిషనల్ సెక్షన్స్, ఎడిషనల్ పోస్టు గవర్నమెంటు ఎక్సెప్ట్ చేసినందుకు సంతోషం. ఒక కోటి 90 లక్షలు బడ్జెట్ ఎలాట్ చేశారు, కాని ఒక్క రూపాయి కూడా రిలీజ్ చెయ్యలేదు. ఎరియర్స్ పరిస్థితి అట్లాగే వుంది. మార్చి 31 వచ్చేస్తున్నది. ఇదిలాప్స్ అయితే కొత్త సంవత్సరంలో ప్రవేశించడం కష్టమైపోతుంది. వెంటనే దీనిని రిలీజ్ చేసే ఏర్పాటు చేస్తారా?

రెండవది — 18 ఇన్‌స్టిట్యూషన్స్‌కు సంబంధించి గవర్నమెంటు డిరికగ్నయిజ్ చేస్తూ చర్య తీసుకోగానే, ఆ డిరికగ్నిషన్ తప్పు అని, రికగ్నయిజ్ చెయ్యమని హైకోర్టు డైరెక్షన్ యిచ్చింది. వాటిని పని చెయ్యనిస్తారా? లేక అప్పీల్సు పెట్టో, సుప్రీంకోర్టుకు వెళ్ళో అడ్డం పడతారా? వాటిని పనిచెయ్యనిస్తే మర్యాదగా వుంటుంది. తరువాత, ఎలిమెంటరీ స్కూల్సులోను, హైస్కూల్సు, కాలేజీలలోను క్రానిక్‌గా, వేకెన్సీస్ ఫిలప్ చెయ్యకుండా వుండడం వలన చాలా యిబ్బంది కలుగుతున్నది ఎడ్యుకేషన్ సమితులు, జిల్లా పరిషత్తులలో 20 పర్సెంట్ ఆఫ్ ది పోస్టులు ఖాళీగా వుంటున్నవి. సకాలంలో ఫిలప్ చెయ్యకుండా, క్రానిక్‌గా వేకెంట్‌గా వుంచెయ్యడం వలన ఎడ్యుకేషన్ సఫర్ అవుతున్నది. అక్కడ అవసరాలు గమనించి, స్ట్రెంత్ ప్రకారం ఏ వూరికా వూరిలో యీ పోస్టులు ఫిలప్ చెయ్యడానికి వెంటనే స్టెప్స్ తీసుకుంటారా?

అలాగే, యివాళ మనముందు ఒక మేజర్ యిష్యూ వుంది. స్కూలు టీచర్సు, కాలేజీ లెక్చరర్సు యావన్మంది యీ రోజున స్ట్రైయిక్‌లో వున్నారు. ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఆల్‌మోస్ట్ ఆల్ క్లోజయి వున్నాయి. మనమిక్కడ 600 కోట్లు బడ్జెట్ గురించి చర్చిస్తున్నాం. అక్కడ పరిస్థితి ఆ విధంగా వుంటే ప్రభుత్వానికి, ఎడ్యుకేషన్ మినిస్టర్‌కు ఏమీ పట్టినట్టులేదు. నిమ్మకు నీరెత్తినట్లున్నారు. ఇది చాలా ప్రమాదకరమైన పరిస్థితి. లక్షలాది విద్యార్థులు నష్టపోతున్నారు. దీనిని పరిష్కరించవలసిన బాధ్యత ప్రభుత్వంపై వుంది. వెంటనే సీరియస్‌గా స్టెప్స్ తీసుకోవలసివుంది. వెంటనే దీనిని పరిష్కరించడానికి ఏమి స్టెప్స్ తీసుకోబోతున్నారో మంత్రిగారిని సమాధానం చెప్పవలసిందిగా నేను రిక్వెస్టు చేస్తున్నాను.

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు : అధ్యక్షా, గ్రాంట్ ఇన్ ఎయిడ్ క్రింద ఎడిషనల్ సెక్షన్స్ యివ్వడం జరుగుతుంది. అది ఒప్పుకున్నది, ఎరియర్స్‌తో సహా

వస్తారు. ఇంక ఎపాయింట్‌మెంట్స్‌లో - రెగ్యులర్ స్టాఫ్ ఎపాయింట్‌మెంటు జరిగేందా, పేదా టెన్స్‌పరి ఎడ్హక్ చెయ్యాలి, అది చెయ్యలేదు. స్టాఫ్ ఎపాయింట్‌మెంట్స్‌రో వేకెన్సీస్ వచ్చినప్పుడు, ఎప్పటికప్పుడు తీసుకోమని చెప్పడం జరుగుతున్నది; డిస్ట్రిక్ట సెలక్షన్ కమిటి వారు తీసుకుంటున్నారు.

ఇక ఉపాధ్యాయుల సమ్మె విషయంలో - ప్రభుత్వం తప్పకుండా పరిష్కారం చెయ్యాలనే వుంది. ప్రభుత్వమూ వివాదపడాలని అనుకోదు. సమస్యలు వచ్చిన ప్పుడు సామరస్యంగా పరిష్కారం చెయ్యాలనే యీ ప్రభుత్వం కూడా అనుకుంటున్నది. ఉపాధ్యాయుల మీదల యీ ప్రభుత్వానికి ఎంతో గౌరవం వున్నదని తమ ద్వారా మనవిచేస్తున్నాను. ఎగ్జామినేషన్స్ ముందు వారీ విధంగా సమ్మె చెయ్యడం సరికాదు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని యీ సమ్మెను విరమించి, ప్రభుత్వంలో కో ఆపరేట్ చెయ్యవలసిందిగా నేను తమ ద్వారా వారికి విన్నవిస్తున్నాను.

ఇక, డిరికగ్నిషన్ విషయం చెప్పారు. ఆ జడ్జిమెంటు కాని యింకా ప్రభుత్వానికి రావాలి. మొన్ననే యిచ్చారు. అది వచ్చిన తరువాత, ప్రభుత్వం నిర్ణయిస్తుంది.

శ్రీ ఎ. నరేంద్ర :- అధ్యక్షా, బడ్జెట్‌లో మాట్లాడడానికి మాకు అవకాశం రాలేదు. అందుకని అవకాశం యివ్వవలసిందిగా మిమ్మల్ని ప్రార్థించాను. నేను మంత్రిగారిని ముఖ్యమైన రెండు ప్రశ్నలు అడగదలుచుకున్నాను.

"తెలుగు చిరంజీవి సుఖీభవ" స్కీము క్రింద అసలు యీ బడ్జెట్‌లో ఎంత కేటా యించారు: గత బడ్జెట్ సందర్భములో కూడా దీనిపై పెద్ద రభస జరిగింది హౌస్‌లో, ఆలాగే, ఎలాట్ చేసిన డబ్బు సరియైన పద్ధతిలో వినియోగించడం జరగలేదు. ఆ స్కీము క్రింద కేటాయించిన డబ్బులో పర్‌పోర్షన్ కూడా వారికి వుపయోగ పడేటట్లుగా లేదు; ఎక్కువగా స్టాఫ్ మెయిన్‌టేనెన్స్ కొరకు, శాలరీస్‌కే ఖర్చు అయింది. అదే పద్ధతి యిప్పుడూ కొనసాగుతున్నదా; లేక దానిని మార్చారా మంత్రి గారు చెప్పాలి.

రెండవది - హిందీ భాషా విషయం. కొఠారి కమీషన్ రిపోర్టు, ఈశ్వరీబాయ్ పటేల్ కమీషన్ రిపోర్టు - యీ రెండు రిపోర్టులపై ఆధారపడి త్రి భాషా సూత్రం తీసుకుని 8వ తరగతికి మార్చాము - అన్నారు. 8వ తరగతి నుంచి ప్రారంభించమని ఎక్కడయినా ఆ రిపోర్టుల్లో ఉన్నదా? ఈశ్వరీబాయ్ పటేల్ కమీషన్ రిపోర్టులో 6వ తరగతి నుంచి ఇంప్లిమెంట్ చెయ్యాలని స్పష్టంగా వ్రాసి వుంది. 1979 లో

అప్పుడు పూర్వ ప్రభుత్వం ఒక జి. ఓ. ఇచ్చింది. నెం. 1265. ఆ జి. ఓ. ప్రకారం హిందీని 6వ తరగతి నుంచి ఇంప్లిమెంట్ చెయ్యాలని, అది ఈశ్వరీబాయి కమీషన్ రిపోర్టును ఆధారం చేసుకొని యిచ్చిన జి. ఓ. మీరు 1985 లో యిచ్చిన జి. ఓ. నెం 525 లో 8వ తరగతి నుంచి అని యిచ్చారు. ఇది ఏ కమీషన్ రిపోర్టు ప్రకారంగా యిచ్చారు? ఇది ఉద్యోగాల ప్రశ్న కాదు. 6వ తరగతి నుంచి 8వ తరగతికి మార్చినంత మాత్రాన చేత ఉద్యోగాలు ఎక్కువవుతాయి. తక్కువవుతాయనే సమస్య కాదు. హిందీ, నాన్ హిందీ అనే సెంటిమెంటును రెచ్చగొట్టి దేశ అఖండతను, సమైక్యతను ప్రమాదం వాటిల్లజేసే సమస్య యిది. అందుకని, దీనిపై స్పష్టంగా వివరణ యివ్వవలసిందిగా నేను కోరుతున్నాను. ఏ కమీషన్ రిపోర్టు ఆధారంగా మీరు 6వ తరగతి నుంచి ఎనిమిదవ తరగతికి మార్చారు, దీనిపై స్పష్టమైన ప్రకటన చెయ్యాలి.

మూడవది - కులీ కుతుబ్ షా బోర్డు క్రింద ఓల్డ్ సిటీలో పాలిటెక్నిక్ ఒకటి ఏర్పాటు చేశాము అన్నారు: తమరు వస్తే చూపిస్తాను - అక్కడ స్కూలు బిల్డింగులేదు. ఎకామిడేషన్ లేదు, ఫర్నిచర్లేదు, కిరాయి ఇంట్లో పెట్టారు. ఏ రకమైన సదుపాయాలూ లేవు. విద్యార్థులు ఎక్కడ వుంటారు? ఇచ్చామని ఘనంగా చెప్పుకుంటున్నారు. ఓల్డ్ సిటీకి కేవలం కళ్ళు తుడవడానికి యిచ్చారా? అవసరమనుకునే యిచ్చారా? బడ్జెట్ లో ఎలాకేట్ చేశారా, లేదా? ఎడ్యుకేషన్ మినిస్టర్గారు చెప్పాలి.

అలాగే, ఎన్నో మండలాలలో హైస్కూల్సు ఏర్పాటు చెయ్యవలసి వుంది. ఇది ఎప్పట్లోగా ఏర్పాటు చేస్తారు? మనం చూస్తున్నాం — ప్రైమరీ హెల్త్ సెంటర్స్ మండలాలలో ఏర్పాటు చేస్తున్నారు; అందులో డాక్టర్లు వుండడం లేదు, కేవలం ఇనాగురేట్ చేసి వస్తున్నారు. ఒక్క పేషెంటుకు సూది యిచ్చింది, మందు యిచ్చింది లేదు. అందుకని, అదే పద్ధతిలో యివి కూడా తెరవబోతున్నారా? ఆ పద్ధతిలో కాదు అని అంటే ఎప్పట్లోగా వీటిని ఫుల్ ఫ్లెడ్జ్ హైస్కూల్సుగా తెరవబోతున్నారో చెప్పవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు : తెలుగు చిరంజీవి సుజీవన పథకానికి 3 కోట్ల 7లక్షలు యివ్వడం జరిగింది. మా డిపార్టుమెంటు వారికి సహకరించడం తప్ప మెడికల్ బడ్జెటులో కేటాయింపు జరిగింది. లాంగ్వేజి పాలసీ. ఈశ్వరీబాయి పట్టిలు, కొఠారీ కమీషను 3 లాంగ్వేజెస్ 3 స్టేజెస్లో పెట్టాలని చెప్పారు. ఒక స్టేజిలోనే పెడితే విద్యార్థులకు భారమవుతుందని 3 స్టేజెస్లో పెట్టాలనుకొన్నాము. ప్రాంతీయ భాష మనకు తెలుగు. ఈ భాష 1 నుంచి 10 వ తరగతి వరకు. సెకండ్ లాంగ్వేజి ఇంగ్లీషు

దీనిని 6 నుంచి 10 వ తరగతి వరకు. ఫస్ట్ లాంగ్వేజి హిందీ. దీనిని 8 నుంచి 10 వరకు పెడుతున్నాం. స్పెసిఫిక్‌గా ఏ లాంగ్వేజి పెట్టాలని చెప్పకపోయినా మన పరిస్థితులను అనుకూలంగా చేసుకొన్నాం. 70 మండల కేంద్రాలలో హైస్కూల్స్ లేవు. వచ్చే సంవత్సరం 20 మండల కేంద్రాలలో స్కూల్స్ పెట్టాలనుకొంటున్నాం. క్రమేణ అన్ని మండల కేంద్రాలకు హైస్కూల్స్ యివ్వాలనేది ప్రభుత్వ పాలసీ.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు : హిందీ 8 వ తరగతి నుంచి అని ఏ ప్రాతిపదిక మీద చేశారు?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు : దీనికి సంబంధించి ముఖ్యమంత్రిగారు క్లారిఫికేషన్ యిచ్చారు.

శ్రీ ఎ. నరేంద్ర : రిపోర్టు వారికి కావాలంటే యిస్తాను. మనం ఆంధ్రప్రదేశ్‌కు హిందీని సెకండ్ లాంగ్వేజిగా స్వీకరించాం. రిపోర్టును చదివి చెబితే బాగుంటుంది హిందీ ద్వేషి అనిపించుకోకుండా చేయాలి. 8 వ తరగతినుంచి హిందీ అని యిచ్చిన జి. ఓ. 525 ని రద్దు చేయడానికి హామీ యిస్తారా?

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు : ఇప్పటికే చాల మంది గౌరవ సభ్యులు అడిగారు. చెప్పాను. పదే పదే దీనిగురించి ఇన్‌సిస్ట్ చేయడం మంచిది కాదు. ప్రభుత్వ నిర్ణయం తమద్వారా తెలియచేశాను. ఈ నిర్ణయం తీసుకొనడం జరిగింది. హామీ అంటే ఎట్లా? విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని చేయడం జరుగుతుంది. తెలుగును 1 నుంచి 10 వరకు, వాడుక భాష ఇంగ్లీషును 6 నుంచి 10 వరకు, హిందీని 8 నుంచి 10 వ తరగతి వరకు పెడుతున్నామని తెలియచేస్తున్నాను.

శ్రీ బి. పండరి (జుక్కల్) : నిజామాబాదులో పి. జి. సెంటరుకు పట్టణవాసులు 15 లక్షలు, 50 ఎకరాలు భూమి యిచ్చారు. ఇంతవరకు బిల్డింగ్స్ కట్టుట ప్రారంభం కాలేదు. కారణమేమిటి?

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు : ఓల్డ్ సిటీలో పాలిటెక్నిక్‌కి బిల్డింగ్స్‌వున్నాయి. ఫర్నిచర్ వుంది. ఈ కాలేజికి ఎక్విప్‌మెంటు కోసం ప్రత్యేక కేటాయింపు జరిగింది. త్వరలోనే కావలసిన ఎక్విప్‌మెంటు తీసుకురావడానికి ప్రయత్నం జరుగుతుంది.

శ్రీ ఎ. నరేంద్ర : ఈ పాలిటెక్నిక్ మా యింటి దగ్గరనే వుంది. మంత్రిగారు దానికి బిల్డింగ్స్ వున్నాయంటే ఎట్లా?

శ్రీ సి.హెచ్. అయ్యన్నపాత్రుడు : బిల్డింగ్ వుంది, ఫర్నిచర్ వుంది. ఎక్విప్‌మెంట్ కోసం బడ్జెటులో కేటాయింపు జరిగింది.

శ్రీ ఎం. బాగారెడ్డి : గౌరవనీయులైన మంత్రిగారు మాటి మాటికి తెలుగును హిందీతో కంపేర్ చేయడం సరియైన పద్ధతి కాదంటున్నారు. తెలుగు మా రాష్ట్ర భాష. హిందీ గతంలో ఎన్నో సంవత్సరాలుగా 6 వ తరగతి నుంచి వుంది. దానితో కంపేర్ చేయడం లేదు. తెలుగును తప్పనిసరి చేయడం లేదు. హిందీ స్థానం హిందీకి వుండాలంటున్నాం. తెలుగుకు హాని కల్గించాలనే ఉద్దేశ్యం లేదు. దానితో బాటు హిందీని కూడా అడుగుతున్నాం. టీచర్స్ కొరకు అడిగేది కాదు. దీనివల్ల భవిష్యత్తులో...

మిస్టర్ స్పీకర్ : టీచర్స్‌ని తగ్గించడం లేదు.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు : దీనివల్ల టీచర్స్‌కి నష్టం వచ్చే సమస్య లేదు.

శ్రీ ఎం. బాగారెడ్డి : టీచర్స్ సమస్య కాదు. పాలసీ విషయం. దక్షిణభారత దేశములో ఎలా వున్నా మన రాష్ట్రములో ఏ భాష వుండే చరిత్ర చెబుతున్నది. ఏ కాలాలపైన కూడా హిందీకి వ్యతిరేకత లేదు. ఈ రోజున ఎందుకు తప్పనిసరి చేసి 6వ తరగతికి బదులు 8 వ తరగతి నుంచి చేస్తున్నారు? ఈ విభేదాన్ని కల్గించే ప్రయత్నం పొరపాటు అవుతుంది. దీనిని భవిష్యత్తులో సరిదిద్దుకోవాలంటే కష్టమవుతుంది. కాబట్టి ఇప్పుడే నిర్ణయం తీసుకొంటే బాగుంటుంది.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు : ఇది ప్రభుత్వ పాలసీగా నిర్ణయించిన అభిప్రాయం

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు : దేనిమీద పాలసీగా నిర్ణయించారు?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు : ఇంతకు మించి నేను హామీ ఇచ్చే అవకాశం లేదు.

శ్రీ ఎ. నరేంద్ర : మనస్సులను కష్టపెట్టే పాలసీ తయారైతే ఆ 525 జి. ఓ.ని రద్దుచేయాలంటే ఎందుకు యింత గట్టిగా నిలబడుతున్నారు? ఫాల్స్ ప్రెస్టేజి కోసం ఎందుకు ప్రయత్నం చేస్తున్నారు?

హిందీ ద్వేషి ప్రభుత్వముగా పరిగణింపబడే ప్రమాదం వుంది. దీనివల్ల హిందీ భాషకు సాయపడినవారం కాము.

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి : ప్రైవేటు కాలేజెస్‌లో కాలేజి టీచర్స్ సర్వీస్ కమీషన్ ద్వారా నియామకాలు చేసుకోవాలని నిర్ణయం తీసుకుని సంవత్సరం పైగా అయింది. ఓ. ఓ. ఇష్యూ చేశారు. ఇప్పటికే లెక్చరర్స్ ఖాళీలు చాలా వున్నాయి. ఈ కాలేజెస్ సర్వీస్ కమీషన్ పని చేసి పోస్టులను ఫిల్ అప్ చేసే ప్రయత్నం చేస్తారా? దుర్భిక్ష ప్రాంతాల పిల్లలకు 1982-83 నుంచి ఫీజులు రద్దు చేశారు. ఇంతకు ముందు దీనిపైన అడిగిన ప్రశ్నకు మంత్రిగారి నుంచి సమాధానం రాలేదు. దుర్భిక్ష ప్రాంతాలలోని కాలేజీలకు రీఇంబర్స్ చేసే ప్రయత్నం జరగలేదు. ఇప్పుడైనా ఆ ఫీజును రీఇంబర్స్ చేస్తారా? రెండున్నర లక్షల మంది ఎలిమెంటరీ టీచర్స్, 20 వేల మంది కాలేజి టీచర్స్ సమ్మె చేస్తున్నప్పుడు 608 కోట్ల విద్యా బడ్జెటును పాస్ చేసుకోవడం సిగ్గుచేటు. 4, 5 రోజులలోనైనా ప్రభుత్వం వారితో సంప్రదించి సమ్మెలు విత్‌డ్రా చేయించే ప్రయత్నం చేస్తే మంచిది. కాబట్టి విద్యార్థుల చదువు చెడిపోకుండా వుండే ప్రయత్నం చేస్తారా?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు : వారు చెప్పినట్లు కాలేజెస్ సర్వీస్ కమీషన్ ఓ సంవత్సరం పైగా కాలేదు. గత సంవత్సరం పెట్టాము. కోర్టు స్టే రావడం ఎల్లయిబ్బంది వచ్చింది. స్టే వెకేట్ అయింది. కమీషన్ సభ్యులను నియమించామని అనౌన్స్ చేయవలసిన అవసరం వచ్చింది. పనిచేస్తారు. దుర్భిక్ష ప్రాంతాలలో రద్దుచేసిన ఫీజును రీఇంబర్స్ చేస్తామని హామీ యిస్తున్నాను. సమ్మె విషయం. సామరస్యంగా పరిష్కారం చేయాలని అనుకొంటున్నాం. వివాదం పెంచుకోవాలని ప్రభుత్వ లక్ష్యం కాదు.

2-30 p.m.

SRI MOHD. MUKURRAMUDDIN (Charminar) : In Urdu medium Schools in various places in the State, vacancies of teachers are not being filled up on the ground that the posts are reserved for Scheduled Caste and Scheduled Tribes. I want to know whether the Minister would say that Scheduled Castes and Scheduled Tribes and Backward Class people who are trained in urgu medium would be posted, if not, the vacancies should be treated as unreserved.

SRI G. MUDDUKRISHNAMA NAIDU : we will consider that aspect Sir.

శ్రీ కె. ఆదెన్న : విజయవాడ మాంటిసోరి బి. ఇడి కాలేజీలో తెలుగు మీడియం విద్యార్థులకు లెక్చరర్స్ ఇంగ్లీషులో చెబుతున్నారు. ప్రకాశం జిల్లాలో మహిళా పాలిటెక్నిక్ కోసం ఒక సంవత్సరం క్రితం 15 లక్షలు యిస్తామని వచ్చిన మాట వాస్తవమా? మహిళా పాలిటెక్నిక్ ప్రకాశం జిల్లాలో పెడతారా?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు : తెలుగు మీడియం అయితే తెలుగులో చెబుతారు ఇంగ్లీషు మీడియం అయితే ఇంగ్లీషులో చెబుతారు. ఇంపార్టెంటుగా వుంచే చర్య తీసు కొంటాం.

శ్రీ పి. వెంకటేశ్వరరావు (హనుమకొండ) : రాయలసీమ, కోస్తా ప్రాంతాలలో మునిసిపల్ స్కూల్స్ నిమిత్తం 2 కోట్లు కేటాయించామన్నారు. తెలంగాణాలో మునిసి పల్ స్కూల్స్ లేవు. దీనిక్రింద ప్రత్యేక కేటాయింపు చేస్తారా? తెలంగాణాలో స్పోర్ట్స్ హాస్టల్స్ 4 వున్నాయి. పెద్ద పట్టణమైన వరంగల్లులో ఒకటి పెట్టే ఆలోచన వుందా? విద్యా కేంద్రముగా పరిగణింపబడుతున్న వరంగల్లులో ఏమెన్ కాలేజీలో కామర్స్ కోర్సును ప్రవేశపెట్టే ఆలోచన వుందా?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు : సభ్యులు చెప్పినది దృష్టిలో పెట్టుకొని కృషి చేస్తాం.

రెండు జిల్లాలకు ఒక మహిళా కాలేజి ఏర్పాటు చేయాలనేది ప్రభుత్వ పాలసీ కాబట్టి నెల్లూరు జిల్లాలో మహిళా కళాశాల వుంది. కాబట్టి ప్రకాశం జిల్లాలో పెట్టే ప్రసక్తి లేదు. వరంగల్లులో స్పోర్ట్స్ హాస్టల్‌ని పెట్టే ఆలోచన లేదు.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు : ఇంతవరకు శాసనసభలో లేని పద్ధతిని ప్రప్రథ మంగా స్పీకర్‌గారు ఇనీషియేటివ్ తీసుకొని లెక్చరర్స్ స్ట్రయిక్ డెడ్‌లాక్‌ని క్లియర్ చేద్దా మని ప్రయత్నం చేద్దామని సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మంత్రిగారు పట్టుదలతో వుండక లెక్చరర్స్‌ని ఎక్రాస్ ది టేబుల్ కూర్చొని, డిస్కస్ చేసి క్లియర్ చేయడానికి ప్రయత్నం చేస్తారా? వీడియోద్వారా ఎడ్యుకేషన్ క్వాలిటీని పెంచడానికి నిర్ణయం తీసు కొన్నారు. మంచిదే కాని, వెంకటరమణగారు వీడియో టేప్స్ పిర్చరైజేషన్ చేస్తు న్నారని అన్నారు. దీనిని ఎప్పుడు ప్రారంభిస్తున్నారు? ఎంత డబ్బు కేటాయించారు? స్పోర్ట్స్ కౌన్సిల్‌కి సంవత్సరానికి ఎంత డబ్బు యిస్తున్నారు. ఏ గైడ్‌లైన్స్ ప్రకారం ఖర్చు పెట్టాలని అంటున్నారు? సక్రమంగా అమలు జరుగుతున్నదా? టాలెంటెడ్ యూత్‌కి స్పోర్ట్స్‌లో మంచిశిక్షణ యివ్వడానికి స్పోర్ట్స్ కౌన్సిల్‌వారు రాష్ట్ర రాజధానిలో ఒక ఇన్‌స్టిట్యూట్‌ని పెట్టడానికి ముందుకు వచ్చారు. విద్యార్థికి రూ. 80/-లు ఖర్చు పెట్టి ఎంకరేజి చేయడానికి ముందుకు వచ్చారు. సైట్ ప్రొవైడ్ చేయవలసివుంటుంది. ఏమి నిర్ణయం చేశారు?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు : పంతాలు పట్టింపులు లేవు. అపోజిషన్ లీడర్స్ ఛాంబర్‌లో వున్నారు. వారు కూడా సొల్యూషన్ తీసుకురావడానికి ప్రయత్నం చేస్తామన్నారు. వారు వస్తే అపోజిషన్ లీడర్స్‌తో మాట్లాడుతాము. ఆడియో విజువల్ పబ్లిసిటీ చేయడం జరుగుతున్నది. అందరికి చూపించడం జరుగుతుంది. ఓపీనియన్ తీసుకొన్న తరువాత పబ్లిసిటీ చేస్తాము. జూన్, జులై నెలల్లో ప్రవేశ పెడతాం కాబట్టి అప్పటిలోగా తయారుచేస్తాం.

శ్రీ సి. హెచ్. అయ్యన్న పాత్రుడు : ప్రతి జిల్లాకు స్పోర్ట్స్ కోసము ఒక లక్ష యిస్తాము. హైదరాబాదులో ఏన్. ఐ ఏస్. స్పోర్ట్స్ హాస్టల్‌కు అంగీకారం తెలియచేశారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి 50 శాతం డబ్బు ప్రొవైడ్ చేశాము. స్థల సేకరణ జరుగుతోంది.

శ్రీ ఎం. బాలకృష్ణారావు (గన్నవరం) : కానుమోలు జూనియర్ కాలేజీలో బుక్ బైండింగ్ కోర్సును ప్రవేశపెట్టారు. పేపర్సును కంట్రోల్ రేటుకు సప్లయి చేయాలి. 1979 నుంచి పని చేస్తున్న ప్రిన్సిపాల్‌ని తీసివేశారు. రీఇన్‌స్టేట్ చేయాలని కోర్టు ఆదేశమిచ్చినా చేయడంలేదు. గన్నవరంలో ఎలక్ట్రానిక్ పరిశ్రమను స్థాపించడానికి చర్య తీసుకొన్నారా? మహిళా కాలేజీని స్థాపించడానికి ప్రయత్నం చేశారా?

డా॥ ఎన్. చంద్రమౌళి (చీరాల) : చీరాలలో మహిళా బి. ఇడి కళాశాలలేదు. అక్కడ బి. ఇడి కోర్సును ప్రారంభించాలని చెప్పాము. గవర్నమెంటు విమెన్ కాలేజిలో బి. ఇడి. కోర్సును ప్రారంభిస్తారా?

శ్రీ సి హెచ్. విఠల్ రెడ్డి : బ్యాక్‌వర్డు ఏరియాస్‌లో కూడ 8,9,10 తరగతులు ప్రారంభించడానికి కంట్రిబ్యూషన్ను తీసుకుంటున్నారు. విస్తృత స్థాయిలో అన్ని వర్గాల వారికి విద్యా సదుపాయాలు కల్పించాలి. ఆ దృష్ట్యా ఎక్కడైతే బ్యాక్‌వర్డు ప్రాంతం వుందో, చెల్లించే పరిస్థితి వుండదో కనీసం అక్కడైనా కంట్రిబ్యూషను కట్టే పద్ధతిని తీసి వేస్తారా? గతములో కంట్రిబ్యూషను లేకుండెను. యిప్పుడు కూడ అదే పద్ధతిని అనుసరిస్తారా? రెండవది, రెవిన్యూ మండలి స్థాయిలో ఉన్నత పాఠశాలలను ప్రారంభిస్తామంటున్నారు, గాబట్టి ఆ దృష్ట్యా అయినా ఆలోచించి కంట్రిబ్యూషను సిస్టమ్‌ను తీసి వేస్తారా?

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు: హైస్కూల్ స్థాయిలో కంట్రిబ్యూషను సిస్టం వుంది. దానిగురించి ప్రభుత్వం ఏమీ యోచన చేయలేదు. గౌరవసభ్యులు చెప్పింది తప్పకుండా పరిశీలిస్తాము. మహిళలకు బి. ఇడి. కళాశాల గురించి చంద్రమౌళిగారు

చెప్పారు. అటువంటి వుద్దేశము ఏమీ లేదు ప్రిన్సిపాల్సు [illegible] గారు చెప్పారు. అది తప్పకుండా పరిశీలిస్తాము. వృత్తి విద్యా కోర్సులు ప్రవేశ పెట్టాలన్నారు, ఇప్పుడున్న బడ్జెటు దృష్ట్యా అదనంగా వీలుపడదు.

శ్రీ వి. శ్రీరాములు: మన రాష్ట్రములో ఆంధ్రప్రదేశ్ స్టేటు మెరిట్ స్కాలర్‌షిప్ అని 6,7,8 తరగతులు చదివే 86 నుండి విద్యార్థులకు యివ్వడం [illegible]. దానికి సంబంధించి అప్లికేషన్సు తీసుకునే లాస్టుడేట్ 8-3-1986 కాని 9వ తేదీనాటి పేపరులో ఎడ్వర్టయిజ్ చేశారు. ఆ పేపరును మీకు పంపిస్తున్నాను అధ్యక్షా, దానిలో యిచ్చిన ఎనౌన్స్‌మెంట్ ఎట్లా వుందో చూడండి. ఆంధ్రప్రదేశ్ స్టేట్ మెరిట్ స్కాలర్‌షిప్స్ అని పైన యివ్వబడలేదు. ది హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, బేగంపేట్, హైదరాబాదు అని వుంది. అంటే గత మూడు నాలుగు సంవత్సరాల నుండి యీ పబ్లిక్ స్కూలే మెరిట్ స్కాలర్‌షిప్‌లను కొట్టివేస్తుంది. దానికి ఎగ్జామినేషను 22-3-1986 నాడు శనివారము నాడు 2 గంటలకు పెట్టారు. ఏడవ తరగతి సంవత్సర పరీక్షలు 19 నుండి జరుగుతున్నాయి, ఇది అంతా బోగస్‌గా వుంది. మూడు నాలుగు ఏండ్ల నుండి హైదరాబాదు పబ్లిక్ స్కూల్‌వారు మొత్తం ఆంధ్ర రాష్ట్రములో వున్నటువంటి మెరిట్ స్కాలర్‌షిప్పను కొట్టివేస్తున్నారు. దాని మీద ఎంక్వయిరీ పెడతారా? రెండవది. దాసుసాగర్ ఎడ్యుకేషనల్ సొసైటీ, కిసాన్ అగ్రికల్చరల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డిప్లొమా అండ్ డిగ్రీ ఎట్ ఓల్డ్ కట్టెలమండి, బిహైండ్ అప్సర హోటల్, హైదరాబాదు - ఇది ఒక బోగస్ యినిస్టిట్యూట్. వారు గత మూడు నాలుగు ఏండ్ల నుండి యిచ్చిన డిగ్రీ, డిప్లొమా సర్టిఫికెట్సును ఎవరు రికగ్నయిజు చేయడం లేదు. వారు అయిదారు వేల రూపాయల అడ్మిషను ఫీజు తీసుకుంటున్నారు. వారికి ఎవరు పర్మిషను యిచ్చారు? దానిపైన ఎంక్వయిరీ పెట్టించి రద్దు చేస్తారా? మూడవది, ప్రయివేటు స్కూల్స్‌లో పనిచేసే టీచర్సుకు పంచాయతీరాజ్ స్కూల్స్‌లో పని చేసే టీచర్సుకు ఒక విధమైనటువంటి రూల్సు అండ్ రెగ్యులేషన్సు ట్రాన్సుఫర్సు విషయములో గాని మిగతా విషయాలలో గాని - పెట్టాలని గత మూడు సంవత్సరాల నుండి ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరుగుతున్నది ఆ విషయం ఆలోచించి వెంటనే నిర్ణయం తీసుకుంటారా? నాలుగవది, బి. ఇడి. కాలేజీల విషయములో 8వ తేదీనాడు హైకోర్టు జడ్జిమెంటు యిచ్చింది, ఆ జడ్జిమెంటు ప్రకారము అసలు జరుపుతారా? ఐదవది, గత రెండు సంవత్సరాల నుండి టెక్నికల్ ఎడ్యుకేషను మినిస్టరు గారిని అడుగుతున్నాను. వర్ధన్నపేటలో ఒక ఐ టి ఏ. ని స్థాపన చేయాలని అది బ్యాక్‌వర్డ్ తాలూకా. అక్కడ డిగ్రీ కాలేజీ కూడ పెట్టాలి. రాయపర్తి, పరచగిరి ప్రాంతములో జూనియర్ కాలేజీని తెరువాలి.

శ్రీ జి. ముద్దు కృష్ణమ నాయుడు : స్కాలర్‌షిప్స్ విషయములో తప్పకుండా ఎంక్వయిరీ చేయిస్తాను. అది నా దృష్టికి రాలేదు. సభ్యులు చెప్పారు గాబట్టి తప్పకుండా ఎంక్వయిరీ చేయిస్తాను. అప్పుడప్పుడు వెనుకాం వున్న భాగ్యనగర్ యినిస్టిట్యూట్ ఫార్మసీ సంస్థ అని చెప్పారు. దాని గురించి కూడ ఎంక్వయిరి చేయించడం జరుగుతుంది [illegible] విషయము జూన్‌లో పరిశీలిస్తామని చెబుతున్నాను.

శ్రీ కె వి. సుబ్బారెడ్డి (నెల్లూరు) ; ప్రైవేటు కాలేజీల విషయము. వాటికి కమిటీల పునర్నిర్మాణం జరుగవలసిన అవసరం వుంది. అది నిజమా? వి ఆర్. కాలేజీ కమిటీ పునర్నిర్మాణం విషయంలో అవకతవకలు జరిగాయనే మాట వాస్తవమా? అయితే మీరు ఏమైనా డైరెక్షన్సు ఇచ్చారా? ఇస్తే అవి ఏమిటో తెలుపుతారా? తెలుగు బాలల సంక్షేమ పథకము క్రింద 35 లక్షల మంది బాలలు వున్నారు. మీరు కేటాయించిన డబ్బు మూడుకోట్లు కేవలం 80 లక్షలు మాత్రము వారికి మెడిసన్స్ క్రింద వుపయోగిస్తున్నామని వాస్తవమా? అయినచో సంవత్సరానికి ఒక్కొక్కరికి రెండు రూపాయలు కంటే ఎక్కువ రాదుగదా, దానివల్ల ఏమి వుపయోగం వుంటుంది? పోతే బి సి. స్కాలర్‌షిప్స్ యిస్తున్నారు. ఎకనామిక్ బ్యాక్‌వర్డు క్లాసెస్‌కు చెందిన విద్యార్థులు చాలా మంది వున్నారు. వారికి కేటాయించిన డబ్బు అతి స్వల్పం అందువల్ల బి సి. విద్యార్థులు నిరాశ, నిస్పృహలకు గురి అయి తిరుగుబాటు అయ్యే ప్రమాదం వుంది. ఆ కేటాయింపులను యీ బడ్జటులో పెంచుస్తారా? పోతే అంబోతులు రెండు పోట్లాడుతుంటే మధ్యలో విద్యార్థులు సతమతమవుతున్నారు. ప్రిస్టేజ్‌గా ప్రిస్టేజ్‌గా తీసుకొని ప్రభుత్వం అనువైన స్థలం లేకున్నా విద్యార్థులకు ప్రాక్టికల్స్ నడిపిస్తున్న మాట వాస్తవమా? అయినచో విద్యార్థుల నైపుణ్యానికి తగినట్లుగా గాకుండా ఫార్స్‌గా జరిపినట్లు అవుతుంది గదా? ప్రిస్టేజ్‌కి పోకుండా సక్రమమైన పద్ధతిలో జరిపిస్తారా?

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు :- వి. ఆర్ కాలేజీకి ఎలక్షన్సు పెట్టుమని డైరక్షను యివ్వడం జరిగింది. వారు ఎలక్షన్సు పెడుతామని ప్రభుత్వానికి తెలియ జేశారు?

శ్రీ కె వి. సుబ్బారెడ్డి :- గతములో రాజాగారి కమిటి వుంది. అది తీసివేశామని చెబుతున్నారు. ఇప్పుడు అవుట్ గోయింగ్ కమిటీకి యిద్దరు మెంబర్సు వున్నారు. ప్రిన్సిపాల్ మెంబరు, అంటే అక్కడికి ముగ్గురు అయ్యారు. ఇక రెండింటికి మాత్రం ఎలక్షన్సు జరుపుతారట, అంటే రెండు గెలిచినా కూడా మూడు మేనేజ్‌మెంటుకు వుంటాయి. వీరు కలసి మరొకరిని నామినేట్ చేయడం అంటే యిది ఎక్కడి పద్ధతి?

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు :- ఎలక్షన్స్ పెట్టమని డైరెక్షను యిచ్చాము. దాని ప్రకారం చేస్తున్నారు. ఎగ్రీవ్డ్ పార్టీ వుంటే కోర్టుకు వెళ్ళవచ్చు. మేము ప్రభుత్వ పరంగా ఏమి చేయాలో అది ఖచ్చితంగా చేశాము. అన్ని డైరెక్షన్స్ యిచ్చాము. కలెక్టరుకు ఆదేశాలు యిచ్చాము వి. ఆర్. కాలేజి విషయములో...

శ్రీ కె. వి. సుబ్బారెడ్డి :- మీరు అన్యాయం చేసి కోర్టుకు వెళ్ళమని చెప్పడం ఏమిటి?

శ్రీమతి ప్రత్తి మణెమ్మ (పెనుగొండ) :- ప్రైవేటు కాలేజీలలో లెక్చరర్సును ప్రభుత్వం తరపున వేయకపోతే 40 వేలు. 70 వేలు తీసుకొని వ్యాపారం చేస్తున్నారు. ఆ పద్ధతిని గాకుండా సరైన పద్ధతిలో వేయడానికి ప్రభుత్వం యోచన చేస్తుందా? రెండవది, మహిళలకు ప్రాధాన్యత కల్పించాలి. మధ్యాహ్న భోజనమునకు బదులు బట్టలు యిస్తున్నారు. జిల్లావారీగా కలెక్టర్స్ కివ్వడం సంతోషమే. అయితే కలెక్టరు యిచ్చిన ఆదేశాలను కొన్ని సమితులు పాటించి ఆ ప్రకారం చేస్తున్నవి మహిళా సంఘాలకు యిచ్చి నడుపుతున్నారు. కొన్ని చోట్ల అట్లా నడపడం లేదు. అన్ని చోట్ల మహిళా సంఘాలకు యిచ్చే ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ఇచ్చే బట్టలకు సరైన ప్రాధాన్యత ఏర్పడుతుంది. ఆ విధంగా చేయాలి. మూడవది, గ్రంథాలయాలు అనేవి దేవాలయాలకు సమానము. గ్రంథాలయాలను మండలాలకు పరిమితం చేస్తున్నారు. గ్రామ ప్రాంతాల్లో పెడుతారా అని అడుగుతున్నాను. నాలుగవది, మా ప్రాంతములో స్త్రీల కొరకు టెక్నికల్ కోర్సులు ఏర్పాటు చేయాలి. 12 ఎకరాల స్థలం వుంది. జూనియర్ కాలేజి వుంది, హైస్కూల్ వుంది. టెక్నికల్ కోర్సులు చదువుకోవాలంటే 50 కిలో మీటర్ల దూరం పోవాలి. అందుకని దానిని అక్కడ ఏర్పాటు చేస్తే యోచన వుందా?

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు :- గౌరవ సభ్యురాలు చెప్పిన విషయాలు తప్పకుండా పరిశీలిస్తాను.

శ్రీ ఎస్. వెంకటరెడ్డి (నల్లమడ) :- కదరిలో సీనియర్ కాలేజీ 7, 8 సంవత్సరాల నుంచి అక్కడ సైన్సు విభాగం లేదు. ఉంది. | 1984 ఆగస్టులో సైన్సు క్లాసులు ఓపెన్ చేయడానికి ఆదేశం ఇచ్చారు. తరువాత బడ్జెటు ప్రొవిజను ఇబ్బందిగా ఉందని 15 రోజుల తరువాత ఆ జి. ఓ ను రద్దు చేసారు. అందుచేత వచ్చే సంవత్సరం అయినా అక్కడ సైన్సు క్లాసులు ప్రారంభిస్తారా?

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు :- తప్పక పరిశీలిస్తాము

శ్రీ బి. రాజయ్య (ఘనపూర్) :- వరంగల్ తాలూకాలోని ఘనపురం జూనియర్ కాలేజీలో సైన్సు ఎక్విప్మెంటు, ఫర్నిచరు లేదు. కనుక అక్కడ వాటిని ప్రొవైడ్ చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందా?

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు :- అది పరిశీలిస్తాము.

శ్రీ ఎమ్. బాగారెడ్డి :- ఈనాడు 2. 1/2 లక్షల ఎలిమెంటరీ స్కూలు టీచర్లు స్ట్రయికులో ఉన్నారు. అదే విధంగా 20 వేల మంది కాలేజి లెక్చరర్లు స్ట్రయికులో ఉన్నారు. వారి యొక్క కోర్కెలను తీర్చడంలో ప్రభుత్వం విఫలం చెందినందుకు విచారం వెలిబుచ్చుతున్నాము. హిందీ పై ప్రభుత్వం తీసుకున్నటువంటి మొండి విధానానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ సభ్యులు వాకవుట్ చేస్తున్నాము.

(కాంగ్రెస్ (ఐ) పార్టీ సభ్యులు సభ నుంచి వాకవుట్ చేసిరి)

శ్రీ సి. హెచ్. విద్యాసాగరరావు :- ఈనాడు ఈ ప్రభుత్వం యొక్క హిందీ వ్యతిరేక విధానం స్పష్టం అయింది. దీని నిమిత్తం మేము ఒక కట్ మోషను కూడా ఇచ్చాము. ఈ విషయంలో మంత్రిగారు సరిఅయిన జవాబు చెప్పలేదు ఏ ప్రాతి పదిక మీద 6, 7 తరగతులలో హిందీ తీసి వేసారో చెప్పలేదు. దీని విషయంతో, కాంగ్రెస్‌వారే ఇది వరకు జి. ఓ తీసారు. దాని ప్రకారంగా తాము చేసామని మంత్రి గారు జవాబు చెప్పారు. హిందీ పట్ల వ్యతిరేక భావం ఉండడం మంచిదికాదు. తమిళ నాడులో జరిగిన తీవ్రత్వం చూసాము, అందుచేత ఆ విధంగా ఉండుట మంచిది కాదు. ప్రభుత్వం తీసుకున్నటువంటి విధానానికి వ్యతిరేకంగా భారతీయ జనతా పార్టీ సభ్యులం దరం వాక్ అవుట్ చేస్తున్నాము.

భారతీయ జనతా పార్టీ సభ్యులందరూ సభ నుంచి వాకవుట్ చేసిరి)

శ్రీ సి. హెచ్. విఠల్ రెడ్డి :- రాష్ట్రవ్యాపితంగా 2 లక్షల మంది ఉపాధ్యాయులు సమ్మె చేస్తున్నారు. వారి న్యాయమైన కోర్కెలను పరిష్కరించడంలో ఈ ప్రభుత్వం విఫలం అయింది. కనుక ప్రభుత్వం యొక్క మొండి వైఖరికి నిరసనగా కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా సభ్యులం వాకవుట్ చేస్తున్నాము.

(కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా సభ్యులు సభ నుంచి వాకవుట్ చేసిరి)

Mr. Speaker : the Question iu :

To reduce the allotment of Rs. 618, 16, 39, 000/- for Education by Rs. 100/-

మెదక్ జిల్లా, జిన్నారము, హాలినూర్, కొడిపల్లి, నర్సాపూర్, శివ-పేట రెవెన్యూ మండల కేంద్రములలో ఉన్నతమైన పాఠశాలకు సరిపడు భవనములు లేనందున విద్య అభ్యసించు విద్యార్థులు తీవ్రమైన బాధలకు గురికావటం. అవసరమైన భవనములు నిర్మాణమునకు నిధులు విడుదల చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 618, 16, 39, 000/- for Education by Rs. 100/-

మెదక్ జిల్లా మిగిలిన రెవెన్యూ మండల కేంద్రములో, రాష్ట్రీ ప్రభుత్వము తీసుకున్న నిర్ణయాల ప్రకారమైన జూనియర్ కాలేజస్ ఓపెన్ చేయటములో నిర్ణయం తీసుకోనందున నిరసనగా

To reduce the allotment of Rs. 618, 16, 39, 000/- for Education by Rs. 100/-

జిల్లా మెదక్ నర్సాపూర్ సమితి పరిధిలో ప్రాథమిక పాఠశాలలు ఉపాధ్యాయులు లేని గ్రామాదులలో వేలసంఖ్య పిల్లలకు విద్య బోధనలేక తీవ్రమైన ఆందోళనను అరికట్టుటంలో విఫలమైనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 618, 16, 39, 000/- for Education by Rs. 100/-

రాష్ట్రీములో ప్రాథమిక పాఠశాలలు మరియు మాధ్యమిక పాఠశాలలు మరియు ఉన్నతమైన పాఠశాలకు సరిపడు భవనములు లేక నిశృష్టంగ విద్య బోధన ఒప్పుచున్నందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 618, 16, 39, 000/- for Education by Rs. 100/-

విద్యా వ్యవస్థతో విప్లవాత్మకమైన మార్పులు అనగా, కుల వ్యవస్థకు అతీతంగా ప్రాంతీయ వ్యవస్థను అతీతంగా, మతవ్యవస్థకు అతీతంగా విద్యాబోధన చేపట్టుటములో విఫలమైనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 618, 16, 39, 000/-
for Education by Rs. 100/-

పాతర విద్యా విధానము ఆగా ఉన్నత విద్యకు అతి ప్రాముఖ్యత ఇవ్వనందుకు నిరసనగా

To reduce the allotment of Rs 618, 16, 39, 000/-
for Education by Rs. 100/-

మెదక్ జిల్లా, నర్సాపూర్ సమితి పరిధిలో గిరిజన తాండాలలోవున్న చండీ దొలా రంపేట, సోమక్కపేట మరియు మొదలగు ప్రాథమిక పాఠశాలలకు భవనములు లేవు. వీటి నిర్మాణమునకు నిధులు విడుదల చేయుటలో విఫలమైనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 618, 16, 39,000/-
for Education by Rs. 100/-

విజయవాడ పాతబస్తీ ప్రాంతంలో దాదాపు రెండున్నర లక్షల మంది జనాభాకు గాను ఒక్క బాలికల కాలేజి లేనందున కార్పొరేషను నిర్ణయం మేరకు కాలేజీని ప్రారంభించుటకు ప్రభుత్వం అనుమతించుటలో జాప్యంనకు నిరసనగా

To reduce the allotment of Rs. 618, 16, 39, 000/-
for Education by Rs. 100/-

మెదక్ జిల్లాలో జగదేవ్‌పూర్ మండలం కేంద్రములో జూనియర్ కాలేజి భవనము లేక విద్యార్థులకు అనేక ఇబ్బందులు ఎదురౌతున్నందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 618, 16, 39, 000/-
for Education by Rs. 100/-

మెదక్ జిల్లాలో - కౌడిపల్లి, హతినూర, జిన్నారము మరియు శివంపేట రెవెన్యూ మండలం కేంద్రములో జూనియర్ కాలేజెస్ నిర్మాణము చేయటానికి రాష్ట్ర ప్రభుత్వము ప్రకటించినప్పటికిన్ని వాగ్దానాలు అమలు జరుపనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 618, 16, 39, 000/-
for Education by Rs. 100/-

గత మూడు సంవత్సరములనుండి రామాయంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల లోని ప్రిన్సిపాల్‌ను నియమించనందుకు ప్రభుత్వానికి తెలిపినను ప్రిన్సిపాల్‌ను నియమించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 618, 16, 39, 000 -
for Education by Rs. 100 -

రామాయంపేట నియోజకవర్గములోని రామాయంపేట మండల కేంద్రములో జూనియర్ కాలేజి భవనము లేక శిథిలం పట్టిన ఎస్. ఎస్. సి. మరియు కాలేజి విద్యార్థులకు అనేక రకాల ఇబ్బందులతో కాక, వసతులు లేక ప్రత్యేక విధానంగా విద్యార్జించలేక పోవుచున్నను భవన నిర్మాణము చేపట్టనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 618, 16, 39, 000 -
for Education dy Rs. 100, -

రామాయంపేట మండల కేంద్రములో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటి 6 సంవత్సరములు గడిచినా జిల్లా పరిషత్ భవనములో శిథిల ప్రదేశము గదులు లేక లాబరేటరీ రూములు లేక ప్రభుత్వ జూనియర్ కళాశాల నడుచుచున్నది. కళాశాలకు స్వంత భవన నిర్మాణమునకు నిధులు కేటాయించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 618, 16, 39,000/-
for Education by Rs. 100/-

హైస్కూల్స్ - బొమ్మకపల్లి, రేగోండ, బిగుడుమామిడి, హుస్నాబాద్ పాఠశాలల ఆవసరపు గదుల నిర్మాణము చేయుటలోని జాప్యాన్ని అరికట్టలేనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 618, 16, 39:000/-
for Education by Rs. 100/-

ప్రభుత్వ ఉద్దేశానుసారముగా ప్రతి 40 విద్యార్థులకు ఒక ఉపాధ్యాయున్ని నియమించలేనందుకు నిరసనగా .

To reduce the allotment of Rs. 618, 16, 39, 000/-
for Education dy Rs. 100/-

హుస్నాబాదులో కాలేజీ మంజూరి చేయనందుకు బిగురుమామిడి, కోహెడ మండలాలలో జూనియర్ కాలేజీలు మంజూరి చేయలేనందుకు – హుస్నాబాద్ జూనియర్ కాలేజీలో పార్టుటైం లెక్చరర్లను నాల్గు సంవత్సరాలుగా పర్మినెంట్ చేయనందుకు కనీసం జీతాలుకూడ పెంచలేనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 618 16, 39, 000/-
for Education by Rs. 100/-

ఇ. బి. సి. స్కాలర్‌షిప్పులు గత సంవత్సరం పరీక్షాకాలు ఈ సంవత్సరం ఇంత వరకు విద్యార్థులకు శాంక్షను చేయకుందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 618, 16, 39, 000/-
for Education by Rs. 100/-

